# అంతర్జాతీయ సంబంధాలు

## ఎం.ఏ.రాజనీతి శాస్త్రము,ఫైనల్,పేపర్-2


**రచయితలు**

**ఆచార్య.ఎం.వి.యస్.కోటేశ్వరరావు**
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆచార్య నాగార్జున యూనివర్సిటి.

**డా॥ఎం.విజయలక్ష్మి**
అసోసియేట్ ప్రొఫెసర్
గౌతమ్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఫారిన్ ట్రేడ్
జి.ఐ.టి.ఏ.ఎం., విశాఖపట్నం

**ఆచార్య.మీనా ప్రసాద్**
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆంధ్రా యూనివర్సిటి ,విశాఖపట్నం

సంపాదకులు

**ఆచార్య .సి.నారాయణ రావు**
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

సమన్వయ కర్త

**డా॥యం.రవిశేఖర్.,యం.ఏ.,యల్.యల్.బి.,పి.హెచ్.డి.,**
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

డైరెక్టర్

**ఆచార్య .వి.చంద్రశేఖర రావు. యం.కాం,పి.హెచ్.డి**



దూరవిద్యా కేంద్రము
**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం .**
**నాగార్జున సాగర్-522 510**
Ph :0863-2293299 , (08645) 211023 ,211024, Cell :9848285518
E-mail : info@anucde.ac.in
Website: www.anucde.ac.in

# పరిశోధనా పద్ధతులు

**ఎం.ఏ., రాజనీతి శాస్త్రము, రెండవ సంవత్సరము, పేపరు-3**


రచయితలు

**ఆచార్య .బి.పి.సి.బోస్**
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.

**ఆచార్య వి.భవాని**
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.

**ఆచార్య ఎం.వి.ఎస్.కోటేశ్వరరావు**
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.

సంపాదకులు

**ఆచార్య .బి.పి.సి.బోస్**
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

సమన్వయకర్త

**డా॥ యం.రవిశేఖర్.,యం.ఏ.,యల్.యల్.బి.,పి.హెచ్.డి.,**
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

డైరెక్టర్

**ఆచార్య .వి.చంద్రశేఖర రావు.ఎం.కాం.పి.హెచ్.డి**



దూరవిద్యా కేంద్రము

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ,**

**నాగార్జున సాగర్-522 510**

**Ph :0863-2293299 , (08645) 211023 ,211024, Cell :9848285518**

E-mail : info@anucde.ac.in
Website: www.anucde.ac.in

# భారతీయ సామాజిక రాజకీయ తత్వ విచారము

## ఎం.ఏ.రాజనీతి శాస్త్రము,రెండవ సంవత్సరము, పేపరు -4


**రచయితలు**

**ఆచార్య ఎం.జి.యస్.కోటేశ్వరరావు**,M.A.,Ph.D.
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆచార్య నాగార్జున యూనివర్సిటి
నాగార్జున సాగర్

**ఆచార్య జి.యస్.ఆర్.ఆంజనేయులు**,M.A.,Ph.D.
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆంధ్రా యూనివర్శిటి
విశాఖపట్నం

**శ్రీ ఎం.రవి శేఖర్**,M.A.
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆచార్య నాగార్జున యూనివర్సిటి
నాగార్జున సాగర్

**డా. ఎల్.శారద**, M.A.,Ph.D.
పి.ఏ.అండ్ ఎస్.కాలేజి
రాజనీతి శాస్త్ర పి.జి విభాగము
పెదనందిపాడు

**ఆచార్య జి.దోసగిరి రావు**,M.A.,Ph.D.
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఏ.వి.పి.జి.సెంటర్ ,కాకినాడ

**డా॥ టి.సుధాకర్**,M.A.,Ph.D.
హిందూ కాలేజి పి.జి. సెంటర్
గుంటూరు

సంపాదకులు
**ఆచార్య .జి.పద్మనాభ రెడ్డి** ,M.A.,Ph.D.
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటి, అనంతపురం

సమన్వయ కర్త
**డా॥ యం.రవిశేఖర్.**,యం.ఏ.,యల్.యల్.బి.,పి.హెచ్.డి.,
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆచార్య నాగార్జున యూనివర్సిటి

డైరెక్టర్
**ఆచార్య .బి.చంద్రశేఖర రావు**.ఎం.కాం.,పి.హెచ్.డి

దూరవిద్యా కేంద్రము
**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం .నాగార్జున సాగర్-522 510**
Ph :0863-2293299 , (08645) 211023 ,211024, Cell :9848285518
E-mail : info@anucde.ac.in
Website: www.anucde.ac.in

# ఆధునిక రాజనీతిసిద్ధాంతము మరియు విశ్లేషణ

**ఎం.ఏ.,రాజనీతి శాస్త్రము,2వ సంవత్సరము, పేపరు-5**

**రచయితలు**


**డా॥ ఎం.వి.యస్.కోటేశ్వరరావు**
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆచార్య నాగార్జున యూనివర్సిటి

**డా॥ కె.రామచంద్రమూర్తి**
రాజనీతి శాస్త్ర విభాగము
శ్రీ సి.ఆర్.ఆర్.కాలేజి
ఏలూరు.

**డా॥ వి.దోసగిరి రావు**
రాజనీతిశాస్త్ర విభాగము
ఏ.యు.ఎం.ఎస్.ఎన్.పి.జి. సెంటర్
తిమ్మాపురం.కాకినాడ

సంపాదకులు

**ఆచార్య .ఎం.వి.యస్.కోటేశ్వరరావు**
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

సమన్వయకర్త

**డా॥ యం.రవిశేఖర్.,యం.ఏ.,యల్.యల్.బి.,పి.హెచ్.డి.,**
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

డైరెక్టర్

**ఆచార్య .వి.చంద్రశేఖర రావు**



దూరవిద్యా కేంద్రము

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ,నాగార్జున సాగర్...522 510**

**Ph :0863-2293299 , (08645) 211023 ,211024, Cell :9848285518**

E-mail : info@anucde.ac.in
Website: www.anucde.ac.in

# తులనాత్మక రాజకీయాలు

## ఎం.ఏ.రాజనీతి శాస్త్రము,రెండవ సంవత్సరము,పేపర్-1


**రచయితలు**

**ఆచార్య ఎం.వి.యస్.కోటేశ్వరరావు.** M.A.,Ph.D.
అసోసియేట్ ప్రొఫెసర్
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆచార్య నాగార్జున యూనివర్సిటి
నాగార్జున నగర్

**డా॥ఎం.పాండు రంగారావు.** M.A.,Ph.D.
లెక్చరర్
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర పి.జి.విభాగము
సర్ సి.ఆర్.ఆర్.కాలేజి
ఏలూరు

**డా॥ వి.దోసగిరి రావు.** M.A.,Ph.D.
అసోసియేట్ ప్రొఫెసర్
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆంధ్ర విశ్వవిద్యాలయ,విశాఖపట్నం.

**డా॥ వి.బాలకృష్ణ** M.A.,Ph.D.
లెక్చరర్
రాజనీతి శాస్త్ర పి.జి.విభాగము
సర్ సి.ఆర్.ఆర్.కాలేజి, ఏలూరు.

**డా॥ కె.రామచంద్రమూర్తి.** M.A.,Ph.D.
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
సర్ సి.ఆర్.అర్.కళాశాల,ఏలూరు.

సంపాదకులు
**ఆచార్య వి.భవాని** ,M.A.,Ph.D.
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము.
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

సమన్వయ కర్త
**డా.యం.రవిశేఖర్.,యం.ఏ.,యల్.యల్.బి.,పి.హెచ్.డి.,**
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

డైరెక్టర్
**ఆచార్య .వి.చంద్రశేఖర రావు. ఎం.కాం.,పి.హెచ్.డి**

దూరవిద్యా కేంద్రము
**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ,నాగార్జున నగర్-522 510**

Ph :0863-2293299 , (08645) 211023 ,211024, Cell :9848285518
E-mail : info@anucde.ac.in
Website: www.anucde.ac.in

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించబడి మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ, 2003 వ సంవత్సరంలో NAAC చే $B^{++}$ (80-85) గ్రేడును సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయటానికి ఎంతో సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలలోని సుమారు 300 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిగ్రీ, పి.జి. స్థాయి విద్యాబోధనతో పాటు పరిశోధన డిగ్రీలను కూడా ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం అందిస్తోంది.

ఉన్నత విద్యను అందరికి అందించాలన్న లక్ష్యంతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, దూర విద్యా కేంద్రాన్ని స్థాపించింది. దీని ద్వారా పూర్తి స్థాయిలో కళాశాలలకు వెళ్ళి విద్య నభ్యసించలేనివారికి, ఎంతో వ్యయ భరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరికవున్న గృహిణులకు ఈ దూర విద్యావకాశం ఎంతో దోహదపడుతుంది. ఇట్టి వారందరికి తమ ముంగిట్లో విద్యను అందించే ఉద్దేశ్యంతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, 2003-04 విద్యా సంవత్సరంలో డిగ్రీస్థాయిలో బి.ఏ., బి.కాం.; పి.జి. స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్.సి., ఎం.బి.ఏ, ఎల్ఎల్.యమ్ కోర్సులను ప్రారంభించడం జరిగింది.

ఈ దూర విద్యా పద్ధతి ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు, సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసికొనేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి, రచనా వ్యాసంగంలో విశేష అనుభవంగల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించటం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో, నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారుచేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థిని విద్యార్థులు, ఈ పాఠ్యాంశాల బోధనలో నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలను గ్రహించి మున్ముందు చేసే ప్రచురణలలో మరింత నిర్దిష్టంగా, మరింత సులువుగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, సంశయాల నివృత్తి కోసం డిగ్రీ స్థాయిలో వారాంతపు తరగతులు, పి.జి. స్థాయిలో కాంటాక్ట్ క్లాసులు ఏర్పాటు చేయటం జరిగింది.

దూర విద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేసి, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమేగాక, చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని వాటి ద్వారా దేశ పురోగతికి దోహదపడాలని నా ఆశయం. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దిన దినాభివృద్ధి చెంది ప్రజలందరికి అందుబాటులోకి రావాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ మా ప్రయత్నానికి సహకరించిన దూర విద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు నా అభినందనలు.

**ఆచార్య .కె.వియన్నా. రావు**
ఇన్‌చార్జ్
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

M.A. (FINAL) POLITICAL SCINCE

**Syllabus**

# PAPER -II : INTERNATIONAL RELATIONS

1. Challenges to the Nation - State System
   a) The impact of States and Technology
   b) Incabilities of the existing Nation - State System
   c) Economic transformation. challenges to the autonomy of the Nation - State
2. Concepts of International Politics
   a) power b) National Interest c) Balance of Power D) Power Vaccum
3. Theories of International Politics
   a) Realist Theory - Morgenthau b) Systems Theory - Mortan Kaplan
   c) Decision Making Theory
4. Foreign Policy and Diplomacy
   a) Determinants of foreign policy - National interest and Ideoligy
   b) Foreign policy choices, collective securit; Isolationism; Alliances; Non-alignment - Meaning and bases its role in International Relations.
5. Cold War, Detente and its impact.
6. Decolonisation, Neo-colonialism and Asian - African resurgence. Struggle for New International Economic Order; The Third World in International Relations; North - South dialogue
7. International and Regional Organization.
   a) The role of UN in peace - keeping
   b) Regional organizations; ASEAN, SAARC and OAU
8. Disarmament and Arms control Conventional and Nuclear arms; Test Ban Treaty, the NPT INE Treaty; IBM Treaty; Militarisation of Space.

**TEXT BOOKS:**


1. J.C. Johari : International Relations and Politics - Theoretical Perspective
2. J.C. Johari : International Relations and Politics (Diplomatic History between the Two World Wars)
3. Mahendra Kumar : Theoretical Aspects of International Politics
4. K.P. Misra and R.S. Beal : International Relations Theory
5. James N.Rosenau : The Scientific Study of Foreign Policy.
6. S.J.R. Bilgrami : The Arms Race and Disarmament
7. Joseph Frankel : Contemporary International Theory and the Behaviour of States


**REFERENCE BOOKS :**


1. Hains Morgenthau : Politics among Nations
2. Raymond Cohen : International Politics - The Rule of the Game
3. R.C. Macridis : Foreign Policy in World Politics
4. Marget Light and A.J.R. Grom (ed) : International Relations.
5. Johan Spanier : Gemes Nations Play
6. Jayantanuja Bandopadhyaya : North over South : A Non - Western
7. Mohammed Ayud (ed) : Control and Intervention in Third World
8. Trevor Taylor : Approaches and Theory in International Relations.

## M.A. Political Science (Final) DEGREE EXAMINATION, DECEMBER 2005.

### Paper II - INTERNATIONAL RELATIONS

Time : Three hours Maximum : 100 marks

Answer any FIVE questions
All questions carry equal marks.

1. Discuss the impact of Science and Technology on International Relations.
అంతర్జాతీయ సంబంధాలపై సైన్సు మరియు టెక్నాలజీ ప్రభావమును గూర్చి చర్చించుము.

2. Examine the importance of ëPowerí in International Politics.
అంతర్జాతీయ రాజకీయాలలో 'శక్తి' సిద్ధాంతము యొక్క ప్రాముఖ్యతను పరిశీలింపుము.

3. Critically examine Mortan Kaplanís Systems Theory.
మార్టన్ కాప్లాన్ యొక్క వ్యవస్థల సిద్ధాంతమును గూర్చి విమర్శనాత్మకంగా పరిశీలింపుము.

4. Explain the relationship between foreign policy and diplomacy.
విదేశాంగ విధానము మరియు దౌత్యనీతికి ఉన్న సంబంధమును వివరించుము.

5. Discuss the principle of ëCollective Securityí in International Politics.
అంతర్జాతీయ రాజకీయాలలో 'ఉమ్మడి రక్షణ' అను సూత్రమును గూర్చి చర్చించుము.

6. Examine the impact of Cold War on International Politics today.
నేటి అంతర్జాతీయ రాజకీయాలలో ప్రచ్ఛన్న యుద్ధము యొక్క ప్రభావమును పరిశీలింపుము.

7. Discuss the New International Economic Order.
నూతన అంతర్జాతీయ ఆర్థిక క్రమమును గూర్చి చర్చించుము.

8. Examine the need for the reorganization of the UN Security Council.
ఐక్యరాజ్య సమితి భద్రతా సంఘమును పునర్ వ్యవస్థీకరించవలసిన ఆవశ్యకతను గూర్చి చర్చించుము.

9. Critically examine the provisions of the Nuclear Non-Proliferation Treaty.
అణ్వాయుధాల నిరోధక ఒప్పందములోని వివిధ అంశములను విమర్శనాత్మకముగా పరిశీలింపుము.

10. Write short notes on any TWO of the following :
(a) National Interest, (b) Balance of Power Theory, (c) Disarmament, (d) Non-alignment.
ఈ క్రింది వాటిలో ఏ రెండింటికైనను జవాబులను వ్రాయుము :
(a) జాతి ప్రయోజనము, (b) సంతులన సిద్ధాంతము, (c) నిరాయుధీకరణ, (d) అలీన విధానము.

**M.A. (Final) DEGREE EXAMINATION, MAY 2006.**

Political Science

Paper II - **INTERNATIONAL RELATIONS**

Time : Three hours | Maximum : 100 marks

Answer any FIVE questions

All questions carry equal marks.

1. Discuss the role of the Nation - State in today's world.
   ప్రస్తుత ప్రపంచములో జాతి – రాజ్యము యొక్క పాత్రను చర్చింపుము.

2. Define Balance of Power. What are its limitations ?
   సమతౌల్య శక్తి సిద్ధాంతాన్ని నిర్వచింపుము. దానికి గల పరిమితులేవి ?

3. Write an essay on the elements of National Power.
   జాతీయ శక్తి కారకాలపై ఒక వ్యాసము వ్రాయుము.

4. Explain the relationship between national interest and foreign policy.
   జాతీయ ప్రయోజనము మరియు విదేశాంగ విధానము మధ్య గల సంబంధమును వివరింపుము.

5. State Morgenthau's theory of international politics and point out its relevance.
   మార్గెంతో అంతర్జాతీయ సిద్ధాంతాన్ని నిర్వచించి దాని ప్రాముఖ్యతను పేర్కొనండి.

6. State the relevance of non-alignment in today's world.
   సమకాలీన ప్రపంచములో అలీన విధాన ప్రాముఖ్యాన్ని తెలియజేయండి.

7. Write an essay on the end of cold war, in international politics.
   అంతర్జాతీయ రాజకీయాలలో, ప్రచ్ఛన్న యుద్ధ అంతముపై వ్యాసము వ్రాయుము.

8. Explain the aims and objectives of the N.I.E.O.
   ఎన్.ఐ.ఈ.ఓ. యొక్క లక్ష్యాలు మరియు ధ్యేయాలను వివరింపుము.

9. Assess the 'Peace Keeping Operations' of the United Nations Organisation.
   ఐక్యరాజ్య సమితి యొక్క శాంతి 'నెలకొల్పు క్రియలను గూర్చి మదింపు చేయుము.

10. Write short notes on any TWO of the following :
    (a) Power vacuum
    (b) Collective security
    (c) Diplomacy
    (d) Nuclear disarmament

    ఈ క్రింది వానిలో ఏ రెండింటికైనా సంక్షిప్తముగా వ్రాయుము :

    (a) శక్తి శూన్యత

    (b) సమిష్టి భద్రత

    (c) దౌత్యము

    (d) అణ్వస్త్ర నిరాయుధీకరణ.

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | జాతీయ రాజ్యవ్యవస్థ సవాళ్ళు | 1.1 - 1.8 |
| 2. | అంతర్జాతీయ రాజకీయాల భావనలు | 2.1 - 2.8 |
| 3. | అంతర్జాతీయ రాజకీయ సిద్ధాంతాలు | 3.1 - 3.9 |
| 4. | విదేశాంగ విధానము మరియు దౌత్య నీతి | 4.1 - 4.9 |
| 5. | ప్రచ్ఛన్న యుద్ధం, సయోధ్య దాని ప్రభావం | 5.1 - 5.15 |
| 6. | ప్రచ్ఛన్న యుద్ధ ఉద్రిక్తతల సడలింపు లేదా సయోధ్య | 6.1 - 6.10 |
| 7. | శాంతి భద్రతల పరిరక్షణలో ఐక్యరాజ్య సమితి పాత్ర | 7.1 - 7.11 |
| 8. | ప్రాంతీయ సంస్థలు | 8.1 - 8.12 |
| 9. | నిరాయుధీకరణ మరియు ఆయుధ నియంత్రణ | 9.1 - 9.7 |
| 10. | వలసవాద క్షీణత, అర్థ - వలసవాదము మరియు ఆసియా, ఆఫ్రికా దేశాల పునరుద్ధానము | 10.1 - 10.8 |

పాఠం - 1

# జాతీయ రాజ్యవ్యవస్థ సవాళ్ళు

## (Challenges to the Nation-State System)

### 1.0 లక్ష్యం :

అంతర్జాతీయ వ్యవస్థలో ఎన్నో మార్పులు అతివేగంతో జరుగుతున్నాయి. వాటిలో కొన్ని యుద్ధాలు, అణ్వాయుధాలు, అల్పసంఖ్యాకవర్గాలు, హింసావాదము, ఉగ్రవాదము మొదలగునవి. వీటన్నింటిని రాజ్యవ్యవస్థ ఎదుర్కొంటున్న తీరును గూర్చి తెలుసుకోవటం ఈ పాఠం యొక్క లక్ష్యం.

### విషయసూచిక


1.1. పరిచయం
- 1.1.1. రాజ్యాల మరియు సాంకేతికతల ప్రభావం
- 1.1.2. నేటి జాతీయ రాజ్యవ్యవస్థ ఆశక్తతలు
- 1.1.3. ఆర్థికపర మార్పు, జాతీయ రాజ్య స్వతంత్ర ప్రతిపత్తికి సవాళ్ళు

1.2. ప్రాంతీయ సమైక్యతా ధోరణి

1.3. జాతీయతకుండే సార్వభౌమత్వపు అధికారం - అపోహగాని వాస్తవం కాదు

1.4. సారాంశము

1.5. నమూనా ప్రశ్నలు

1.6. చదువదగిన గ్రంథాలు


### 1.1. పరిచయం :

అంతర్జాతీయ వ్యవస్థ సాంప్రదాయబద్ధంగా రాజ్యవ్యవస్థను అనగా జాతీయ - రాజ్యవ్యవస్థను కేంద్ర స్థానంగా ఆధారితం చేసుకుంది. ప్రస్తుతం అంతర్జాతీయ రాజకీయాలలో జాతీయ రాజ్యపు పాత్రలో మార్పులొచ్చాయి. ఈ స్థితి 'జాతీయరాజ్యపు అంతిమ దశ' అని కొందరు విశ్లేషకులు భావిస్తే, దానికి అవాంతరాలు ఏర్పడుతున్నాయని మరికొందరి వాదన. ఈ స్థితిగతులు జాతీయ రాజ్యం పతనాన్ని సూచిస్తున్నాయని కొందరు రచయితలు భావిస్తున్నారు. అతివేగంతో అంతర్జాతీయ వ్యవస్థలో జరుగుతున్న మార్పుల వలన జాతీయ రాజ్యవ్యవస్థ నూతన సవాళ్ళను ఎదుర్కొంటున్నదనే విషయం మాత్రం వాస్తవం.

ఆధునిక సార్వభౌమత్వ రాజ్యవ్యవస్థ పతనావస్థలో ఉందని ఈ శతాబ్దంలో 50వ దశకం చివరలో 60వ దశకం ఆరంభంలో చాలా మంది మేధావులు హెచ్చరించారు. Prof. Herz, దీనిని 'రాజ్యవ్యవస్థకు అంతిమదశ' గా భావించి, ప్రాదేశికాధారంగా నిర్మింపబడిన సర్వసత్తాక రాజ్యం యొక్క ప్రధాన ఆధారాన్ని బలహీనపరిచేటటువంటి 4 కారణాలను వివరించాడు. అవి : 1. ఆర్థిక రంగంలో యుద్ధము 2. మనస్తత్వపరంగా యుద్ధము 3. వాయురంగంలో యుద్ధము 4. అణ్వాయుధాలు. ఇటువంటి యుద్ధాలతో ఒక రాజ్యము వేరొక రాజ్యపు లేక ఇతరరాజ్యాల పునాదులను అంతర్గతంగా బలహీనపరచగలుగుతోంది. యుద్ధ

రీతులలో వచ్చిన సాంకేతికాభివృద్ధి వలన సుదూర లక్ష్యాలను భేదించగల బాలిస్టిక్ క్షిపణులు అవతరించాయి. వెలుపల నుండి వాటిని ప్రయోగించి ఒక రాజ్యపు అంతర్గత పునాదులను పూర్తిగా పెకలించవచ్చు. అగ్రరాజ్యాలకు కూడా ఈ విషయంలో మినహాయింపులు లేవు. తన ప్రాదేశిక సమగ్రతా పవిత్రతను ఏ రాజ్యము నిలుపుకునే స్థితిలో లేదు. ప్రాదేశిక సమగ్రతా నియమం, దీని అనుసందిత సార్వభౌమత్వ సూత్రాలలో తీవ్రమైన మార్పులొస్తున్నాయి. చొరశక్యము కాని, చొరబడలేని ఆధునిక రాజ్యపు ప్రాదేశిక సమగ్రత అనేది ఒక అసంగతమైన విషయంగా మారింది. రచయితలైన MORGENTHAU, BOULDING లు ఇదేవిధంగా అభిప్రాయపడినారు. సమాచార వ్యవస్థ అభివృద్ధి ప్రపంచ సామీప్యతను పెంచిందని బౌల్డింగ్ అభిప్రాయము. ప్రపంచంలో ఏ ప్రాంతమైనా అతి సులభంగా ఆకాశయాన దాడులకు, అణుయుద్ధానికి లక్ష్యంగా మారవచ్చు. ఇందువలన సైనికశక్తి, సమాచార వ్యవస్థలపై షరతులతో కూడిన పరిమితులుండాలని సూచించాడు.

రాజ్యవ్యవస్థ ఉపయుక్తతకు రాజ్యేతర వ్యవస్థల ఆవిర్భావము సవాలుగా నిలచింది. ఆర్థికపరంగా, భద్రతాపరంగా, పరిసరాల పరంగా వచ్చిన సవాళ్ళను ఎదుర్కొనుటలో ఈనాటి రాజ్యవ్యవస్థ విఫలతే రాజ్యేతర సంస్థల అవతరణ, అభివృద్ధులకు కారణమయ్యింది. అంతర్జాతీయ రంగంలో సర్వసత్తాక రాజ్యమే ఏకైక నటుడుగా లేకుండా తన స్థానం కోల్పోయింది. అంతర-ప్రభుత్వ సంస్థలు, ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ, రాజ్యేతర సంస్థలు, ప్రభుత్వేతర వ్యవస్థలు, బహుళ జాతీయ సంస్థలు (Multinational Companies), TNCs, అంతర-జాతీయ నటులు PCO పాలస్తీనా విమోచన సంస్థ), ఐక్యరాజ్య సమితి (UNO), దాని సంబంధిత ఏజెన్సీలు మొదలగు సార్వత్రిక నటులు, OECD, EU, OAU, NEPAD వంటి ప్రాంతీయ నటులు కలిసి సార్వభౌమత్వ రాజ్యాల ప్రత్యేక ప్రతిపత్తిని, దాని పాత్రను సవాలు చేస్తున్నాయని FRANKEL అభిప్రాయము.

సార్వభౌమత్వ రాజ్యాలు అంతర్గతంగా కూడా కొన్ని సవాళ్ళను ఎదుర్కొంటున్నాయి. యుద్ధానంతరకాలంలో తమ రాజ్యంలో అతివేగంగా పెరుగుతున్న భిన్న సామాజిక - ఆర్థిక అవసరాలు, కోర్కెలు తీర్చవలసివచ్చింది. అట్టి సామర్థ్యం తగ్గిపోయింది. భిన్న సామాజికవ్యవస్థలుగా అవి రూపాంతరం చెందాయి. భిన్న సామాజిక కర్తవ్యాలను నెరవేర్చగల సామర్థ్యం రాజ్యాలకు లోపించింది. అల్పసంఖ్యాకవర్గాలు, హింసావాదము, ఉగ్రవాదము వంటి సమస్యలేర్పడినాయి. ఈ పరిస్థితులలో బహుతావాదము అనుసరిస్తూ, ప్రభావిత వర్గాలకు గుర్తింపునిస్తూ, తన అధికారాలను వికేంద్రీకరించే అవసరమేర్పడింది. అల్పసంఖ్యాక వర్గాలను తృప్తిపరచటానికి జాతీయంగా సాంప్రదాయక సంస్థలను వేరుచేయుటతోపాటు వాటిని అనైక్యపరచవలసిన స్థితి కలిగింది. పైన వివరించిన జాతీయ, అంతర్జాతీయ కారణాల వలన సార్వభౌమత్వ రాజ్యవ్యవస్థ తన ఉనికిని, అస్థిత్వాన్ని కోల్పోయిందని కొందరి వాదన. ప్రపంచ విప్లవము ఫలితంగా రాజ్య అంతర్ధానము అనే సిద్ధాంతముపై తమ నమ్మకాన్ని మార్క్సిస్టు మేధావులు కొనసాగించారు.

దాదాపు 450 సంవత్సరాల నుండి సార్వభౌమత్వపు రాజ్యాల మధ్య ఉండే రాజకీయాలే అంతర్జాతీయ రాజకీయాలనే సాంప్రదాయక భావన కొనసాగింది. తమ శక్తి రక్షణ, తమ జాతీయ ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా జాతీయ రాజ్యం ప్రధాన నటుడిగా అంతర్జాతీయ రాజకీయాలలో వ్యవహరించింది. దౌత్యవేత్తలు, సైనికవర్గం దాని ప్రధాన ప్రతినిధులు. జాతీయ రాజ్యాలు రూపొందించిన విధానాలు, వాటి ప్రతి సంబంధిత చర్యలు అంతర్జాతీయ సంబంధాల అంశాలుగా అధ్యయనకారులు వాటి అవగాహనకై తమ అధ్యయనాన్ని సాగించారు. నిర్ణయ నిర్మాతలు తమ విధానాలలో మార్పుచేర్పులకు, నియంత్రణకు ప్రయత్నించారు. జాతీయ రాజ్యాల మధ్య శక్తిపరంగా ఘర్షణలు, సైనిక చర్యలు, బలప్రయోగాలు, హింసా దౌర్జన్యాలు, బెదిరింపులు, హెచ్చరికలు మొదలైనవి అంతర్జాతీయ సంబంధాలలో మౌలికపర అంశాలుగా గుర్తింపబడినాయి. జాతీయ రాజ్యాల పరస్పర చర్య - ప్రతిచర్యల విధానమే ప్రధానంగా అంతర్జాతీయ రాజకీయాలుగా మారాయి. పాశ్చాత్య ప్రపంచంలో అంతర్జాతీయ రాజకీయ వ్యవస్థల ప్రబల పోషకునిగా జాతీయ రాజ్యవ్యవస్థ కొనసాగుటే ఆధునిక చరిత్రగా PALMER AND PERKINS

వర్ణించారు. ఇతర ప్రాంతాలలో కూడా ఇదే పద్ధతి విస్తరించింది. జాతీయ రాజ్యాలు అంతర్జాతీయ రంగంలో ప్రధాన నటులుగా కొనసాగాయి. ప్రస్తుతం జాతీయ రాజ్యాల పాత్రలో మార్పు వచ్చింది. ఇది జాతీయ రాజ్యవ్యవస్థకు పతనంగా లేక నిర్యాణంగా (death) కొందరు భావించారు. మరికొందరు విభేదించారు

1648లో ఆమోదించిన వెస్ట్ ఫేలియా (జర్మనీ) సంధిని (Treaty of West Phalia) ఆధునిక జాతీయ రాజ్యవ్యవస్థకు నాందిగా చెప్పవచ్చును. మధ్య ఐరోపాలో ప్రతి సంస్కరణోద్యమం (Counter Revolution) పేరుతో మత సంస్కరణోద్యమకారులకు, కాథలిక్కులకు మధ్య జరిగిన 30 సంవత్సరాల యుద్ధ ఫలితంగా ఆమోదింపబడిన వెస్ట్ ఫేలియా సంధి, ఆధునిక రాజ్యవ్యవస్థ ఆవిర్భావానికి దోహదం చేసింది. ఫ్రాన్స్ (France) అధినేత నెపోలియన్ ఓటమి తరువాత 1815లో జరిగిన 'వియన్నా కాంగ్రెస్ (Vienna Congress) సమావేశం సర్వసత్తాక రాజ్యవ్యవస్థను స్థిరపరచింది. భూస్వామ్య విధానం అంతరించింది. పెట్టుబడిదారీ విధానం అవతరించింది. క్రమేపీ 'జాతి విధానం' 'రాజ్య విధానం' గా రూపాంతరం పొందింది. Jaen Bodin తన Six Liners de la Republique రచనలో వర్ణించినట్లు జాతీయరాజ్యం అంతర్గతంగాను, బహిర్గతంగాను రాజకీయాధికారానికి ఏకైక ప్రతినిధిగా 400 సంవత్సరాలు కొనసాగింది.

Hobbes మొదలుకొని Hegal వరకు గల సమకాలిక రచయితలందరూ సిద్ధాంతీకరించిన సాంప్రదాయిక జాతీయ రాజ్య అవతరణలో 3 ప్రధాన లక్షణాలను గమనించవచ్చు : 1. ఒక నిర్దిష్ట భూభాగముపై పాలనాధికారము. ఆ భూమి పైన, అందు వనరులపై పూర్తి హక్కులు కలిగి ఉండుట. 2. జనాభా. ఇదే కాలక్రమంలో ఒక జాతిగా మారింది. (ఇది ఒక ఊహాజనిత సమాజం - Imagined Society అని B.A. Anderson అన్నారు). 3. రాజకీయపరమైన విషయాలన్నింటిపైన, శాసనపరమైన విషయాలన్నింటిపైన అంతిమాధికారం రాజ్యానిదే. అనగా పాలనాపరంగా యావత్తు సమాజాన్ని నియంత్రించే పరికరంగా రూపొందింది. వీటితోపాటు పన్నులు విధించే అధికారం, ఆస్తి హక్కుల సంబంధిత వివాదాలపై విచారణ జరిపి నిర్ణయించే అంతిమాధికారం కూడా పొందింది.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం వలసవాద సామ్రాజ్యాల పాలన నుండి విముక్తి పొందిన దాదాపు 200 నూతన దేశాలలో ప్రతీ ఒక్క దేశము సర్వసత్తాక జాతీయ రాజ్యంగా అవతరించింది. రాజ్యసార్వభౌమాధికార భావనకు పూర్తి గుర్తింపు వచ్చింది. జాతీయ ప్రయోజనాల పరిరక్షణలో అవసరమైతే బలప్రయోగం ద్వారానైనా సాధించుకోవాలనే ఉద్దేశంతో సర్వసత్తాక రాజ్యాలు తమ మధ్య పరస్పర సంబంధాలను కొనసాగించాయి.

20వ శతాబ్దిలోకి మానవాళి ప్రవేశించిన నాటికి జాతీయ రాజ్యవిధానం సంపూర్ణంగాను, స్థిరంగాను విస్తరించింది. రాజ్యాల మధ్య పరస్పర సంబంధాలు, చర్యలు - ప్రతిచర్యలు, సాన్నిహిత్యాలు 20వ శతాబ్దపు పూర్వార్థము వరకు గమనించవచ్చు. నాలుగు ప్రధానాంశాల ద్వారా జాతీయ రాజ్యం గుర్తింపబడింది : 1. ప్రజలు 2. ప్రదేశం 3. ప్రభుత్వం 4. సార్వభౌమత్వం. అదేవిధంగా 1. జాతీయత 2. ప్రాదేశిక సమగ్రత 3. సార్వభౌమత్వము 4. చట్ట సమత్వము అనేవి జాతీయరాజ్యపు ప్రాథమిక సూత్రాలుగా అంతర్జాతీయ గుర్తింపు పొందాయి.

ప్రస్తుత కాలంలో గొప్ప మార్పు వచ్చింది. అంతర్జాతీయ రంగ నటులుగా జాతీయ రాజ్యాల పాత్ర, స్థాయిలు తగ్గాయి. జాతీయత, ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వము, సార్వభౌమత్వ ప్రాతిపదికపై సమత్వము అనే 4 ప్రధాన లక్షణాలతో అంతర్జాతీయ రంగంలో నటులుగా కొనసాగుతున్నప్పటికి జాతీయ రాజ్యాల అధికారాలు తగ్గాయి. వీటి పాత్ర పరిమితం అయింది.

అంతర్జాతీయ సంబంధాల నుండి ప్రధాన నటులుగా జాతీయ రాజ్యాలు తమ పాత్రను విరమించుకున్నాయని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. HERZ, BOULDING AND SPIRO వంటి అనేక రచయితలు జాతీయరాజ్య విధానం అంతరించినదనే స్థాయికి వెళ్ళారు. బలమైన అనే రాజ్యేతర నటుల ఎదుగుదల, అణ్వాయుధ యుగం బలవంతంగా విధించే షరతులు, జాతీయ రాజ్యాలు ఒకరిపై ఒకరు ఆధారపడటమనేది నానాటికి అధికమవటం వంటివి జాతీయరాజ్య విధాన బలహీనతకు కారణాలుగా మారాయి.

ప్రజలకు విభిన్న సేవలు, ప్రయోజనాలు అందించే ధ్యేయంతో సంక్షేమ రాజ్యాలు అవతరించాయి. వీటి సంఖ్య నానాటికి పెరగసాగింది. శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక రంగాలలో విప్లవీకరణ, ఆధునికీకరణలు చోటు చేసుకున్నాయి. భారీఉత్పత్తి యుగం ఆరంభమైంది. ప్రపంచమంతటా ప్రజా సంచారం పెరిగింది. ఇవన్నీ కలిసి అంతర్జాతీయంగా దేశాలు ఒకరిపై ఒకరు ఆధారపడటాన్ని అనునిత్యం పెంచటానికి దోహదం చేసాయి. జాతీయ రాజ్యాలు పరస్పర సహకార సంబంధాలేర్పరచుకొన్నాయి. ఈ ఆధారపడటం అనే అగత్యాన్ని ప్రతిరాజ్యం గుర్తించింది. ముడిపదార్థాల సేకరింపుకు, తమ ఉత్పత్తుల విక్రయానికి సంపన్న దేశాలు బడుగు రాజ్యాలపై ఆధారపడినాయి. ఆదేవిధంగా పేద దేశాలు తమ ప్రజావసరాలను నెరవేర్చటానికి సంపన్న దేశాలపై ఆధారపడటం తప్పనిసరిగా మారింది. అంతర్జాతీయ సంబంధాలలో తాము కోరుకునే ప్రయోజనాలు, సేవలు పొందటానికి రాజ్యాలు తరచుగా తమ విధానాలలో సవరింపులు, జాతీయ ప్రయోజనాల విషయంలో రాజీధోరణి అవసరాన్ని గుర్తించాయి. ఈ పరిస్థితే జాతీయ రాజ్యవిధానానికి మూలాధారమైన సార్వభౌమత్వ భావన బలహీనపడానికి కారణమైంది.

### 1.1.1. రాజ్యాల మరియు సాంకేతికతల ప్రభావము (The Impact of States and Technology) :

మానవవ్యవస్థ సమైక్యత పొందటానికి, అనేక మార్పులు జరుగుతున్న కాలంలో జాతీయ-రాజ్యమనే ఒక భావనాయుత సంస్థకు నిబద్ధతగా ఉండటానికి సాంకేతికత తోడ్పడింది. జాతీయ రాజ్యాలకు సంబంధించిన అంతర్జాతీయ రాజకీయ సమస్యల ఆవిష్కారము, పరిష్కారములను సరళించుటలో, జటిలపరచుటలో సాంకేతిక విజ్ఞానం కారణమైంది. సాంప్రదాయక విధానంలో జాతీయ రాజ్యవ్యవస్థ కొనసాగింపుకు ఈ ఆధునిక సాంకేతికతకున్న ప్రబలమైన ప్రభావం ఒక సవాలుగా నిలచింది.

జాతీయ రాజ్యవ్యవస్థపై అణ్వాయుధాల అవతరణ తీవ్రంగా తన ప్రభావాన్ని చూపింది. అణుయుద్ధ పరిస్థితులలో ప్రజలకు తగిన రక్షణ కల్పించలేని తన అశక్తతను ఆధునిక జాతీయ రాజ్యం గుర్తించింది. ఈ కారణంగా జాతీయ రాజ్యవ్యవస్థలో ప్రధానమైన అనేక మార్పులొచ్చాయి. ఉన్నతస్థాయిలో సాంకేతికతాయుగం అవతరణ, ప్రసార రంగ విప్లవీకరణ, అణ్వాయుధాల అవతరణ, సంపూర్ణ యుద్ధ సంభవికత, ఒకరిపై ఒకరు ఆధారపడటం మరింతగా పెరుగుట, అనేక బలమైన రాజ్యేతర నటుల పెరుగుదల, ఎదుగుదల మొదలైనవన్నీ సాంప్రదాయక రాజ్యవ్యవస్థకు అవరోధాలుగా నిలిచాయి. నేటి అణుయుగంలో జాతీయ రాజ్యం తన ప్రధాన కర్తవ్యమైన ప్రజా రక్షణ చేయలేని దుస్థితి వలన దాని సార్వభౌమత్వానికి తీవ్రంగా విఘాతం ఏర్పడింది.

సమాచార రంగంలో సాంకేతిక విప్లవం వచ్చింది. అత్యంత త్వరిత గతిలో సమాచారం ఒక చోట నుండి వేరొక చోటికి ప్రసారం చేయబడుతోంది. దానికయ్యే వ్యయం తగ్గిపోతోంది. అనేక కార్యకలాపాలకు ప్రధానంగా ఉండిన నెలవుల (ప్రదేశాల) ప్రాధాన్యత నిర్మూలించబడుతోంది. Computer విజ్ఞానం, వినియోగం, Internet విస్తారంగా వ్యాప్తి చెందాయి. ఆర్థికపర కార్యకలాపాల నిర్వాహకులకు తమ కార్యాలయాలకు తగిన స్థావరాల ఎంపికలో అనంతమైన స్వాతంత్ర్యం లభించింది. ఉత్పత్తి చేయబడిన వస్తువుల మార్కెట్ విలువను నిర్ధారించుటలో విజ్ఞానం, సమాచారం ప్రధానపాత్ర నిర్వహిస్తాయి. రవాణా రంగంలో కూడా వ్యయం గణనీయంగా తగ్గింది. కొన్ని ప్రత్యేక లక్షణాలు, స్వభావాలు గల వస్తువులను ఉత్పత్తి చేసే ప్రదేశాలకు ఒకప్పుడు ఉండిన ప్రాధాన్యత నేడు పూర్తిగా తగ్గిపోయింది. ఈ వెసులుబాటును అన్ని వ్యాపార రంగాలు పూర్తిగా

సద్వినియోగపరచుకుంటున్నాయి. కొన్ని వాణిజ్య సంస్థలు ప్రారంభంలో తమ కార్యకలాపాలను కొన్ని ప్రత్యేక నగరాలకే పరిమితం చేసికొన్నాయి. బాగా అభివృద్ధి సాధించి బహుళ జాతీయస్థాయిని చేరుకున్నాయి. A. దేశము నుండి ముడిపదార్థాలను కొనుగోలు చేస్తాయి. B. దేశములో వీటిని శుభ్రపరుస్తాయి. C. దేశములో వస్తువుల ఉత్పత్తి జరుగుతుంది. D. దేశంలో కేంద్రీయ నిర్వహణ కార్యాయలయం పనిచేస్తుంది. అనేక ఇతర దేశాల నుండి పెట్టుబడులు, సాంకేతిక విజ్ఞానం లభిస్తాయి. పరిశోధన - అభివృద్ధి అనేక ఇతర ప్రదేశాలలో జరుగుతుంది. అకౌంటింగ్, సమాచార విషయ క్రమబద్ధీకరణ వేరే ఇతర ప్రదేశాలలో జరుగుతాయి. అభివృద్ధి పరంగా సంభవించిన ఈ మార్పుల వలన రాజకీయరంగ ప్రతినిధి అయిన జాతీయ రాజ్యాలకు - ఆర్థికపర కార్యక్రమాలకు కేంద్రాలైన ప్రత్యేక మార్కెట్లకు మధ్య దూరం పెరగసాగింది. జాతీయ రాజ్యపు గుర్తింపు అవసరం మార్కెట్లకు లేకపోయింది.

### 1.1.2. నేటి జాతీయ రాజ్యవ్యవస్థ అశక్తతలు (The Incapabilities of the Existing Nation-State System):

తొలి ఆధునిక రూపమైన సామాజిక ఏకత్వానికి చీలికలు కలిగినపుడు జాతీయ అవతరణ ఒక చారిత్రకపరమైన జవాబుగా నిలచింది. క్రమంగా వ్యాపారరంగము, ప్రసార రంగము, వస్తూత్పత్తి, ఆర్థిక కార్యకలాపాలు ప్రపంచీకరణ పొందటం, సైనికపర, పరిసరాల సంబంధిత ఆపదలు మొదలైన వాటి వలన కలిగే సమస్యలు జాతీయ రాజ్యం తన పరిధిలో పరిష్కరించే అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. సాంప్రదాయకంగా జాతీయ రాజ్యాలు జరిపే సంప్రదింపులు, ఆమోదాలు వలన కూడా పరిష్కరింపబడవు. జాతీయ సార్వభౌమత్వమును బలహీనపరచే ఈ పరిస్థితులే మరికొంతకాలం కొనసాగితే ఆధిక్య జాతీయస్థాయి రాజకీయ సంస్థల స్థాపన, వీటి విస్తరణ అవసరమౌతుంది.

జాతీయరాజ్యాలు, అందులోని ప్రధాన నగరాలు కలిసి సామాజిక విధానాల తీరుతెన్నులను నియంత్రించగలవని ముందుతరాల వారి నమ్మకం. 1990 దశకం నుండి వస్తున్న మార్పులను గమనిస్తే పాలనా వ్యవస్థకు - ఆర్థిక రంగానికి మధ్య అంతరం ఏర్పడిందని RICHARD SENNETT భావించెను.

రవాణా, ప్రసారరంగాలలో, యుద్ధరీతులలో (warfare) ప్రవేశించిన ఆధునిక సాంకేతికత సంపూర్ణ యుద్ధ అవకాశాన్ని సూచిస్తున్నది. తన ప్రాథమిక కర్తవ్యమైన ప్రజారక్షణ బాధ్యతను జాతీయ రాజ్యం నెరవేర్చలేని స్థితికి చేరింది. ప్రజల జీవనానికి రక్షణ, వారి జీవన విధానానికి రక్షణ వంటి ప్రాథమిక కర్తవ్యాలను నెరవేర్చలేని జాతీయ రాజ్యం అనబడే ఈ రాజకీయవ్యవస్థ తన ఉనికిని కోల్పోయిందని ప్రముఖ వాస్తవికవాది HANS J. MORGENTHAU నిర్ధారించెను.

విధానపరంగా అనేక విషయాలపై జాతీయ ప్రభుత్వాలకు గతంలో ఉండే స్వాతంత్ర్యాన్ని ప్రపంచీకరణ తగ్గించసాగింది. జాతీయ ప్రభుత్వాల అధికారాలు, విధులు ఒక క్రమపద్ధతిలో మార్కెట్ శక్తులకు బదిలీ అవుతున్నాయి. అంతిమ పరిణామంగా జాతీయ ప్రభుత్వాల పాత్ర పరిమితం చేయబడుతోంది. వీటి స్థాయి దిగజారింది. వేరొకవైపు ప్రజా సేవలందించుటలో ప్రభుత్వేతర సంస్థల (N.G.Os) ప్రాధాన్యత పెరుగుతోందని కొందరు సూచిస్తున్నారు.

### 1.1.3. ఆర్థికపరమైన మార్పు, జాతీయ రాజ్య స్వతంత్ర ప్రతిపత్తికి సవాళ్ళు (Economic Transformation, Challenges to the Autonomy of the Nation State) :

ప్రపంచీకరణ నేపథ్యంలో సంపూర్ణ సార్వభౌమత్వాన్ని కొనసాగించటం అంత తేలికైన పని కాదు. ముందెన్నడూ లేని విధంగా జాతీయ రాజ్య చట్టబద్ధత ప్రశ్నించబడుతోంది. ఒక చోటు నుండి ఇతర ప్రదేశాలకు తరలిపోవటం ప్రపంచవ్యాప్తంగా నానాటికి పెరగటం, కార్పొరేట్ సంస్థల నిర్వహణలో, వాటి కార్యకలాపాలలో నానాటికి వస్తున్న మార్పుల నేపథ్యంలో జాతీయ

రాజ్యం భవిష్యత్తు ప్రశ్నార్థకంలో పడిందనే భావం కలుగుతోంది. ఆర్థికపర కార్యకలాపాలు, ఆర్థిక విధానాలు ప్రపంచీకరణ పొందడం, దానిననుసరించే సాంకేతికాభివృద్ధి క్రమబద్ధంగా పెద్ద విప్లవాన్ని కలిగించాయి. అనేక జాతీయ రాజ్యాలు చాలా కాలంవరకు తమ ఆర్థిక సంబంధిత కార్యకలాపాల ద్వారా గుర్తింపు పొందుతూ ఉండేవి. ఉదా॥ ఇనుము, ఉక్కు (Iron and Steel), బొగ్గు, విద్యుచ్ఛక్తి వంటి ముడిపదార్థాల తయారీ, సరఫరా వంటి కార్యకలాపాలు. అవన్నీ ఈనాడు ప్రపంచీకరణ పొందాయి. ప్రపంచ వ్యాప్తమైన క్రయ విక్రయాలు నేడు అన్నిరకాల ఉత్పత్తులకు జరుగుతున్నాయి.

## 1.2. ప్రాంతీయ ఆర్థిక సమైక్యతా ధోరణి (Integration of Regional Economic Blocks) :

ఒక దేశము వేరొక దేశముపై అంతర్జాతీయంగా ఆధారపడే నేటి యుగంలో తానంత తానుగా స్వంతంగా ఏ ఒక్క జాతీయ రాజ్యం తన అభివృద్ధిపర గమ్యాలను చేరుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఒకరిలో ఒకరు ప్రాంతీయ స్థాయిలోను, అంతర్జాతీయ స్థాయిలోను సహకరించుకొనవలసిన అవసరాన్ని గుర్తిస్తున్నాయి. పాశ్చాత్య ఐరోపా దేశాలు (Western European Countries) తమ కోసం ఒకే కరెన్సీ, ఒకే బ్యాంకింగ్ విధానాన్ని అమలుచేసుకోవడం, ప్రాంతీయంగా ఆర్థిక సమైక్యత కొరకు ఏర్పడిన ASEAN, అదేవిధంగా రూపొందిన SAARC, IORARC, అనేక ఇతర ప్రాంతీయ వ్యవస్థల అవతరణ ఉదాహరణలుగా నిలిచాయి.

సమైక్యతా ప్రయత్నాలు, ప్రాంతీయ ఆర్థిక కూటమిల ఏర్పాటు ప్రచ్ఛన్న యుద్ధ విరమణానంతరం మరింత త్వరితంగా వృద్ధి పొందాయి. ఆర్థికంగా, రాజకీయంగా సభ్యులందరినీ ఐక్యపరచే దిశలో European Union ముందంజ వేస్తోంది. వీటి మధ్య రాజకీయేతర సంబంధాలు, వ్యవస్థలు, ఉద్యమాలు మరింత బలపడి వృద్ధిచెందాయి. పరిసరాలకు సంబంధించి పరస్పరాధీనత వలన జాతీయ రాజ్యాలు తప్పనిసరిగా సమిష్టి సహకార ధోరణి అవలంబించాయి. జాతీయ రాజ్య విధానం క్రమంగా అంతర్జాతీయ విధానంలోకి విలీనం కాసాగింది.

ప్రపంచీకరణ అన్ని శాఖలకు ప్రవేశించి, విస్తీకరణ చెందుట వలన ప్రాదేశిక సరిహద్దు పరిమితులన్నీ అధిగమింపబడినాయి. సంఖ్యాపరంగా ప్రాంతీయ వ్యవస్థలు, అంతర్జాతీయ వ్యవస్థలు పెరగసాగాయి. వాటి కార్యకలాపాల పరిధి విస్తరించింది. జాతీయస్థాయిలో పాలనాధికారుల విచక్షణాధికారాల తరుగుదలకు ఈ పెరుగుదలే కారణమౌతోందని కొందరు వాదిస్తున్నారు. ఉదాహరణకు World Trade Organisation నిబంధనలు వాణిజ్యపరంగా జాతీయ ప్రభుత్వాల అధికారాన్ని తగ్గిస్తున్నాయి. టారిఫ్‌ల విధింపు, సబ్సిడీలు, కోటాల నిర్ణయం మొదలైన విషయాలలో WTO నిబంధనలు పాటించాలి. ద్రవ్యవిధానం, మారకపురేటు వంటి విషయాలలో సభ్యరాజ్యాల ప్రభుత్వాలనుసరించే విధానాలను EUROPEAN UNION నియంత్రిస్తోంది. అనర్గళమైన, అదుపులేని స్వేచ్ఛా విపణి నియమాలు, స్వేచ్ఛగా స్వతంత్రంగా ఒక చోటి నుండి వేరొక చోటికి తరలిపోయే పెట్టుబడులు, విత్తముల వలన ఆర్థికరంగం క్రమంగా రాజకీయ నియంత్రణ నుండి మినహాయింపబడుతున్నది.

ప్రపంచీకరణ ద్వారా ఉపాధికల్పన కోసం ప్రజలు అధిక సంఖ్యలో ఒక దేశం నుండి ఇతర దేశాలకు వలసపోతున్నారు. ప్రాదేశిక సరిహద్దులు అంతరిస్తున్నాయి. రాజ్యము అంతరించి పోయే ప్రమాదం లేనప్పటికీ బహుళ సభ్యత్వ సంస్థలైన IMF, World Bank, తదితర రాజ్యేతర సంస్థల నుండి బహిర్గత జోక్యము, పాలనాపరంగా అధిక పలుకుబడి కోరే అంతర్గత దళాల జోక్యాన్ని ఎదుర్కొనవలసి వస్తోంది.

ఆర్థికపరమైన ప్రపంచీకరణ విస్తరిస్తున్నప్పటికి జాతీయ రాజ్యం బహుశా తన మనుగడ సాగిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే దేశీయ ద్రవ్యవిధానం, విత్త విధానం, అంతర్జాతీయ ఆర్థిక విధానం, అంతర్జాతీయ వ్యాపార వాణిజ్య నియంత్రణ, యుద్ధనిర్వహణ మొదలైన అనేక విషయాలలో గొప్ప మార్పులొచ్చాయి.

European Union అనబడే బహుళ జాతీయ సంస్థలో సభ్యరాజ్యాలు కేవలం తమ జాతీయ రంగానికే పరిమితం కాకుండా ఐరోపా స్థాయిలో జరిగే నిర్ణయ-నిర్మాణంలో కూడా పాల్గొంటాయి. వ్యాపారాలు, విత్తము, ఉత్పత్తులు, నిపుణులు, ఆలోచనా పరిజ్ఞానం, చిహ్నాలు మొదలైనవి ప్రపంచంలో అన్ని ప్రాంతాలకు చేరే స్వాతంత్ర్యం మరింతగా పెరిగింది. దీనికి European Union విధానాలు, ప్రపంచ ఆర్థిక విధానంలో చోటుచేసుకున్న అభివృద్ధి పరిణామాలే కారణం. ఆర్థిక జీవనానికి సంబంధించిన సమస్త రంగాలను తనలో విలీనం చేసుకొన్న ప్రపంచీకరణతో జాతీయ రాజ్య విధానంకు అతీతంగా నిర్మింపబడిన ప్రపంచ రాజకీయ విధానం సరితూగదు. జాతీయ రాజ్య భవిష్యత్తు ఇటు ఉపజాతీయతావాదానికి - అటు ఉద్యోగి బృందంతో నిబంధనాత్మక పాలన అమలుచేసే ఆధిక్య జాతీయ పాలనకు మధ్య సమతౌల్యంగా మిగిలిపోతుంది.

1945 ఉత్తరార్థ కాలంలో (Post period) జాతీయరాజ్యాలు తమ దేశీయ ఆర్థిక కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాయి. దీనికి కారణం మారకం రేటుల్లో స్థిరత్వం, అంతర్జాతీయ నిబంధనలతో సమకూడిన స్వేచ్ఛా వ్యాపారాలే అని చెప్పవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో ఒక నూతన నిబంధనాత్మక పాలనా వ్యవస్థ నిర్మించటానికి జాతీయ రాజ్యాల ఆమోదంతోపాటు సార్వభౌమత్వపు చట్టబద్ధత అవసరం అయ్యేది.

## 1.3. జాతీయతకుండే సార్వభౌమత్వపు అధికారం - అపోహగాని వాస్తవం కాదు (Nations Claim to Sovereignty has been more Myth than Fact):

రాజ్యాలు ఏనాడు సర్వాధికారిగా, సర్వ సమర్థంగా వ్యవహరించలేదు. అంతర్జాతీయ సంస్థల, వ్యవస్థల స్థాపనకై తమ ఆమోదాన్ని తెలపటం, దేశాల మధ్య సంధులు, ఆమోదాలు చేసికొనుట, కేంద్ర, ప్రాంత, స్థానిక ప్రభుత్వాలకు, గుర్తింపు గల సంస్థలకు అధికారాలను ఎగువస్థాయికి, దిగువస్థాయికి బదిలీ చేయగల అధికారమే సార్వభౌమత్వంగా భావించబడింది. ప్రభుత్వాలకు చట్టబద్ధత కలిగించుటలోను, అధికారాల పంపిణీలోను జాతీయ రాజ్యాలు సముచిత స్థానం పొందాయి. ప్రజాస్వామికంగా నిలచి, తన విధానాలకు, నిర్ణయాలకు ప్రజాదరణ ఉందని నిరూపించగలశక్తి ఉన్నంతవరకే ఆయా రాజ్యాలు సమర్థవంతంగా పనిచేస్తాయి.

తమ అంతర్గత సమాజాల వ్యవహారాల నిర్ధారణలో జాతీయ రాజకీయ వ్యవస్థల సామర్థ్యం కొంతవరకు తగ్గింది. అయినా నియమ నిబంధనలు విధించుటలో తమ కేంద్రీకృత స్థానాన్ని నిలుపుకొన్నాయి. అట్టి నియమ నిబంధనల పరిధిలోనే భిన్న రాజకీయ సంఘాలు, సామాజిక సంస్థలు తమ కార్యకలాపాలు నిర్వహించాయి. ఇది సాంప్రదాయక బద్ధ సార్వభౌమత్వము కాదు. రాజ్యాలు బహుతావాదాన్ని అనుసరించాయి. అయినా అట్టి రాజకీయ సమాజం తమ ప్రజలకు సమన్యాయం అందచేయాలంటే తప్పనిసరిగా ప్రభుత్వాధికారం పొంది తీరాలి.

దేశ ప్రజలందరి ఏక మొత్తపు ఆమోదంతో నిర్మింపబడే అధికారయుత రాజకీయ వ్యవస్థయే జాతీయ రాజ్యము. అది ఒక బలమైన రాజకీయతకు, సాంస్కృతికతకు గుర్తింపుగా నిలుస్తుంది. నిర్ణయ - నిర్మాణం జాతీయ స్థాయిని దాటి అంతర్జాతీయ సంస్థలకు, ప్రాంతీయ సంస్థలకు చేరింది. ఈ కారణంగా ప్రజా జీవన సరళిలో ప్రత్యక్ష మార్పులొచ్చాయి. అయినా అధిక సంఖ్యాకుల భావాలలో ఏ మార్పు రాలేదు. జాతీయ రాజ్యాల రాజకీయ సంస్థలపై ఆధారపడటం, వాటి నుండి ప్రయోజనాలను, సేవలను ఆశించడం జరుగుతూనే ఉంది. ప్రజాదరణ, ప్రజా విధేయతలు కొనసాగుతూనే ఉన్నాయి.

విధానాల ఆమోదంలోను, వీటి అమలులోను రాజ్యం సమర్థత ప్రశ్నార్థకంలో పడినప్పటికీ జాతీయతకు, చారిత్రకతకు, ప్రాదేశికతకు, సాంస్కృతికి చిహ్నముగా నిలుస్తోందనేది తిరుగులేని సత్యము. 21వ శతాబ్దిలో అవి ముఖ్యమైన సమస్యలు - ప్రభుత్వ విభాగాలపై స్పష్టమైన నిర్వచనము - వీటికి నిర్ధారిత పరిమాణం లోపించుట, ప్రాదేశికత వంటి భావనల కొనసాగింపు ఔచిత్యం, వీటి చట్టబద్ధత. అయితే రెండు జర్మనీల ఏకీకరణ, రెండు కొరియాలు త్వరలో ఒకే జాతిగా ఏకత్వం పొందే దిశ

పయనించడం వంటి సంఘటనలు జాతీయ రాజ్యపు అంతర్ధాన సిద్ధాంతాన్ని నిరాకరింప చేస్తున్నాయి. అనేక రాజ్యాలలో జాతుల సంఘర్షణలు, పోరాటాలు, ఉద్యమాబవలు పెరగటానికి వారిలో తమకై ప్రత్యేక జాతీయ రాజ్యాలు కావాలనే బలీయమైన కోరికే కారణమని చెప్పవచ్చును.

## 1.4. సారాంశం :

ఇన్ని లోపాలు, అవాంతరాలున్నప్పటికీ, ఆశ్చర్యజనకంగా జాతీయ రాజ్యము ఒడిదుడుకులను తట్టుకునే శక్తిని ప్రదర్శించింది. 19వ శతాబ్దపు వలస విధానపు సామ్రాజ్యాల నుండి విముక్తి పొందిన ప్రతీ దేశము ఒక జాతీయ రాజ్యంగా అవతరించింది. అదేవిధంగా Soviet Union విచ్ఛిన్నత కారణంగా విడివడిన దేశాలు కూడా అదే మార్గాన్ని అనుసరించాయి. ఆర్థిక రంగ ప్రపంచీకరణ, దానిననుసరించే సమాచార-సాంకేతిక రంగ విప్లవం నుండి జాతీయ రాజ్యము బహుశా తనను కాపాడుకొని మనుగడ కొనసాగిస్తుంది. అయితే దేశీయాంగ విత్త విధానం, ద్రవ్యవిధానం, విదేశాంగ ఆర్థిక విధానం, అంతర్జాతీయ వ్యాపారం పై నియంత్రణ, యుద్ధ నిర్వహణ వంటి విషయాలలో జాతీయ రాజ్యం కొన్ని మార్పులకు గురి అవుతుంది. జాతీయ రాజ్యాలు ప్రపంచంలో బలమైన రాజకీయ వ్యవస్థలుగా కొనసాగుతాయి. అంతర్జాతీయ రాజకీయాల రూపురేఖల తీరు తెన్నులను తీర్చిదిద్దుటలో జాతీయరాజ్యాల ప్రయోజనాలు, లక్ష్యాలు, సామర్థ్యాలు ప్రధానపాత్ర వహిస్తాయి.

తాము నిర్వహించే పాత్ర స్థాయి తగ్గినప్పటికి, అనేక మార్పులొచ్చినప్పటికి అంతర్జాతీయ సంబంధాలలో జాతీయరాజ్యాలు ప్రధాన నటులుగా వ్యవహరించడం తప్పనిసరి. అంతర్జాతీయ విధానం నిత్యం మార్పులు పొందే స్థితికి చేరుకుంది. అనేక అంతర-ప్రభుత్వ వ్యవస్థలను ఆమోదించి, వాటిని వృద్ధి చేయడం ద్వారాను, జాతీయుల మధ్య లేక ప్రజలకు-ప్రజలకు మధ్య లేక వేరే ఇతర విధంగా అవతరించే అనేక ప్రభుత్వేతర సంస్థల ఎడల, ఉద్యమాల ఎడల సహనభావము ప్రదర్శిస్తూ జాతీయ రాజ్యాలు తమ స్థానాన్ని నిలుపుకొంటున్నాయి. ఈవిధంగా అవతరించి, వృద్ధి చెందిన నూతన నటులు తమ సభ్యరాజ్యాల సార్వభౌమతకు ఆశ్రయమిస్తూ వారి అస్తిత్వాన్ని నిలుపుకొనుటలో సాయపడుతున్నాయి. ఇంకొకవైపు ఈ నూతన నటులు అంతర్జాతీయ వ్యవస్థలో అంశాలుగా రూపొందుతూ తమ తమ ప్రత్యేక ప్రయోజనాల పరిరక్షణలోను, అంతర్జాతీయ సమాజ ప్రయోజనాల సాధనలోనూ చురుకుగా వ్యవహరిస్తూ జాతీయ రాజ్యాలను ఒక విధంగా నిర్వీర్యం చేస్తున్నాయి.

## 1.5. నమూనా ప్రశ్నలు :

1. జాతీయ రాజ్య వ్యవస్థలను, వాటి ఆర్థిక ప్రతిపత్తి గురించి వివరించండి.
2. జాతీయరాజ్య స్వతంత్ర ప్రతిపత్తికి ఎదురవుతున్న సవాళ్ళపై విమర్శనాత్మక వ్యాసాన్ని వ్రాయండి.
3. జాతీయరాజ్య వ్యవస్థలపై నూతన ప్రభావాలను వివరించండి.
4. జాతీయ రాజ్యాలు, వాటి ప్రతిపత్తిని కోల్పోక తప్పదు అంగీకరిస్తారా. చర్చించండి.

## 1.6. చదువదగిన గ్రంథాలు :


| | | | |
|---|---|---|---|
| 1. | Hains Morgenthau | : | Politics among Nations |
| 2. | Raymond Cohen | : | International Politics - The Rule of the Game |
| 3. | R.C. Macridis | : | Foreign Policy in World Politics |
| 4. | Marget Light and | : | International Relations A.J.R. Groom (ed) |
| 5. | John Spanier | : | Games Nations Play |
| 6. | Jayantanuja Bandopadhyaya | : | North over South : A Non-western |
| 7. | Mohammed Ayud (ed) | : | Control and Intervention in Third World |
| 8. | Trevor Taylor | : | Approaches and Theory in International Relations. |


అనువాదం : అపర్ణ - ప్రొఫెసర్ మీనా ప్రసాద్

పాఠం - 2

# అంతర్జాతీయ రాజకీయాల భావనలు

## (Concepts of International Relations)

**2.0. లక్ష్యం :**

అంతర్జాతీయ రాజకీయ అధ్యయనంలో 'శక్తి' భావన చాలా ప్రధానమైనది, వివాదాస్పదమైనది, అత్యవసరమైనది. శక్తి యొక్క మూలకాన్ని, సమతౌల్యాన్ని, సమతౌల్యపు లక్షణాలను తెలుసుకొనుట ఈ పాఠం యొక్క లక్ష్యం.

**విషయసూచిక :**


2.1. శక్తి

2.1.1. శక్తి మూలకాలు

2.1.2. జాతీయశక్తి మూల్యాంకనము

2.2. జాతీయ ప్రయోజనం

2.2.1. జాతీయ ప్రయోజనపు అంతస్సూచనలు

2.3. శక్తి సమతౌల్యం

2.3.1. శక్తి సమతౌల్య లక్షణాలు

2.3.2 శక్తి సమతౌల్య భావన - అంచనా

2.4. శక్తి శూన్యత

2.5. సారాంశం

2.6. నమూనా ప్రశ్నలు

2.7. చదువదగిన గ్రంథాలు


**2.1. శక్తి (Power) :**

అంతర్జాతీయ రాజకీయాల అధ్యయనంలో 'శక్తి' భావన అత్యంత ప్రధానమైనది. అదేవిధంగా అత్యంత వివాదాస్పదమైనది. శక్తి అనేది రాజకీయాలకు అత్యవసరమైన మూలకము. శక్తి కొరకై పోరాటాలు సర్వకాలాలకు సార్వజనీనము. ఇది వాస్తవ పూర్వక అనుభవమని, కాదనలేని సత్యమని Morgenthau అభిప్రాయం. ఇతరుల మనస్సుపై, వారి చర్యలపై ప్రభావితం చేయగల సమర్థతయే శక్తి అని అతని భావన. Palmer and Perkins శక్తి అనే పదం వాడటంలో ప్రభావం, బల ప్రయోగం, సామర్థ్యాలను సూచించడం జరిగింది. తాము కోరుకునే విధంగా అవతల వ్యక్తులు పనిచేసేటట్లు నియంత్రించగల యోగ్యత లేక సమర్థతయే 'శక్తి' అని విశాల దృక్పథంలో వివరించవచ్చు.

ఇతర రాజ్యాలను లేక భవిష్యత్ పరిణామాలను అంతర్జాతీయ సంబంధాలలో నియంత్రించగల లేక ప్రభావితం చేయగల సమర్థతయే 'శక్తి' అని నిర్వచింపవచ్చు. దేశీయాంగ లక్ష్యాలకు అనుకూలంగా ఇతర నటుల ప్రవర్తనను ప్రభావితం చేయగల సమర్థతను సాధించగల బలము లేక యోగ్యత పొందే మార్గమే 'శక్తి' అని అనేకమంది మేధావులు యోచించారు. జాతి ప్రతిష్ఠ

ప్రాదేశిక పరిరక్షణ, దేశ భద్రత వంటి లక్ష్యాల సాధనకు లేక పరిరక్షణకు ద్రవ్యము మాదిరిగా శక్తి అనేది ఒక సాధనమని మరికొందరు భావించారు. అనునయింపు, పారితోషికం, బెదిరింపు, బలప్రయోగం వంటి ప్రభావితాయుత సాంకేతిక యుక్తులను రాజ్యం ప్రదర్శించి తన గమ్యాలను చేరే ప్రయత్నం చేస్తుంది.

### 2.1.1. శక్తి మూలకాలు (Elements of Power) :

ఇతర నటుడు లేక నటుల సందర్భంగా శక్తి వినియోగించే పరిస్థితులను బట్టి శక్తి మూలకాలన్నింటినీ - అనగా సైనికపర సమర్థత, ఆర్థిక వనరులు, జనపరిమాణం మొదలైనవి సందర్భానుచితంగా తీసుకుని జాతీయశక్తి అంచనా వేయబడుతుంది. సైనిక శక్తి అధికంగా ఉంటే ఆ రాజ్యం చాలా శక్తివంతంగా తోచవచ్చు. శత్రురాజ్యం మరింత బలమైనదైనపుడు లేక సంఘర్షణ స్వభావం వేరే విధంగా ఉన్నపుడు ఈ శక్తి చాలకపోవచ్చు లేక అసందర్భంగా తోచవచ్చు. ఎవరిపైన శక్తి? ఎందుకొరకు శక్తి? అనే ప్రశ్నలకు దొరికే జవాబులే ఆ శక్తి పరిమాణాన్ని నిర్ధారిస్తాయి.

శక్తి అనేది చారిత్రక పరంగా సైనిక సమర్థతతో అనుసందింపబడింది. అయితే ఒకే ఒక శక్తి మూలకంతో జాతీయశక్తిని నిర్ధారింపలేము. ఒక పని చేయటానికి గల సమర్థత, వాస్తవంగా అట్టి సమర్థతను వినియోగించటం అనే రెండు సందర్భాలలోను శక్తి అనే పదాన్ని వాడటమే అసలు సమస్య. రాజకీయపరంగా ఒక దేశంలో ఉన్న ప్రభుత్వం యొక్క సమర్థత - మనస్తత్వపరంగా జాతీయ ఏకతలు - ఈ రెంటికి గల పరస్పర సంబంధాలవంటి అనేక విషయాలపై వాస్తవంగా రాజ్యం తన శక్తిని వినియోగించే సమర్థత ఆధారపడుతుంది.

శక్తి మూలకాలు అనేక తీరనదులుగా విభజింపబడినాయి. విశాల దృక్పధంలో శక్తిని మూడు తరగతులుగా విభజింపవచ్చు. 1. సహజశక్తి 2. సాంఘిక శక్తి 3. భావాత్మక శక్తి. మొదటి తరగతి శక్తికి చెందేవి : భౌగోళికత, వనరులు, జనాభా. రెండవ తరగతికి చెందేవి : ఆర్థికాభివృద్ధి, రాజకీయ నిర్మాణం, జాతీయ సాంస్కృతి - సుస్థితి. మూడవ వర్గానికి చెందేవి : భావసంపద, మేధా సంపత్తి, జ్ఞానవంతమైన నాయకత్వం. ఎంత విపులంగా జాతీయశక్తి మూలకాలను వివరించినప్పటికి వాటిని ఒక దాని నుండి ఒకదానిని వేరుచేయటం కృత్రిమంగా ఉంటుంది. జాతీయ లక్ష్యాల సాధనలో ఈ మూలకాలన్నీ సమిష్టి వనరులుగా పనిచేస్తాయి.

పై విషయాలన్నింటితో అతి సన్నిహితంగా ఉండే విషయం - జాతీయ శక్తి నిరంతరం చలనం పొందుతుందే గాని స్థిరంగా ఉండదు. శక్తి సంబంధాలు, శక్తి కారకాలు ఏవైనా మార్పుల కతీతం కావు. గత శతాబ్దిలో ముఖ్యంగా సైనికపర సాంకేతికతలలో వచ్చిన శీఘ్రమైన మార్పుల వలన ఈ చలనం అనేది మరింత వేగవంతం అయింది. U.S.A జరిపిన అణువిస్ఫోటనతో ఆ రాజ్యం శక్తి స్థాయిలో గొప్ప మార్పు వచ్చింది. యుద్ధ స్వభావం మారింది. అంతర్జాతీయ సంబంధాల నిర్వహణలో మార్పులొచ్చాయి. అదేవిధంగా ఒక యుద్ధంగాని, విప్లవం గాని శక్తి స్థాయిలో మార్పులు తేవచ్చు. రెండు ప్రపంచ యుద్ధాలు ఐరోపా రాజ్యాలలో బీభత్సాన్ని కలిగించాయి. అవే యుద్ధాల ఫలితంగా U.S.A., USSR లు అగ్రరాజ్యస్థాయికి చేరుకున్నాయి. అభివృద్ధి చెందుతున్న ప్రపంచ రాజ్యాలను వలస విధాన నిర్మూలన దిశగా నడిపించాయి. మూడు వందల సంవత్సరాలపైబడి స్థిరంగా బలపడిపోయిన ఈ వలస విధానం 50 సంవత్సరాలలోపే పూర్తిగా పెకలించబడింది. ఆర్థికాభివృద్ధి కూడా ఒక రాజ్యపు శక్తి స్థాయిలో వేగవంతంగా మార్పులు తేగలదు. 1945 అనంతరం జర్మనీ, జపాన్‌లే దీనికి ఉదాహరణలు. నూతన వనరుల అన్వేషణ లేక విచక్షణారహిత వనరుల వినియోగం వలన కూడా శక్తి సమతౌల్యం మారుతుంది. తరిగిపోతున్న చమురు నిల్వలపై నియంత్రణ ద్వారాను, చమురు ఉత్పత్తిదారుల సంఘముగాను తన సమర్థతతో నాటకీయపరమైన మార్పులకు OPEC ప్రధాన కారణంగా నిలచింది.

### 2.1.2. జాతీయ శక్తి మూల్యాంకనము (The Evaluation of National Power) :

జాతీయశక్తి మూల్యాంకన చేయుట చాలా కష్టమైన పని. అనేక అస్పష్టమైన కారణాల వలన, ఒక రాజ్యము యొక్క శక్తిని అంచనా వేయడం ఎలా? అనే ప్రశ్నకు తగిన జవాబు లేదు. ఎలా అంచనా వేయాలన్నా కొన్ని అవాంతరాలున్నాయి : 1. శక్తి సాపేక్షికత 2. శక్తిపరంగా అంచనాలకు - వాస్తవాలకు గల అంతరం 3. శక్తి స్పష్టత. ప్రపంచ రాజకీయాలలో ఒక రాజ్యం పూర్తి సామర్థ్యం దాని జాతీయ శక్తితో సమం అని భావించడమైనది.

శక్తి మూలకాలన్నీ పరస్పరం కలిసిపోయి ఉండటం ఒక ప్రధాన సమస్య. జాతీయ శక్తి మూలకాల విషయంలో రెండు ముఖ్యమైన ప్రశ్నలున్నాయి. విభిన్న మూలకాల సాపేక్షిక ప్రాధాన్యత ఎట్టిది? అనేది మొదటి ప్రశ్న. రాజ్యపు శక్తికి ఏది సూచిక? అనేది రెండవ ప్రశ్న. శక్తిని అంచనా వేయటంలో మూడు చిత్రమైన పొరపాట్లు జరుగుతాయని Morgenthau అన్నాడు. కేవలం ఒకే ఒక్క రాజ్యపు శక్తి సాపేక్షికత అంచనాకు అందదు. శక్తి కూడా అన్నింటి మాదిరిగా సందర్భానుసారంగాను, సాపేక్షికంగాను ఉంటుంది. గతంలో ఏదో ఒక సమయంలో నిర్ధారిత పాత్ర పోషించిన ఏదో ఒక శక్తికారకం అనునిత్యం స్థిరంగా, శాశ్వతంగా ఉంటుందని భ్రమపడటం రెండవ పొరపాటు. భౌగోళికపర కారకానికి తిరుగులేదని కొందరు రచయితలు భావించారు. ఈ శక్తి కూడా సమయానుకూలంగా మార్పు చెందుతుంది. మొదటి ప్రపంచ యుద్ధ ప్రారంభం నాటికి సముద్రజలాలపై బ్రిటన్‌కు తిరుగులేని ఆధిపత్యం ఉండేది. రెండవ ప్రపంచ యుద్ధ సమాప్తికి రెండవ స్థానానికి బ్రిటన్ దిగజారింది. ఏదో ఒక కారకానికి నిర్ధారిత స్థానాన్ని (పాత్రను) ఆపాదిస్తూ మిగిలిన ఇతర కారకాలను విస్మరించటం మూడవ పొరపాటు. అన్ని కారకాలకు ఒకే స్థానం ఉండదు. ఏ ఒక కారకం తనంతటతానుగా సంపూర్ణం కాదు. శక్తి కారకాలన్నీ పరస్పరాధారితాలు, పరస్పర సంబంధితాలు. ఉదాహరణకు, అధిక జనసంఖ్య కల దేశంలో ఆర్థికాభివృద్ధి లోపించినపుడు అది ఆ రాజ్యపుశక్తి హీనత అనవచ్చు. అయినా విభిన్న శక్తి మూలకాల సాపేక్షిక ప్రాధాన్యతను సార్వత్రికరించడం అసాధ్యమేమీ కాదు. జనసంఖ్య, రాజకీయ నిర్మాణం, ఆర్థికపర ఉత్పత్తి, సామర్థ్యాలతో సరిపోల్చితే జాతీయ వనరులు, భౌగోళికత, సుస్థితులు దిగువ స్థాయిలో ఉంటాయని Organski భావించాడు. రాజకీయ నిర్మాణ ఆధునికీకరణ, పారిశ్రామికీకరణలు ఒక రాజ్యం యొక్క శక్తిని పెంచగలవు. ఆర్థిక పురోభివృద్ధి కొనసాగింపు, ప్రభుత్వపు సమర్థత, రాజకీయ సంబంధంగా ఏర్పరచుకొనే మైత్రులు, సంపదలు ద్వారా రాజ్యం తన శక్తిని అధికం చేసుకోవచ్చు.

రాజ్యాలు శక్తిని పొందటానికి, పోగొట్టుకొనటానికి ప్రత్యేకంగా నిర్ధారిత నియమం అంటూ ఏమీ లేదు. దేశాల ఉన్నతి, పతనాలపై నియంత్రణ అంటూ ఏమీ లేదు. నూతన పరిస్థితులు, సవాళ్ళను ఎదుర్కొనే సందర్భంలో తన వ్యవస్థలలో సర్దుబాట్లు చేసికునే సమర్ధత, విధానాలను సరిచూచుకునే సమర్ధత, భావాలను మార్చుకొనే సమర్ధతలపై ఒక రాజ్యం ఖ్యాతి కొనసాగటం అనేది ఆధారపడుతుంది. అదేవిధంగా శక్తి సంబంధితం చలనం చెందుతుందేకాని ఎప్పుడు ఒకేలా స్థిరంగా ఉండజాలదు.

కేవలం జాతీయశక్తి మూలకాల ప్రస్తావనతోనే జాతీయ శక్తిని నిర్వచింపడం సాధ్యపడదని Palmer and Perkins అభిప్రాయం. సైనికపరంగా వ్యక్తం అయ్యేదే శక్తి అని Herold Sproot and Margaret భావించారు. Morgenthau రాజకీయశక్తినే శక్తిగా సూచించాడు. ఈ కారణంగా ఒక నిర్దిష్ట పదజాలంలో శక్తి నిర్వచింపబడదు. అది సరిపోల్చతగినది. నిత్యం మార్పులకు లోనవుతుంది. అది ఒక సాపేక్షిక భావన. ఇతర కారకాలతో సరిపోల్చవచ్చు.

### 2.2. జాతీయ ప్రయోజనం (National Interest) :

జాతీయ ప్రయోజనం అనే పదము అంతర్జాతీయ విధానంలో అత్యంత ప్రధానమైన భావన. "మనకు శాశ్వత మిత్రులు లేరు. మనకు శాశ్వత శత్రువులు లేరు. మన ప్రయోజనాలు శాశ్వతం. ఆ ప్రయోజనాలను అనుసరించడం మన బాధ్యత"

అని Lord Palmerston ఉద్దేశించాడు. ఈ భావనకు Morgenthau and Arnold వంటి రాజనీతి శాస్త్రజ్ఞులు, రాజకీయవేత్తలు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. అయితే ఈ భావాన్ని వ్యతిరేకించేవారిలో అతి ముఖ్యుడు అమెరికా అధ్యక్షుడు Woodrow Wilson. అతని మాటలలో, "జాతీయ ప్రయోజనాల ఆధారంగా రాజ్యపు విదేశాంగ విధానాన్ని నిర్ధారించటం ప్రమాదకరం. మనలను నిర్దేశించగలిగేది సుస్థిరతే కాని అవశ్యకతలు కాదు" అనే నియమాన్ని నిర్లక్ష్యం చేసే సాహసాన్ని చేయలేము. చేరవలసిన ఏ స్వార్థపూరిత గమ్యాలు మనకు లేవు".

## 2.2.1. జాతీయ ప్రయోజనం అతస్సూచనలు (Implications of National Interest) :

జాతీయ ప్రయోజనం ఒక సందిగ్ధమైన భావన అని అనేక మంది రచయితలు పేర్కొన్నారు. అది ఒక అసాధారణ, నిరాకార, అస్పష్ట భావన. సందర్భాన్ని బట్టి ఆ భావన అర్థం మారుతూ ఉంటుంది. దీని స్పష్టమైన అర్థము నిర్ధారించుటలో రచయితలలో ఏకాభిప్రాయం లేదు. జాతీయ ప్రయోజనం అనే భావన నిష్పక్షపాతంగా, శాస్త్రీయపరంగా వాస్తవంలో నేటివరకు నిర్వచింపబడలేదు. అయితే రచయితలు ఈ భావనను వివరించే ప్రయత్నాలు చేసారు. Padelford, Lincoln, Olvey మొదలగు రచయితలు అభిప్రాయంలో జాతిసంక్షేమం, రాజకీయ విశ్వాసాలకు తగు భద్రత, జాతీయ జీవన విధానం, ప్రాదేశిక సమగ్రత - దాని పరిరక్షణ మొదలగు ప్రాథమిక సామాజిక విలువలలో జాతీయ ప్రయోజనాలు కేంద్రీకరింపబడి ఉంటాయి. ఏ రాజకీయ సాంప్రదాయాల ఆధారంగా, సంపూర్ణ సాంస్కృతిక సందర్భాల పరిధిలో తన విదేశాంగ విధానం రూపొందించుకుంటుందో అవే ఆ రాజ్యం యొక్క జాతీయ ప్రయోజనాలను నిర్ణయిస్తాయని Morgenthau వివరించాడు. భిన్న రచయితలు, భిన్న భావాలతో జాతీయ ప్రయోజనం భావనను ఉదహరించారు. ఈ భావనను అనేక విధాలుగా వర్గీకరించారు. Joseph Frankel తన రచన "National Interest" లో 4 రకాల వర్గీకరణ వివరించారు. 1. అభిలాషాత్మకం 2. నిర్వహణాత్మకం 3. వివరణాత్మకం 4. వివాదాత్మకం. మంచి జీవన విధానంపై ఆసక్తి, ఆదర్శాత్మక లక్ష్యాలను వీలైనంతవరకు సాధించాలనే తపన జాతీయ ప్రయోజనం యొక్క అభిలాషాత్మక రూపకం అనవచ్చు. వాస్తవికంగా అనుసరణలో ఉన్న మొత్తం ప్రయోజనాలు, విధానాలే నిర్వహణాత్మకం అని భావించవచ్చు. విదేశాంగ విధానం వివరణ, అంచనా, హేతుకత లేక విమర్శలను జాతీయ ప్రయోజనం భావన యొక్క వివరణాత్మక లేక వివాదాత్మక వర్గీకరణ అనవచ్చు.

అర్థం, విషయ సూచికలపై ఉన్న భిన్నత్వాలపై విసుగు పొందిన Raymond Aron జాతీయ ప్రయోజనం అనే భావన ఉనికినే పూర్తిగా నిరాకరించాడు. ఇదే అపనమ్మకవాదాన్ని James Rosenau కొనసాగించాడు. నిర్వచించటంలో అనేక కష్టాలున్నప్పటికి, జాతీయ ప్రయోజనం భావనపై విదేశాంగ విధాన రూపకల్పన జరుగుతుందనే ఒక సార్వత్రిక భావన వ్యాప్తిలో ఉంది. అంతర్జాతీయ ప్రవర్తన వర్ణించుటలో, వివరించుటలో, భవిష్యత్తును సూచించుటలో, నిర్ధారించుటలో జరిగే ప్రయత్నాలన్నింటికి జాతీయ ప్రయోజనం అనే భావనే ప్రధాన బిందువుగా ఉంటుంది.

జాతీయ ప్రయోజనం వివరణలలో భిన్నత్వం ఉన్నప్పటికి దీని అంతర్భాగం మాత్రం ఒక్కటే. అన్ని రాజ్యాలు కోరుకునేవి, అన్వేషించేది తమ జాతీయ భద్రత, రాజకీయపర స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్రత. ద్వితీయ స్థానంలో తమ ఆర్థిక ప్రయోజనాల పెంపుదలను కాంక్షిస్తాయి. అనగా వ్యాపార, వాణిజ్య రంగాలలో సానుకూల పరిస్థితుల సాధన, వీటి పరిరక్షణ. భద్రత, ఆర్థికాభ్యుదయాలు ప్రధాన స్థానంలో ఉంటాయి. వీటితోపాటు జాతీయ ప్రయోజనంలో ఇతర మూలకాలు కూడా కలిసి ఉంటాయి. పరస్పరం పోటీపడుతూ అనేక సవాళ్ళు ఈనాడు జాతీయ ప్రయోజనాలకు ఎదురౌతున్నాయి. అవి : ప్రాంతీయ ప్రయోజనాలు, ప్రపంచ ప్రయోజనాలు ఇంకా ఉప-జాతీయతా ప్రయోజనాలు.

## 2.3. శక్తి సమతౌల్యము (Balance of Power) :

శక్తి సమతౌల్య సిద్ధాంతం జాతీయ రాజ్యాల మధ్య సంబంధాలను సాంప్రదాయ బద్ధంగా వివరిస్తుంది. ఈ సిద్ధాంతం అంతర్జాతీయ సంబంధాలకు ప్రధాన ఆధారిత సూత్రము. రాజనీతిశాస్త్రంతోపాటు భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, ఆర్థికశాస్త్రం, సామాజికశాస్త్రం వంటి అనేక విజ్ఞాన శాస్త్రాలలో ఈ సమతౌల్యతా భావన వాడబడింది. యాంత్రిక సంబంధ రంగం నుండి ఒక రూపకంగా ఈ భావం తీసుకొనబడింది.

శక్తి సమతౌల్యం ఒక పురాతన వ్యవస్థ. ఈ భావన ప్రాచీన గ్రీసులో అమలులో ఉండేదని David Hume వివరించాడు. శక్తి సమతౌల్యం ఆధునిక అభివృద్ధికి మూలం ఈనాటి అభివృద్ధితో ముడిపడి ఉంది. జాతీయ రాజ్యాల అభివృద్ధితోపాటు ఐరోపా అంతటా అది అతి త్వరగా విస్తరించింది. దౌత్య విధానానికి మౌలిక సూత్రంగా మారింది. బహుళ రాజ్య వ్యవస్థలో ఉండే శక్తి పంపిణీ వలన ఏ ఒక్క రాజ్యంకు ఏ నష్టం కలగకుండా ఇతర రాజ్యాలను విస్మయపరచలేము అని సూచించేదే శక్తి సమతౌల్య విధానం. దురాక్రమణ చేయ ప్రయత్నించిన ఏ రాజ్యమైన ఇతర రాజ్యాల నుండి సమిష్టిగా తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొంటుందనే భావాన్ని నిరంతరం కలుగచేసేదే శక్తి సమతౌల్యమని Quincy Wright వివరించాడు. అనేక రాజ్యాల మధ్య దాదాపు సరిసమానంగా శక్తి పంపిణీ చేయబడిందనే వాస్తవ స్థితిగతులను సూచిస్తుందని ఈ సిద్ధాంత ప్రతిపాదకులలో చిరపరిచితుడైన Morgenthau అభిప్రాయం. చారిత్రకంగా ఈ సిద్ధాంత సూత్రీకరణ ఒక సార్వత్రిక నియమంగా నిలచింది. అదేవిధంగా రాజనీతికి ఈ సిద్ధాంతం ఒక ప్రాథమిక న్యాయసూత్రం అని Martin Write ఉదహరించెను. అంతర్జాతీయ రాజకీయాలలో రాజ్య సంబంధిత నిరోధ సమతౌల్య విధానం (System of Checks and Balances) ఆచరణే శక్తి సమతౌల్య సిద్ధాంతమని చెప్పవచ్చు. "అధికారాన్ని నిరోధించటానికి అధికారముండాలి" (There should be power to check power) అనే సూత్రం పై శక్తి సమతౌల్యం ఆధారపడింది.

'శక్తి సమతౌల్యం' ఒక అస్పష్టమైన భావన. దానికి రెండు ప్రత్యేకార్థాలున్నాయి. కొన్ని సందర్భాలలో అధికార సమస్థితిని సూచిస్తుంది. మరికొన్ని సందర్భాలలో అధికార ఆధిక్యతను (Preponderance) సూచిస్తుంది. ఏది ఏమైనా వాస్తవంలో రాజ్యాలన్నీ తమకనుకూలంగా ఉండే సమతౌల్యం పైనే ఇష్టతగా ఉంటాయి.

Quincy Wright రెండు రకాల వర్గీకరణ చేసెను : 1. నిశ్చల శక్తి సమతౌల్యం 2. చంచల శక్తి సమతౌల్యం. పరస్పర సంబంధంగా కొన్ని స్వతంత్ర ప్రభుత్వాలు సహజీవనం కొనసాగించే స్థితిని తెలియచేసేది నిశ్చల శక్తి సమతౌల్యం. అట్టి నిశ్చల సమతౌల్యంను కొనసాగించటానికి తగిన విధానాల ఆచరణీయతే చంచల సమతౌల్యం. తప్పనిసరిగా రాజ్యాలు తమలో తాము ఒకరిపై ఒకరు ఆధిక్యత కొరకు, బలసంపదల వృద్ధి కొరకు నిత్యం సంఘర్షణకు లోనవుతాయనే భావమే ఈ సూత్రీకరణకు ఆధారం. Morgenthau ఈ పదానికి నాలుగు అర్థాలను వివరించెను :

ఎ. ఒక నిశ్చిత శక్తి పంపిణీని పొందటానికి ఉద్దేశించిన ఒక విధానం.

బి. అంతర్జాతీయ రాజకీయాలలో ఏ యదార్ధ పరిస్థితులనైనా తెలిపే ఒక వర్ణన.

సి. అంతర్జాతీయంగా దాదాపు సమంగా రాజ్యాల మధ్య శక్తి పంపిణీ.

డి. అంతర్జాతీయ సంబంధాలలో రాజకీయ శక్తి యొక్క ఏవిధమైన పంపిణీనైనా వర్ణించే ఒక పదము.

### 2.3.1. శక్తి సమతౌల్యపు లక్షణాలు (Characteristics of Balance of Power) :

1. మొదటిగా ఈ పదము సమస్థితికి ఒక సంకేతం. సమానంగా శక్తి పంపిణీని సూచిస్తుంది. అయితే అంతర్జాతీయ రాజకీయాలలో సమతౌల్యం అనేది శాశ్వత లక్షణం కాదు. 2 రెండవ లక్షణం - శక్తి సమతౌల్యం అనేది భగవత్ప్రసాదితం కాదు.

దౌత్యనీతిలో ఇది ఒక ఉపాయం మాత్రమే. 3. మూడు : శక్తి సమతౌల్యం యధాతధ స్థితిని అభిమానించినా, సమర్ధవంతంగా పనిచేయాలంటే ఎప్పటికప్పుడు మార్పులు పొందుతూ, చంచలంగా ఉండాలి. 4. నాలుగు : యదార్ధంలో శక్తి సమతౌల్యం అనేది ఎక్కడా ఉండదు.

శక్తి సమతౌల్యం అనేది అంతర్జాతీయ రాజకీయాలను క్రమబద్ధం చేయటానికి అమలుచేయబడే ఒక సందేహాస్పద విధానం. మైత్రులు - ప్రతి మైత్రులు, ఆయుధీకరణ - నిరాయుధీకరణ, జోక్యము - తాటస్థ్యం వంటి ప్రత్యేక సాధనాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరచుకొంది. అణు సంబంధిత పోటీతోను, ప్రచ్ఛన్నయుద్ధ ప్రచారాలతోను, ఆర్థిక సంబంధ మరియు సైనిక సంబంధ మద్దతులతోను శక్తి సమతౌల్యం మునపటి కంటె మరింత శక్తివంతంగాను, సాధనాపరంగాను ఆచరణలో ఉన్నది. నేటికి ఇది ప్రధానమైన సిద్ధాంత భావన. ఆయుధ నియంత్రణ, వ్యూహాత్మక స్థిరత్వ సాధన, రాజ్యాల పరస్పర నివారణ మొదలగు వాటి ఆధునిక విశ్లేషణలో ఈ సిద్ధాంతపు ఉపయుక్తత మరింతగా పెరిగింది.

### 2.3.2. శక్తి సమతౌల్య భావన - అంచనా (Balance of Power-Evaluation of the Concept) :

శక్తి సమతౌల్యం చిన్న రాజ్యాల స్వాతంత్ర్యాన్ని పరిరక్షిస్తుంది. శాంతిని కాపాడుతుంది. 1871-1914 సంవత్సరాల మధ్య కాలంలో 7 యుద్ధాలను నివారించింది. బహుళ రాజ్య విధానాన్ని కొనసాగించింది. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం అంతర్జాతీయ రంగంలో నూతన వికాసాల దృష్ట్యా శక్తి సమతౌల్యం తొందరలోనే పాతబడిపోతుందని కొందరు రచయితలు భావించారు. వర్తమానంలోను, భవిష్యత్తులోను విజయాలు సాధిస్తుందని మరికొందరు వాదించారు. జాతీయవాదం, పారిశ్రామిక వాదం, ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ చట్టం అభివృద్ధి, అంతర్జాతీయ వ్యవస్థల అవతరణ వంటి నూతన కారకాలు, ఆర్థిక రంగంలో రాజ్యాలు పరస్పరం ఆధారపడటం, వలసల సరిహద్దుల అంతర్ధానం మొదలైన వాటన్నింటివల్ల శక్తి సమతౌల్యం ఒక కష్టమైన విధానంగా మారింది. ఈ పరిస్థితుల వలన Earnest Haas, Appodorai వంటి రచయితలు ఈ విధానం పాతబడిందని భావించారు. ప్రపంచ శాంతికై మరింత శ్రేష్టమైన ప్రత్యామ్నాయాలను ప్రతిపాదించారు. అంతర్జాతీయ సమాజంలో జరిగే మార్పులు శక్తికుండే వాస్తవత్వాన్ని తప్పించలేదు - అనగా శక్తి నిర్వహణకు సాధనమే శక్తి సమతౌల్యం.

శక్తి సమతౌల్యం అంతర్జాతీయ సంబంధాల మౌలికాధారంగా కొనసాగుతోందని Quincy Wright, Carl Friedrich వంటి రచయితల అభిప్రాయం. సిద్ధాంత రీత్యా గర్హింపబడినప్పటికి అంతర్జాతీయ సమాజంలో రాజ్యవ్యవస్థ కొనసాగినంత కాలం, రాజ్యేతర సమీకరణలు జరిగినంతకాలం శక్తి సమతౌల్యం వాస్తవంలో అనుసరింపబడుతూనే ఉంటుంది. రాజ్యం చేసుకునే ఏ ప్రాంతీయమైన, అర్ధగోళమైన, ప్రపంచ వ్యాప్తమైన మైత్రికి ఈనాటికి శక్తి సమతౌల్య పరిశీలనే నియంత్రణాత్మక కారకంగా నిలచింది.

### 2.4. శక్తి శూన్యత (Power Vacuum) :

రెండవ ప్రపంచ యుద్ధానంతరం నాటి నుండి 'శక్తి శూన్యత' భావన వాడుకలోకి వచ్చింది. ఈ కాలంలో రెండు అగ్ర రాజ్యాలు అవతరించాయి. ప్రపంచంలో విభిన్న ప్రాంతాలలో తమ ప్రభావయుత స్థావరాల స్థాపనలో ఒకరినొకరు సమతౌల్య పరచటానికి నూతన ప్రక్రియల అన్వేషణ కొనసాగించాయి. 'శక్తి శూన్యత' సిద్ధాంతం ఆధారితంగా తమ చర్యలను సమర్ధించుకొన్నాయి. శక్తి శూన్యతను పూరించే నెపంతో ప్రతీ అగ్రరాజ్యం తన స్వయంశక్తిని పెంచుకుని ప్రత్యర్ధి శక్తిని సమతౌల్యం చేయటానికి, లేక తగ్గించే ప్రయత్నాలు చేసాయి.

ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో 'శక్తి శూన్యత' అనే పదాన్ని U.S. సృష్టించింది. Great Britain, Germany, France, Spain, Portugal, Holland వంటి సామ్రాజ్యాలు విచ్ఛిన్నమైనాయి. తమ వలసలకు స్వాతంత్ర్యాన్ని

అనుమతించాయి. ఈ నూతన స్వతంత్ర రాజ్యాలు తమ రాజకీయ, ఆర్థిక, సైనిక దుర్బలత్వాన్ని గుర్తించాయి. విదేశీ సహాయాన్ని ఆశించాయి. అగ్రరాజ్యాలుగా ఎదిగిన U.S., U.S.S.R. లకు ఇది ఒక సువర్ణావకాశం. రాజకీయ భద్రత, ఆర్థిక, సైనిక సహాయాల వంటి అత్యవసర అండదండలను నూతనంగా స్వాతంత్ర్యం సాధించిన చిన్నరాజ్యాలకు అందచేస్తాయి. సామ్రాజ్యాల విచ్ఛిన్నత వలన కలిగిన శక్తి శూన్యతను పూరించే ప్రయత్నాలు జరిగాయి.

Suez కు తూర్పు ప్రాంతం నుండి ఉపసంహరించుకోవాలని Britain నిర్ణయించుకొంది. ఇదే అవకాశంగా శక్తిశూన్యత భావనకు U.S. ఒక నిర్ధారిత రూపాన్నిచ్చింది. Indian Ocean లో తన యుద్ధ నౌకల ఉనికిని సమర్థించుకొనటానికి U.S. ఈ సిద్ధాంతాన్ని ఆవిష్కరించింది. తన నౌకలను ఉపసంహరిస్తే ఆ సువిశాల దుర్బల ప్రాంతంలో శక్తి శూన్యత కలుగుతుందని సమర్థించుకుంది. బ్రిటన్ దీర్ఘకాలిక ప్రయోజనాలను గాని, ప్రపంచశాంతి భద్రతలకు గాని ఎట్టి ప్రయోజనం చేకూరదు. U.S. ఉపేక్షిస్తే USSR అవకాశాన్ని తీసుకుంటుందని వాదించింది. క్లుప్తంగా చెప్పాలంటే శక్తి శూన్యతను సాకుగా తీసుకుని ఆ ప్రాంతంలో అమెరికా తన నౌకాస్థావరాన్ని సమర్థించుకుంది.

ఆ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్న India తదితర ప్రధాన సముద్రతీర రాజ్యాలు ఈ శక్తి శూన్యత సిద్ధాంతాన్ని తీవ్రంగా విమర్శించాయి, తిరస్కరించాయి. బ్రిటన్ ఉపసంహరణ వలన ఏ శక్తి శూన్యత కలగలేదని, అదే గనక జరిగితే అట్టి శూన్యతను స్థానిక శక్తులే పూరించాలి గాని విదేశీ శక్తుల వల్ల కాదు అని ఆనాటి భారత ప్రధాని ఇందిరా గాంధి 1966 May లో South East Asian దేశాల పర్యటన సందర్భంగా పేర్కొన్నారు. విదేశీ పాలకులు తమ ఆధీనంలో ఏ ప్రాంతాలనైనా వదలి వేసినపుడు వాటి రక్షణ బాధ్యతను ఆయా దేశాలే చేపట్టాలి అని 1968లో Swaran Singh అన్నారు. U.S. లో ఎగువసభ Congress కూడా ఈ సిద్ధాంతాన్ని ఆమోదించలేదు. ఇంత జరిగినప్పటికి U.S. Defence Department తన నౌకాబలాన్ని పెంచడం కొనసాగించింది. 1960 దశకం తొలిదశలోనే Indian Ocean ప్రాంతంలో శాశ్వత ప్రాతిపదికపై సైనిక స్థావరాల ఏర్పాటు అగత్యమని U.S. Defence Department పట్టుపట్టింది.

Indian Ocean ప్రాంతం నుండి వైదొలగే యోచనను Britain సవరించుకొన్నది. British Indian Ocean Territory (BIOT) నిర్మాణంలో 1965 లో బ్రిటన్‌లో కలసి సంయుక్తంగా రక్షణ స్థావరాల ఏర్పాటులో అమెరికా తన సహకారం అందించింది. బ్రిటన్‌తో ఒక ఒప్పందాన్ని అమెరికా కుదుర్చుకుంది. 50 సంవత్సరాల వరకు ఆ స్థావరాన్ని వినియోగించుకొనే హక్కులు పొందింది. స్థానిక మిత్రుల సహకారంతో అమెరికా ఆ ప్రాంతంలో చొరబడింది. Tumb and Abu Musa Islands ను ఆక్రమించటానికి అమెరికా, బ్రిటన్‌ల ప్రోద్బలంతో Shah of Iran తన సైనిక బలగాలను పంపించాడు. Hormuzstrait ను చేరే దారులు వారి స్వాధీనంలో ఉండేవి. Dhofar లో సామ్రాజ్య విధాన నిరసన ఉద్యమాన్ని అణచటానికి Sultanate of oman కు సైనిక బలగాలను పంపించాడు. Hormuzstrait కు దక్షిణంగా సముద్రతీరాలపై తన నియంత్రణ స్థాపించాడు. 1970 దశకం ఆరంభం నాటికి Indian Ocean కున్న అన్ని ప్రధాన ప్రవేశ మార్గాలను U.S. తన అధీనంలోకి తెచ్చుకుంది. అదేవిధంగా Atlantic Ocean కు ప్రవేశద్వారమైన Simons Town పైన, Persian Gulf కు దగ్గర రహదారి అయిన Masirah పైన Indian Ocean ప్రాంతానికి ప్రధాన కేంద్రమైన Diego Garcia పైన, Pacific ప్రాంతానికి ప్రధాన రహదారి అయిన Malacca పైన తన ప్రాబల్యాన్ని U.S.A. స్థిరంగా స్థాపించుకుంది. ASEAN రాజ్యాలపై రాజకీయ సాన్నిహిత్యాన్ని సాధించింది.

## 2.5. సారాంశము :

తాము కోరుకునే విధంగా అవతల వ్యక్తులు పనిచేసేటట్లు నియంత్రించగల లేక వారి మనస్సుపై, చర్యలపై ప్రభావితం చేయగల సమర్ధతను 'శక్తి' అని యోచించారు. అనునయింపు, పారితోషకం, బెదిరింపు, బలప్రయోగం వంటి ప్రభావితాయుత

సాంకేతిక యుక్తులను రాజ్యం ప్రదర్శించి తన గమ్యాలను చేరే ప్రయత్నం చేస్తుంది. శక్తి వినియోగించే పరిస్థితులను శక్తి మూలకాలన్నింటినీ తీసుకుని జాతీయశక్తి వేయబడుతుంది.

శక్తి మూలకాలు అనేక తీరనదులుగా విభజింపబడినాయి. 1. సహజ శక్తి 2. సాంఘిక శక్తి 3. భావాత్మక శక్తి. జాతీయ లక్ష్యాల సాధనలో ఇవన్నీ సమిష్టి వనరులుగా పనిచేస్తాయి. జాతీయ శక్తి నిరంతరం చలనం పొందుతుందే గాని స్థిరంగా ఉండదు. ఆర్థికాభివృద్ధి కూడా ఒక రాజ్యపు శక్తి స్థాయిలో వేగవంతంగా మార్పులు తేగలదు. జాతీయ శక్తి మూల్యాంకన చేయుట చాలా కష్టమైన పని. శక్తి మూలకాలన్నీ పరస్పరం కలిసిపోయి ఉండటం ఒక ప్రధాన సమస్య. జాతీయ ప్రయోజనం అనే పదము అంతర్జాతీయ విధానంలో అత్యంత ప్రధానమైన భావన. ఒక అసాధారణ, నిరాకార, అస్పష్ట భావన. అంతర్జాతీయ ప్రవర్తన వర్ణించుటలో, భవిష్యత్తును సూచించుటలో, నిర్ధారించుటలో జరిగే ప్రయత్నాలన్నింటికి జాతీయ ప్రయోజనం అనే భావనే ప్రధాన బిందువుగా ఉంటుంది. శక్తి సమతౌల్యము సిద్ధాంతం అంతర్జాతీయ సంబంధాలకు ప్రధాన ఆధారిత సూత్రము. అది ఆధునిక అభివృద్ధికి ఈనాటి అభివృద్ధితో ముడిపడి ఉంది. అధికార సమస్థితిని, అధికార ఆధిక్యతను సూచిస్తుంది. చిన్న రాజ్యాల స్వాతంత్ర్యాన్ని పరిరక్షిస్తుంది.

## 2.6. నమూనా ప్రశ్నలు :

1. శక్తి, దాని లక్షణాలపై వ్యాసాన్ని వ్రాయండి.
2. సమతౌల్య భావనపై విమర్శనాత్మక వ్యాసాన్ని వ్రాయండి.

## 2.7 చదువదగిన గ్రంథాలు :


| | | | |
|---|---|---|---|
| 1. | Hains Morgenthau | : | Politics among Nations |
| 2. | Raymond Cohen | : | International Politics - The Rule of the Game |
| 3. | R.C. Macridis | : | Foreign Policy in World Politics |
| 4. | Marget Light and | : | International Relations A.J.R. Groom (ed) |
| 5. | John Spanier | : | Games Nations Play |
| 6. | Jayantanuja Bandopadhyaya | : | North over South : A Non-western |
| 7. | Mohammed Ayud (ed) | : | Control and Intervention in Third World |
| 8. | Trevor Taylor | : | Approaches and Theory in International Relations. |


అనువాదం : యస్. కొండలరావు - ప్రొఫెసర్ మీవా ప్రసాద్

పాఠం - 3

# అంతర్జాతీయ రాజకీయ సిద్ధాంతాలు

## (Theories of International Politics)

### 3.0 లక్ష్యం :

అంతర్జాతీయ రాజకీయాల సమాచారానికి మార్గదర్శకత్వంలో సిద్ధాంతం ఉపయోగపడుతుంది. రాజనీతిజ్ఞులకు, నిర్ణయ నిర్మాతలకు ఉపయుక్తంగా ఉంటుంది. వాస్తవిక సిద్ధాంతాన్ని, వ్యవస్థా సిద్ధాంతాన్ని మరియు నిర్ణయా కల్పనా సిద్ధాంతాల్ని విమర్శనాత్మకంగా తెలుసుకోవటం ఈ పాఠము యొక్క లక్ష్యం.

### విషయసూచిక

3.1 పరిచయం
3.2. వాస్తవికవాద సిద్ధాంతం
3.3. విమర్శనాత్మక అంచనా
3.4. వ్యవస్థా సిద్ధాంతం
3.5. విమర్శనాత్మక అంచనా
3.6. నిర్ణయకల్పనా సిద్ధాంతం
3.7. విమర్శనాత్మక అంచనా
3.8. సారాంశం
3.9. నమూనా ప్రశ్నలు
3.10. చదువదగిన గ్రంథాలు

### 3.1. పరిచయం :

సిద్ధాంతాలను అభివృద్ధి పరచుటలో ఇతర సాంఘిక శాస్త్రాల కన్న అంతర్జాతీయ సంబంధాలు చాలా వెనకబడి ఉన్నాయి. ఇటీవల కాలంలోనే ఒక అధ్యయన శాస్త్రంగా రూపొందటం ఒక కారణం. అయినా దాని సిద్ధాంత నిర్మాణ క్షేత్రంలో విశేషమైన వికాసాలు చోటుచేసుకున్నాయి. William Fox, Stanley Hoffmann, Klaus Knorr, Sydney Verba, Horrace Harrison, James Rosenan, Mortan Kaplan, J.W. Burton, Hans J. Morgenthau, J. David Singer మొదలగు రచయితలు ఈ అధ్యయనానికి సిద్ధాంతపర దృష్టి కోణాన్ని అభివృద్ధిపరచే యత్నం చేసారు. అంతర్జాతీయ రాజకీయాల సమాచారానికి (data) మార్గదర్శకత్వంలో సిద్ధాంతం ఉపయోగపడుతుంది. అంతర్జాతీయ రాజకీయాల అవగాహనకు ఒక ప్రధాన సాధనంగా ఉంటుంది. అంతర్జాతీయ సంబంధాలను ఒక వాస్తవ విధాన శాస్త్రంగా రూపొందిస్తుంది. రాజనీతిజ్ఞులకు, నిర్ణయ నిర్మాతలకు ఉపయుక్తంగా ఉంటుంది. పరిశోధనా రంగం విస్తరించటానికి తోడ్పడుతుంది. ఈ కారణాల వలన అంతర్జాతీయ సంబంధాలలో సిద్ధాంతపర మీమాంసలు, దృష్టికోణాల ప్రాధాన్యతను విస్మరించ తగదు.

### 3.2. వాస్తవిక సిద్ధాంతం (వాస్తవికవాదం) మార్గెంథు (Realist Theory : MORGENTHAU) :

రాజనీతి తత్త్వ చరిత్ర అంతా ఆదర్శవాదం-వాస్తవికవాదం అనే రెండు భావనా సాంప్రదాయాల మధ్య పోటీయే అనవచ్చు. అధ్యయన దృక్పథంగా గుర్తింపు పొందటానికి ఈ రెండు ఒకదానితో ఒకటి పోటీ పడినాయి. వాస్తవికవాద తత్త్వము 18, 19 శతాబ్దాలలో బాగా వ్యాప్తి చెందింది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం అది పునరుద్ధరింపబడింది. Reinhold Niebuhr ఈ భావనా సాంప్రదాయానికి ఆద్యుడు, వ్యవస్థాపకుడు. Thompson, Kennan, Morgenthau, Arnold Walbers, F. Schuman, Spykman మొదలగువారు అనుసరించారు. వారిలో Morgenthau వాస్తవికవాద సిద్ధాంతానికి ప్రధాన వ్యాఖ్యాత. ప్రధాన ప్రాతిపదిక ప్రేరకుడు. వాస్తవికవాద సిద్ధాంతానికి దిశా నిర్దేశకుడు. వాస్తవికవాద నమూనా నిర్మాతలలో ప్రథముడు. Morgenthau అభిప్రాయంలో 'శక్తి' (POWER) వాస్తవిక వాదానికి కేంద్రబిందువు. "ఇతర మానవుల యొక్క ఆలోచనలు, చర్యలపై ఒక మనిషి కలిగి ఉన్న నియంత్రణయే" శక్తి అని (Mans control over the minds and actions of other men) నిర్వచించాడు.

వాస్తవికవాదం మూడు విశ్వాసాలపై ఆధారపడింది :

1. రాజనీతిజ్ఞులు తమ తమ జాతీయ ప్రయోజనాలు సాధించుకోవాలని కోరుకుంటారు.
2. ప్రతీ రాజ్యం తన ప్రాదేశిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక ప్రభావాలను విస్తరించుకోవాలనే ఉత్సాహం ప్రదర్శిస్తుంది.
3. తమ ప్రయోజనాలను పరిరక్షించుకోవాలని, వాటిని మరింత ముందుకు తీసుకువెళ్ళటానికి రాజ్యాలు తమ శక్తిని లేక ప్రభావాన్ని వినియోగిస్తాయి.

మానవ స్వభావం నుండే రాజకీయ న్యాయసూత్రాలు ఆవిర్భవిస్తాయనే Morgenthau నమ్మకయే అతని రాజనీతి శత్త్వానికి ప్రధానాధారం. సిద్ధాంతపర విచారణకు మానవ స్వభావం అనువుగా ఉంటుంది. మానవ స్వభావాన్ని సాంఘిక ప్రపంచం ప్రతిఫలిస్తుంది. మానవుల అభీష్టాల పరస్పర వ్యతిరేకతలు, స్వభావాల పరస్పర సంఘర్షణలతో మానవ ప్రపంచం నిండి ఉంది. మానవ స్వభావంలోని రెండు కారకాలే ఈ సంఘర్షణలకు మూలం : - 1. స్వార్థం 2. శక్తి సాధన కాంక్ష. శక్తి సాధన కాంక్షకు ఎట్టి పరిమితులు లేవు. అది ఒక అహేతుకమైన మానవ ఉద్వేగం (Impulse). అన్ని రకాల రాజకీయాలకు-జాతీయ, అంతర్జాతీయ-శక్తి కాంక్షయే సారాంశము. శక్తి-దౌర్జన్యంల మధ్య Morgenthau బేధాన్ని తెలియచేసాడు. సైనికశక్తికి రాజకీయశక్తిని లోబరచుటయే దౌర్జన్యం సార్ధకత.

అంతర్జాతీయ రాజకీయాల అధ్యయనంలో వాస్తవికవాద భావనా సాంప్రదాయానికి ప్రధాన ప్రతినిధిగా Morgenthau ప్రతిపాదనలు పరిశీలించవలసిన అవసరం ఉంది. ఆరు సూత్రాలలో రాజనీతి వాస్తవికవాద సారాంశాన్ని వివరించాడు :

#### 1. మానవ స్వభావపు వస్తుపరమైన సూత్రాలు (Objective Laws of Human Natures) :

మానవ స్వభావపు వస్తుపరమైన సూత్రాలు లేక నియమాలు రాజనీతిని శాసిస్తున్నాయి. ఆ నియమాలు సాంఘిక ప్రపంచంలో మానవుల స్వభావాలను శాసిస్తున్నాయి. సాంఘికాభివృద్ధికి ముందుగా అట్టి నియమాల అవగాహన అవసరం. ఆది నుండి మానవ స్వభావంలో ఎట్టి మార్పులు లేవు.

#### 2. శక్తి సంబంధిత ప్రయోజనం (Interest in terms of Power) :

రాజకీయ వాస్తవిక వాదంలో జాతీయ ప్రయోజనం (National interest) అనేది ఒక ప్రధాన భావన. దానినే Morgenthau 'శక్తి' అని వ్యవహరించాడు. రాజ్యాధినేతల ఆలోచనలు, చర్యలు జాతీయ ప్రయోజనాల సాధనకే నిర్దేశింపబడి

ఉంటాయి. శక్తి ఆధారితంగా ఉంటాయి. అధికశక్తిని పొందాలని రాజ్యాలు కోరుకుంటాయి. రాజకీయ చర్యల యుక్తాయుక్తతలను నిర్ధారించుటలో శక్తియే ప్రామాణికతగా ఉంటుంది. అంతర్జాతీయ విధాన నిర్మాణం జరిగే సందర్భంలో అందులో పాల్గొనే రాజకీయ నటుల యొక్క భావాలు, ఆదర్శాలు దూరంగా ఉండాలి. వాటి వల్ల రాజ్యాలు ప్రభావితం కారాదు. శక్తిని పొందటం తద్వారా తన జాతీయ ప్రయోజనాలను పరిరక్షించుకొనుట రాజ్యానికి ప్రధాన కర్తవ్యం.

### 3. ప్రయోజనాలు గతిశీలమైనవి (Interests are Dynamic) :

ప్రయోజనం అనేపదానికి నిర్దిష్టమైన అర్థం ఏదీ లేదు. రాజకీయ చర్యలను ప్రభావితం చేసే ప్రయోజనాల స్వభావాన్ని నిర్ణయించుటలో పరిసరాలు ప్రధానపాత్ర వహిస్తాయని మార్గెంథూ భావం. రాజకీయ పరిస్థితులు, సాంస్కృతిక పరిస్థితులను అనుసరించి ప్రయోజనాల సారాంశం, వినియోగాలు ఆధారపడతాయి. మార్పులు చెందే పరిస్థితులకు (గతిశీలమైన) అన్వయం చేస్తూ శక్తిని ఉద్ఘాటించవలసి ఉన్నది.

### 4. సార్వత్రిక నైతిక సూత్రాల నిరుపయోగిత (Universal Moral Principles are Inapplicable) :

నైతిక సూత్రాల ఎడల రాజకీయ వాస్తవికవాదం ఉదాసీన వైఖరి అవలంబిస్తుంది. అంతర్జాతీయ సంబంధాలతో రాజ్యాల ప్రవర్తనకు నైతిక సూత్రాలను నిష్కర్షగా ఆపాదించలేమని భావిస్తుంది. పరిస్థితులను బట్టి కొన్ని సందర్భాలలో రాజ్యాధిపతులు వ్యవహరించే తీరుకు అనుకూలంగా నైతిక సూత్రాలను మలచుకోవలసి ఉంటుంది.

### 5. రాజ్యాల నైతికపర ఆకాంక్షలు (Moral Aspirations of Nations) :

రాజకీయ వాస్తవికవాదం దృష్టిలో విశ్వాన్నంతటిని శాసించే నైతిక సూత్రాలకు - ఒక రాజ్యం పాటించే నైతిక సూత్రాలకు మధ్య సామ్యాన్ని ఆపాదించటం సమంజసం కాదు. అంతర్జాతీయ సంబంధాలలో ప్రతీరాజ్యం తన 'శక్తి' ఆధారంగా తన అంతర్జాతీయ ప్రయోజనాలను నిర్ధారించుకొని వాటికనుగుణంగా వ్యవహరిస్తుంది. రాజ్యం యొక్క రాజకీయ విధానం విశ్వజనీన నైతిక సూత్రాలను లోబడనవసరం లేదు.

### 6. రాజకీయ పరిధి యొక్క స్వయం ప్రతిపత్తి (The Autonomy of Political Sphere) :

రాజకీయ పరిధికి స్వయం ప్రతిపత్తి ఉండాలని వాస్తవిక వాదం కోరుతుంది. ప్రయోజనాన్ని 'శక్తి' మాధ్యమంగా వ్యక్తపరుస్తుంది. రాజకీయ ప్రమాణానికి ఇతర ప్రమాణాలన్నీ లోబడతాయి. ఇలా చెప్పుటలో ఆ సూత్రాలను, భావాలను అగౌరవపరచుట కాదు. ప్రతీదానికి ప్రత్యేక కార్యక్రమం, పరిధి ఉంటాయి. విభిన్న అంశాల కలయిక మానవ స్వభావం. ప్రతీ అంశం అవగాహన దాని పరిధిలోనే జరగాలి.

## 3.3. విమర్శనాత్మక అంచనా (Critical Evaluation of Realist Theory) :

అంతర్జాతీయ సంబంధాల అధ్యయనంలో వాస్తవికవాదానికి ఒక ప్రామాణికత ఉంది. జాతీయ ప్రయోజనాలు ఒకదానితో ఒకటి సంఘర్షణ పడతాయి. ఈ వాస్తవాన్ని శాస్త్రీయ అధ్యయనం పరిగణనలోకి తీసుకోవాలి. సంఘర్షణ ఒక వైపు ఉంటే అంతర్జాతీయ సంబంధాలలో పరస్పర సహకారం కూడా అంతే వాస్తవం. దీనిని Morgenthau వంటి వాస్తవికవాదులు విస్మరించారు. వారిది పక్షపాత వైఖరి అనవచ్చు. మానవ స్వభావం అనేక కష్టాలతో కూడుకుని ఉంది అనే సాధారణ సూత్రాలతో Morgenthau తన వాదన ఆరంభించాడు. ఆ సూత్రాలకు శాశ్వతత్వం ఆపాదించాడు. ఉదాహరణకు అందరు

మానవులు, అన్ని రాజ్యాలు కేవలం శక్తినే కాంక్షిస్తే అంతర్జాతీయ సంబంధాలన్నీ అంతులేని శక్తి సంఘర్షణాయుత రణరంగంగా మారిపోతుంది. శాంతి సమయాలన్నీ ఈ సాధారణ నియమ ఉల్లంఘనగా అనుకోవాలి. మానవ స్వభావంపై తన అపనమ్మకాన్ని ప్రదర్శించాడు. అదే సమయంలో మంచి దౌత్యనీతి, సమర్థమైన నాయకత్వాల ద్వారా శాంతిని పరిరక్షించుకోవచ్చని చెప్పటంలో మానవ స్వభావంపై తన నమ్మకాన్ని పునరుద్ధరించాడు. ఇది అతనిలో ద్వంద్వ భావనకు నిదర్శనం.

ప్రపంచాన్ని ఒక స్థిరమైన క్షేత్రంగా భావిస్తూ శక్తి సంబంధాలు అన్ని కాలాలలోను ఒకే విధంగా పునరుత్పత్తి చేస్తాయన్న Morgenthau దృక్పథంలో వాస్తవత్వం లోపించింది. శక్తి భావన పైనే పూర్తిగా అతని సిద్ధాంతం ఆధారపడింది. అందువలన అతని సిద్ధాంతం ఒకే కారకపు సిద్ధాంతం. శక్తిని ప్రభావితం చేసే దేశీయాంగ విషయాలు, పాలనా స్వభావం, శక్తి నిర్మాణం, ప్రజల నమ్మకాలు-విలువలు, రాజనీతిజ్ఞుల భావాలు-ఆదర్శాలు, అంతర్జాతీయంగా నమ్మకాలు-లక్ష్యాలు మొదలైన వాటిని అతడు పట్టించుకోలేదు. ఈ కారణంగా అతని వాస్తవికవాద దృక్పథం కాలానుగుణమైన మార్పులకు అనుకూలం కాదని విమర్శకులు వాదించారు.

Morgenthau శక్తిని నిర్వచించుటలో కేవలం జాతీయ ప్రయోజనాల దృక్పథం అవలంబించాడు. జాతీయ ప్రయోజనం యొక్క వ్యాఖ్యానం మనిషి, మనిషికి మారుతుంది. ఇట్టి భిన్న వ్యాఖ్యానాలను పరిగణించకుండా రాజ్యాల ప్రవర్తన నిర్ధారించే ఈ సిద్ధాంతంలో పరిపక్వత లోపించింది. జాతీయ ప్రయోజన భావనకు యాంత్రికంగా, నిశ్చితార్థాన్ని చెప్పటానికి పూనుకోవటం ఈ సిద్ధాంతం చేసిన మరొక పొరపాటు. రాజ్యాల మనుగడ ప్రశ్నార్థకంలో పడిన నేటి అస్థిర పరిస్థితులలో జాతీయ ప్రయోజనం అనే భావన ఉపయోగిత అనుమానంలో పడింది. నేటి అణుయుగంలో ప్రతీ రాజ్యం తన జాతీయ ప్రయోజనాలను సార్వత్రిక ప్రయోజనాలలో అనుసంధానం చేయవలసిన అగత్యం ఏర్పడింది. లేనిఎడల సంఘర్షణ కలుగుతుంది. జాతీయ ప్రయోజనం అనేది నశించిపోతుంది.

అంతర్జాతీయ రాజకీయాలకు ఒక సాధారణ సిద్ధాంతంగా రూపొందటంలో వాస్తవికవాద సిద్ధాంతానికి అనేక పరిమితులున్నాయి. 'శక్తి'కి వెలుపల ఉండే ఇతర సంబంధిత దృష్టికోణాలను వివరించలేదు. అంతేకాక భూతకాలంపై ఒకే స్థిరాభిప్రాయంతో వర్తమాన, భవిష్యత్ పరిణామాలను వివరించటానికి పూనుకొనుట సంకుచితత్వాన్ని సూచిస్తోంది.

## 3.4. వ్యవస్థా సిద్ధాంతం - మోర్టన్ కప్లాన్ (Systems Theory : MORTON KAPLAN) :

సిద్ధాంతపర విశ్లేషణ - ప్రయోగాత్మక విశ్లేషణల రెంటికి వ్యవస్థల భావన ఉపయోగపడుతుంది. David Easton, Gabriel Almond, Morton A. Kaplan వంటి రాజనీతి శాస్త్రజ్ఞులు వ్యవస్థా సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. Easton, Almond లు జాతీయ రాజకీయాల పరిధిలో వివరించారు. Kaplan, Mc Clalland లు అంతర్జాతీయ రాజకీయాల పరిధిలో వివరించారు. భూత, వర్తమాన కాలాలలో ఉన్న సాధారణ వ్యవస్థా సిద్ధాంతం, అంతర్జాతీయ వ్యవస్థల భావన, ఉపవ్యవస్థలు, అధీన రాజ్యవ్యవస్థలు మొదలైనవి ఈ సిద్ధాంతంలోని అంశాలు. ఈ సిద్ధాంతం రాజనీతి శాస్త్రానికి అన్వయించటానికి ముందు జీవశాస్త్రం, భౌతిక శాస్త్రం, మానవశాస్త్రం (ఆంత్రోపాలజీ), సమాజశాస్త్రం, పరిసరాల అధ్యయనాలలో వ్యవస్థా సిద్ధాంతం రూపుదిద్దుకొంది. తరువాత కాలంలో ప్రవర్తనావాద శాస్త్రంలోను, సామాజిక శాస్త్రంలోను అన్వయింపబడింది. Morton Kaplan, Karl Deutsch, Raymond Aron, Mc Clelland మొదలగు వారు చేపట్టిన అంతర్జాతీయ సంబంధాల అధ్యయనాలలో అంతర్జాతీయ వ్యవస్థ సాధారణ భావన ఒక భాగంగా మారింది. రాజ్యాల పరివర్తనలో పరస్పర సంబంధాల ప్రాధాన్యతను ఉద్ఘాటించుట వ్యవస్థా సిద్ధాంతం అభిమతం. రాజకీయ వ్యవస్థ నిర్మాణంలో ప్రతీ చిన్న వ్యవస్థ పెద్ద వ్యవస్థ మొత్తాన్ని ప్రభావితం చేయగలదు అని ఈ సిద్ధాంతం విశ్వసిస్తుంది. మూడు ప్రధాన అభ్యాసాలు ఈ సిద్ధాంతానికి అన్వయింపబడతాయి.

**1. వ్యవస్థ - వర్ణనాత్మకం** (System as Explanation) **2. వ్యవస్థ - వివరణాత్మకం** (System as Discription) **3. వ్యవస్థ - అంతర్జాతీయ సమాజ విశ్లేషణ** (System as the Analysis of International Society).

1. ఈ పదాన్ని వర్ణనాత్మక సందర్భంలో వాడినపుడు తాము పరిశీలించిన అంతర్జాతీయ నటుల మధ్య చర్యల విధాన విశ్లేషణపైనే కేంద్రీకరిస్తారు. అందుచేత ఈ భావనకు సిద్ధాంతపరంగా విలువ లేదు.
2. వివరణాత్మక భావంలో వాడినపుడు ప్రపంచం అనేక విభిన్న జాతీయ నటులచే విభజింపబడిందని చెప్పటంతోపాటు సార్వభౌమత్వపు ఉనికి ప్రాధాన్యతను కూడా ఈ సిద్ధాంతం ఉద్ఘాటిస్తుంది. భిన్న చర్యల ఫలితమే అంతర్జాతీయ వ్యవస్థ అని వ్యవస్థాపర దృక్పధం భావిస్తుంది. అనేక అసంఖ్యానీక ప్రత్యేక ధ్యేయాలు, ఉద్దేశాలు, అభిలాషలు, ప్రయత్నాలు పరిణామంగా అంతర్జాతీయ సంబంధ బాంధవ్యాలేర్పడుతాయి.
3. అంతర్జాతీయ సమాజ విశ్లేషణ సందర్భంగా ఈ పదాన్ని వాడినపుడు పరస్పర చర్యల పరిణామంగా అంతర్జాతీయ వ్యవస్థ అవతరించిందని అది ఏదో ఒక రూపంలోకి రూపాంతరీకరణ చెందుతుందని భావిస్తుంది. నూతన కారకాలచే ప్రభావితమై రాజ్య ప్రవర్తన పరస్పర చర్యలు నిరంతరం మార్పులు చెందేవిగా ఉంటాయి. ఈ రూపాంతరీకరణ ప్రక్రియ అవగాహనకై అనేక అధ్యయనాలు జరిగాయి.

Mortan Kaplan వ్యవస్థా సిద్ధాంత ప్రధాన ప్రతిపాదకుడు. వ్యవస్థా విశ్లేషణ సందర్భ చట్రంలో అంతర్జాతీయ రాజకీయాల విశేష గుణాలపై అత్యంత విస్తృత వివరణతో రచన చేసెను. కర్తవ్యాలు, స్థిరత్వం ఆధారంగా అంతర్జాతీయ వ్యవస్థను ఆరు నమూనాలుగా వర్గీకరించెను :

## కప్లాన్ వర్గీకరించిన 6 నమూనాలు :

1. ప్రాబల్య సమతౌల్య వ్యవస్థ (Balance of Power System)
2. సరళ ద్వి ధృవ వ్యవస్థ (Loose Bi-Polar System)
3. దృఢ ద్వి ధృవ వ్యవస్థ (Tight Bi-Polar System)
4. సార్వత్రిక అంతర్జాతీయ వ్యవస్థ (Universal Actor System)
5. క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థ (Hierarchical International System)
6. ఏక నిషిద్ధ వ్యవస్థ (Unit Veto System)

### 1. ప్రాబల్య సమతౌల్య వ్యవస్థ (Balance of Power System) :

18,19వ శతాబ్దాలలో పాశ్చాత్య ప్రపంచంలో నెలకొని ఉన్న వ్యవస్థను ప్రాబల్య సమతౌల్య వ్యవస్థగా Kaplan పేర్కొన్నాడు. జాతీయ నటులలో 5 లేక 6 రాజ్యాలు ప్రధాన జాతీయనటులుగా పరిగణింపబడుతారు. Eg. England, France, Germany, Australia-Hungary, Italy, America. శక్తి సంబంధాల ద్వారా వారు తమలో తాము ప్రాబల్య సమతౌల్య స్థితి సాధించే ప్రయత్నం చేస్తారు. ఈ వ్యవస్థకు ఆరు ప్రధాన సూత్రాలున్నాయి :

ఎ. ప్రతీ ప్రధాన జాతీయనటుడు అంతర్జాతీయ రంగంలో తన శక్తి సామర్ధ్యాలను పెంచుకోడానికి ప్రయత్నం చేయాలి. ఈ ప్రయత్నాలన్నీ సంధి, సంప్రదింపులు ద్వారానే జరగాలేకాని యుద్ధం ద్వారా కాదు.

బి. తన ప్రయోజనాలను పరిరక్షించుకోవడం ప్రతీ జాతీయ నటుని ప్రధాన బాధ్యత. అవసరమైతే యుద్ధంవలనైనా సాధించుకోవాలి.

సి. ఏ యుద్ధంలోనైనా ప్రధాన జాతీయ నటుడు ఓటమి పొందినపుడు, ఆ యుద్ధం అంతటితో ఆపాలి. అంతేకాని ఓటమిపాలైన ఆ ప్రధాన నటుడిని అంతర్జాతీయ సమాజం నుండి తొలగించరాదు.

డి. ప్రతీ జాతీయ నటుడు అంతర్జాతీయ రంగంలో కొన్ని రాజ్యాలు కూటమిగా ఏర్పడి మిగిలిన రాజ్యాలపై ఆధిపత్యం చెలాయించే పరిస్థితిని వ్యతిరేకించాలి.

ఇ. ప్రతీ జాతీయ నటుడు అంతర్జాతీయ సమాజంలో ఏ ఇతర జాతీయ నటుడు తన ప్రాబల్యం పెంచుకొని తద్వారా ఆధిక్య జాతీయ నటుడుగా (Super National Actor) రూపాంతరం చెందటానికి చేసే ప్రయత్నాన్ని నిరోధించాలి.

ఎఫ్. ఓటమిపాలైన ప్రధాన జాతీయ నటులు మరల అంతర్జాతీయ వ్యవస్థలో ప్రవేశించటానికి అనుమతించాలి.

ప్రాబల్య సమతౌల్యవ్యవస్థ అస్థిరత పొంది విచ్ఛిన్నమైనపుడు, అది ఇంకో అంతర్జాతీయ వ్యవస్థగా రూపాంతరం చెందుతుంది. అట్టి పరిస్థితిలో సాధారణంగా ద్వి ధృవ వ్యవస్థకు దారితీస్తుందని Kaplan భావించాడు. ఈ వ్యవస్థ రెండు విధాలుగా ఉంటుంది : 1. సరళ ద్వి ధృవ వ్యవస్థ 2. దృఢ ద్వి ధృవ వ్యవస్థ.

## 2. సరళ ద్విధృవ వ్యవస్థ (The Loose Bi-Polar Model) :

అంతర్జాతీయ సమాజంలో వివిధ రాజ్యాలు రెండు అగ్రరాజ్యాల ఆధిపత్యంలో రెండు కూటములుగా చీలిపోతాయి. దీనికే సరళ ధృవవ్యవస్థ అనిపేరు. కొన్ని రాజ్యాలు ఏ కూటమికి చెందకుండా అలీన రాజ్యాలుగా మిగిలిపోతాయి. ఆధిక్య జాతీయనటులు మరల NATO, సామ్యవాద కూటమి (Socialist Block) నటులుగాను, ఐక్యరాజ్యసమితి వంటి సార్వత్రిక నటులుగాను విభజింపబడి ఉంటాయి.

వర్గనటుల ప్రాబల్యం వలన, ఐక్యరాజ్య సమితి, అలీనరాజ్యాల అస్థిరత్వం వలన సరళ ద్వి ధృవ వ్యవస్థ అస్థిరత్వాన్ని కలిగి ఉంటుంది. దృఢ ద్వి ధృవ వ్యవస్థగా రూపాంతరం చెందవచ్చు.

## 3. ధృఢ ద్వి ధృవ వ్యవస్థ (The Tight Bi-Polar System) :

అంతర్జాతీయ సమాజంలోని వివిధ రాజ్యాలు రెండు అగ్రరాజ్యాల ఆధిపత్యంలో రెండు వర్గాలుగా చీలిపోతాయి. ఈ వ్యవస్థలో అలీన రాజ్యాలకు స్థానం లేదు. సార్వత్రిక నటులు అదృశ్యమౌతారు. ఉండినప్పటికీ వాటికేమీ ప్రాధాన్యత ఉండదు. ధృఢ ద్వి ధృవ వ్యవస్థలో రాజ్యాలు క్రమానుగతంగా వ్యవస్థీకృతం అయినపుడే ఈ వ్యవస్థ స్థిరత్వం పొందుతుంది. అస్థిరత్వం పొందితే మరల సరళ ద్వి ధృవ వ్యవస్థగా మారిపోతుంది.

## 4. అంతర్జాతీయ వ్యవస్థ (Universal System) :

ఐక్యరాజ్యసమితి వంటి సార్వత్రిక నటుడు తన శక్తిసామర్ధ్యాలను పెంచుకొని అంతర్జాతీయ సమాజంలోని వివిధ రాజ్యాల మధ్య యుద్ధాలను నివారించి, వివాదాలను పరిష్కరించే సామర్ధ్యం కలిగి ఉంటుంది. అదే సమయంలో వివిధ రాజ్యాలు స్వతంత్ర రాజ్యాలుగా గుర్తింపు పొంది ఉంటాయి. సార్వత్రిక నటుని ఆధ్వర్యంలో జాతీయ రాజ్యాలు (నటులు) తమ ప్రయోజనాలను సాధించుకోవాలి. యుద్ధ నివారణతో సార్వత్రిక నటుని మార్గదర్శకత్వంలో తమ సమస్యలు శాంతియుతంగా పరిష్కరించుకోవాలి.

5. క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థ (The Hierarchical System) :

అంతర్జాతీయ సమాజంలోని మిగిలిన రాజ్యాలన్నింటినీ ఏదో ఒక జాతీయ నటుడు ఆక్రమించుకుంటాడు. ఈ వ్యవస్థలో ఒకే ఒక రాజ్యం రూపుదిద్దుకొంటుంది. ఈ పరిణామం రెండు విధాలుగా ఏర్పడవచ్చు. 1. యుద్ధం ద్వారా ఇతర రాజ్యాలను ఆక్రమించుకొని ఒకే రాజ్యంగా రూపొందటానికి ప్రత్యక్ష క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థ (Directive - Hierarchical International System) అని పేరు. 2. రాజ్యాలు తామంత తాముగా ప్రజాస్వామ్యబద్ధంగా ఏదో ఒక రాజ్య ఆధిపత్యాన్ని అంగీకరిస్తాయి. తమను పరిపాలించమని కోరుకుంటాయి. దీనికి పరోక్ష క్రమానుగత అంతర్జాతీయ వ్యవస్థ (Non-Directive Hierarchical International System) అని పేరు.

6. ఏక నిషిద్ధ వ్యవస్థ (Unit Veto System) :

ఈ వ్యవస్థలో ఆయుధ ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. ప్రతీ రాజ్యం తనపై ఇతర రాజ్యం దాడిచేయటానికి ముందే ఆ శత్రురాజ్యాన్ని నాశనం చేయగల ఆయుధ సంపత్తి కలిగి ఉంటుంది. అన్ని రాజ్యాలు అణ్వాయుధాలను కలిగి ఉంటాయి. అట్టి సందర్భంలోనే ఏకనిషిద్ధ వ్యవస్థ రూపొందుతుంది.

## 3.5. కప్లాన్ వ్యవస్థా సిద్ధాంతం - విమర్శనాత్మక అంచనా (Critical Evaluation of Kaplan's Systems Theory) :

వ్యవస్థా సిద్ధాంతం విమర్శలకు లోనైంది. అతడు వర్ణించిన మొదటి రెండు నమూనాలు మాత్రమే - ప్రాబల్య సమతౌల్య వ్యవస్థ, సరళ ద్వి ధృవ వ్యవస్థ - అమలులోకి వచ్చాయి. మిగిలిన నాలుగు వ్యవస్థలకు వాస్తవరూపం కలుగలేదు. ఉదాహరణకు అలీన రాజ్యాల కూటమి అంతరిస్తేనే దృఢ ద్వి ధృవ వ్యవస్థ అవతరిస్తుంది. నేడు అలీన రాజ్యాల సంఖ్యాబలము, వాటి ప్రాధాన్యత నానాటికి పెరుగుతోందే కాని తరిగే సూచనలు లేవు.

వ్యవస్థా సిద్ధాంతం ఒక అసంపూర్ణ సిద్ధాంతం. రాజ్యాల ప్రవర్తనకు కారకాలు గాని, నిర్బంధాలు గాని వివరించలేదు. భవిష్యత్ కాలంలో రాబోయే పరిణామాలను స్పష్టంగా ఊహించలేదు. కొన్ని రకాల పరిస్థితులలో ఎలా జరిగే అవకాశం ఉందో మాత్రమే ఊహిస్తుంది.

కొన్ని బలహీనతలున్నప్పటికి ఈ వ్యవస్థా సిద్ధాంతం ఒక సమగ్ర దృక్పధాన్ని అభివృద్ధిపరచే ప్రయత్నం చేసింది. వివిధ శాస్త్రాల మధ్య అంతర్వర్గీయ అధ్యయనాన్ని (Inter disciplinary Study) బాగా ప్రోత్సహించింది.

## 3.6. నిర్ణయ కల్పనా దృక్పథం (Decision Making Approach) :

Richard C. Snyder, H.W. Bruck, Burton Spain వంటి రచయితలు అంతర్జాతీయ సంబంధాలలో జాతీయ నటుల ప్రవర్తనకు సిద్ధాంతపరమైన వివరణ ఇచ్చారు. నటుల (రాజ్యాల) ప్రవర్తనను, చర్యలను ప్రభావితం చేసే కారకాలను వివరించే ప్రయత్నం చేసారు. రాజకీయ కార్యకలాపాలను యదార్ధంలో నిర్వహించేది వ్యక్తులేనని ఈ సిద్ధాంతం ప్రతిపాదిస్తుంది. అంతర్జాతీయ రంగంలో ప్రాతిపదికలుగా (నటులుగా) రాజ్యాలను పేర్కొన్నప్పటికి యదార్ధంలో నిర్ణయాలు చేసేది రాజ్యాలు కాదు. వీటి తరుపున పాలకులే నిర్ణయాలు చేస్తారు. రాజ్య ప్రవర్తన అంటే కీలక స్థానంలో ఉంటూ నిర్ణయకల్పన (Decision Making) చేసే వ్యక్తుల ప్రవర్తన అని అనుకోవాలి. వారి నిర్ణయాలే వారి ప్రవర్తనను తెలియచేస్తాయి. నిర్ణయాలననుసరించి వారి చర్యలు లేక కార్యకలాపాలుంటాయి. నిర్ణయాలు చేయుటలో ఆనాటి పరిసరాల వలనను, వాటిపై తమ అవగాహన

వలనను ప్రభావితులౌతారు. ఆ వ్యక్తుల చర్యలు లేక కార్యకలాపాల గతిశీలతను (Dynamics) అర్థం చేసుకోవడానికి పరిసరాల దృక్పథంతో కాక నిర్ణయకల్పన చేసిన వ్యక్తుల దృష్టితో అవగాహన చేసుకోవాలి. దానికే శాస్త్రీయ దృక్పథం అని పేరు.

నిర్ణయాలు చేయుటలో నిర్ణయ నిర్ణేతలు మూడురకాలైన కారకాల వల్ల ప్రభావితులౌతారు. 1. పరిసరాల కారకాల 2. వ్యక్తిత్వ కారకాల 3. పాల్గొనే నటులు

**1. పరిసరాల కారకాలు (Environmental Factors) :**

నిర్ణయాలు చేసే రాజ్యంలోని సమాజ పరిస్థితి - అనగా, ప్రజాభిప్రాయం, ప్రజల విలువలు, సామాజిక వ్యవస్థ లక్షణాలు, ప్రధాన సంస్థల నమూనాలు, మౌలిక సామాజిక ప్రక్రియలు మొదలైనవి పరిసరాల కారకాలు. వాటిలో కొన్నింటిపై నిర్ణయ నిర్ణేతలకు మంచి అవగాహన ఉంటుంది. మరికొన్ని అవగాహనకు అతీతంగా ఉంటాయి.

**2. వ్యక్తిత్వ కారకాలు (Personal Factors) :**

ఒకేరకమైన వ్యక్తులు నిర్ణయ నిర్ణేతలుగా కొనసాగినంత కాలం వారి వ్యక్తిత్వం అధ్యయనం చేయవచ్చు. వారి ప్రవర్తనపై అవగాహన ఏర్పరచుకోవచ్చు. ఉదా ॥ అమెరికా అధ్యక్షునిగా Woodrow Wilson కొనసాగినంతకాలం అతని వ్యక్తిత్వం అంతర్జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసాయి.

**3. పాల్గొనే వ్యక్తులు (నటులు) (Participating Actors) :**

విదేశాంగ విధాన రూపకల్పనలో పాల్గొనే నటుల అధ్యయనం వల్ల సరైన అవగాహన కలగవచ్చు. ఈ అధ్యయనానికి మూలకాలున్నాయి : 1) ప్రజాభిప్రాయం (Public opinion) 2) ఆసక్తిదాయక వర్గాలు (Interest Groups) 3) వార్తా సౌకర్యాలు (Media of Mass Communications) 4) కార్యవర్గశాఖ ప్రత్యేక ప్రతినిధులు (Specific Agents in the Executive Branch 5) శాసనసభ ప్రత్యేక కమిటీలు (Specific Committees of Legislature). ఈ మూలకాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో విదేశాంగ విధాన రూపకల్పనలో పాల్గొంటాయి.

## 3.7. నిర్ణయ కల్పన దృక్పథ విమర్శనాత్మక అంచనా (Critical Evaluation of Decision making Approach):

అంతర్జాతీయ రాజకీయాలలో నిర్ణయ కల్పనా దృక్పథం అసంపూర్ణమైనది. తీవ్రమైన బలహీనతలున్నాయి.

1. మూలకాలన్నింటిలో యధార్థంలో ఏది సంబంధితమో వివరించలేదు. స్పష్టత లోపించిందనవచ్చు.
2. నిర్ణయాల గుణాత్మకతను చర్చించలేదు. విలువల రాహిత్య సిద్ధాంతంగా భావించవచ్చును.
3. అంతర్జాతీయ సంఘటనల వస్తు స్వభావాన్ని ఉపేక్షించింది.

పై బలహీనతలున్నప్పటికి విదేశాంగ విధానాలను, వాటి పరస్పర సంబంధాలను తులనాత్మకంగా అధ్యయనం చేయటానికి ఈ సిద్ధాంతం ఉపకరిస్తుంది. విశ్లేషణకు కొంత ఉపకరించినప్పటికి అంతర్జాతీయ సంబంధాల అధ్యయనంలో సాధారణ సిద్ధాంతంగా రూపొందే స్థాయికి చేరుకోలేదు.

## 3.8. సారాంశం :

అంతర్జాతీయ రాజకీయాల అవగాహనకు ఒక ప్రధాన సాధనంగా ఉంటుంది. ఈ సిద్ధాంతం అంతర్జాతీయ సంబంధాలను ఒక వాస్తవ విధాన శాస్త్రంగా రూపొందిస్తుంది.

**ఎ) వాస్తవిక సిద్ధాంతం :**

మార్గెంథూ వాస్తవిక సిద్ధాంతానికి ప్రధాన వ్యాఖ్యాత. వాస్తవికవాద సిద్ధాంతానికి దిశా నిర్దేశకుడు. వాస్తవికవాదం మూడు విశ్వాసాలపై ఆధారపడింది. సిద్ధాంతపర విచారణకు మానవ స్వభావం అనువుగా ఉంటుంది. మానవ స్వభావంలోని రెండు కారకాలే ఈ సంఘర్షణలకు మూలం. 1. స్వార్థం 2. శక్తిసాధన కాంక్ష. ఆయన ఆరు సూత్రాలలో రాజనీతి వాస్తవికవాద సారాంశాన్ని వివరించాడు.

**బి) వ్యవస్థా సిద్ధాంతం :**

భూత వర్తమాన కాలాలలో ఉన్న సాధారణ వ్యవస్థా సిద్ధాంతం, అంతర్జాతీయ వ్యవస్థల భావన, ఉపవ్యవస్థలు, అధీన రాజ్యవ్యవస్థలు మొదలైనవి ఈ సిద్ధాంతంలోని అంశాలు. మూడు ప్రధాన అభ్యాసాలు ఈ సిద్ధాంతానికి అన్వయింపబడుతాయి. 1) వర్ణనాత్మకం 2) వివరణాత్మకం 3) అంతర్జాతీయ సమాజ విశ్లేషణ కర్తవ్యాలు, స్థిరత్వం ఆధారంగా అంతర్జాతీయ వ్యవస్థను ఆరు నమూనాలుగా వర్గీకరించెను.

**సి) నిర్ణయకల్పనా సిద్ధాంతం :**

వ్యక్తుల చర్యలు లేక కార్యకలాపాలు గతిశీలతను (Dynamics) అర్థం చేసుకోవడానికి పరిసరాల దృక్పథంతో కాక నిర్ణయకల్పన చేసిన వ్యక్తుల దృష్టితో అవగాహన చేసుకోవాలి. నిర్ణయాలు చేయుటలో నిర్ణయ నిర్ణేతలు మూడు రకాలైన కారకాల వల్ల ప్రభావితులౌతారు. 1. పరిసరాల కారకాలు 2. వ్యక్తిత్వ కారకాలు 3. పాల్గొనే నటులు.

## 3.9. నమూనా ప్రశ్నలు :

1. అంతర్జాతీయ రాజకీయాలపై అవగాహన కల్గించే సిద్ధాంతాలను క్లుప్తంగా వివరించండి.
2. మార్గెంథూ ప్రతిపాదించిన వాస్తవిక సిద్ధాంతాన్ని వివరించండి.
3. మోర్టన్ కప్లాన్ ప్రతిపాదించిన వ్యవస్థా సిద్ధాంతం పట్ల ఒక వ్యాసాన్ని వ్రాయండి.
4. నిర్ణయ కల్పన సిద్ధాంతంపై ఒక వ్యాసాన్ని వ్రాయండి.

## 3.10. చదువదగిన గ్రంథాలు :


1. Hains Morgenthau : Politics among Nations
2. Raymond Cohen : International Politics - The Rule of the Game
3. R.C. Macridis : Foreign Policy in World Politics
4. Marget Light and : International Relations A.J.R. Groom (ed)
5. John Spanier : Games Nations Play
6. Jayantanuja Bandopadhyaya : North over South : A Non-western
7. Mohammed Ayud (ed) : Control and Intervention in Third World
8. Trevor Taylor : Approaches and Theory in International Relations


అనువాదం : డా॥ యస్. కొండలరావు - డా॥ విజయలక్ష్మి

పాఠం - 4

# విదేశాంగ విధానము మరియు దౌత్య నీతి

## (Foreign Policy and Diplomacy)

### 4.0 లక్ష్యం :

ఈ పాఠ్య భాగం చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయాలను తెలుసుకుంటారు.

- విదేశాంగ విధానం అర్థం, కారకాల గురించి
- విదేశాంగ విధానం మరియు దౌత్యనీతి మధ్య సంబంధం గురించి
- జాతి ప్రయోజనాల గురించి
- అలీన విధానం గురించి

### విషయసూచిక :


4.1 విదేశాంగ విధానం - అర్థం
4.2 విదేశాంగ విధానం - లక్ష్యాలు
4.3 విదేశాంగ విధానంలోని అంశాలు
4.4 విదేశాంగ విధానం మరియు దౌత్యనీతి
4.5 విదేశాంగ విధాన కారణాంకాలు
4.6 జాతి ప్రయోజనం
4.7 విదేశాంగ విధాన ఎంపికావకాశాలు
4.8 అలీన విధానం
4.9 అలీనోద్యమం - పాత్ర
4.10 సారాంశం
4.11 నమూనా ప్రశ్నలు
4.12 చదువదగిన గ్రంథాలు


అంతర్జాతీయ ప్రవర్తనలను హేతుబద్ధంగా వివరించుటలో విదేశాంగ విధానమును ముఖ్యమైన అంశంగా భావించవచ్చును. వివిధ రాజ్యాల విదేశాంగ విధానమును అర్థం చేసుకొనకుండా వివిధ రాజ్యాల మధ్య ఉండే సంబంధాలను అర్థం చేసుకోవడం సాధ్యం కాదు. విదేశాంగ విధానముల అధ్యయనం అంతర్జాతీయ రాజకీయాల అధ్యయనంలో ముఖ్యమైన అంశంగా పరిగణించబడుతుంది.

అంతర్జాతీయ స్థాయిలో ప్రతి జాతి యొక్క ప్రవర్తన దాని యొక్క విదేశాంగ విధానముచే ఎల్లప్పుడూ నియంత్రించబడుతుంది. విదేశాంగ విధానం ఒక జాతి సాధించదలచుకున్న లక్ష్యాలను, ఆ లక్ష్యాల సాధనకు అనుసరిస్తున్న పద్ధతులను ప్రతిబింబిస్తుంది. వివిధ దేశాల లేదా జాతుల విదేశాంగ విధానాలను పరిశీలించటం ద్వారానే అంతర్జాతీయ స్థాయిలో

వివిధ దేశాల ప్రవర్తనను ఎవరైనా వాస్తవానికి పరిశీలించగలరు మరియు ఆ విధమైన అధ్యయనం ద్వారా కల్గిన అవగాహనే విదేశాంగ విధానమును, అంతర్జాతీయ సంబంధాలను సిద్ధాంతీకరించుటలో తోడ్పడగల్గుతుంది.

## 4.1 విదేశాంగ విధానం - అర్థం (Meaning of Foreign Policy) :

విదేశాంగ విధానమును వివరించిన తొలి రచయితలలో జార్జ్ మోడెల్స్కీ (George Modelski) ఒకరు.

జార్జ్ మోడెల్స్కీ అభిప్రాయం ప్రకారం "ఇతర రాజ్యాల ప్రవర్తనను మార్చడానికి మరియు స్వంత రాజ్యాల కార్యకలాపాలను అంతర్జాతీయ వాతావరణానికి అనుగుణంగా మలచుకునే వివిధ దేశాల కార్యకలాపాల వ్యవస్థే విదేశాంగ విధానం". ఇతర దేశాల ప్రవర్తనను కూడా మార్చాలనే లక్ష్యాన్ని విదేశాంగ విధానం ఎల్లప్పుడూ కలిగి వుంటుందనే అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేశారు జార్జ్ మోడెల్స్కీ. ఈ అంశంపైనే చాలా మంది రచయితలు జార్జ్ మోడెల్స్కీ అభిప్రాయాలతో విభేదించారు. విదేశాంగ విధానం ఇతరదేశాల ప్రవర్తనను ఎల్లప్పుడూ నియంత్రించే లక్ష్యాన్ని కల్గివుండదని అయితే అదే సమయంలో ఇతరదేశాల ప్రవర్తనను మార్చే, నియంత్రించే లక్ష్యాన్ని కల్గివుంటుందనే అభిప్రాయం వారు వ్యక్తం చేసారు. ఫెలిక్స్ గ్రాస్ (Feliks Gross) "ఇతరులతో ఎటువంటి సంబంధాలు కల్గివుండకూడదనే విధానం కూడా దానిలో (విదేశాంగ విధానంలో) ఇమిడి ఉంటుంది" అనే అభిప్రాయం వ్యక్తం చేశ్యారు. "ఉద్దేశ్యపూర్వకంగా నిర్ణయించుకున్నజాతి ప్రయోజనాల క్రమబద్ధమైన అంశాలు" అని హార్ట్‌మాన్ (Hartman) విదేశాంగ విధానాన్ని నిర్వచించారు. జాతి మౌలిక ప్రయోజనాలను రక్షించుకొని, పెంపొందించుకోవటానికి ఇతర దేశాలతో జరిపే చర్చలలో ఏ సూత్రాలైతే దేశ ప్రవర్తన అంశాలను రూపకల్పన చేస్తాయో సూత్ర సముదాయ రూపకల్పన మరియు అమలుకు సంబంధించినదే విదేశాంగ విధానము. అయితే అంతర్జాతీయ సంబంధాలన్నీ విదేశాంగ విధానంతో సంబంధాన్ని కల్గివుండవనే విషయాన్ని గమనించాలి. ఒక దేశం తాను నిర్వచించుకున్న లక్ష్యాల (లేక) జాతి ప్రయోజనాలను సాధించుకునేందుకు ఇతర దేశాలతో దానికున్న సంబంధాల క్రమంలో రూపొందించబడి, అనుసరించే సూత్రాలు, నిర్ణయాలు, మరియు పద్ధతుల సముదాయమే విదేశాంగ విధానం. విదేశాంగ విధానం జాతి ప్రయోజనాల సాధనకు అవసరమైన లక్ష్యాలను నిర్వచించి రూపొందిస్తుంది, మరియు జాతి అధికారాన్ని చలాయించటం ద్వారా ఆ లక్ష్యాల సాధనకు ప్రయత్నిస్తుంది.

క్లుప్తంగా చెప్పాలంటే జాతి ప్రయోజనాలను నిర్వచించడానికి, న్యాయబద్ధతను పొందడానికి, వాటిని సాధించడానికి ఒక దేశంచే అనుసరించబడే సూత్రాలు, పద్ధతుల సముదాయమే విదేశాంగ విధానం.

## 4.2 విదేశాంగ విధానం - లక్ష్యాలు (Objectives of Foreign Policy) :

ఒక దేశ విదేశాంగ విధానం యొక్క లక్ష్యాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

1. దేశ సమగ్రతను నిర్వహించటం లేదా కాపాడటం.
2. ఆర్థిక ప్రయోజనాలను పెంపొందించటం.
3. దేశాన్ని రక్షించటం.
4. దేశ గౌరవాన్ని కాపాడటం మరియు రాజ్యాధికారాన్ని పెంపొందించటం.
5. ప్రపంచ క్రమమును (World order) నిర్వహించటం.

ఒక దేశ విదేశాంగ విధానం యొక్క లక్ష్యాల సమాహారంతో కూడుకొన్నదీ జాతి లేదా దేశ ప్రయోజనం.

## 4.3 విదేశాంగ విధానంలోని అంశాలు (Content of Foreign Policy) :

ఒక దేశ విదేశాంగ విధానం ప్రధానంగా ఈ క్రింది అంశాలను కల్గి వుంటుంది.

1) ఒక దేశంచే లేదా దాని విధాన నిర్ణేతలచే రూపొందించబడి మరియు అనుసరించబడే సాధారణ సూత్రాల సముదాయం.

2) ఒక దేశ ప్రయోజనాల సాధనకు ఉద్దేశించబడిన లక్ష్యాలు

3) లక్ష్యాల సాధనకు అనుసరించవలసిన పద్ధతులు

4) ఇతర దేశాలతో సంబంధాలు నిర్వహించడానికి అవసరమైన మార్గదర్శక సూత్రాలు లేదా విధాన సూత్రాలు మరియు నిర్ణయాలు.

5) ఒక దేశ ప్రయోజనాల లక్ష్యాలకు సంబంధించి ఆ దేశ విజయాల మరియు వైఫల్యాల అంచనా.

6) ఇతర దేశాలతో సంబంధాల కొనసాగింపు లేదా మార్పుల నిర్వహణకు ప్రయత్నాలు.

7) ఏ అంతర్గత మరియు బహిర్గత అంశాల ప్రభావంలో విదేశాంగ విధానం రూపొందించబడి, అమలు చేయబడుతుందో వాటి విశ్లేషణ.

## 4.4 విదేశాంగ విధానం మరియు దౌత్యనీతి (Foreign Policy and Diplomacy) :

విదేశాంగ విధానము మరియు దౌత్యనీతికి సంబంధమున్నప్పటికీ అదే సమయంలో ఆ రెండు విభిన్న భావనలు. జాతి ప్రయోజనం లక్ష్యాల సాధనకు రూపొందించబడిన ప్రణాళిక మరియు కార్యక్రమము విదేశాంగ విధానమయితే, ఆ విదేశాంగ విధానం అమలుకు ఉపకరించే సాధనాలు మరియు పద్ధతులే దౌత్యనీతి. ఇంకో విధంగా చెప్పాలంటే విధాన కొనసాగింపుకుపకరించే ప్రక్రియే దౌత్యనీతి. ఒకటి అంశం లేదా పదార్థమయితే మరొకటి పద్ధతి. విదేశాంగ విధానం యుద్ధం ద్వారా కాకుండా ఒప్పందం ద్వారా తన ప్రయోజనాల సాధనకు దౌత్యనీతి అనే సంస్థ ద్వారా ప్రయత్నిస్తుంది.

విదేశాంగ విధానం విభిన్న వ్యక్తుల చేత మరియు సంస్థల చేత రూపొందించబడుతుంది. విదేశాంగ విధాన అమలుకు అవసరమయిన యంత్రాంగమును మరియు వ్యక్తులను దౌత్యనీతి సమకూరుస్తుంది. ప్రభుత్వ విదేశాంగ విధాన సూత్రాలను దౌత్యవేత్తలు నిర్ణయించరు. కానీ తమ నివేదికల ద్వారా విధాన రూపకల్పనలో ముఖ్యమైన సహాయాన్ని వారు అందించగలరు. విదేశాంగ విధానాన్ని నిర్ణయించే లేదా రూపొందించే క్రమంలో దౌత్యవేత్తల యొక్క నివేదికలు ముడిపదార్థాలుగా గ్రహించబడతాయి. దౌత్య పద్ధతులు అనునయం.

విదేశాంగ విధానం మరియు దౌత్యనీతికి మధ్య గల వ్యత్యాసాలను హెరాల్డ్ నికోల్సన్ (Harold Nicholson) ఈ క్రింది విధంగా తెలియచేసారు. " రెండూ జాతి ప్రయోజన సర్దుబాటుకు సంబంధించినవే. రెండింటి లక్ష్యం ప్రణాళికాబద్ధంగా జాతి ప్రయోజనాన్ని సాధించుటయే. విదేశాంగ విధానం జాతి అవసరాలనే సాధారణ భావనపై ఆధారపడి ఉంటుంది. దౌత్యనీతి అనేది ఒక లక్ష్యం కాదు. కానీ ఒక సాధనం. ఒక ప్రయోజనం కాదు కానీ ఒక పద్ధతి. హేతువునుపయోగించడం ద్వారా మరియు ప్రయోజనాల సర్దుబాటు ద్వారా ఇది సార్వభౌమత్వ రాజ్యాల మధ్య పెద్దపెద్ద ఘర్షణలు తలెత్తకుండా నివారించడానికి ప్రయత్నిస్తుంది. దౌత్యనీతి అనే సంస్థ ద్వారా విదేశాంగ విధానం యుద్ధం ద్వారా కాకుండా ఒప్పందం ద్వారా తన ప్రయోజనాన్ని లేదా లక్ష్యాన్ని సాధించడానికి ప్రయత్నిస్తుంది. ఒప్పందాలు అసాధ్యమైనపుడు శాంతి సాధనమైన దౌత్యనీతి పనిచేయదు. విదేశాంగ విధానమొక్కటే పనిచేస్తుంది.

సర్ విక్టర్ వెల్లస్లే అభిప్రాయం ప్రకారం "దైత్యనీతి విదేశాంగ విధానం కాదు, కాని అది విదేశాంగ విధానాన్ని అమలుపరిచె పరికరం. రెండూ ఒకదానికొకటి అనుబంధమైనవి, ఎందుకనగా ఒకటి లేకుండా మరొకటి పనిచేయదు. విదేశాంగ విధానం నుండి ప్రత్యేకంగా దౌత్యనీతికి ప్రత్యేకమైన వునికి లేదా అస్థిత్వం లేదు. "విదేశాంగ విధానం చేత మార్గదర్శనం చేయబడకుండా మరియు నియంత్రించబడకుండా దౌత్యనీతి లక్ష్యం లేని పడవలా లేదా చుక్కాని లేని నావలా ప్రయాణిస్తుంది. అదేవిధంగా విదేశాంగ విధానం చక్కగా రూపొందిచబడినప్పటికీ మరియు హేతుబద్ధత కల్గినప్పటికీ, దైత్యనీతి ద్వారా కొనసాగించబడక పోయినట్లయితే అది ఆచరణాత్మకం మరియు సఫలం కాదు. రెండు కలిసే కార్యనిర్వహణ విధానాన్ని నిర్ణయిస్తాయి. విదేశాంగ విధానం విదేశీ సంబంధాలకు ఆత్మ వంటిది. దౌత్యనీతి అనే చర్య ద్వారా విదేశాంగ విధానం అమలు చేయబడుతుంది. ఒక రాజ్యం ఇతర రాజ్యాలతో విజయవంతమైన సంబంధాలు కల్గివుండాలంటే, అది హేతుబద్ధమైన విదేశాంగ విధానాన్ని సున్నితమైన దౌత్యనీతితో అనుసంధానించాలి. విదేశాంగ విధానం మరియు దౌత్యనీతి అంతర్జాతీయ సంబంధాలలో ఒక రాజ్య ప్రవర్తన యొక్క ముఖ్యమైన రెండు సాధనాలు. వివిధ రాజ్యాల విదేశాంగ విధానం మరియు దౌత్యనీతి కార్యకలాపాల మధ్య పరస్పర ప్రభావము కల్గించే ప్రక్రియే అంతర్జాతీయ రాజకీయాలు. విదేశాంగ విధానం మరియు దౌత్యనీతి అంతర్జాతీయ రాజకీయాలకు రెండు చక్రాల వంటివి అని మోహిందర్ కుమార్ చక్కగా అభివర్ణించారు.

## 4.5 విదేశాంగ విధానాన్ని నిర్ధారించే అంశాలు (Determinants of Foreign Policy) :

వివిధ దేశాల విదేశాంగ విధానం అనేక కారణాంకముల చేత నిర్ణయించబడుతుంది. విదేశాంగ విధాన ముఖ్య కారణాంకములను మూడు రకములుగా వర్గీకరించవచ్చును. అవి : 1. సాధారణ కారణాంకములు 2. ప్రత్యేక లేదా అంతర్గత కారణాంకములు 3. బహిర్గత కారణాంకములు.

మొదటివి - సాధారణ కారణాంకములు. అన్ని దేశాల విదేశాంగ విధానములను నిర్ణయించుటలో సామాన్యంగా ఇవి ప్రముఖపాత్ర వహిస్తాయి. ఈ సాధారణ లేక లక్ష్యాల కారణాంకాలు ఏ చట్రంలో విధానాల తయారీ మరియు అమలు ఉండాలో నిర్ణయిస్తాయి.

రెండో తరగతికి చెందిన కారణాంకములు ప్రత్యేక లేక అంతర్గత కారణాంకములు. వీటి ప్రకారం అంతర్గత పరిస్థితులు మరియు అవసరాలకనుగుణంగా ఇవి దేశ దేశానికి మారుతూ వుంటాయి. ఈ ప్రత్యేక లేదా అంతర్గత కారణాంకాలు ప్రత్యేక పరిస్థితులలో, నాయకత్వపు ప్రత్యేక స్పందనను, బాధ్యతను నిర్ణయిస్తూ మరియు విదేశాంగ విధాన దిశను సూచిస్తాయి.

– మూడోతరగతికి చెందినవి బహిర్గత కారణాంకములు. ఒక దేశ విదేశాంగ విధానమును ప్రభావితం చేసే బహిర్గత కారణాలు మరియు సంఘటనలు కొన్ని వుంటాయి. అవి అన్నీ బహిర్గత కారణాంకములుగా చెప్పవచ్చును.

ఈ కారణాంకములన్నింటికీ అత్యంత ప్రాధాన్యత కలదు మరియు ఏదో ఒక కారణాంకము ద్వారా విదేశాంగ విధానమును సంతృప్తికరంగా వివరించగల్గటం సాధ్యం కాదనే విషయాన్ని ఈ కారణాంకములు స్పష్టంగా సూచిస్తాయి.

## 4.6 జాతి ప్రయోజనం (National Interest) :

విదేశాంగ విధానంలో ఇది కీలకమైన అంశం. విదేశాంగ విధాన తయారీలో మొదటి అంశము జాతి ప్రయోజనం. విదేశాంగ విధానం సాధించటానికి ప్రయత్నించే లక్ష్యం జాతి ప్రయోజనం. విదేశాంగ విధానం యొక్క అసలు ప్రాతిపదిక, అలాగే లక్ష్యం జాతి ప్రయోజనమే. అందుకనే విదేశాంగ విధానానికి, జాతి ప్రయోజనానికి మధ్య సన్నిహిత సంబంధం ఉంది. వాస్తవానికి జాతి ప్రయోజన లక్ష్యాలను రక్షించడానికి విదేశాంగ విధానం ప్రయత్నిస్తుంది. అదే సమయంలో విదేశాంగ విధానమే

జాతి ప్రయోజన లక్ష్యాలను నిర్వచించి, ఎంపిక చేసి రూపొందిస్తుంది. ఆ తరువాత ఆ లక్ష్యాలను పరిరక్షించడానికి ప్రయత్నిస్తుంది. జాతి ప్రయోజనం విదేశాంగ విధానాన్ని నిర్ణయించే కారకమయితే, విదేశాంగ విధానం జాతి ప్రయోజన లక్ష్యాలను రూపొందించి, రక్షిస్తుంది. విదేశాంగ విధానం అస్పష్టంగా వున్న జాతి ప్రయోజనం యొక్క వాస్తవ స్వభావాన్ని నిర్వచించి, అంతర్జాతీయ సంబంధాలలో ఆ జాతి సాధించవలసిన ఖచ్చితమైన లక్ష్యాలను రూపొందిస్తుంది. అందుకనే విదేశాంగ విధానం, జాతిప్రయోజనం రెండూ సన్నిహిత సంబంధాన్ని కల్గివున్నాయి. జాతి ప్రయోజనం విదేశాంగ విధాన లక్ష్యమైతే, విదేశాంగ విధానం జాతి ప్రయోజన రూపకర్త.

విదేశాంగ విధాన రూపకల్పనలో జాతి ప్రయోజనం యొక్క ఖచ్చితమైన పాత్ర ఏమిటనేది పరిశోధకుల ముఖ్యమైన చర్చల లక్ష్యం.

## 4.7 విదేశాంగ విధాన ఎంపికావకాశాలు (Foreign Policy Choices) :

ఇప్పటివరకు మనం ఒక దేశం తన జాతి ప్రయోజనాన్ని, లక్ష్యాలను దృష్టిలో వుంచుకొని విదేశాంగ విధానాన్ని తయారుచేసుకుంటుందనే విషయాన్ని గమనించాము. విదేశాంగ విధాన తయారీలో సాధారణ, అంతర్గత మరియు బహిర్గత కారణాంకాలు వివిధ స్థాయిలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయనే విషయాన్ని కూడా మీరు అర్థం చేసుకొని వుంటారు. ఈ కారణాంకముల ప్రభావముల వలన విదేశాంగ విధానం విభిన్న దేశాలలో విభిన్న రూపాలను సంతరించుకుంటుంది. మరోమాటలో చెప్పాలంటే అంతర్జాతీయ సంబంధాల పట్ల విభిన్న దేశాలు విభిన్న దృష్టికోణాల్ని, ఎంపికల్ని కల్గివుంటాయి. దానికనుగుణంగానే అవి విభిన్న విదేశాంగ విధాన ఎంపికావకాశాల్ని తయారుచేసుకుంటాయి. ఉదా : కొన్ని దేశాలు అంతర్జాతీయ సంబంధాల విషయంలో ఎక్కువ ఉత్సాహంతో పాల్గొంటే, మరికొన్ని దేశాలు అంతర్గత సమస్యలు, మరి ఇతర కారణాలచేత ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతాయి. భిన్న ఎంపికల ఫలితమే అనేక రకాల విదేశాంగ విధానాలు. విభిన్న ఎంపికలలో కొన్ని ఈ క్రింది విధంగా వున్నాయి.

### 4.7.1 సమిష్టి భద్రత (Collective Security) :

శాంతి, భద్రతల నిర్వహణ న్యాయబద్ధమైన సామాన్య ప్రయోజనమని, ప్రాథమిక బాధ్యతగా అన్ని దేశాల చేత అది అంగీకరించబడుతుందనే విషయాన్ని సమిష్టి భద్రతలో భావింపబడింది. శాంతి, అధికారాల నిర్వహణకు 'సమిష్టి భద్రత' అనేది ఒక ఆధునిక సాధనంగా పరిగణించబడింది మరియు ఒక దేశ భద్రత అన్ని దేశాల సమిష్టి కృషి ద్వారా సాధ్యపడుతుందని భావించబడింది. శాంతి మరియు భద్రత అనే సాధారణ లక్ష్యాల సాధనకు అన్ని దేశాలు పనిచేస్తాయి. తమ శక్తుల సమీకరణకు మరియు (దురాక్రమం) దాడుల నివారణకు అన్ని దేశాల విదేశాంగ విధానాలు కట్టుబడి వుంటాయి. అంతర్జాతీయ వ్యవస్థలోని ఏ ప్రదేశంలోనైనా ఏదైనా దురాక్రమణ జరగటం వలన అంతర్జాతీయ శాంతికి భంగం కల్గినట్లయితే సమర్థవంతమైన చర్యలు తీసుకోవడానికి అన్ని దేశాలు తమ శక్తుల మరియు వనరుల సమీకరణకు కట్టుబడి వుంటాయి. దురాక్రమణకు దిగిన వారిపై సమిష్టి సైనిక చర్య తీసుకోవడం మరియు అంతర్జాతీయ శాంతి మరియు రక్షణల పునరుద్ధరణలకై అన్ని దేశాలు ప్రయత్నిస్తాయి. "అందరికోసం ఒక్కరు, ఒక్కరి కోసం అందరు" అనే సూత్రమే సమిష్టి భద్రతా పరిరక్షణా సూత్రం. ఐక్యరాజ్య సమితి సూత్రాలను అంగీకరించే విదేశాంగ విధాన రూపకర్తలు విదేశాంగ విధాన ఎంపికావకాశమైన సమిష్టి భద్రతను అంగీకరిస్తారనేది ఈ సందర్భంలో ముఖ్యమైన సూత్రం. దీనినే మరో మాటలో చెప్పాలంటే సమిష్టి భద్రత ఎంపిక అనేది దేశాల వ్యక్తిగత విదేశాంగ విధాన ఎంపికగా మనం చెప్పగలం.

### 4.7 ఒంటరివాదం (Isolationism) :

ఒంటరివాద విధానం అంటే అర్థం ప్రపంచ వ్యవహారాలలో తక్కువగా పాల్గొనడం. ఇతర దేశాలతో రాజకీయ, సైనిక, దౌత్య మరియు వ్యాపార సంబంధ లావాదేవీలలో తక్కువ స్థాయి భాగస్వామ్యం అనే భావం దీనిలో ఇమిడి ఉంది. దీనిననుసరించే దేశం ఇతర దేశాలతో ఎటువంటి వ్యాపార మరియు దౌత్య సంబంధాలను నిర్వహించదు అని కాదు ఎంపిక అర్థం. ఇతరుల నుండి సైనిక బెదిరింపులకు లేదా అసంతృప్తితో కూడిన సైనిక పరిణామాలకు దారితీయని (స్థాయివరకు) విధంగా మాత్రమే ఒక రాజ్యం వ్యాపార లేక దౌత్య సంబంధాలను నిర్వహించగలదు. ప్రమాదాలను ఎదుర్కోవలసిన సందర్భాలు లేదా పరిస్థితులలోనే ఒక రాజ్యం ఉద్దేశ్య పూర్వకంగానే ఒంటరి విధానాన్ని ఎంపిక చేసుకుంటుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు చాలా కాలం వరకు ఈ విధానాన్నే అనుసరించాయి.

### 3) కూటాలు లేదా అనేక దేశాల సంఘటనలతో ఏర్పడిన సమితిలు (Alliances or Multi-National Organisations) :

కూటమి అంటే సాధారణమైన అర్థం రెండు లేక అంతకంటె ఎక్కువ సార్వభౌమత్వ రాజ్యాల మధ్య పరస్పర సైనిక సహాయపద్ధతి. సాధారణంగా కూటమికి చెందిన రాజ్యాలు తమ శత్రువుపై పోరాడటానికి ఒకరితో ఒకరు చేతులు కలపడానికి బద్ధులౌతారు. ఒకొక్కసారి కూటిమి నిజమైన సైనిక సహాయాన్ని అందించడంలో పాలుపంచుకోకపోవచ్చును. కానీ తమ భూభాగంలో సైనికబలగాల మోహరింపుకు మరియు తమ ప్రదేశం గుండా సైనిక బలగాలు ప్రయాణించడానికి అనుమతినివ్వడం అని కూడా అయివుండవచ్చును. కూటాలుగా ఏర్పడటమనేది ఎప్పటి నుండో అనుసరించబడుతున్నది. ప్రాచీన బారతదేశంలో చైనా మరియు గ్రీకులో జాతి ప్రయోజనాన్ని పెంపొందించుకోవడానికి భిన్న రాజ్యాలచేత కూటాలు ఏర్పాటు చేయబడ్డాయి అని నిరూపించడానికి నిదర్శనాలకేం కొదవలేదు. 19వ శతాబ్దపు చివరి భాగం మరియు ఈ శతాబ్దపు ప్రారంభంలోను ప్రపంచం మొత్తం రెండు సమూహ కూటాలుగా విభజింపబడింది. అదే త్రిపక్ష కూటిమిగా చెప్పబడుతుంది. యుద్ధ మధ్యకాలంలో ఫ్రాన్స్ కూటాలు ఏర్పాటు చేసుకునే విధానాన్ని అనుసరించింది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతున్న సమయంలో అనేక సైనిక కూటాలు ఏర్పడ్డాయి. ప్రపంచం అంతా రెండు శత్రు శిబిరాలుగా విభజించబడింది. ఒకటి అమెరికా నాయకత్వంలో రెండోది రష్యా నాయకత్వంలో అమెరికా NATO, SEATO, CENTO మొదలైనవి ఏర్పాటుచేస్తే, రష్యా (వార్సా) WARSAW ఒప్పందాన్ని చేసుకుంది. కూటాల విధానం వలన ప్రయోజనాలు, నష్టాలు రెండూ వున్నాయి. కూటాల ద్వారా అవసరమైనపుడు సైనిక సహాయాన్ని పొందగలిగే అవకాశం వుండటం మరియు శత్రుదేశమును నిలువరించగల్గినపుడు కూటాల వలన ప్రయోజనం. అధికార సమతౌల్యమును నిర్వహించడం ద్వారా ప్రపంచశాంతికై కూటాలు దోహదం చేస్తాయి.

### 4.8 అలీన విధానం (Non-Alignment) :

సాధారణంగా కూటములలో మరియు ప్రత్యేకంగా సైనిక సంధులలో చేరకుండా దూరంగా వుండే విధానము అలీన విధానం. అలీన విధానము తటస్థ విధానమునకు సన్నిహితంగా వున్నప్పటికీ, తటస్థ విధానమునకు అది పర్యాయపదం కాదు. అలీన విధానానికి విస్తృతార్థం కలదు. అన్ని పరిస్థితులలో అలీన విధానం తటస్థంగా వుండవలసిన అవసరం లేదు. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ప్రపంచ వ్యవహారాలలో అది చురుకుగా పాల్గొనవచ్చును. విదేశాంగ విధాన ఒక లక్షణంగా అలీన విధానం కాలానుగుణంగా వచ్చే మార్పులకు వీలుగా వుంది. అలీన విధానం తటస్థ విధానమునకు తటస్థతకు సమానమైనది కాదు. అంతర్జాతీయ ఒప్పందాల ఫలితం తటస్థ విధానం.

అలీన విధానం అనుసరించడానికి, అభివృద్ధి చెందడానికి ఈ క్రింద పేర్కొనబడిన కారణాలు దోహదం చేస్తాయి.

### 4.8.1 జాతీయత (Nationalism) :

ఆసియా మరియు ఆఫ్రికా దేశాలలోని స్వాతంత్ర్యోద్యమాల ముఖ్య లక్షణం జాతీయత. తూర్పున జాతీయత అనేది సుదీర్ఘ పోరాటం తరువాత స్వాతంత్ర్యం పొందటానికి సాగే ఉద్యమం.

### 4.8.2 వలసవిధాన వ్యతిరేకత (Anti-Coronialism) :

ఆసియా, ఆఫ్రికా దేశాలలో అవి స్వాతంత్ర్యం సాధించి తరువాత కూడా వలస విధాన వ్యతిరేకతాభావన బలీయమైంది. ఈ వలస వ్యతిరేకతా భావనయే అలీనవిధానం అభివృద్ధి చెందడానికి దోహదం చేసింది. స్వాతంత్ర్యం పొందిన ఈ దేశాలలో తాము తిరిగి వలస రాజ్యాల ప్రాబల్యానికి గురికావలసి వస్తుందేమో అనే భయం ఏర్పడింది. దానితో ఈ దేశాలు రెండు ప్రాబల్య కూటములలో దేనిలోనూ సభ్యత్వమును పొందకుండా వలస రాజ్యాలకు, కూటములకు దూరంగా వుండాలని, తామే స్వతంత్ర కార్యాచరణ విధానాన్ని రూపొందించుకోవాలని నిర్ణయించుకున్నాయి.

### 4.8.3 అల్పాభివృద్ధి మరియు ఆర్థిక సహాయం (Underdevelopment and Economic Aid) :

స్వాతంత్ర్యం పొందిన ఆసియా, ఆఫ్రికా దేశాలు సాధారణంగా పేద మరియు అల్పాభివృద్ధి సాధించిన దేశాలు. తమ దేశాల ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచడంలోను, క్రమబద్ధమైన దేశ అభివృద్ధిని పెంపొందించడంలోను ఈ దేశాలు ఆసక్తిని కనబరచాయి. తమ లక్ష్యాలను శీఘ్రగతిని సాధించడానికి రెండు కూటములలోని రాజ్యాల పెట్టుబడుల మరియు ఆర్థిక సహాయం యొక్క అవసరం ఏర్పడింది. అందుకనే ఈ దేశాలు అలీనవిధానం అనుసరించడమే సమంజసమని భావించాయి.

### 4.8.4 జాతుల మరియు సాంస్కృతిక అంశాలు :

నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలన్ని అణగ ద్రొక్కబడిన జాతులు. ఇవన్నీ ఐరోపా వారి సామ్రాజ్యవాద కాంక్షకు బలైనవే. వీటి సంస్కృతి ఒకనాడు అత్యున్నత స్థాయికి చెందినది. నైల్, చైనా మొదలయిన సంస్కృతులు వేల సంవత్సరాల క్రితమే అత్యున్నత ప్రమాణాలు ప్రదర్శించినవి. క్రమేణా ఇవన్నీ తమ ఔన్నత్యాన్ని కోల్పోయి బానిస దేశాలుగా మారిపోయినవి. ఫలితంగా వీటన్నిటి మధ్య సారూప్యత, దగ్గరితనం అన్న భావం బలపడింది. ఈ భావనలో భాగంగానే పాశ్చాత్య సంస్కృతి పట్ల ద్వేషం కూడా పెరిగింది. వీటన్నిటి పర్యావసానమే తమకంటూ ఒక అంతర్జాతీయ సంస్థ కావాలన్న ఆకాంక్ష.

### 4.8.5 అభివృద్ధికై శాంతి యొక్క అవసరం (Need for Peace for Development) :

చివరగా, నూతనంగా స్వాతంత్ర్యం పొందిన ఈ దేశాలు తమ దృష్టిని అభివృద్ధిపై కేంద్రీకరించడానికి శాంతియుతంగా జీవించాలని కోరుకున్నాయి. అందుకోసం రెండు అగ్రరాజ్యాల కూటములకు, సైనిక కూటములకు దూరంగా వుండాలని ఈ దేశాలు నిర్ణయించుకున్నాయి.

## 4.9 అలీనోద్యమం - దాని పాత్ర (Role of Non-Alignment Movement) :

### ఎ). రాజకీయ సమస్యలకు పరిష్కారాలు (Solution to Political Problems) :

ప్రపంచంలో నానాటికి పెరుగుతున్న అలీనదేశాల సంఖ్య ప్రచ్ఛన్న యుద్ధం పట్ల, కూటముల వ్యవస్థ పట్ల విశ్వాసం తగ్గిపోతున్నదనే విషయాన్ని ఋజువు చేస్తుంది. 1961 సం॥లో బెల్‌గ్రేడ్‌లో జరిగిన అలీనోద్యమ సదస్సులో కేవలం 25 దేశాలు

మాత్రమే పాల్గొంటే, ఇప్పుడు ఆ సంఖ్య 116కి పెరిగింది. అధికార రాజకీయాల ద్వారా తలెత్తుతున్న అనేక సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించడంలో అలీనోద్యమం ఎంతగానో దోహదపడుతుంది.

**బి) పటిష్టమవుతున్న ఐక్యరాజ్య సమితి (Increasing Effectiveness of U.N.) :**

సాధారణ సభ (జనరల్ అసెంబ్లీ) లో పెరుగుతున్న అలీనదేశాల సభ్యత్వం కారణంగా అగ్రరాజ్యాల చేతులలో ఐక్యరాజ్యసమితి సాధనంగా మారే అవకాశం సన్నగిల్లుతోంది. సాధారణ సభలో అధిక సంఖ్యాకులైన అలీనదేశాలు విశ్వవ్యాపితమైన ప్రజాభిప్రాయాన్ని రూపొందించగలరు మరియు ఏకపక్ష పోకడలు అనుసరించకుండా అగ్రరాజ్యాలను నియంత్రించే నైతిక షరతులను విధించగలరు. ఈ విధమైన (అలీనదేశాల) అధికార ఆవిర్భావంతో ఐక్యరాజ్య సమితి యొక్క పనితీరు మరింత పటిష్టం మరియు సమర్థవంతం కాగలదు.

**సి) సహజీవనం (Co-Existence) :**

సహజీవనం లేదా "జీవించండి మరియు జీవించనివ్వండి" అనే భావజాలము నానాటికి అధిక ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. ఈ భావనకు అలీనదేశాల సమర్థవంతమైన మద్దతు వలన సిద్ధాంతపరంగా విభజింపబడిన ప్రపంచం ఒకేరకమైన కార్యక్రమాలను అనుసరించగలదు.

**డి) నిరాయుధీకరణ (Disarmament) :**

అలీనోద్యమం ఆయుధాల పోటీని నిరుత్సాహపరచి, నిరాయుదీకరణను సమర్థిస్తుంది. ప్రపంచ శాంతి అనే వాంచిత లక్ష్యాన్ని సాధించడానికి నిరాయుధీకరణ ఒక పెద్ద సాధనం లాంటిది. అలీనదేశాల కృషి ద్వారానే 1963 సం॥లో మాస్కో టెస్ట్ బాన్ ట్రీటి (Mascow Test ban Treaty) సాధ్యపడింది.

**ఇ) వలసవిధాన నిర్మూలన (De colonisation) :**

అలీన దేశాలన్నీ ఒకప్పుడు పశ్చిమ రాజ్యాల వలసప్రాంతాలుగా వున్నవే. వలస ప్రాంతాలుగా ఆదేశాలన్నీ ఆర్థిక దోపిడీకి, సాంఘిక అణచివేతకు మరియు రాజకీయ పరిపాలనకు గురైన దేశాలే. అందువలననే ఈ దేశాలన్నీ కూడా వలస విధాన నిర్మూలనకు పోరాటాలు జరిపి, తమ యొక్క సమిష్టి కృషి ద్వారా అనేక వలస ప్రాంత ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ప్రసాదించాయి.

**ఎఫ్) UNCTAD :**

ఆర్థిక అభివృద్ధి సాధించడంతో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి కైరో సదస్సులో తీసుకున్న చొరవ వలన, UNCTAD రూపొందడానికి అలీనోద్యమ కృషి దోహదపడింది. G-77 ఏర్పాటుకు కూడా అలీన దేశాల కృషి కారణమయింది.

**జి) జాతుల సమానత్వం (Racial Equality) :**

అలీనదేశాలు జాతి వివక్షణ విధానాన్ని వ్యతిరేకించి, జాతి సమానత్వ సాధనకు ఎంతగానో దోహదపడ్డాయి. ఐక్యరాజ్యసమితి వేదికల ద్వారా మరియు ఆఫ్రో, ఆసియా సదస్సుల ద్వారా అలీనదేశాలు "విశ్వ సోదర భావన" అనే నినాదంతో "మానవుల మధ్య సమానత్వ" సాధనకు ఎంతగానో కృషి చేసాయి.

## 4.10 సారాంశం :

అంతర్జాతీయ ప్రవర్తనలను హేతుబద్ధంగా వివరించుటలో విదేశాంగ విధానమును ముఖ్యమైన అంశంగా భావించవచ్చును. అంతర్జాతీయ స్థాయిలో ప్రతి జాతి యొక్క ప్రవర్తన దాని యొక్క విదేశాంగ విధానముచే ఎల్లప్పుడూ నియంత్రించబడుతుంది. జార్జ్ మోడెల్స్కీ, అభిప్రాయం ప్రకారం "ఇతర రాజ్యాల ప్రవర్తనను మార్చడానికి మరియు స్వంత రాజ్యాల కార్యకలాపాలను అంతర్జాతీయ వాతావరణానికి అనుగుణంగా మలచుకునే వివిధ దేశాల కార్యకలాపాల వ్యవస్థే విదేశాంగ విధానం". అంతేకాకుండా జాతి అధికారాన్ని చెలాయించటం ద్వారా ఆ లక్ష్యాల సాధనకు ప్రయత్నిస్తుంది. విదేశాంగ విధానం అమలుకు ఉపకరించే సాధనాలు మరియు పద్ధతులే దౌత్యనీతి. ఒక ప్రయోజనం కాదు కానీ ఒక పద్ధతి. దౌత్యనీతి అనే సంస్థ ద్వారా విదేశాంగ విధానం యుద్ధం ద్వారా కాకుండా ఒప్పందం ద్వారా తన ప్రయోజనాన్ని లేదా లక్ష్యాన్ని సాధించడానికి ప్రయత్నిస్తుంది. ఒప్పందాలు అసాధ్యమైనప్పుడు శాంతి సాధనమైన దౌత్యనీతి పనిచేయదు. విదేశాంగ విధానం మరియు దౌత్యనీతి కలిసే కార్యనిర్వహణ విధానాన్ని నిర్ణయిస్తాయి. విదేశాంగ విధాన ముఖ్య కారణాంకములను మూడు రకములుగా వర్గీకరించవచ్చు. అవి 1. సాధారణ 2. పత్యేక లేదా అంతర్గత 3. బహిర్గత కారణాంకములు.

విదేశాంగ విధానం సాధించటానికి ప్రయత్నించే లక్ష్యం జాతి ప్రయోజనం. వాటి లక్ష్యాలను రక్షించడానికి విదేశాంగ విధానం ప్రయత్నిస్తుంది.

## 4.11 నమూనా ప్రశ్నలు :

1. విదేశాంగ విధానము మరియు దౌత్యనీతి అంటే అర్థమేమిటి? వాటి మధ్య ఉన్న సారూప్యాలు, తేడాలు ఏమిటి.
2. విదేశాంగ విధానాన్ని నిర్ణయించే అంశాలు ఏమిటి?
3. అలీనోద్యమ లక్ష్యాలు ఏమిటి?

## 4.12 చదువదగిన గ్రంథాలు :


1. Hains Morgenthau : Politics among Nations
2. Raymond Cohen : International Politics - The Rule of the Game
3. R.C. Macridis : Foreign Policy in World Politics
4. Marget Light and : International Relations A.J.R. Groom (ed)
5. John Spanier : Games Nations Play
6. Jayantanuja Bandopadhyaya : North over South : A Non-western
7. Mohammed Ayud (ed) : Control and Intervention in Third World
8. Trevor Taylor : Approaches and Theory in International Relations.


అనువాదం : అపర్ణ రచయిత : డా॥ విజయలక్ష్మి

పాఠం - 5

# ప్రచ్ఛన్న యుద్ధం, సయోధ్య దాని ప్రభావం

## 5.0 లక్ష్యం :

అంతర్జాతీయ సంబంధాలలో 1945-70 మధ్య ప్రచ్ఛన్న యుద్ధ చరిత్రను అనేక అంచెలలో విశ్లేషించవచ్చు.

1) ప్రచ్ఛన్న యుద్ధం - సన్నాహ దశ [Preparatory Stage of Cold war (1945-47]
2) ప్రచ్ఛన్న యుద్ధం మొదటి ఘట్టం [First Round of Cold War (1947-53]
3) ప్రచ్ఛన్న యుద్ధం రెండవ ఘట్టం [Second Round of Cold War (1953-63]
4) ప్రచ్ఛన్న యుద్ధం మూడవ ఘట్టం [Third Round of Cold War (1963-70]

## విషయసూచిక


5.1 పరిచయం
5.2 ప్రచ్ఛన్న యుద్ధం - సన్నాహదశ
5.2.1 పరస్పర భయం మరియు అపనమ్మకం
5.2.2 సిద్ధాంతపరమైన భేదాలు
5.2.3 చర్చిల్ ఫుల్టన్ ప్రసంగం
5.2.4 సోవియట్ విస్తరణపై పెరిగిన భయం
5.2.5 అమెరికా ఏకాంతవాద అంతం
5.2.6 ట్రూమన్ సిద్ధాంతం
5.2.7 మార్షల్ పథకం
5.2.8 సోవియట్ స్పందన మరియు ప్రతీకార చర్యలు
5.2.9 తూర్పు యూరప్‌లో సోషలిస్ట్ రాజ్యాలు ఏర్పడటం
5.3 COMECON Vs మార్షల్ పథకం
5.4 పర్యవసాన భయాలు, అయిష్టత (Distaste) మరియు ఉద్రిక్తతలు (Tensions)
5.5 ప్రచ్ఛన్న యుద్ధం - మొదటి ఘట్టం (1947-53)
5.5.1 ప్రచ్ఛన్న యుద్ధ ముఖ్య కేంద్రంగా జర్మనీ
5.5.2 బెర్లిన్ అంశం - ప్రచ్ఛన్న యుద్ధం
5.5.3 NATO మరియు జర్మనీ విభజన
5.5.4 కమ్యూనిస్ట్ చైనా ఆవిర్భావం - ప్రచ్ఛన్న యుద్ధం
5.5.5 కొరియా సమస్య - ప్రచ్ఛన్న యుద్ధం
5.5.6 కొరియా యుద్ధ ముగింపు - ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగింపు
5.5.7 జపాన్‌తో శాంతి ఒప్పందం - ప్రచ్ఛన్న యుద్ధం

5.6 ప్రచ్ఛన్న యుద్ధం - రెండవ ఘట్టం (1953-63)
5.6.1 SEATO and Warsaw సంధి
5.6.2 అణ్వాయుధ పోటీ - ప్రచ్ఛన్న యుద్ధం
5.6.3 ఇండో-చైనాలో పౌరయుద్ధం - ప్రచ్ఛన్న యుద్ధం
5.6.4 హంగేరి సమస్య - ప్రచ్ఛన్న యుద్ధం
5.6.5 సూయజ్ సమస్య - ప్రచ్ఛన్న యుద్ధం
5.6.6 ఐసెన్ హోవర్ (Eisenhower) సిద్ధాంతం - ప్రచ్ఛన్న యుద్ధం
5.6.7 కృశ్చేవ్ అమెరికా పర్యటన - శాంతికి ఆశాకిరణం
5.6.8 U-2 సంఘటన - ప్రచ్ఛన్న యుద్ధం పునః ప్రారంభం
5.6.9 పారిస్ సమావేశం విఫలం - ప్రచ్ఛన్న యుద్ధం
5.6.10 బెర్లిన్ గోడ సమస్య - ప్రచ్ఛన్న యుద్ధం
5.7 ప్రచ్ఛన్న యుద్ధం నుండి ప్రత్యక్ష యుద్ధం వైపు - క్యూబా క్షిపణి సమస్య 1962
5.8 ప్రచ్ఛన్న యుద్ధ ఉద్రిక్తతలను నివారించటానికి తీసుకున్న చర్యలు
5.9 1963-70 మధ్య కాలంలో ప్రచ్ఛన్న యుద్ధం
5.9.1 సోవియట్, అమెరికాలలో నాయకత్వ మార్పు - ప్రచ్ఛన్న యుద్ధం
5.9.2 ఇండో-పాక్ యుద్ధం - ప్రచ్ఛన్న యుద్ధం
5.9.3 అరబ్ - ఇజ్రాయెల్ యుద్ధం 1967- ప్రచ్ఛన్న యుద్ధం
5.9.4 ఉద్రిక్తతల సడలింపుకు ప్రయత్నం - గ్లాస్‌బరో శిఖరాగ్ర సమావేశం
5.9.5 బెర్లిన్ సమస్య - ప్రచ్ఛన్న యుద్ధం
5.9.6 సయోధ్య దిశగా ఆలోచనలు
5.10 అంతర్జాతీయ సంబంధాలలో ప్రచ్ఛన్న యుద్ధం ముగింపు
5.11 సోవియట్ విచ్ఛిన్నం - ప్రచ్ఛన్న యుద్ధ సమాప్తి
5.12 నమూనా ప్రశ్నలు
5.13 చదువదగిన గ్రంథాలు

## 5.1 పరిచయం :

## 5.2 ప్రచ్ఛన్న యుద్ధం - సన్నాహదశ (Preparatory Stage) :

### 5.2.1 పరస్పర భయం మరియు అపనమ్మకం :

సోవియట్ యూనియన్ మరియు ఇతర పశ్చిమ రాజ్యాలు 1945-47 మధ్యకాలంలో ఒకరినొకరు విమర్శించుకోవటం మొదలైంది. అనేక విషయాల్లో ఈ దేశాల మధ్య ఘర్షణలు యుద్ధ సమయంలో మరుగునపడిన క్రమంగా పరస్పర అపనమ్మకాన్ని భయాన్ని రేకెత్తించాయి. దీని ఫలితంగా పశ్చిమ దేశాలు కమ్యూనిస్ట్ సిద్ధాంతాన్ని దానికి కేంద్రమైన సోవియట్ యూనియన్‌ను వ్యతిరేకించడం, ఆ సిద్ధాంతంపై అనుమానాలు పెంచుకోవడం మొదలైంది. అదే సమయంలో సోవియట్ యూనియన్ పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రతిఘటించటం ఆరంభమైంది.

### 5.2.2 సిద్ధాంతపరమైన భేదాలు :

ప్రజాస్వామ్యం మరియు కమ్యూనిజం, స్వేచ్ఛ మరియు నియంతృత్వం మధ్య గల భేదాలు మరొకసారి పశ్చిమ దేశాల పెట్టుబడిదారుల మనస్సు, క్రియలపై ఆధిపత్యాన్ని చూపాయి.

### 5.2.3 చర్చిల్ ఫుల్టన్ ప్రసంగం :

తన ప్రఖ్యాత ఫుల్టన్ ప్రసంగంలో (1946) బ్రిటన్ ప్రధాని చర్చిల్ ప్రచ్ఛన్న యుద్ధాన్ని గురించి ప్రస్తావించాడు. దీనినే ఇనుపతెర ప్రసంగం అని అంటారు. ఈ ప్రసంగంలో చర్చిల్ ఈ విధంగా పేర్కొన్నాడు.

" మిత్రదేశాల (Allied) విజయం ద్వారా ప్రసరించిన కాంతిపై ఒక నీడ పడింది. సోవియట్ యూనియన్ దాని అంతర్జాతీయ కమ్యూనిస్ట్ సంస్థ భవిష్యత్ ప్రణాళికలు ఎవ్వరికీ తెలియవు. బాల్టిక్ (Baltic) లోని స్టెటింగ్ (Stetting) నుండి అడ్రియాటిక్ (Adriatic) లోని ట్రిస్టి (Trieste) వరకు ఖండం మొత్తం ఒక ఇనుప తెర (Iron Curtain) ఉంది". అంతేకాక అతను సోవియట్ అనాగరికతపై (Soviet Barbarianism) యుద్ధానంతరం పోరుతప్పదని, సోవియట్‌కి అర్థమయ్యే భాష కేవలం బలప్రయోగమని జోస్యం చెప్పాడు. ఈ అభిప్రాయంతో అనేకమంది అమెరికన్లు, ముఖ్యంగా అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నత పదవుల్లో ఉన్నవారు ఏకీభవించారు.

### 5.2.4 సోవియట్ విస్తరణపై పెరిగిన భయం :

సోవియట్ తూర్పు యూరప్‌లో తన ప్రాబల్యం పెంచుకోవటంతోనూ, టర్కీ, గ్రీస్, ఇరాన్‌లు తనకు అనుకూలంగా ఉండేట్లు వాటిపై ఒత్తిడి పెంచాలని నిర్ణయించుకోవటంతోనూ పై అభిప్రాయం బలపడింది. అంతేకాక లండన్‌లో జరిగిన విదేశాంగ మంత్రుల సదస్సులో జరిగిన ఘర్షణ కూడా సోవియట్ రాజ్యం విస్తరిస్తోందని, కమ్యూనిజమ్ స్వేచ్ఛా ప్రపంచానికి ప్రమాదకరమనే భావనను మరింత పెంచింది.

### 5.2.5 అమెరికా ఏకాంతవాద (Isolationism) అంతం :

తక్షణ చర్యగా అమెరికా తన ఏకాంతవాదాన్ని ముగించాలని యూరప్ మరియు ఇతర దేశాలలో ఖాళీగా ఉన్న ఆధిపత్య స్థానాన్ని నింపాలని నిర్ణయించుకుంది.

### 5.2.6 ట్రూమన్ సిద్ధాంతం :

అమెరికా విదేశాంగ విధానంలో వచ్చిన ఈ మార్పును ట్రూమన్ సిద్ధాంతం ప్రతిబింబిస్తుంది. ఈ సిద్ధాంతం ప్రకారం: "తమ స్వేచ్ఛకు అంతరాయం కల్గించే విదేశీ ఒత్తిడులను ఎదుర్కోడానికి ప్రయత్నించే ప్రజలకు సహాయం చేయటమే అమెరికా విధానం కావాలి". కమ్యూనిస్ట్ నియంతృత్వం ప్రపంచ ప్రజలపై స్థాపించబడినప్పుడు అంతర్జాతీయ శాంతికి విఘాతం కలుగుతుందని, తద్వారా అమెరికా భద్రతకు కూడా ముప్పు వాటిల్లుతుందని పేర్కొంటుంది. ఈవిధంగా ట్రూమన్ సిద్ధాంతం పెరుగుతున్న సోవియట్ ఆధిపత్యాన్ని, అంతర్జాతీయ సంబంధాలలో పెరుగుతున్న దాని పాత్రను నియంత్రించటానికి ఉద్దేశించబడింది. ఈ సిద్ధాంత ముఖ్య ఉద్దేశ్యం కమ్యూనిజాన్ని వ్యతిరేకించడం మరియు బాల్కన్స్ (Balkans) లోనూ మధ్య ప్రాచ్యం (Middle East) లో సోవియట్ విస్తరణ ప్రయత్నాలను అడ్డుకోవడం. దీనిని ఆచరణలోకి తేవడానికి చేసిన మొదటి ప్రయత్నం - అమెరికా అధ్యక్షుడైన ట్రూమన్ స్వేచ్ఛా, ప్రజాస్వామ్యాల కోసం పోరాడుతున్న గ్రీస్, టర్కీలకు 400 మిలియన్ డాలర్లు మంజూరు చేయమని

కాంగ్రెస్‌ను కోరటం. అమెరికా కాంగ్రెస్ ట్రూమన్ కోరిక ప్రకారం నిధిని మంజూరు చేయటం ద్వారా అంతర్జాతీయ సంబంధాలలో అమెరికా జోక్యం ప్రారంభమైంది. అటు తర్వాత కమ్యూనిజాన్ని విస్తరించటానికి సోవియట్ చేసే ప్రయత్నాలను వ్యతిరేకించే అన్ని దేశాలకు సహాయం చేయటం అమెరికా విధానమయ్యింది.

### 5.2.7 మార్షల్ పథకం (Marshall Plan) :

యుద్ధం వల్ల దెబ్బతిన్న యూరప్ సామాజిక, ఆర్థిక పునర్నిర్మాణానికి గాను 1947లో మార్షల్ పథకాన్ని అమెరికా తయారుచేసింది. నిజానికి ఈ పథకం యూరప్ దేశాలను కమ్యూనిజానికి దూరంగా ఉంచడానికి ఉద్దేశింపబడింది. అంతేకాదు, తూర్పు యూరప్‌లో సోవియట్ ప్రాబల్యం పెరగకుండా ఉండడానికి, అమెరికా ప్రాబల్యం పెరగడానికి ఈ పథకం రూపొందించబడింది. ఈ పథకంలో అన్ని దేశాలను ఆహ్వానించినప్పటికీ ఇది కేవలం కమ్యూనిస్ట్ వ్యతిరేక దేశాలకు సహాయపడడానికే తయారుచేయబడింది. అందుకే జి.సి.స్మిత్ "కమ్యూనిస్ట్ దేశాలకు అమెరికా సాయం అందిస్తుందని నమ్మితే అది మార్షల్ పథకాన్ని అపార్థం చేసుకోవడమే" అని పేర్కొన్నాడు.

### 5.2.8 సోవియట్ స్పందన మరియు ప్రతీకార చర్యలు :

అమెరికా ఆధిపత్యాన్ని యూరప్‌లో విస్తరించటానికి మరియు సోవియట్ వంటి సామ్యవాద (Socialist) దేశాలను మిగతా ప్రపంచం నుండి వేరుచేయటానికై రూపొందించబడిన ట్రూమన్ సిద్ధాంతం మరియు మార్షల్ పథకాల వల్ల సోవియట్ యూనియన్ తీవ్రంగా కలత చెందింది. 1917 నుండి సోవియట్ యూనియన్‌లోని ప్రాచ్య బలగాలు (Western Troops) బోల్షివిక్ విప్లవానికి వ్యతిరేకంగా నిలిచినప్పుడు వాటి ముఖ్య ఉద్దేశ్యాలపై సోషలిస్ట్ నాయకత్వానికి అనుమానం పెరుగుతూ వచ్చింది. యుద్ధాల మధ్యకాలమైన 1917-41 మధ్యకాలంలో పెట్టుబడిదారీ విధానం నుండి సోషలిస్ట్ రాజ్యాలకు వచ్చే ముప్పు నుండి తమను తాము కాపాడుకోవడానికిగాను బలమైన (Strong National Power Base) ను నిర్మించడమే సోవియట్ విధానమయ్యింది. పశ్చిమ దేశాలు జర్మనీని ప్రసన్నం చేసుకోవడం సోవియట్‌కు కోపం తెప్పించింది. ఈ చర్య నాజీ జర్మనీ మరియు సోషలిస్ట్ సోవియట్ యూనియన్ మధ్య యుద్ధ వాతావరణాన్ని నెలకొల్పటానికి తీసుకున్నదని సోవియట్ భావించింది. పశ్చిమ దేశాలు తీసుకున్న ఈ చర్యను విఫలం చేయటానికిగాను సోవియట్ జర్మనీతో చేసుకున్న మైత్రి ఒప్పందాన్ని (Non-aggression pact) ను ముగించాలని నిర్ణయించుకుంది.

అయితే 1941 లో జర్మనీ సోవియట్‌పై దాడిచేసినప్పుడు మిత్ర రాజ్యాలతో (Allies) చేతులు కలపడం తప్ప సోవియట్‌కు మరో దారి కనబడలేదు. జర్మనీని ఓడించడానికి 1941-45 మధ్యకాలంలో సోవియట్ పశ్చిమ దేశాలతో చేయి కలిపింది. అయితే ఈ సహకారం వల్ల పశ్చిమ రాజ్యాలు, సోవియట్ యూనియన్ కలసి ఉంటాయని మాత్రం సోవియట్ నమ్మలేదు. పర్యవసానంగా, సోవియట్ రెండవ ప్రపంచయుద్ధంలో తన విజయాన్ని యూరప్‌లో తన ప్రాబల్యాన్ని పెంచుకోవటానికి ఆధారంగా చేసుకోవాలని నిర్ణయించుకుంది. అంతేకాక తూర్పు యూరోపియన్ దేశాలను తన ఆధీనంలోకి తెచ్చుకోవడం ఈ ఆలోచనకు బలం చేకూర్చింది. పశ్చిమ దేశాలతో శాంతి ఒప్పందాలు, జర్మనీ భవిష్యత్తు, బెర్లిన్ సమస్య వంటి విషయాలపై తలెత్తిన వివాదాలు సోవియట్ ప్రపంచ రాజకీయాలలో తన ప్రాబల్యం పెంచుకోవాల్సిన అవసరాన్ని గుర్తించేలా చేసింది. అటంబాంబు కలిగిన దేశంగా మరియు అతి సంపన్న దేశంగా తనకు కలిగిన ఏకచత్రాధిపత్య స్థాయిని అమెరికా ఉపయోగించుకోవటానికి చేసిన ప్రయత్నాలను సోవియట్ నిశితంగా గమనించింది. అమెరికా ఆధ్వర్యంలోని పశ్చిమ దేశాలు సోవియట్‌ను మిగతా ప్రపంచం నుండి వేరుచేయటానికి ప్రయత్నిస్తున్నాయనే సోవియట్ ఆలోచనను ట్రూమన్ సిద్ధాంతం మరియు మార్షల్ పథకాలు మరింత పెంచాయి. ఫలితంగా, సోవియట్ నాయకులు ఈ క్రింది చర్యల ద్వారా పశ్చిమ రాజ్యాల ప్రయత్నాలను ఎదుర్కోవాలని నిర్ణయించారు.

### 5.2.9 తూర్పుయూరప్‌లో సోషలిస్ట్ రాజ్యాలు ఏర్పడటం (Socialization of Eastern Europe) :

సోవియట్ యూనియన్ మార్షల్ పథకాన్ని బహిష్కరించాలని, ఇతర యూరప్ సోషలిస్ట్ రాజ్యాలు అమెరికా ఆధిపత్యానికి (hegemonies) కార్యక్రమానికి దూరంగా ఉండేలా ప్రభావితం చేయాలని నిర్ణయించింది.

### 5.3 COMECON Vs మార్షల్ పథకం :

తన నిర్ణయానికి అనుగుణంగా సోవియట్ మోలొటొవ్ (Molotov) పథకాన్ని రూపొందించి సోషలిస్ట్ రాజ్యాల ఆర్థిక సహకారానికి పరస్పర ఆర్థిక సహకార కౌన్సిల్ (Council of Mutual Economic Assistance - COMECON) ను ఏర్పాటు చేసింది. అంతర్జాతీయ స్థాయిలో కమ్యూనిస్ట్ పార్టీల విధానాలను సమన్వయపరచటానికి గాను 1948 సంవత్సరం సెప్టెంబర్‌లో (కమ్యూనిస్ట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో) కమ్యూనిస్ట్ సమాచార బృందం (Communist Information Bureau (Cominform)) ఏర్పడింది. అమెరికా ద్వారా అమలుపరచబడిన మార్షల్ పథకం, సోవియట్ ద్వారా అమలుపరచబడిన COMECON లు అంతర్జాతీయ సంబంధాలలో, ముఖ్యంగా అమెరికా, సోవియట్‌ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధానికి నాంది పలికాయి.

### 5.4 పర్యవసాన భయాలు, అయిష్టత (Distaste) మరియు ఉద్రిక్తతలు (Tensions) :

ఈ విధంగా 1941-47 మధ్యకాలం సోవియట్ మరియు పశ్చిమ కూటముల మధ్య పరస్పర అపనమ్మకం, భయాలు పెరిగిన కాలంగా చెప్పవచ్చు. ఇరుపక్షాలు పరస్పరం దూరంగా ఉండటం, సవాలు విసురుకోవటం, బలహీనపరచుకోవటానికి సన్నద్ధమయ్యాయి. ఇరుపక్షాలు గట్టిపోటీతో ఆధిపత్యాన్ని చెలాయించటానికి అనేక విధాన నిర్ణయాలు తీసుకోవడంతో ఇది ప్రచ్ఛన్న యుద్ధ సన్నాహ దశగా చెప్పవచ్చు. అమెరికా, సోవియట్ రెండూ కూడా యుద్ధానంతరం తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవటానికి తమచే ఆమోదింపబడిన అంతర్జాతీయ శాంతి భద్రతలను విస్మరించాయి.

### 5.5 ప్రచ్ఛన్న యుద్ధం - మొదటి ఘట్టం (1947-53) :

ప్రచ్ఛన్న యుద్ధ మొదటి ఘట్టంలో అంటే 1947 వ సంవత్సరం నుండి 1953 (స్టాలిన్ మరణించిన సంవత్సరం) వరకు అమెరికా, సోవియట్ రెండూ కూడా యూరప్‌లో తమ ప్రాబల్యాన్ని పెంచుకోవడానికి తీవ్రంగా కృషిచేశాయి. తత్ఫలితంగా యూరప్, ముఖ్యంగా జర్మనీ, ప్రచ్ఛన్న యుద్ధానికి కేంద్రబిందువుగా మారింది. అణ్వాయుధాలు, నిరాయుధీకరణ, జర్మనీ, జపాన్ మరియు ఆస్ట్రియాతో శాంతి ఒప్పందాలు, బెర్లిన్ సమస్య, కొరియా యుద్ధం వంటి అంశాలు అమెరికా మరియు సోవియట్‌లు అంతర్జాతీయ సంబంధాలలో తమ పట్టు బిగించడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించాయి.

### 5.5.1 ప్రచ్ఛన్న యుద్ధ ముఖ్య కేంద్రంగా జర్మనీ :

జర్మనీ విషయంలో సోవియట్ విధానాన్ని పశ్చిమ రాజ్యాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అమెరికా మరియు సోవియట్‌లు తమ అధీనంలో ఉన్న ప్రాంతాల్లో తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకునే క్రమం జర్మనీ విభజనపై ప్రభావం చూపింది. మార్షల్ పథకం Vs COMECON రాజకీయం యూరప్‌ను ప్రచ్ఛన్న యుద్ధ కేంద్రబిందువుగా మార్చింది. వ్యవస్థీకృత అమెరికా ప్రచారం (Propaganda) మరియు రాజకీయ యుద్ధం వల్ల సోవియట్ Cominform ను ఏర్పాటు చేసింది.

### 5.5.2 బెర్లిన్ అంశం - ప్రచ్ఛన్న యుద్ధం :

సోవియట్ మరియు ప్రాచ్య రాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధంలో భాగంగా 1948 లో సోవియట్ పశ్చిమ రాజ్యాల అధీనంలోని బెర్లిన్‌పై దిగ్బంధాన్ని విధించింది. ప్రాచ్యరాజ్యాలు పశ్చిమ ప్రాంతంలోనూ బెర్లిన్ నగరంలోనూ కొత్త కరెన్సీని ప్రవేశపెట్టాలని నిర్ణయించినపుడు, సోవియట్ బెర్లిన్ ఆర్థిక రంగంపై ప్రాచ్య రాజ్యాల ప్రాబల్యాన్ని తగ్గించడానికి తక్షణ చర్యగా

నూతన ఆర్థిక విధానాన్ని రూపొందించి దానిలో భాగంగా తూర్పు ప్రాంత కరెన్సీ మరియు వస్తువులు బెర్లిన్‌లో ప్రవేశపెట్టింది. సోవియట్ బెర్లిన్ దిగ్బంధనాన్ని వ్యతిరేకించిన ప్రాచ్యరాజ్యాలు దానికి సమాధానంగా బెర్లిన్ (Airlift) ను విధించాయి. సోవియట్ బెర్లిన్ దిగ్బంధాన్ని ప్రాచ్యదేశాలు (Airlift) ను సడలించటానికి అంగీకరించకపోవటంతో తీవ్ర సంక్షోభం నెలకొంది. సోవియట్ పశ్చిమ రాజ్యాలు బెర్లిన్‌ను విడిచి వెళ్ళాలని పట్టుపట్టింది, పశ్చిమరాజ్యాలు మాత్రం జర్మనీ ఏకీకరణ అయ్యేంతవరకు బెర్లిన్‌ను విడిచి వెళ్ళేది లేదని తేల్చి చెప్పాయి. ఇటు పరస్పర విరుద్ధ వైఖరుల వల్ల బెర్లిన్‌కు సంబంధించిన చర్చలు, సమావేశాలు విఫలమయ్యాయి. ఐక్యరాజ్య సమితి ప్రయత్నాలు కూడా అమెరికా మరియు సోవియట్‌లకు ఉన్న వీటో అధికారం వల్ల బెడిసికొట్టాయి. సోవియట్ 1938, మేలో బెర్లిన్ దిగ్బంధాన్ని సడలించటానికి అంగీకరించినప్పటికి సత్ఫలితం కనిపించలేదు. ఈ దిగ్బంధం అమెరికా, సోవియట్‌ల మధ్య వైరిని మరింత పెంచింది.

### 5.5.3 NATO మరియు జర్మనీ విభజన :

ఈ పరిస్థితుల్లో అమెరికా దాని మిత్రరాజ్యాలు కలిసి 1949 ఏప్రిల్ 4న NATO ను నెలకొల్పాయి. వెంటనే 1949 సెప్టెంబర్ 21న ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ స్థాపించబడింది. ఈ చర్యకు ప్రతీకారంగా సోవియట్ 1949 అక్టోబర్ 7న తన ఆధీనంలోని తూర్పు ప్రాంతాన్ని స్టేట్ ఆఫ్ జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్‌గా ప్రకటించింది.

### 5.5.4 కమ్యూనిస్ట్ చైనా ఆవిర్భావం - ప్రచ్ఛన్న యుద్ధం :

చైనాలో 1949లో మావో కమ్యూనిస్ట్ పార్టీ అధికారం చేపట్టటంతో ప్రపంచ రాజకీయాలలో సోవియట్ ప్రాబల్యం మరింత పెరిగింది. దానితో అమెరికా కమ్యూనిజాన్ని అణగదొక్కడానికి మరింత తీవ్రంగా ప్రయత్నించాలని నిర్ణయించుకుంది.

### 5.5.5 కొరియా సమస్య - ప్రచ్ఛన్న యుద్ధం :

1950లో కొరియా యుద్ధం ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించింది. ఉత్తర కొరియా దక్షిణ కొరియాపై దురాక్రమణ జరిపినప్పుడు అమెరికా మరియు పశ్చిమ రాజ్యాలు ప్రజాస్వామిక దక్షిణ కొరియాకు సాయం చేయటం ద్వారా కమ్యూనిస్ట్ అయిన ఉత్తర కొరియాను అణచివేయటానికి అవకాశం లభించింది. కొరియా యుద్ధంలో సోవియట్ యూనియన్ మరియు చైనా ఉత్తర కొరియాను సమర్థించగా అమెరికా మరియు ఇతర ప్రాచ్య రాజ్యాలు దక్షిణ కొరియా వైపు నిలిచాయి. కొరియా యుద్ధంలో ఒక ఉమ్మడి రక్షణ వ్యవస్థను అమలుపరచాలన్న అమెరికా ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆమోదించటాన్ని సోవియట్ తీవ్రంగా వ్యతిరేకించింది. అమెరికా మరియు సోవియట్ మధ్య కొరియాలో శాంతిని నెలకొల్పే విషయంలో మొదలైన విభేదాలు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి విభజనకు దారి తీశాయి. తత్ఫలితంగా దురాక్రమణకు వ్యతిరేకంగా పనిచేసి అంతర్జాతీయ శాంతిని నెలకొల్పే దాని బాధ్యతను నిర్వర్తించటంలో సమస్యలు ప్రారంభమయ్యాయి. అప్పటి నుండి శాంతి కొరకు సమైక్యత తీర్మానం ఆధారంగా ఐక్యరాజ్యసమితి సాధారణ సభ తన సేవలను కొనసాగించేందుకు ప్రయత్నాలు కొనసాగించింది. ఈ చర్య అంతర్జాతీయ సంబంధాలలో అలీనరాజ్యాలు (non-aligned states) పోషించగలిగే ప్రముఖ పాత్రను ప్రపంచం ముందుంచుంది. అంతేకాక అగ్రరాజ్యాలు ప్రచ్ఛన్న యుద్ధాన్ని గెలవాలంటే ప్రత్యక్ష యుద్ధాన్ని నివారించి ప్రశాంతంగా ఉండాలనే నిజాన్ని గ్రహించాయి. దీని ఫలితంగా కొరియాలో 1953లో ఆయుధ పోటీ (armistice) ముగిసింది.

### 5.5.6 కొరియా యుద్ధ ముగింపు - ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగింపు :

అయితే కొరియాలో యుద్ధం ముగిసినప్పటికీ అమెరికా మరియు సోవియట్ సేనలు కొరియాలోనే ఉండటంతో ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగింది. ఒకవైపు అమెరికా కమ్యూనిజానికి వ్యతిరేకంగా ప్రచారం ప్రారంభించగా మరోవైపు సోవియట్ కమ్యూనిజానికి మరింత ప్రచారం కల్పించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. అణువు రహస్యాన్ని ఛేదించటంలో విజయం సాధించిన సోవియట్ అమెరికాతో పాటు అణ్వాయుధ పోటీలో పాల్గొనటం ద్వారా తన ప్రాబల్యాన్ని మరింతగా పెంచుకుంది. ఈ చర్య ఫలితంగా ప్రచ్ఛన్న యుద్ధం మరింత తీవ్రమయ్యింది. దీనితో నిరాయుధీకరణ చర్యలు విఫలమయ్యాయి. అగ్రరాజ్యాల మధ్య జరిగిన ఈ ప్రచ్ఛన్న యుద్ధంలో ఐక్యరాజ్యసమితి నిస్సహాయంగా నిలిచింది.

### 5.5.7 జపాన్‌తో శాంతి ఒప్పందం - ప్రచ్ఛన్న యుద్ధం :

పైన పేర్కొన్న వివిధ ముఖ్య ఘట్టాలు ప్రచ్ఛన్న యుద్ధకాలంలో 1947-53 మధ్యకాలంలో జరిగాయి. అయితే వీటితో పాటు జపాన్‌తో జరిగిన శాంతి ఒప్పందం కూడా అగ్రరాజ్యాలు ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగించాలని నిర్ణయించుకున్నాయనే సత్యాన్ని నిరూపించింది. అమెరికా సెప్టెంబర్ 1951లో శాన్ ఫ్రాన్సిస్కో సదస్సును నిర్వహించి జపాన్‌తో శాంతి ఒప్పందం చర్చించి, ఆమోదించాలని నిర్ణయించినప్పుడు సోవియట్ తీవ్రంగా వ్యతిరేకించింది. అయితే ఈ వ్యతిరేకత వల్ల అమెరికా చలించక తన కార్యక్రమాన్ని కొనసాగించింది. అమెరికా జపాన్‌తో సైనిక ఒప్పందం కుదుర్చుకోవటం ద్వారా తన సైనిక బలగాలను జపాన్‌లో మోహరించే హక్కును పొందింది. జపాన్ కుదిరిన ఈ ఒప్పందం, తైవాన్‌తో అమెరికా కుదుర్చుకున్న ఒప్పందం రెండూ కూడా సోవియట్ మరియు చైనా పైన ఒత్తిడి పెంచడానికే కాక కమ్యూనిజం విస్తరణను నిలువరించటానికి ఉద్దేశింపబడినవి.

ఈ విధంగా 1957-58 మధ్య కాలంలో సోవియట్ మరియు పశ్చిమ రాజ్యాలు తమ సంబంధాలలో ప్రచ్ఛన్న యుద్ధాన్ని కొనసాగించాయి. ఈ ప్రచ్ఛన్న యుద్ధం వల్ల అంతర్జాతీయ సంబంధాలలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## 5.6 ప్రచ్ఛన్న యుద్ధం - రెండవ ఘట్టం (1953-63) :

ప్రచ్ఛన్న యుద్ధ రెండవ ఘట్టాన్ని అమెరికాలో ఐసెన్‌హోవర్ (Eisenhower) సోవియట్‌లో కృశ్చేవ్ పాలనా కాలంలో అమెరికా మరియు సోవియట్ మధ్య జరిగిన యుద్ధంగా చెప్పవచ్చు. అమెరికాలో 1952లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఐసెన్‌హోవర్ (Eisenhower) విజయం సాధించారు. ఇతను తన విదేశాంగశాఖ కార్యదర్శి (Secretary of State) అయిన జాన్ ఫాస్టర్ డల్లస్‌తో కలిసి కమ్యూనిజం నియంత్రణ (Containment of Communism) మరియు ప్రతిచర్య (Massive Retaliation) సూత్రాలని అమెరికా విదేశాంగ విధాన సూత్రాలుగా నిర్ణయించాడు. అటు సోవియట్ యూనియన్‌లో 1953లో స్టాలిన్ మరణం వల్ల నాయకత్వ మార్పు జరిగినప్పటికీ, మొలొటొవ్ (Molotov) కమ్యూనిజం విస్తరణ మరియు పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలనకు కట్టుబడ్డాడు. 1950 దశకం మధ్యకాలంలో కృశ్చేవ్ తూర్పు, పశ్చిమ రాజ్యాలు శాంతియుత సహజీవనం కొనసాగించాలని పిలుపునిచ్చాడు. అంతేకాక అమెరికాకు దగ్గరవ్వటానికి అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నాడు. అయితే కృశ్చేవ్ పేరు క్యూబా క్షిపణి సంక్షోభంలో (Cuban Missile Crisis) వినపడటంతో 1962లో ప్రచ్ఛన్న యుద్ధం దాదాపు ప్రత్యక్ష యుద్ధంగా మారింది. ఈ విధంగా 1953-63 మధ్యకాలంలో ప్రచ్ఛన్న యుద్ధ ఉద్రిక్తతలు అంతర్జాతీయ సంబంధాలపై ప్రభావాన్ని చూపాయి.

అమెరికా, సోవియట్ మధ్య 1963-70 మధ్యకాలంలో (See-Saw game) ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఒకవైపు రెండు దేశాలు అనేక అర్థవంతమైన ఒప్పందాలు కుదుర్చుకుంటూనే మరోవైపు (Middle east) వియత్నాం, బెర్లిన్ ఇంకా అనేక దేశాలలో ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగించాయి. ఈ రెండు అగ్రరాజ్యాల మధ్య జరిగిన ప్రచ్ఛన్న యుద్ధం అమెరికా కార్యకలాపాలపై (functioning) తీవ్ర ప్రభావాన్ని చూపింది. 1953-70 మధ్య కాలంలోని ప్రచ్ఛన్న యుద్ధ చరిత్రను ఈ క్రింది విధంగా విశ్లేషించవచ్చు :

### 5.6.1 SEATO and Warsaw సంధి :

ఈ సమయంలో (1953-70 మధ్య కాలం) అమెరికా తన సైనిక మరియు ఆర్థిక దుందుడుకు (offensive) విధానాన్ని కొనసాగించింది. NATO శైలిలోనే అమెరికా SEATO మరియు MEDO ను ఏర్పాటు చేసింది. ఈ వ్యవస్థలు రెండూ కూడా ఆగ్నేయాసియా (South East Asia) మరియు మధ్యప్రాచ్యం (Middle East) లో కమ్యూనిజం విస్తరణను నివారించటానికి ఏర్పాటు చేయబడ్డాయి. దీనికి ప్రతీకారచర్యగా సోవియట్ 1955వ సంవత్సరం మే 4 న కమ్యూనిజం రక్షణ (defence) సంధి అయిన వార్సా (Warsaw) సంధిని ఇతర తూర్పు యూరప్ సోషలిస్ట్ దేశాలలో ఏర్పరచుకోవటంలో కృతకృత్యురాలయ్యింది. ఈ సంధి పెట్టుబడిదారీ మరియు వలసవాదుల దాడులను ఎదుర్కోవటానికి రూపొందించబడింది. దీనితో అమెరికా లేదా ప్రజాస్వామ్య కూటమి (Bloc) మరియు సోవియట్ లేదా సోషలిస్ట్ కూటమి (Bloc) అనే రెండు భాగాలు తయారయ్యాయి. అంతర్జాతీయ వ్యవస్థ మొత్తం సోవియట్ బ్లాక్ (Bloc) మరియు అమెరికా బ్లాక్ (Bloc)గా చీలిపోయి వీటి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగింది. అంతర్జాతీయ అధికార సంబంధాలలో నెలకొన్న ద్వికేంద్ర వ్యవస్థ (bipolarity) ప్రచ్ఛన్న యుద్ధ తీవ్రతను మరింత పెంచింది.

### 5.6.2 అణ్వాయుధ పోటి - ప్రచ్ఛన్న యుద్ధం :

అమెరికా, సోవియట్‌ల మధ్య పెరిగిన అణ్వాయుధ పోటీ మరియు రోదసి పోటి (Space race) తో ప్రచ్ఛన్న యుద్ధం తీవ్రరూపం దాల్చింది. ఈ అగ్రరాజ్యాల నాశనం చేసే సామర్థ్యం (Overkill capacity) పెరగటం వల్ల అత్యంత ప్రమాదకర వాతావరణం నెలకొనటంతో నిరాయుధీకరణ, ఆయుధ నియంత్రణకు సంబంధించి చర్చలు జరిగినప్పటికీ అవి పూర్తిగా విఫలమయ్యాయి. సోవియట్ 1953 సెప్టెంబర్‌లో పశ్చిమ (Bloc) ద్వారా ప్రతిపాదించబడిన యుద్ధనిరోధ సంధి (no war pact) ని తిరస్కరించింది. అదేవిధంగా 1956 జనవరిలో సోవియట్ ప్రధాని బల్గానిన్ (Bulganin) ప్రతిపాదించిన అమెరికా - సోవియట్ శాంతి, స్నేహం మరియు సహకార సంధికి కూడా పశ్చిమ రాజ్యాల నుండి ఆమోదం లభించలేదు.

### 5.6.3 ఇండో-చైనాలో పౌరయుద్ధం - ప్రచ్ఛన్న యుద్ధం (Civil War in Indo-China and Cold War) :

ఈ దశలో ప్రచ్ఛన్న యుద్ధం భారత్, చైనాలలో ప్రత్యక్షమైంది. 1954 నాటికల్లా హో చిన్ మిన్ (Ho Chin Minh) బలగాలు మరియు ఫ్రెంచ్ బలగాల మధ్య యుద్ధం తీవ్రస్థాయికి చేరుకుంది. ఒకవైపు హో చిన్ మిన్ బలగాలకు సోవియట్, చైనాల నుండి ప్రోత్సాహం లభిస్తుండగా మరోవైపు ఫ్రెంచ్ బలగాలు అమెరికా ప్రోద్బలంతో ముందుకు సాగాయి. France అమెరికా జోక్యాన్ని నిలువరించాలని నిర్ణయించి సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించింది. అదేవిధంగా సోవియట్, చైనాలు భారత్, చైనాలో అమెరికా జోక్యాన్ని నివారించడానికి గాను ఇండో-చైనా సమస్యను శాంతియుతంగా పరిష్కరించటానికి తమ అంగీకారాన్ని తెలిపాయి. ఈ పరిస్థితుల్లో 1954లో జనీవా ఒప్పందం కుదిరింది. వియత్నాం రెండుగా చీలిపోయి ఉత్తర వియత్నాం కమ్యూనిస్టుల అధీనంలోకి, దక్షిణ వియత్నాం డెమొక్రాట్‌ల అధీనంలోకి వచ్చాయి. అయితే జనీవా

ఒప్పందంపై సంతకాలు జరిగిన 24 గంటల్లోనే కమ్యూనిస్ట్ గెరిల్లాలు, దక్షిణ వియత్నాం బలగాల మధ్య యుద్ధం ఆరంభమైంది. కమ్యూనిజం విస్తరణ నిరోధించాలన్న లక్ష్యంతో అమెరికా దక్షిణ వియత్నాంకి సహాయం చేస్తూ క్రమంగా వియత్నాం యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొంది. అటు తర్వాత సోవియట్, చైనాలు ఉత్తర వియత్నాం భారీ ఎత్తున సైనిక, ఆర్థిక సహాయాన్ని అందించటంతో ఇండో-చైనా యుద్ధం క్రమంగా అమెరికా, సోవియట్‌ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధంతో కలిసి పోయింది. అమెరికా ప్రత్యక్షంగా పాల్గొనటంతో 1960లలో ఇండో-చైనా యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. వియత్నాంలో గనుక కమ్యూనిజం గెలిస్తే అది ఆగ్నేయాసియాలో అమెరికా ప్రతిష్ఠకు భంగం కలిగిస్తుందని, కంబోడియా, లావోస్, థాయ్‌లాండ్ మరియు బర్మాలలో కమ్యూనిజం విస్తరిస్తుందన్న ఆలోచనపైనే అమెరికా విధానం రూపుదిద్దుకుంది. ఉత్తర వియత్నాం మరియు వియట్‌కాంగ్ (Vietcong) బలగాలు క్రమక్రమంగా పుంజుకోవటంతో అమెరికా వియత్నాం స్థావరాలపై బాంబుల వర్షం కురిపించాలని నిర్ణయించుకుంది. ఈ నిర్ణయాన్ని అలీన దేశాలతో (Non-aligned) దేశాలతో పాటు ఫ్రాన్స్ వంటి అనేక దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అయితే అంతర్జాతీయంగా వెల్లువెత్తిన నిరసనల మధ్య అమెరికా ఉత్తర వియత్నాం స్థావరాలపై బాంబులు కురిపించింది. వియత్నాం యుద్ధంలో అమెరికా జోక్యాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన సోవియట్, చైనాలు ఉత్తర వియత్నాంకి తమ సంపూర్ణ సహకారాన్ని అందించాయి. ఈ విధంగా వియత్నాం 1953-70 మధ్యకాలంలో అమెరికా, సోవియట్ సంబంధాలలో తీవ్ర ఉద్రిక్తతలను పెంచింది. ఈ అగ్రరాజ్యాల మధ్య జరిగిన ప్రచ్ఛన్న యుద్ధం వియత్నాం సమస్య పరిష్కారానికి అడ్డంకిగా మారింది.

### 5.6.4 హంగేరి సమస్య - ప్రచ్ఛన్న యుద్ధం :

హంగేరిలో సోవియట్ జోక్యాన్ని 1956లో పశ్చిమ రాజ్యాలు వ్యతిరేకించాయి. అయితే సోవియట్ మాత్రం తూర్పు యూరప్ దేశాలపై తన పట్టును బిగించడంలో సఫలీకృతురాలయ్యింది.

### 5.6.5 సూయజ్ సమస్య - ప్రచ్ఛన్న యుద్ధం :

1956లో జరిగిన సూయజ్ కెనాల్ యుద్ధంలో అమెరికా, సోవియట్‌లు అయిష్టంగా తమ సహకారాన్ని అందించాయి. సూయజ్‌ను ఆక్రమించటానికి ఈజిప్ట్‌పై ఆంగ్లో-ఫ్రెంచ్-యూదుల (Jeweish) దురాక్రమణను అమెరికా తీవ్రంగా నిరసించింది. ఎందుకంటె ఈ దురాక్రమణ ఈజిప్ట్ మరియు ఇతర ముస్లిం దేశాలను సోవియట్ సహాయంపై ఆధారపడేటట్టు చేస్తుందని దాని వల్ల సోవియట్ ప్రాబల్యం పెరుగుతుందని అమెరికా నమ్మకం. దానితో ఈ దురాక్రమణను వీలున్నంత తొందరగా అంతమొందించాలని అమెరికా నిర్ణయించింది. అదేవిధంగా సోవియట్ సూయజ్ కెనాల్ సమస్య ద్వారా మధ్యప్రాచ్యం (Middle east) లో తన ప్రాబల్యాన్ని పెంచుకోవటానికి చక్కని అవకాశంగా భావించింది. సోవియట్ ఈజిప్ట్‌పై బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయెల్‌లు దురాక్రమణను ఆపాలని లేదంటే అణ్వాయుధాలు ఉపయోగిస్తానని బెదిరించింది. ఈ విధంగా కారణాలేమైనప్పటికీ అమెరికా, సోవియట్ రెండూ కూడా ఒకే నిర్ణయానికి వచ్చాయి. తర్వాత బ్రిటన్, ఫ్రాన్స్ ఐక్యరాజ్యసమితి పిలుపు మేరకు యుద్ధాన్ని విరమించటంతో 1956లో సూయజ్ యుద్ధం ముగిసింది.

### 5.6.6 ఐసెన్ హోవర్ (Eisenhower) సిద్ధాంతం - ప్రచ్ఛన్న యుద్ధం :

అయితే, జూన్ 1957లో కమ్యూనిజం ప్రమాదాన్ని నివారించేందుకు అమెరికా సాయుధ బలగాలను ఏ దేశానికైనా పంపే అధికారాన్ని అధ్యక్షునికి కట్టబెట్టే Eisenhower సూత్రాలు ప్రచ్ఛన్న యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేశాయి. Eisenhower అధ్యక్షునిగా ఉన్న చివరి రెండు సంవత్సరాలలో ప్రచ్ఛన్న యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. జర్మనీ, బెర్లిన్, ఇండో-చైనా, కొరియా, జపాన్ మరియు మధ్య ప్రాచ్యం (Middle East) ప్రచ్ఛన్న యుద్ధ ముఖ్యకేంద్రాలుగా మారాయి.

### 5.6.7 కృశ్చేవ్ అమెరికా పర్యటన - శాంతికి ఆశాకిరణం :

సోవియట్ అధిపతి కృశ్చేవ్ 1957-58 లో తూర్పు, పశ్చిమ రాజ్యాల శాంతియుత సహజీవన ప్రతిపాదనతో ముందుకు వచ్చాడు. ఇతను యుద్ధాన్ని విరమించి అందరూ కలసి ఉండేందుకు అంతర్జాతీయ శాంతియుత సహకారానికి పిలుపునిచ్చాడు. ఇతను అమెరికా, సోవియట్‌ల మధ్య విభేదాలు తొలగించడానికి తాను అమెరికా అధ్యక్షుడైన ఐసెన్ హోవర్ ను కలవటానికి సిద్ధమని ప్రకటించాడు. ఈ ప్రకటన హర్షించదగిన మార్పును తీసుకువచ్చింది. అమెరికా కృశ్చేవ్‌ను తమ దేశానికి ఆహ్వానించటంతో 1959 సెప్టెంబర్ 15 నుండి 28 వరకు కృశ్చేవ్ అమెరికాను పర్యటించి ఐసెన్‌హోవర్‌తో అర్థవంతమైన చర్చలు జరిపాడు. కృశ్చేవ్ పర్యటన అంతర్జాతీయంగా ఆరోగ్యవంతమైన మార్పును తీసుకువచ్చింది. అంతేకాక ఈ పర్యటన ఫలితంగా నాలుగు అగ్రరాజ్యాలైన అమెరికా, సోవియట్, బ్రిటన్ మరియు ఫ్రాన్స్‌లు పారిస్ సమావేశాన్ని నిర్వహించటానికి ఒక అంగీకారానికి వచ్చాయి.

### 5.6.8 U-2 సంఘటన - ప్రచ్ఛన్న యుద్ధం పునఃప్రారంభం :

దురదృష్టవశాత్తు పారిస్ సమావేశం జరగటానికి కొద్ది రోజుల ముందు 1960 మే 1 న U-2 సంఘటన జరిగి 1957 నుండి నెలకొంటున్న శాంతియుత వాతావరణాన్ని ధ్వంసం చేసింది. U-2 అనేది సోవియట్ బలగాలు పేల్చివేసిన అమెరికా నిఘా విమానం. సోవియట్ అమెరికా నిఘాను తీవ్రంగా గర్హించి, ఇటువంటి చర్య తీసుకున్నందుకు అమెరికా క్షమాపణ చెప్పాలని, మునుముందు ఇటువంటి నిఘా ఆపాలని పేర్కొంది. అయితే అమెరికా దీనికి నిరాకరించడంతో ఈ రెండు రాజ్యాల మధ్య తిరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

### 5.6.9 పారిస్ సమావేశం విఫలం - ప్రచ్ఛన్న యుద్ధం :

U-2 సంఘటన నీడలో 1960 మే 16న పారిస్ సమావేశం జరిగింది. U-2 సంఘటనను సమావేశంలో చర్చించకూడదని నిర్ణయించినప్పటికీ కృశ్చేవ్ అమెరికా క్షమాపణ చెప్పాలని కోరటమేకాక అమెరికా అధ్యక్షునితో కరచాలనం చేయటానికి నిరాకరించాడు. దీనితో పారిస్ సమావేశం ఎటువంటి నిర్ణయం తీసుకోకుండానే ముగియటంతో అమెరికా, సోవియట్‌ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగింది.

### 5.6.10 బెర్లిన్ గోడ సమస్య - ప్రచ్ఛన్న యుద్ధం :

జాన్ ఎఫ్. కెనడి 1960లో అమెరికా అధ్యక్షునిగా ఎన్నికై 1963 నవంబర్ 22 వరకు ఆ పదవిలో కొనసాగాడు. మొదట్లో U-2 సంఘటనతో దెబ్బతిన్న అమెరికా, సోవియట్ సంబంధాన్ని పునరుద్ధరించటానికి ప్రయత్నాలు జరిగాయి. అయితే ఇవి సత్ఫలితాన్నివ్వలేదు. మరోకవైపు 1961లో బెర్లిన్ గోడ సమస్య, 1962లో క్యూబా క్షిపణి సమస్య రెండు దేశాలను ప్రత్యక్ష యుద్ధం దిశగా నడిపాయి. సోవియట్ ఆధీనంలోని బెర్లిన్‌ను పశ్చిమ రాజ్యాల ఆధీనంలోని బెర్లిన్ నుండి వేరుచేయటానికి సోవియట్ 1961 ఆగస్టులో గోడ నిర్మించడాన్ని అమెరికా తీవ్రంగా వ్యతిరేకించింది. అమెరికా, సోవియట్ రెండూ కూడా యుద్ధ శకటాలను బెర్లిన్ వైపు నడిపించటంతో యుద్ధం అనివార్యమైనట్టు కనిపించింది. అయితే ఇరుపక్షాలు సంయమనంతో వ్యవహరించి పరస్పర అంగీకార చర్యలు తీసుకోవటంతో ఉద్రిక్త వాతావరణం సద్దుమణిగింది.

## 5.7 ప్రచ్ఛన్న యుద్ధం నుండి ప్రత్యక్ష యుద్ధం వైపు - క్యూబా క్షిపణి సమస్య 1962 :

అయినప్పటికీ 1962 అక్టోబర్‌లో క్యూబా క్షిపణి సమస్య ప్రారంభమై అమెరికా, సోవియట్‌లను యుద్ధానికి పురికొల్పింది. క్యూబాలో క్షిపణి స్థావరాన్ని నిర్మించాలన్న సోవియట్ ఆలోచనను అమెరికా ఖండించింది. సోవియట్ పడవలు క్షిపణులతో

క్యూబా వైపు వెళుతుండగా వాటిని నిలువరించటానికి క్యూబాకు చేరే అన్ని సైనిక అమెరికా దిగ్బంధాన్ని (equipment) పై విధించింది. అంతేకాక క్యూబా కనుక ఏ దేశం పైనైనా క్షిపణులు ప్రయోగిస్తే అది అమెరికాపై సోవియట్ చేసే దాడిగా పరిగణిస్తామని, దానికి తగిన విధంగా ప్రతికారచర్యలు తీసుకుంటామని ప్రకటించింది. సోవియట్ ద్వారా శాంతికి, అమెరికాకు కలిగే హానిని అంతమొందించటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని 1962 అక్టోబర్-23న నిర్ణయించింది. మరుసటిరోజు అంటే అక్టోబర్ 24, 1962 నుండి క్యూబాలోని అన్ని రేవుల దిగ్బంధం అమలులోకి వచ్చింది. అమెరికా, సోవియట్‌ల మధ్య యుద్ధం అనివార్యమైంది. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ యు. థాంట్ (U. Thant) అమెరికా ద్వారా విధించబడిన దిగ్బంధాన్ని, సోవియట్ ద్వారా క్యూబాకు రవాణా చేసే క్షిపణి ఓడలను ఆపాలని ప్రయత్నించినప్పటికీ అది ఆచరణలో విఫలమైంది. క్యూబాకు క్షిపణులు రవాణా చేయకుండా ఉండాలంటే అమెరికా టర్కీ నుండి తన రాకెట్లను వెనుకకు తీసుకోవాలని సోవియట్ షరతు విధించింది. కాని అమెరికా ఈ షరతును తిరస్కరించింది. చివరికి, అనేక ఉత్కంఠభరిత రోజుల అనంతరం సోవియట్ క్యూబాకు క్షిపణులను రవాణా చేసే తన ఓడలను దారి మళ్ళించటానికి, క్యూబాలో తన క్షిపణి స్థావరాలను ధ్వంసం చేయటానికి అంగీకరించింది. దీనితో క్యూబా క్షిపణి సమస్యకు తెరపడింది.

## 5.8 ప్రచ్ఛన్న యుద్ధ ఉద్రికత్తతలను నివారించటానికి తీసుకున్న చర్యలు :

క్యూబా క్షిపణి సమస్య రెండు దేశాలను అప్రమత్తం చేసింది. ఈ రెండు దేశాలు ప్రచ్ఛన్నయుద్ధాన్ని ఇక్కడితో ఆపకపోతే అది ప్రత్యక్ష యుద్ధంగా మారే ప్రమాదమున్నదని గ్రహించాయి. దానితో అగ్రరాజ్యాలు వాషింగ్టన్, క్రెమ్లిన్ మధ్య నిరంతరం ప్రత్యక్ష సమాచార వ్యవస్థ, పరస్పర సంబంధం ఉండాల్సిన అవసరాన్ని గుర్తించాయి. దీనికిగాను రెండు దేశాల రాజధానుల మధ్య ప్రసార వ్యవస్థ నెలకొల్పాలని నిర్ణయించి వెంటనే అమలుపరిచాయి. అనంతరం 1963 ఆగస్టు 5న సోవియట్ - అమెరికా మరియు బ్రిటన్ మధ్య మాస్కో పాక్షిక క్షిపణి పరీక్ష నిరోధ ఒప్పందం (Moscow Partial Test Ban Treaty) కుదిరింది. ఈ ఒప్పందం వాతావరణం (atmosphere) లో జరిపే అణు విస్ఫోటనాలను నియంత్రించటానికి సంబంధించినది. ఆయుధ నియంత్రణలో ఇది హర్షించదగిన చర్య. క్యూబా క్షిపణి సమస్య, సైనో-సోవియట్ విభేదాలు సోవియట్ అమెరికాతో సత్సంబంధాలు నెలకొల్పాల్సిన అవసరాన్ని గుర్తించేలా చేశాయి. అమెరికా కూడా ప్రచ్ఛన్న యుద్ధం వల్ల పెరుగుతున్న ప్రమాదాన్ని, అనారోగ్యకర పోటీని గ్రహించింది. అనేక అలీన రాజ్యాలు (non-aligned) సోవియట్, అమెరికా రెండిటితో పెంచుకున్న సహకార స్నేహ సంబంధాలు కూడా ఈ అగ్రరాజ్యాల మధ్య సత్సంబంధాలు నెలకొనటానికి దోహదపడ్డాయి. ద్వంద్వ ధ్రువపోకడ (bipolarity) నుండి బహుళధ్రువ పోకడకు జరిగిన మార్పు తత్ఫలితంగా ఇరుపక్షాల సభ్యదేశాల మధ్య సంబంధాల మార్పు కూడా అగ్రరాజ్యాలు తమ సంబంధాల సర్దుబాటుకు దోహదపడ్డాయి. ఈ విధమైన మార్పు 1963 అనంతరం అగ్రరాజ్యాలు శాంతియుత, సహకార సంబంధాలు నెలకొల్పుకోవటానికి ప్రయత్నిస్తాయన్న ఆశను రేకెత్తించింది.

## 5.9 1963-70 మధ్య కాలంలో ప్రచ్ఛన్న యుద్ధం :

అయితే ఆచరణలో ఈ ఆశ నెరవేరలేదు. 1963 అనంతరం కూడా అమెరికా, సోవియట్ సంబంధాలు పూర్తిగా మెరుగుపడలేదు. ఇరుపక్షాలు ఒక్కోసారి శాంతియుత సంబంధాలు నెలకొల్పటానికి కృషిచేస్తున్నట్టు మరోసారి ప్రచ్ఛన్న యుద్ధం స్ఫూర్తి (spirit) తో సంబంధాలు నెలకొల్పటానికి కృషిచేస్తున్నట్టు ప్రవర్తించాయి. 1963-70 మధ్యకాలంలో వియత్నాం, దక్షిణాసియా, మధ్య ప్రాచ్యం (Middle east), బెర్లిన్, ఐక్యరాజ్యసమితి ప్రచ్ఛన్న యుద్ధ కొనసాగింపును అనుభవించగా అదే సమయంలో అనేక పర్యటనలు, సమావేశాలు, చొరబాటు నిరోధ ఒప్పందం (1968) (Non-proliferation Treaty) వంటి శుభ పరిణామాలు చోటుచేసుకున్నాయి.

### 5.9.1 సోవియట్, అమెరికాలలో నాయకత్వ మార్పు - ప్రచ్ఛన్న యుద్ధం :

అమెరికా అధ్యక్షుడైన కెనడీ 1963 నవంబర్‌లో హత్యకు గురవటంతో ఎల్.బి. జాన్సన్ అమెరికా అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. అటు సోవియట్‌లో 1964 అక్టోబర్‌లో కృశ్చేవ్ అధ్యక్ష పదవిని కోల్పోవటంతో కొన్ని నెలల అనంతరం బ్రెజేవ్ (Brezhvev) మరియు కోసిజిన్ (Kosygin) లు శక్తివంతమైన నాయకులుగా ఆవిర్భవించారు.

### 5.9.2 ఇండో-పాక్ యుద్ధం - ప్రచ్ఛన్న యుద్ధం :

అమెరికా అధ్యక్షుడైన జాన్సన్ 1964లో వియత్నాంలో తన సైనిక కార్యకలాపాలు పెంచాలని నిర్ణయించినప్పుడు సోవియట్ తీవ్రంగా వ్యతిరేకించింది. 1965లో భారత్-పాక్ యుద్ధం వచ్చినప్పుడు అమెరికా, సోవియట్‌లు చెరో పక్షం చేరాయి. భారత్, పాక్ మధ్య సోవియట్ మధ్యవర్తిత్వం వహించడం, తాష్కెంట్ సదస్సు (Tashkent Conference) అమెరికాకు కోపం తెప్పించింది.

### 5.9.3 అరబ్ - ఇజ్రాయెల్ యుద్ధం 1967 - ప్రచ్ఛన్న యుద్ధం :

అరబ్ - ఇజ్రాయెల్ యుద్ధం 1967లో జరుగుతున్నప్పుడు పశ్చిమ రాజ్యాల విధానాలను (Pro-Israeli) సోవియట్ బహిరంగంగా, గట్టిగా వ్యతిరేకించింది. సోవియట్ ఈ యుద్ధాన్ని మధ్యప్రాచ్యం (Middle east) లో తన ప్రాబల్యాన్ని పెంచుకోవటానికి అనుకూలంగా మార్చుకుంది. అమెరికా, సోవియట్‌లు (Middle east) లో తమ ప్రాబల్యాన్ని పెంచుకోవటానికి పోటీపడటంతో ఈ రెంటి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం తీవ్రతరమైంది. అయితే అదే సమయంలో ఇరుదేశాల నాయకులు పరస్పర సంబంధాలు పెంచుకోవటానికి ప్రయత్నాలు కొనసాగించారు.

### 5.9.4 ఉద్రిక్తతల సడలింపుకు ప్రయత్నం - గ్లాస్‌బరో శిఖరాగ్ర సమావేశం (Glassbrough Summit) :

కొసిగిన్, జాన్సన్‌లు 1967లో జూన్ 23 నుండి 26 వరకు వియత్నాం మరియు మధ్యప్రాచ్యం (Middle East) పై Glassbrough summit లో తమ తమ అభిప్రాయాలను వ్యక్తపరచారు. ఈ సదస్సు పెరుగుతున్న చైనా అణు సామర్థ్యం నేపథ్యంలో జరిగింది. చైనా 1967లో హైడ్రోజన్ బాంబును ప్రయోగించింది. ఈ సదస్సు అమెరికా, సోవియట్‌లు తమ సంబంధాల సమస్యను కీలక అంతర్జాతీయ సమస్యలను అర్థం చేసుకోవడానికి దోహదపడింది. చొరబాటు నిరోధ ఒప్పందం (Non-proliferation Treaty) పై సంతకాలు కూడా ఈ అగ్రరాజ్యాల మధ్య సత్సంబంధాలు నెలకొల్పడానికి సహాయపడ్డాయి. అంతేకాక వియత్నాంలో బాంబుల దాడిని ఆపాలన్న సోవియట్ నిర్ణయం కూడా వాతావరణాన్ని తేలికపరిచింది. అయితే 1968లో సోవియట్ చెకోస్లోవేకియా విషయంలో జోక్యం చేసుకోవటం, బెర్లిన్ దిగ్బంధం వంటివి ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణాన్ని సజీవంగా ఉంచాయి.

### 5.9.5 బెర్లిన్ సమస్య - ప్రచ్ఛన్న యుద్ధం :

1969 మార్చిలో బెర్లిన్ తిరిగి సోవియట్, అమెరికా సంబంధాలలో ప్రచ్ఛన్న యుద్ధ ఉద్రిక్తతలకు ముఖ్య కేంద్రమయ్యింది. పశ్చిమ జర్మనీ FRG (Federal Republic of Germany) ఛాన్సలర్ ఎన్నికలను పశ్చిమ బెర్లిన్‌లో నిర్వహించాలని నిర్ణయించినప్పుడు ఈ చర్య బెర్లిన్‌ను పశ్చిమ జర్మనీలో భాగంగా పరిగణిస్తుందని, అది పోట్స్‌డామ్ (Potsdam) ఒప్పందానికి విరుద్ధమని సోవియట్ వ్యతిరేకించింది. ఈ చర్యకు సమాధానంగా GDR బెర్లిన్ దిగ్బంధాన్ని విధించింది. అయితే FRG ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులను పశ్చిమ బెర్లిన్‌కు తరలించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేట్టు చేసింది. ఈ ప్రశాంత ఎన్నికల వల్ల బెర్లిన్ సమస్య సద్దుమణిగింది. సోవియట్ మరియు GDR (German Democratic Republic) తమ వ్యతిరేకత వల్ల ఎటువంటి ఉపయోగం లేదని గ్రహించి వెనకకు తగ్గాయి.

### 5.9.6 సయోధ్య దిశగా ఆలోచనలు :

ఈ విధంగా 1953-70 మధ్యకాలంలో ప్రపంచం మొత్తం తూర్పు, పడమరల మధ్య, ప్రత్యేకంగా అమెరికా మరియు సోవియట్‌ల మధ్య, ప్రచ్ఛన్న యుద్ధంతో కలవరపడింది. ఈ కాలంలోనే సోవియట్ - అమెరికాలు ప్రచ్ఛన్న యుద్ధ తీవ్రతను తగ్గించి పరస్పరం సహృద్భావ సంబంధాలు నెలకొల్పుకోవాలని నిర్ణయించటం శుభపరిణామంగా చెప్పవచ్చు. ఈ నిర్ణయానికి అనేక అంశాలు దోహదపడ్డాయి. క్యూబా క్షిపణి సమస్య ఈ రెండు దేశాలను నిరంతర యుద్ధం వల్ల కలిగే ప్రమాదం పట్ల అప్రమత్తులను చేసింది. అలీనోద్యమ ఆవిర్భావం, అమెరికా - సోవియట్ బ్లాక్ (Bloc) లు బలహీనపరచటం, సైనికశక్తులుగా చైనా, ఫ్రాన్స్‌ల ఆవిర్భావం, ఆర్థికశక్తులుగా జపాన్ పశ్చిమ జర్మనీల ఆవిర్భావం, పశ్చిమ యూరప్‌లో ఆర్థిక సమగ్రత (integration) వల్ల వచ్చిన మెరుగుదల, ఆసియా, ఆఫ్రికా మరియు లాటిన్ అమెరికాలలో వచ్చిన చైతన్యం మొదలైన అనేక మార్పులు అంతర్జాతీయ వ్యవస్థలో చోటుచేసుకోవటంతో అగ్రరాజ్యాలు సయోధ్య దిశగా ఆలోచించటం మొదలుపెట్టాయి. 20వ శతాబ్దపు 8వ దశకంలో ప్రచ్ఛన్న యుద్ధం ముగియటంతోనూ, అమెరికా-సోవియట్, తూర్పు-పడమర, అమెరికా-చైనాల మధ్య సయోధ్య మొదలవటంతో సుహృద్భావ వాతావరణం నెలకొంది.

## 5.10 అంతర్జాతీయ సంబంధాలలో ప్రచ్ఛన్న యుద్ధం ముగింపు :

1970-79 మధ్య కాలం తప్ప 1945-90 మధ్యకాలంలో ప్రపంచాన్ని వివాదాలు, సమస్యలతో నింపిన ప్రచ్ఛన్న యుద్ధం 1980 దశకపు చివరలో ముగిసింది. 1987 తర్వాత అమెరికా, సోవియట్‌లు సంపూర్ణ మరియు నిరంతర సయోధ్యను పాటించాయి. సయోధ్య ద్వారా ఈ దేశాలు తమ సంబంధాలు మెరుగుపరచుకోవటమే కాక దాని ప్రభావంతో పోలాండ్, చెకోస్లేవేకియా, హంగరీ, రొమేనియా, బల్గేరియా మరియు తూర్పు జర్మనీ దేశాల రాజకీయ వ్యవస్థలో పెనుమార్పులు తీసుకువచ్చాయి. ఈ మార్పులు ఈ దేశాలను పశ్చిమ యూరప్ దేశాలకు దగ్గర చేశాయి. యూరప్ రాజ్యాలలో నూతన సహకార శకం ఆరంభమైంది. పశ్చిమ జర్మనీ మరియు తూర్పు జర్మనీలు జర్మనీ దేశంగా మారాయి. బెర్లిన్ గోడ ధ్వంసం చేయబడింది. ప్రాంతీయ వివాదాల్లో అగ్రరాజ్యాల జోక్యం తగ్గింది. ఆఫ్ఘనిస్తాన్ నుండి సోవియట్ సైదొలగింది. ఆఫ్ఘన్ విషయంలో అమెరికా వాస్తవికంగా (objective) ఉండటం ప్రారంభించింది. సోషలిస్ట్ దేశాల పట్ల సోవియట్ యూనియన్ పరిపక్వ విధానాన్ని అవలంబించనారంభించింది. అనేక స్థానిక యుద్ధాలు ముగిసాయి. శ్రీలంక సమస్యల్లో ఏ దేశం జోక్యం చేసుకోలేదు. భారత్, పాకిస్తాన్ మధ్య కాశ్మీర్ వివాదంలో అమెరికా, సోవియట్‌లు ఆశావహ, పరిపక్వ దృక్పథంతో మెలిగాయి. ప్రచ్ఛన్న యుద్ధం, ముఠా రాజకీయాలు, ఆయుధ పోటీ, అణ్వాయుధాలు, భయోత్పాతం వంటి ఆలోచనల స్థానాల్లో సయోధ్య, శాంతి, భద్రత, అభివృద్ధి / ప్రగతి , శాంతియుతంగా వివాదాల పరిష్కారం, పర్యావరణ పరిరక్షణకు సహకారం, నిరాయుధీకరణ, ఆయుధ నియంత్రణ, ఐక్యరాజ్య సమితి సిద్ధాంతాలు / సూత్రాలు (Principles of UN) చేరాయి. ప్రచ్ఛన్న యుద్ధ రాజకీయాల స్థానాన్ని శాంతి, సౌఖ్యం (Prosperty) ప్రగతి ఆక్రమించాయి. గోర్బచేవ్ ప్రక్రియ (Phenomenon), అంతర్జాతీయ సంబంధాలలో పెరిస్త్రోకా (Perestroika) మరియు గ్లాస్‌నాస్ట్‌లు (Glasnost) లు ప్రచ్ఛన్న యుద్ధ సమాప్తిలో కీలకపాత్ర పోషించాయి.

## 5.11 సోవియట్ విచ్ఛిన్నం - ప్రచ్ఛన్న యుద్ధ సమాప్తి :

సోషలిస్ట్ విప్లవంతో 1971లో పెనుమార్పుల నెదుర్కొన్న సోవియట్ యూనియన్ తిరిగి 1991 చివర్లో కుప్పకూలి, విచ్ఛిన్నమవటంతో తీవ్ర మార్పులకు లోనయింది. 1945-91 మధ్యకాలంలో అగ్రరాజ్యంగా వెలిగిన సోవియట్ యూనియన్ అంతర్గత రాజకీయ, ఆర్థిక ఒత్తిడుల వల్ల ఏకైక సంయుక్త రాజ్యంగా నిలువలేక పోయింది. పెరిస్త్రోయ్‌కా (Perestroika) గ్లాస్‌నాస్ట్ (Glasnost) ప్రభావం వల్ల వచ్చిన మార్పులకనుగుణంగా సోవియట్ మారలేకపోయింది. 1988 తరువాత సంయుక్త

రాజ్యమైన సోవియట్ ఒకవైపు చీలడం ప్రారంభించగా మరోవైపు కేంద్ర నాయకత్వం ఈ చీలికను నివారించడంలో విఫలమైంది. ముందుగా బాల్టిక్ (Baltic) రాష్ట్రాలైన ఎస్టోనియా (Estonia), లాట్వియా (Latvia) మరియు లిథుయానియా (Lithuania) లు సోవియట్ యూనియన్ నుండి స్వాతంత్ర్యాన్ని పొందాయి. క్రమంగా అన్ని రాష్ట్రాలు తమ స్వతంత్ర్యాన్ని ప్రకటించుకున్నాయి. కేంద్ర నాయకత్వం నిస్సహాయంగా చూస్తుండిపోయింది. అనంతరం 1991 ఆగస్టులో మిఖాయెల్ గోర్బచేవ్ ప్రభుత్వాన్ని దించేందుకు మాస్కోలో కుట్ర (Coup) జరిగింది. ఈ కుట్ర భగ్నమైంది. అయితే సోవియట్ యూనియన్ కూడా సంయుక్త రాష్ట్రంగా తనను తాను నిలబెట్టుకోలేకపోయింది. అదే సంవత్సరం, అంటే 1991 నవంబర్ నాటికల్లా అన్ని రాష్ట్రాలు తమ స్వతంత్ర్యాన్ని ప్రకటించుకున్నాయి. వీటిలో తొమ్మిది రాష్ట్రాలు కలిసి Common Wealth of Independent States (CIS) గా రూపాంతరం చెందాయి. ఈ తొమ్మిది రాష్ట్రాల సమితి, మునుపటి సోవియట్ రష్యా యొక్క వారసురాలిగా మిగిలింది. ఆర్థికంగా పూర్తిగా బలహీనపడి, అంతర్గత సమస్యలతో సతమతమవుతున్న రష్యా అమెరికాను వ్యతిరేకిస్తూ ప్రచ్ఛన్నయుద్ధ వాతావరణాన్ని నిలబెట్టగల శక్తిని కోల్పోయింది. ఒక బలమైన అంతర్జాతీయ శక్తిగా బ్రతికిన సోవియట్ యూనియన్, చివరకు అమెరికా, తదితర ధనిక దేశాలపై ఆధారపడవలసిన పరిస్థితి ఏర్పడింది. 1987 అనంతరం మొదలైన సయోధ్య ప్రక్రియ కూడా సోవియట్‌ను ప్రచ్ఛన్నయుద్ధ ఆలోచనను విరమించుకునేలా చేసింది. అంతేకాక రష్యాకు అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల ప్రోత్సాహం కూడా సోవియట్ యూనియన్, బెర్లిన్ గోడలతోపాటు ప్రచ్ఛన్నయుద్ధాన్ని కూడా భూస్థాపితం చేసేందుకు దోహదపడ్డాయి.

ఈ విధంగా సోవియట్ యూనియన్ కుప్పకూలటంతో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసింది.

అంతర్జాతీయ సంబంధాలలో ప్రచ్ఛన్న యుద్ధం ముగింపు 20వ శతాబ్దపు చివరి దశాబ్దంలో ఈ క్రింది లక్షణాల ద్వారా ప్రస్ఫుటమయింది.

1. అంతర్జాతీయ సమాజంలో శాంతి, శాంతియుత సహజీవనం మరియు ప్రగతి కోసం సహకారం పట్ల పెరిగిన నమ్మకం.
2. వార్సా సంధి, NATO కూటమి వంటి ప్రాంతీయ మిలిటరీ సంస్థల అగత్యం కనుమరుగైపోవటం.
3. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ పాత్ర గణనీయంగా పెరిగింది.
4. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమయానుకూల ప్రభావవంతమైన నిర్ణయాలు, చర్యలు తీసుకునే సామర్థ్యం పెరిగింది.
5. ప్రజాస్వామ్యం, వికేంద్రీకరణ, ద్వికేంద్ర వ్యవస్థ నిర్మూలన (depolarization), న్యూక్లియర్ ఆయుధాల ప్రమాదాన్ని నివారించటం (denuclearisation) ప్రగతి వంటి సూత్రాలను ప్రపంచం ఆమోదించింది.
6. ప్రజల హక్కుల పరిరక్షణ ప్రపంచ కర్తవ్యంగా మారింది.
7. పర్యావరణ పరిరక్షణకు ప్రపంచవ్యాప్తి కృషి ఆరంభమైంది.
8. ప్రపంచవ్యాప్తంగా అనేక వివాదాలు సమసిపోయాయి. జర్మనీ ప్రస్తుతం ఒక దేశం; ఉత్తర, దక్షిణ కొరియాలు ఒక్కటయ్యేందుకు ప్రయత్నిస్తున్నాయి; చైనా తైవాన్‌లు అనేక ఒప్పందాలు చేసుకున్నాయి; కంబోడియా శాంతి దిశగా పయనిస్తోంది. అరబ్ - ఇజ్రాయెల్ చర్చలు కొనసాగుతున్నాయి; దక్షిణాఫ్రికాలో రాజకీయాలలో ప్రజాస్వామీకరణ జరగటం (democratization of Politics) దక్షిణ ఆఫ్రికాలో జాతి విచక్షణ అంతరించి పోవటం; ప్రపంచవ్యాప్తంగా అనేక భాగాల్లో ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ చర్యలు కొనసాగుతున్నాయి; సంపూర్ణ యూరప్ సమగ్రత దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. అనేక దేశాలు ప్రాంతీయ సహకారం ద్వారా ప్రగతిపథంలో పయనిస్తున్నాయి; అంగోలా, సిప్రస్, సొమాలియా, ఇథియోపియా వంటి అనేక సమస్యాత్మక దేశాల్లో శాంతి స్థాపించబడుతోంది.
9. దక్షిణాసియాలో 1993 సెప్టెంబర్ నుండి శాంతి ప్రక్రియ క్రమంగా బలపడుతోంది. పాలస్తీనా విమోచన సంస్థ (PLO),

ఇజ్రాయెల్‌లు వారి ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. ఇజ్రాయెల్ పాలస్తీనా పట్టణాల నుండి తన బలగాలను ఉపసంహరించుకుంది. ఇజ్రాయెల్, జోర్డాన్‌లు శాంతి ఒప్పందంపై సంతకాలు చేశాయి. 1996-97 మధ్యకాలంలో PLO - ఇజ్రాయెల్ శాంతి ప్రక్రియ కొనసాగింది.

10. 1994 నవంబర్‌లో కుదిరిన అంగోలా శాంతి ఒప్పందం ప్రపంచ శాంతిని బలోపేతం చేసింది.

11. నేడు ప్రపంచం మొత్తం ప్రాంతీయ ఆర్థిక సహకారం మరియు అంతర్జాతీయ ఆర్థిక దౌత్యం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించడానికి కృషి చేస్తోంది.

12. నిరాయుధీకరణ, ఆయుధ నియంత్రణలను, INF, SALT-I, SALT-II, రసాయన ఆయుధ సంధి (Chemical Weapon Abolition Treaty) NPT నిరవధిక కొనసాగింపు, CTBT పై సంతకాలు సూచిస్తున్నాయి. అయితే భారత్ వంటి అనేక దేశాలు CTBT అణు నిరాయుధీకరణను విస్మరిస్తుందన్న కారణంతో దానిని వ్యతిరేకించాయి.

13. తరతరాలుగా కొనసాగుతున్న బోస్నియా పౌర యుద్ధం ముగియటంతో బోస్నియా ముస్లింలు, సెర్బ్‌లు, శాంతి పరిరక్షకులు 1996 నూతన సంవత్సర దినాన్ని శాంతియుతంగా జరుపుకున్నారు. శాంతిప్రక్రియ నెమ్మదిగా సాగుతున్నప్పటికీ సాఫీగా సాగుతోంది.

ప్రస్తుతం ప్రపంచీకరణ, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, మానవ హక్కుల, స్వేచ్ఛల పరిరక్షణ, విశ్వమానవాళి స్వేచ్ఛ వంటివి విశ్వ లక్ష్యాలుగా ఉన్నాయి.

ఈ లక్షణాలన్నీ కూడా ప్రచ్ఛన్న యుద్ధం ముగింపును ప్రపంచ ప్రజల మధ్య శాంతియుత సహకారం మరియు సహజీవనాన్ని సూచిస్తున్నాయి. అయితే ప్రచ్ఛన్న యుద్ధం ముగిసినప్పటికి పూర్తి శాంతి, సౌభ్రాతృత్వం, అభివృద్ధి శాంతియుత సహజీవనాలను సాధించవలసి ఉంది. అర్థ వలసవాదాన్ని, దేశాలలో వెనుకబాటుతనాన్ని రూపుమాపవలసి ఉంది. NPT నిరవధికంగా కొనసాగుతున్నప్పటికీ విశ్వ అణు నిరాయుధీకరణకు ఒక ప్రణాళిక రూపొందించబడి ఆమోదించబడాల్సి ఉంది. చైనా, పాకిస్తాన్‌లు అణు పరీక్షలు జరుపుతూనే ఉన్నాయి. భారత్ పక్షపాత NPT, CTBT లపై సంతకం చేయటానికి నిరాకరించి అణు నిరాయుధీకరణకు ఒప్పందం జరగాలని కోరింది. అణ్వాయుధాలు తయారుచేయకపోవటం, ప్రస్తుతం ఉన్న అణ్వాయుధాలు ధ్వంసం చేయటం, కఠినమైన అణు నియంత్రణ చర్యలు అమలుపరచటం అనేవి శాంతికి అవసరమైన చర్యలు. అయితే దీనిని అన్ని దేశాలు ముఖ్యంగా అణుదేశాలు ఆమోదించాల్సి ఉంది.

## 5.12 నమూనా ప్రశ్నలు :

1. ప్రచ్ఛన్న యుద్ధ దశలను వివరించండి.
2. ప్రచ్ఛన్న యుద్ధం ముగియటానికి దారితీసిన పరిస్థితులను వివరింపుము.
3. ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో జరిగిన ప్రధాన సంఘటనలను వివరించండి.

పాఠము - 6

# ప్రచ్ఛన్నయుద్ధ ఉద్రిక్తతల సడలింపు లేదా సయోధ్య (Detente)

## 6.0 లక్ష్యం :

ఈ పాఠాన్ని చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయాలను తెలుసుకోగల్గుతారు.

- ప్రచ్ఛన్న యుద్ధం ఉద్రిక్తతల నుండి సయోధ్య దిశగా తూర్పు-పశ్చిమ సంబంధాలు
- పరస్పర అంగీకారంతో ఇరు పక్షాలు బలగాలను, ఆయుధాలను తగ్గించుకోవడం
- డిమాండ్ విధానములు, ముఖ్య లక్షణములు
- అమెరికా తన పట్టుదలను తగ్గించుకోవటానికి ప్రేరేపించిన ఒత్తిడులు, అమెరికా ప్రాబల్యం యొక్క హెచ్చుతగ్గులు
- అగ్రరాజ్యాల మధ్య ఆధిపత్య పోరును తగ్గించడానికి దోహదపడిన అలీనోద్యమ విధానము మొదలగునవి.

## విషయసూచిక


6.1 అర్థం
6.2 డిటాంట్‌కు కారణాలు
6.3 డిటాంట్ ఆవిర్భావం - దశలు
6.4 డిటాంట్ - ప్రభావం
6.5 ఆర్థికాభివృద్ధి మరియు ఇతర అంశాలు
6.6 సారాంశం
6.7 నమూనా ప్రశ్నలు
6.8 చదువదగిన గ్రంథాలు


గత శతాబ్దపు ఆరవ దశకపు చివర్లో ప్రచ్ఛన్న యుద్ధం ఉద్రిక్తతల నుండి సయోధ్య దిశగా తూర్పు - పశ్చిమ సంబంధాలు సాగాయి. ముఖ్యంగా సైనిక వ్యూహం, భద్రతల విషయంలో ఈ మార్పు స్పష్టంగా కనపడుతుంది. అంతర్జాతీయ ఉద్రిక్తతలు తగ్గించటానికి, ప్రపంచ శాంతి శకం ఆరంభానికి సయోధ్య ఆశాకిరణంగా కనపడింది.

## 6.1 అర్థం :

డిటాంట్ అనేది ఫ్రెంచి పదం. దీని అర్థం ఉద్రిక్తతల సడలింపు. అగ్రరాజ్యాల మధ్య ద్వేషం (Antagenism) వ్యతిరేకత (hostility) తగ్గటంతో ఉద్రిక్తతల సడలింపు వాతావరణం అంతర్జాతీయ సంబంధాలలో నెలకొంది. ఈ ఉద్రిక్తతల సడలింపు వాతావరణాన్ని సూచించడానికి డిటాంట్ పదాన్ని ఉపయోగిస్తారు. ఈ అణుయుగంలో మనిషి మనుగడకు డిటాంట్, ఏదో ఒక రూపంలో ఉండటం అవసరం. అగ్రరాజ్యాల మధ్య గుడ్డివ్యతిరేకత (Outright hostility) సమసిపోయింది. ఇరుపక్షాలు కూడా పరస్పర సహకారం ద్వారా తమ మధ్య అపనమ్మకాన్ని తగ్గించుకొని, వివాదాలను తగ్గించుకోవచ్చని గ్రహించాయి. తమ స్వప్రయోజనాల కోసం ఇరుపక్షాలు కూడా పరస్పర సహకారాన్ని మరింతగా పెంచుకోవాలని గ్రహించాయి. అగ్రరాజ్యాలు

ఉద్రిక్తతలు తగ్గించటానికి, అపనమ్మకాన్ని తగ్గించుకోవటానికి పరస్పరం అభిప్రాయాలను గౌరవించుకోవటానికి (Accommodation) కృషిని కొనసాగించడం ద్వారా శాంతికి బాటలు వేయటానికి ప్రయత్నించాయి. అయితే డిటాంట్ అనేది ఇప్పటికీ ఎండమావి (Clusive) గానే ఉంది. అది భిన్నవ్యక్తులకు భిన్న అర్థాలనిస్తుంది. ఇది సర్దుబాటు (Reapprochement) కు సమానమైన పదం కాదు. ఇది విజయావకాశాలు నిరూపించబడని ఒక రాజకీయ ప్రక్రియ. అయినప్పటికీ డిటాంట్ భవిష్యత్తులో చక్కని ఫలితాలన్నివ్వగల సత్తా గల సకారాత్మక ప్రక్రియ.

### డిటాంట్ లక్షణాలు :

#### 1. బలగాల తగ్గింపు (Deterrence) :

పరస్పర అంగీకారంతో ఇరుపక్షాలు బలగాలను ఆయుధాలను తగ్గించుకోవచ్చు. అయితే ఏ సమయంలోనూ వాటి మధ్య అధికార సమతౌల్యం (Balance of Power) చెడకూడదు. బలగాల తగ్గింపు (Deterrence) డిటాంట్ యొక్క ముఖ్య లక్షణం (Element).

#### 2. శాంతియుత సహజీవనం (Peaceful Co-existense) :

గత శతాబ్దపు డెబ్బైయ్యవ దశకపు ముఖ్య లక్షణం శాంతియత సహజీవనం. డిటాంట్ అగ్రరాజ్యాల మధ్య సైద్ధాంతిక యుద్ధాన్ని (Ideological Warfare) ఆపలేకపోయింది. డిటాంట్‌లో పురోగతి కనిపించినప్పటికీ అగ్రరాజ్యాల మధ్య సైద్ధాంతిక ఏభేదాలు కొనసాగాయి. అందుకే కిస్సింగర్ (Kissinger) 'అమెరికా సోవియట్‌లు సైద్ధాంతిక విరోధులు (Ideological Rivals). డిటాంట్ ఈ పరిస్థితిని మార్చలేదు. అణుయుగం మనలను సహజీవనం వైపుగా నడుపుతోంది" అని అన్నాడు. ఎంభయ్యవ దశాబ్దపు చివర్లో ఈ దశాబ్దపు మొదలుకల్లా దాదాపు పూర్తిగా సమసిపోయింది. 1989లో గోర్బచేవ్ "ఏ దేశం కూడా అమెరికా లేదా సోవియట్ యూనియన్‌లను అనుసరించకూడదని" పేర్కొన్నాడు.

#### 3. సంఘర్షణలు (Elements of Conflict) :

డిటాంట్ వివాదాలను, సంఘర్షణలను పూర్తిగా రూపమాపలేదు. కొంతకాలంపాటు ప్రచ్ఛన్నయుద్ధం, డిటాంట్ ఒకదానివెంట మరొకటి ఉన్నాయి. ఇరుపక్షాల మధ్య పరస్పరం అపనమ్మకం (Hostility) ఉన్నంతకాలం ప్రచ్ఛన్నయుద్ధం ఏదో ఒక రూపంలో ఉంటూనే ఉన్నది. 1979 నుండి 1985 వరకు నూతన ప్రచ్ఛన్న యుద్ధం మొదలవటంతో డిటాంట్ తన ఉనికిని కోల్పోయింది. ఈ విధంగా డిటాంట్ ఘర్షణ (Conflict), పోటీ మరియు సహకారాల సమూహంగా ఉన్నది.

#### 4. సకారాత్మక, నకారాత్మక అంశాలు (Positive and Negative Elements) :

డిటాంట్‌లో పాజిటివ్ మరియు నెగిటివ్ అంశాలు (Elements) ఉన్నాయి. రెండు కూటముల మధ్య ప్రత్యేకంగా అమెరికా, సోవియట్‌ల మధ్య ఉద్రిక్తతలు తగ్గటం నెగిటివ్‌కు సంబంధించినది. కాగా, పరస్పర నమ్మకం, ఒకరినొకరు అర్థం చేసుకోవటం ప్రపంచ శాంతికి పాటుపడటం పాజిటివ్ అంశం (Element) ను సూచిస్తుంది.

#### 5. పరస్పర భయం వల్ల పరస్పర నమ్మకం :

డిటాంట్ ముఖ్య లక్ష్యం అమెరికా, సోవియట్‌ల మధ్య నమ్మకాన్ని పెంపొందించటం. అయితే, ఈ అగ్రరాజ్యాలు డిటాంట్ అవసరాన్ని గుర్తించే నాటికి వాటి మధ్య నమ్మకం లేదు. అందువల్ల డిటాంట్ అగ్రరాజ్యాలకు ఒకరిపట్ల మరొకరికి

ఉన్న భయం వల్ల ఆవిర్భవించిందే కాని పరస్పరం నమ్మకం వల్లకాదు. ఆత్మహత్యాసదృశ్యమైన అణుయుద్ధాన్ని నివారించటానికి, పరస్పర సహకారం (Collaboration) వల్ల ఇరుపక్షాలకు కలుగబోయే లాభాల గ్రహింపు ఫలితమే డిటాంట్.

## 6. డిటాంట్‌లోని వివిధ స్థాయిలు :

నిజానికి డిటాంట్ అనే పదం అమెరికా సోవియట్‌ల మధ్య జనించిన ప్రచ్ఛన్న యుద్ధంలో ఉద్రిక్తతల సడలింపును సూచిస్తుంది. అయితే అగ్రరాజ్యాల మధ్య మెరుగుపడుతున్న సంబంధాలను డిటాంట్ పదంతో సూచించటం తొందరపాటే అవుతుంది. నిజానికి ఒకరికొకరు దగ్గరవటం, సుహృద్భావ వాతావరణంలో ఒకరినొకరు అర్థం చేసుకోవడం అనేది పశ్చిమ యూరప్ దేశాలు మరియు సోవియట్ యూనియన్ మధ్య, అమెరికా మరియు చైనా మధ్య కనిపిస్తుంది. అదే వాతావరణం అమెరికా మరియు తూర్పు యూరప్ దేశాల మధ్య కూడా నెలకొని ఉంది. రష్యా, చైనాల మధ్య 1972లో సయోధ్యకు జరిగిన ప్రయత్నం ఈ కోవకు చెందినదే. ఈ ఫలితంగా డిటాంట్ అయిదు స్థానాలను కలిగి ఉంది. సోవియట్ - అమెరికా స్థాయి (Soviet - American Level) సోవియట్ - పశ్చిమ యూరప్ స్థాయి (Soviet - West Europe Level) అమెరికా - చైనా స్థాయి (American - Chinese Level), అమెరికా - తూర్పు యూరప్ స్థాయి (American - East European Level) మరియు చైనా - సోవియట్ స్థాయి (Sino - Soviet Level).

## 7. డిటాంట్ రకాలు :

డిటాంట్‌లో మూడు రకాలు ఉన్నవి. అవి సైనిక (Milatary), ఆర్థిక (Economic) శాస్త్రీయ మరియు సాంస్కృతిక (Scientific and Cultural). డిటాంట్ ప్రధానంగా సైనిక కార్యకలాపాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ దాని ఇతర కార్యకలాపాలు కూడా ముఖ్యమైనవే. పాక్షిక అణుపరీక్ష నివారణ సంధి (Partial Test Ban Treaty, 1963) అణ్వాస్త్ర విస్తరణ నివారణ సంధి (Nuclar Non - Proferation Treaty (NPT) 1968), కీలక ఆయుధాల పరిమితి సంప్రదింపులు (Strategic Arm Limitations Talks) SALT - I, SALT - II (1979) నడిమిస్థాయి అణుబలం సంధి (Intermediate Rage Nuclear Force Treaty 1987) START (Strategic Arms Reduction Talks 1991), మొదలైనవి సైనిక డిటాంట్ భాగాలు.

సోవియట్ యూనియన్ అమెరికా నుండి గోధుమలు దిగుమతి చేసుకుంటుంది. అంతేకాక నూనెను బయటకు తీయటానికి (Oil Exploration) కు కీలక పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని (Technology) అమెరికా నుండి తెచ్చుకోవటానికి ఉత్సాహం చూపింది. సోవియట్ యూనియన్ ఫ్రాన్స్, జర్మనీ తదితర పశ్చిమ రాజ్యాలతో ఆర్థిక ఒప్పందాలు కుదుర్చుకుంది. దానికి బదులుగా ఈ రాజ్యాలకు నూనెను పంపిణీ చేయటానికి ఒప్పుకుంది. ఇవన్నీ ఆర్థిక డిటాంట్‌ను సూచిస్తాయి.

సోవియట్ విచ్ఛిన్నమయిన తరువాత అమెరికా, రష్యాలు కొన్ని శాస్త్ర పరిశోధనలు జరపటానికి, అంతరిక్ష పరిశోధనల (Space Exploration) కు పరస్పరం సహకరించుకున్నాయి. చివరగా సాంస్కృతిక (Cultural exchanges) కూడా ఈ దేశాల మధ్య కొనసాగుతున్నాయి. ఇవన్నీ శాస్త్రీయ, సాంస్కృతిక డిటాంట్‌కు నిదర్శనాలు.

## 6.2 డిటాంట్‌కు కారణాలు :

### 1. అణ్వాస్త్ర వ్యాప్తి లేదా విస్తరణ (Nuclear Proliferation) :

ఎక్కువ దేశాలు అణు పరిజ్ఞానాన్ని పెంచుకొని తద్వారా అగ్రరాజ్యాల ఆధిపత్యానికి హాని తలపెట్టటం అగ్రరాజ్యాల ఉమ్మడి ప్రయోజనానికి (Common Interest) విరుద్ధం. అప్పటికే బ్రిటన్, ఫ్రాన్స్, చైనాలు అణ్వాయుధ దేశాలుగా ఆవిర్భవించటం

వారికి మింగుడు పడని విషయం. అందువల్ల ఇక ముందు ఎటువంటి అణ్వాయుధాలు విస్తరించినా అది తిరుగులేని వారి ఆధిపత్యాన్ని కోలుకోలేని దెబ్బతీస్తుంది. అయితే అణ్వాయుధ దేశాలన్నీ ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సభ్యదేశాలవటం అగ్రరాజ్యాలకు కొంత ఊరట కలిగించింది. ఇజ్రాయిల్, దక్షిణ ఆఫ్రికా, భారత్, పాకిస్తాన్, ఇరాక్ వంటి దేశాలు అగ్రరాజ్యాల ఆధిపత్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది.

## 2. అమెరికా ఒత్తిడులు (USA's Compulsions) :

ఆర్థికపరమైన ఒత్తిడులు అమెరికాను తన పట్టుదలను తగ్గించుకోవడానికి ప్రేరేపించాయి. జపాన్ మరియు పశ్చిమ యూరప్ దేశాలతో అమ్మకాల చెల్లింపుల సమతౌల్యం (Balance of Payments) వల్ల అమెరికా డాలర్ తీవ్రక్షీణతను (Depreciation) ఎదుర్కొనవలసి వచ్చింది. 60వ దశకంలో వియత్నాం అమెరికా ఆర్థికరంగాన్ని దెబ్బతీసింది. అంతేకాక తన ఆధునిక పరిశ్రమల ఉత్పత్తులైన కంప్యూటర్ వంటి పరికరాలను సోవియట్ ద్వారా తూర్పు యూరప్ మార్కెట్‌లో ప్రవేశపెట్టాలని అమెరికా భావించింది.

## 3. సోవియట్ యూనియన్ ఒత్తిడులు (USSR's Compulsions) :

సోవియట్ కూడా తన ప్రయోజనాలు కాపాడుకోవటం కోసం అమెరికాతో సంధాన విధానాన్ని అవలంబించింది. సోవియట్ నాయకుల మూలంగా ఆర్థికపరమైన ఆటంకాలు (Economic Constraints) పెరిగాయి. వారి యుద్ధ దృక్పథం ఆర్థికస్థితి (Ovar-oriented economy) అభివృద్ధిని కుంటుపరచడమేకాక నిత్యావసర వస్తువుల కొరతకు దారితీసింది.

1980 నాటికి సోవియట్ ఆర్థికరంగం అమెరికా మరియు పశ్చిమ యూరప్‌ల స్థాయికి గానీ, నూతన ప్రపంచ వినియోగ సమాజ ఆశలకు తగ్గట్టు అభివృద్ధి చెందలేదు. అయితే సోషలిస్ట్ సమాజపు ఆర్థికవ్యవస్థ (economy) ఎప్పుడు కూడా మార్కెట్ ఆర్థిక వ్యవస్థ (economy) పై ఆధారపడే దేశాలకన్నా తక్కువగా ఉంటుంది. వ్యవసాయ రంగంలో రాజ్య లేనా ఉమ్మడి భాగస్వామ్యం విఫలమయినట్టు నిరూపించబడింది. భూభాగంలో ఆరవ వంతు విస్తీర్ణం కలిగిన సోవియట్ వంటి అగ్రరాజ్యం తన జనాభాకు విప్లవం వచ్చిన 70 సంవత్సరాల తర్వాత కూడా తిండి పెట్టలేకపోయింది. తన ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం సోవియట్ పశ్చిమ రాజ్యాల సహాయాన్ని ఆశిస్తోంది.

## 4. సహజీవన సూత్రం (Principles of Peaceful Co-existence) :

ఈ సూత్రాన్ని ప్రతిపాదించినది రష్యా. 1956 ఫిబ్రవరిలో జరిగిన 20వ కమ్యూనిస్ట్ పార్టీ సమావేశం (Congress of Communist Party) స్టాలిన్‌ను అతని విధానాలను విమర్శించి లెనిన్ సూత్రమైన "పెట్టుబడిదారీ దేశాలతో అనివార్య యుద్ధం"ను "శాంతియుత సహజీవనం"గా మార్చి దానిని సోవియట్ విదేశాంగ విధానానికి ఆధారంగా (basis) గా మార్చింది. హార్డ్‌మన్ మాటలలో చెప్పాలంటే "సోవియట్ యూనియన్ దాని విదేశాంగ విధానాన్ని పూర్తిగా మార్చివేయటం మొదలుపెట్టింది. ప్రాచ్య అప్రాచ్య (East - West) సమస్యను దౌత్యనీతి సహాయంతో పరిష్కరించుకోవాలని భావించటమే దీనికి ఉదాహరణ. అమెరికా కూడా దీనికి ఆమోదాన్ని తెలియజేయడంతో సయోధ్యకు బలం చేకూరడం మొదలుపెట్టింది.

## 5. అలీనోద్యమ పాత్ర (Role of Non - Alignment) :

నూతన స్వతంత్ర రాజ్యాలు కూడా శాంతియుత సహజీవన విధానం అమలుపరచడానికి ఒత్తిడి తెచ్చాయి. 1963 నాటికి అనేక స్వతంత్ర రాజ్యాలు ఆవిర్భవించాయి. వీటిలో అనేక రాజ్యాలు అలీనోద్యమ విధానాన్ని తమ జాతి ప్రతిష్ఠకు,

గౌరవానికి చిహ్నంగా భావించి అమలుపరచాయి. ఈ నూతన రాజ్యాలు యుద్ధం, శాంతి వంటి అనేక కీలక అంశాల్లో తమ ప్రభావాన్ని చూపుతున్నాయి. సంఖ్యాబలం చేత ఈ రాజ్యాలు అగ్రరాజ్యాల మధ్య ఆధిపత్య పోరును, ప్రచ్ఛన్నయుద్ధం ఉద్రిక్తతలను తగ్గించటంలో కీలకపాత్ర వహించాయి. ఈ అలీన దేశాలు ప్రపంచ ప్రజల అభిప్రాయాన్ని తమకనుకూలంగా మార్చుకోవటంలో విజయం సాధించాయి. తమ అభిప్రాయాలను అగ్రరాజ్యాలు ఆమోదించటం కష్టమయింది. ఈ నిజాన్ని గ్రహించిన అగ్రరాజ్యాలు తమ వైఖరిని మార్చుకున్నాయి. అలీన రాజ్యాలు అగ్రరాజ్యాల తప్పిదాలను సహించే స్థితిలో లేవు. ఏ విషయంలోనైనా తప్పు చేసింది అమెరికా అయినా, సోవియట్ అయినా చైనా అయినా ఆ తప్పును ఎత్తిచూపటంలో అలీన రాజ్యాలు వెనుకంజ వేయడం లేదు. ఈ మార్పుల నేపథ్యంలో అగ్రరాజ్యాలు ప్రచ్ఛన్నయుద్ధం ఉద్రిక్తతలను తగ్గించాల్సిన అవసరాన్ని గుర్తించాయి.

### 6. బహుళ ధ్రువపోకడ ఆవిర్భావం (Rise of Multipolarism) :

గత శతాబ్దపు ఆరవైలలో ధ్రువపోకడ (Bipolarism) తన ఉనికిని కోల్పోయి దాని స్థానంలో బహుళ ధ్రువపోకడ ఆవిర్భవించింది. చైనా మూడవ అగ్రరాజ్యంగా ఆవిర్భవించింది. ఫ్రాన్స్, బ్రిటన్‌లు కూడా కోల్పోయిన తమ ఆధిపత్యాన్ని (Power), ప్రతిష్ఠ (Prestige) ను తిరిగి పొందాయి. ఫ్రాన్స్ మరియు పశ్చిమ జర్మనీలు స్థూల జాతీయోత్పత్తులలో అమెరికాను మించిపోవడం అభినందనీయం. ఈ రెండు దేశాలు చైనాతో కలిసి అమెరికాకు మిగిలిన రాజ్యాలకు మధ్య దూరాన్ని బాగా తగ్గించాయి. బ్రిటన్‌గానీ, పశ్చిమ జర్మనీ గానీ, ఫ్రాన్స్‌గానీ అమెరికా నియంతృత్వాన్ని సహించేందుకు సిద్ధంగాలేవు.

ఇటు సోవియట్ కూటమిలో కూడా పైన పరిస్థితే నెలకొంది. సోవియట్ యుగోస్లేవియా మధ్య సైద్ధాంతిక సంఘర్షణ (Ideological Struggle), ఒకే కూటమిలో తలఎత్తే తీవ్ర భేదాలకు ఒక ఉదాహరణ.

సోవియట్ యూనియన్‌ను ప్రతిఘటించటంలో అల్బేనియా అపారమైన ధైర్యసాహసాలు ప్రదర్శించింది. అయితే ఇవన్నీ కూడా చైనా - సోవియట్ వివాదం (Sino - soviet conflict) చాటున మరుగునపడ్డాయి. ఈ సంఘటనలన్నీ సోవియట్‌ను అంతర్జాతీయ సంబంధాలలో మధ్యేమార్గం (Moderate Course) ఆశ్రయించేందుకు ఎంతగా ఒత్తిడి తెచ్చాయంటే సోవియట్ తన శత్రువైన అమెరికాతో స్నేహసంబంధాలు పెంపొందించుకోవటానికి కూడా సిద్ధపడింది. ఈ విధంగా (Intrabloc divisiveness) మరియు

అగ్రరాజ్యాలైన అమెరికా, సోవియట్‌లు సైనిక మరియు ఆర్థిక అంశాలలో ఆధిపత్యాన్ని తిరిగిపొందాయి. అయితే, యూరప్ దేశాలు తమ ప్రత్యేకతను నిలుపుకోవడానికి, తమ ఉనికిని చాటుకోవటానికి మార్గాలను కనిపెట్టాయి. అలాగే లాటిన్ అమెరికన్లు కూడా. ఇది విప్లవాత్మక మార్పు. పెరిగిన చమురు ధరలు కొన్ని దేశాలను సంపన్న దేశాలుగా చేయగా మరికొన్ని దేశాలను అధఃపాతాళానికి తొక్కాయి. జపాన్ ఆర్థికశక్తిగా (economic power) ఆవిర్భవించటం మొదలైంది. తైవాన్, కొరియా, ఇజ్రాయెల్, జర్మనీ వంటి దేశాలు (Phenomenal) పురోగతి సాధించాయి. ఇవన్నీ కూడా నూతన అగ్రరాజ్యాల ఆవిర్భావానికి నిదర్శనం.

### 7. చైనా - సోవియట్ యూనియన్ల మధ్య విభేధాలు (Sino-Soviet Rift) :

సోవియట్ యూనియన్ మరియు కమ్యూనిస్ట్ చైనాల మధ్య సంబంధాలు క్షీణించసాగాయి. సోవియట్‌కు మరో శత్రువు అమెరికా. 1972లో అమెరికా చైనాతో సంబంధాలు మెరుగుపరచుకోవాలని నిర్ణయించినప్పుడు సోవియట్ యూనియన్ అమెరికాతో సత్సంబంధాలు నెలకొల్పుకోవాలని నిర్ణయించింది. ఒకవేళ సోవియట్ - అమెరికా యుద్ధం వస్తే చైనా అమెరికాకు

సాయం అందిస్తుంది. అదే సోవియట్-చైనాల మధ్య యుద్ధం వస్తే అమెరికా చైనాకు బాసటగా నిలుస్తుంది. ఈ రెండింటిలో ఏది జరిగినా సోవియట్‌కే నష్టం. ఈ పరిస్థితుల్లోనే అమెరికా మరియు సోవియట్‌ల మధ్య సయోధ్య ప్రక్రియ ప్రారంభమయింది.

### 8. అమెరికా ప్రాబల్యం - హెచ్చుతగ్గులు :

గత శతాబ్దపు ఆరవ దశకంలో అమెరికా ప్రాబల్యం క్షీణించటం, 8వ దశకంలో తిరిగి పెరగటం కూడా సయోధ్యకు ఒక కారణం. వియత్నాం యుద్ధం వల్ల (frustrated) అమెరికా అంగోలాలో విఫలమవటంతో క్రమంగా తన ప్రాబల్యాన్ని కోల్పోయింది. మరొకవైపు సోవియట్ చెకోస్లోవేకియా, వియత్నాం, అంగోలా మరియు ఆఫ్ఘనిస్తాన్‌లలో తన ప్రాబల్యాన్ని పెంచుకోవటంలో కృతకృత్యురాలయింది.

అయితే 8వ దశకపు మధ్యకల్లా సోవియట్ తన ప్రాబల్యాన్ని కోల్పోయింది. మరోవైపు అమెరికా తన ఆధిపత్యాన్ని తిరిగి పొందింది. ఆఫ్ఘనిస్థాన్ నుండి రష్యా వైదొలగటం, దక్షిణ ఆఫ్రికా, మధ్య అమెరికా, తూర్పు జర్మనీ మానవ హక్కులు, స్టార్ వార్స్ మొదలయిన అంశాలలో అమెరికా మాటే చెల్లుబాటు కావటం జరిగింది.

రొనాల్డ్ రీగన్ స్టార్ వార్ కార్యక్రమం (Star War Programme), గల్ఫ్ యుద్ధంలో అమెరికా విజయం రెండూ కూడా అమెరికా ఆధిపత్యాన్ని, ప్రతిష్టను ద్విగుణీకృతం చేశాయి. ఈ విధంగా ఎనిమిదవ దశకంలో అమెరికా బలం మరియు సోవియట్ బలహీనతలు సయోధ్యకు దారితీశాయి.

### 9. గోర్బచేవ్ అంశం (Gorbachev Factor) :

1985 తరువాత సోవియట్ - అమెరికాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించటంలో గోర్బచేవ్ అంశం (factor) కీలకపాత్ర వహించిందనటంలో ఎటువంటి సందేహం లేదు. సోవియట్ సమస్యలను, కష్టాలను పక్కన పెట్టి గోర్బచేవ్ ప్రతిపాదించిన నూతన రాజకీయ ఆలోచన (New Political Thinking), సయోధ్య ప్రక్రియను మరోసారి ముందుకు నడిపింది. నూతన రాజకీయ ఆలోచన ప్రాబల్య సమతౌల్యం (Balance of Power) స్థానంలో ప్రయోజనాల సమతౌల్యం (Balance of Interests), ఘర్షణ (confrontation) స్థానంలో సహకారాన్ని (Co-operation), జాతీయవాదం స్థానంలో అంతర్జాతీయవాదం (Internationalization) ను, ఆయుధీకరణ (armament) స్థానంలో నిరాయుధీకరణ (disarmament) ను, సిద్ధాంతీకరణ స్థానంలో (Ideologisation) అంతర్‌రాజ్య సంబంధాలలో సిద్ధాంతీకరణ అంశాన్ని తొలగించడం (de-ideologisation of inter state relations) ను ప్రచ్ఛన్నయుద్ధం స్థానంలో సయోధ్యను గుర్తిస్తుంది. నూతన రాజకీయ ఆలోచన ఆవిష్కరణతో అంతర్జాతీయ సంబంధాలు, ముఖ్యంగా సోవియట్-అమెరికా సంబంధాలు, ప్రమాణాత్మక నూతన శకం (qualitatively new era) లోకి అడుగుపెట్టాయి.

### 10. పరస్పర లాభ సిద్ధాంతము (Linkage Theory) :

అమెరికా దృష్టిలో డిటాంట్ పరస్పర లాభ సిద్ధాంతం (Linkage Theory) పై ఆధారపడింది. మరోవిధంగా చెప్పాలంటే అమెరికా మరియు సోవియట్‌ల మధ్య ఆర్థిక, రాజకీయ, వ్యూహాత్మక ఒప్పందాలు (ties) ఇరుదేశాలకు లాభాలను కలిగించి తద్వారా ఘర్షణలు, యుద్ధం అవకాశాలను తగ్గించింది. సోవియట్ శాంతి, సౌభాగ్యాలు అమెరికాతో శాంతియుత సంబంధాల మీద ఆధారపడినందువల్ల సోవియట్ యూనియన్ యొక్క ప్రపంచ వ్యూహాలు (Global aspirations) మారాయి. సోవియట్లు సైనికపరంగా అమెరికన్లకు ఏమాత్రం తీసిపోరు అన్న భావన (Premise) మీద linkage theory ఆధారపడింది.

## 6.3 డిటాంట్ ఆవిర్భావం - దశలు :

డిటాంట్ ప్రక్రియ అనేక ఒడిదుడుకులనెదుర్కొంది. డిటాంట్ ఆవిర్భావాన్ని వివిధ దశలలో అధ్యయనం చేయవచ్చు. ఈ దశలు కొంత వివాదాస్పదంగా ఉన్నప్పటికీ అవి హేతుబద్ధంగా కూర్చిన రాజనీతి (diplomatic) యదార్థాలు మరియు సంఘటనలను వివరిస్తున్నాయి.

### 1. సయోధ్యకు కూడా అవకాశం కల్పించిన దశ (Period of Thaw) 1959-1969 :

ఈ దశలో ప్రచ్ఛన్నయుద్ధ రాజనీతి కొనసాగుతున్నప్పటికీ డిటాంట్ ఆవిర్భావానికి తెర తీసే సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. ఇది ప్రచ్ఛన్న యుద్ధంలో సయోధ్యకు కూడా అవకాశం కల్పించిన దశ (Phase of Thaw). నిజానికి 1959లో కృశ్చేవ్ అమెరికా పర్యటన జరిపి శాంతియుత సహజీవనాన్ని, నిరాయుధీకరణను ప్రతిపాదించనప్పుడే డిటాంట్ ప్రక్రియకు బీజం పడింది. కృశ్చేవ్ విదేశీ బలగాలను తగ్గించి, మధ్య యూరప్‌ను అణురహిత ప్రాంతంగా చేసి విదేశాల నుండి విదేశీ బలగాలను సైనిక స్థావరాలను ఉపసంహరించాలని కోరాడు. అమెరికాలోని కాంప్ డేవిడ్ (Camp David) నందు కృశ్చేవ్, ఐసన్‌హోవర్ (Eisen hower) లు తమ మధ్య ద్వైపాక్షిక వివాదాలను (bilateral disputes) శాంతియుతంగా పరిష్కరించుకోవటానికి, యుద్ధాలను నివారించటానికి సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం శాంతియుత వాతావరణాన్ని పెంపొందించటమే కాక ప్రచ్ఛన్న యుద్ధం ముగింపుకు అవకాశాలను మెరుగుపరచింది. ఈ చారిత్రక ఘట్టం 'కాంప్ డేవిడ్ స్ఫూర్తి' (Camp David Spirit) గా అప్పట్లో పిలువబడి శాంతికి, అవగాహనకు ఆశాజ్యోతి (Precursor) గా నిలిచింది.

డిటాంట్ ఆవిర్భావంలో మరో మైలురాయి 1963 లో అణుదేశాలైన అమెరికా సోవియట్, బ్రిటన్‌లు పాక్షిక అణుపరీక్ష నిషేధ సంధి (Partial Nuclear Test Ban Treaty) పై సంతకం చేయటం. ప్రచ్ఛన్న యుద్ధ ఉద్రిక్తతలను తగ్గించడంలో ఇది ఒక సాహసోపేత, కీలక ఘట్టంగా పేర్కొనవచ్చు. అదే సంవత్సరం మాస్కో మరియు వాషింగ్టన్‌ల మధ్య హాట్ లైన్ టెలిఫోన్ మరియు రేడియో సంబంధాలు (links) నెలకొన్నాయి. అదేవిధంగా 1968 నాటి అణ్వాయుధ విస్తరణ నివారణ సంధి (Non-Proliferation Treaty) డిటాంట్ ప్రక్రియ ముందుకు సాగడానికి దోహదం చేసింది. ఈ సంధి వలన ఈ రెండు దేశాల మధ్య ఎంతో కొంత సయోధ్య ఏర్పడుతుందన్న భావన ప్రపంచ దేశాలకు ఊరటను కల్పించింది.

## 6.4 డిటాంట్ - ప్రభావం :

సోవియట్ - అమెరికాల సయోధ్య విస్తృత ప్రభావం కలది. ఇది కేవలం అగ్రరాజ్యాల ద్వైపాక్షిక సంబంధాలనే కాక అంతర్జాతీయ సంబంధాలని ప్రభావితం చేసింది. ప్రచ్ఛన్న యుద్ధం ఉద్రిక్తతల సడలింపు సమకాలీన అంతర్జాతీయ సంబంధాలలో ఈ క్రింది పోకడలకు తెరతీసింది.

### 1. ప్రచ్ఛన్న యుద్ధం ముగింపు :

దశాబ్దాల చరిత్ర కలిగిన అగ్రరాజ్యాల వైరం, సైనిక స్థావరాల పరిశోధన, రాజకీయ కూటములు, అసమర్థ పాలన వంటివన్నీ గతకాలపు విషయాలయ్యాయి. ఇనుపతెర తొలగించబడింది, బెర్లిన్ గోడ కూల్చివేయబడింది, ఆదర్శపరమైన కూటములు (Idiological blocs) ధ్వంసమయ్యాయి, సైనిక కూటములకు తెరపడింది, ఆయుధపోటీ తగ్గింది, ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు సంఘర్షణ ఏకైక మార్గంగా గుర్తించబడటం తగ్గింది. మూడవ ప్రపంచయుద్ధ మేఘాలు తేలిపోయాయి. యూరప్ విచ్ఛిన్నం

అంతరించిపోయింది. ప్రాంతీయ సమస్యల పరిష్కారం సాధ్యమయింది. ఈ విధంగా డిటాంట్ యొక్క ముఖ్యమైన ఫలితం ప్రచ్ఛన్న యుద్ధం ముగియటం.

### 2. నిరాయుధీకరణ దిశగా పురోగతి :

నిరాయుధీకరణ దిశగా చెప్పుకోదగిన పురోగతి కనిపించింది. డిటాంట్ వల్ల అగ్రరాజ్యాలకు రాజకీయ లేదా సైనికపరమైన ప్రమాదం లేనందువల్ల అణ్వాయుధ, సంప్రదాయక ఆయుధ కర్మాగారాలను, స్థావరాలను నిర్మించటంలో అర్థం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా అనేక కీలక సమావేశాలలో నిరాయుధీకరణ దిశగా అనేక చర్యలు తీసుకున్నారు. అవి : నడిమిస్థాయి అణుబలం సంధి (Intermediate - Range Nuclear Force Treaty (INF) 1987), రసాయన ఆయుధాల నిర్మూలన, ఉత్పత్తి నిలిపివేతపై ఒప్పందం (1990), యూరప్ నుండి సాంప్రదాయక ఆయుధాలను తగ్గించడానికి పారిస్ ఒప్పందం (1990), కీలక ఆయుధాలను 30 శాతం తగ్గించడానికి ఉద్దేశింపబడిన (Start) (1991), అమెరికా మరియు సోవియట్‌ల స్వచ్ఛంద అణ్వాయుధాల తగ్గింపు (1991) మొదలైనవి. ఇంకా అనేక చర్చలు, సంధులు జరగటానికి సిద్ధంగా ఉన్నాయి.

### 3. అసందర్భంగా మారిన సైనిక కూటములు (Irrelevance of Military Alliances) :

సైనిక కూటములైన SETO, CENTO లు అప్పటికే తమ ఉనికిని కోల్పోయాయి. నవంబర్ 1990 తరువాత మిగిలిన కూటములైన NATO మరియు వార్సా సంధి కూడా క్షీణించాయి. 34 దేశాలు NATO ప్రతినిధులు మరియు వార్సా సంధి సభ్యదేశాల అధిపతులు 1990 నవంబరు 19న పారిస్‌లో చారిత్రక సమావేశాలలో కలుసుకొని, యూరప్‌లో జనవహన ప్రచ్ఛన్నయుద్ధ అణురహిత సాంప్రదాయక ఆయుధాలు ధ్వంసం చేయటానికి ఒప్పందంపై సంతకం చేశారు. దానితో ప్రపంచంలోనే అతి పెద్ద అణ్వాయుధ పోటీకి, అణ్వాయుధాల నిల్వలకు తెరపడింది. సోవియట్ యూనియన్ పతనం తర్వాత 1991లో వార్సా సంధి రద్దు అయింది. మరోవైపు వార్సాకూటమి రద్దుకాగానే, అమెరికా ప్రేరేపిత కూటములు వాటి ప్రాముఖ్యతను కోల్పోయాయి. ఈ విధంగా మిలటరీ కూటముల దశ ముగిసింది.

### 4. డిటాంట్ విస్తరణ (Priferation of Detente) :

మెరుగుపడిన సోవియట్ - అమెరికా సంబంధాలు వాటి ప్రభావాన్ని ప్రపంచమంతటా చూపాయి. ఆ ప్రభావం అనేక ఇతర స్థాయిలైన చైనా - అమెరికా స్థాయి (Sino - US level) తూర్పు పశ్చిమ యూరప్ స్థాయి, సోవియట్ - పశ్చిమ యూరప్ స్థాయి, అమెరికా తూర్పు యూరప్ స్థాయి, చైనా - సోవియట్ (Sino-Soviet) స్థాయి, మరియు సోవియట్ - జపాన్ స్థాయిలలో ప్రతిబింబిస్తుంది. ఈ దేశాల మధ్య సుహృద్భావ సంబంధాలు లేవు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా పరిస్థితిలో కొంత మార్పు వచ్చింది. గతంలో కంటే ఈ దేశాలు కొంత చేరువ అవటమేకాక వాటి మధ్య సదవగాహన పెరిగింది.

### 5. ప్రాంతీయ వివాదాల పరిష్కారం :

గత శతాబ్దపు ఎనిమిదవ దశకంలో డిటాంట్ తిరిగి ఆవిర్భవించటంతో ప్రాంతీయ వివాదాల పరిష్కారం సాధ్యమయ్యింది. అమెరికా, సోవియట్ యూనియన్లు రాజీ దిశగా ప్రయత్నాలు కొనసాగించాయి. అంతేకాక, వివిధ ప్రాంతాలలో వివాదాల పరిష్కారానికి చర్చలు కూడా జరుపుతున్నాయి. ప్రాంతీయ వివాదాల పరిష్కారానికి సంతకం చేసిన జెనీవా ఒప్పందం బాధ్యతాయుత, సమతౌల్య దృక్పథం (approach) కి చక్కటి ఉదాహరణ. ఈ ఒప్పందం యొక్క ప్రాధాన్యత ఆఫ్ఘనిస్తాన్ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోకపోవటంలోనూ, ఆ దేశం నుండి సోవియట్ సేనల ఉపసంహరణలోనూ దాగి ఉంది. ఈ

ఒప్పందం ప్రకారం సోవియట్ 1989లో ఆఫ్ఘనిస్తాన్ నుండి సేనలను ఉపసంహరించుకుంది. అమెరికా - సోవియట్‌ల మధ్య సంభాషణ (dialogue) వివిధ ప్రాంతాలలో ఉద్రిక్తతలను సడలించటానికి దోహదపడింది.

### 6. అలీనోద్యమ ప్రాముఖ్యత తగ్గిపోవటం (Irrelevance of Non-aligned Movement) :

అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ముగియటం మరియు సయోధ్య కుదరటంతో అలీనోద్యమ భవిష్యత్తు ప్రశ్నార్థకమయింది. అది కొత్త సవాళ్ళు ఎదుర్కోవలసి వచ్చింది. మూడవ ప్రపంచ దేశాలకు స్వాతంత్ర్యాన్ని అందించి అవి స్వయం నిర్ణయాలు తీసుకునేందుకు దోహదపడిన అలీనోద్యమంపై పునరాలోచన చేయాలని మేధావులు తలంచారు. ప్రస్తుతం అలీనోద్యమ ముఖ్య ఉద్దేశ్యం మారనప్పటికీ తూర్పు-పశ్చిమ సంబంధాలలో వచ్చిన మార్పులు అలీనోద్యమానికి నూతన రూపాన్ని (look) కల్పించాల్సిన అవసరాన్ని కల్పించాయి. ఒకప్పుడు అద్భుతమైన, సృజనాత్మక (Innovative) విధాన రూపకల్పన చర్యగా మొదలైన అలీనోద్యయం తన ప్రాముఖ్యత (relevance) ను కోల్పోయింది.

### 7. అంతర్జాతీయ సంబంధాల్లో సైద్ధాంతీకరణ ప్రాముఖ్యత తగ్గిపోవడం (De-ideologisation of International relations) :

సోషలిజం, కమ్యూనిజం, కాపిటలిజం మొదలైన సిద్ధాంతాలు విదేశాంగ విధాన నిర్ణాయక అంశాలుగా లేవు. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో కీలకపాత్ర వహించిన ఆదర్శాలు (Ideological motivations) నేడు తమ ఉనికిని కోల్పోయాయి. మొదట్లో ఘర్షణకు వ్యతిరేకంగా శాంతియుత సహజీవనం పై దృష్టి కేంద్రీకరించబడింది. క్రమంగా ఈ రెండు వ్యవస్థల మధ్య నిర్మాణాత్మక సహకార భావం పెరిగింది. అధికార సమతౌల్యం స్థానంలో ప్రయోజన సమతౌల్యం అనే భావన పెరిగింది. 1989లో కమ్యూనిస్టు యూరప్ కుప్పకూలిపోవటం, 1991లో సోవియట్ యూనియన్ కుప్పకూలిపోవటంతో అంతర్జాతీయ రాజకీయాల సైద్ధాంతీకరణ దానికదే సమసిపోయింది. భిన్నమయిన సైద్ధాంతిక దృక్పథాలున్న దేశాలు దగ్గరకు రావటం మొదలయింది.

### 8. జర్మనీ ఏకీకరణ :

డిటాంట్ యొక్క మరో చారిత్రక ప్రభావం 1990 అక్టోబర్ 3న తూర్పు మరియు పశ్చిమ జర్మనీల ఏకీకరణ. ఈ ఏకీకరణ దాదాపు 45 సంవత్సరాల తర్వాత జరిగింది. 1945లో జర్మనీని ఓడించిన అమెరికా, రష్యా, బ్రిటన్ మరియు ఫ్రాన్స్ దేశాల విదేశాంగ మంత్రులు ఏకీకరణ ఒప్పందంపై సంతకాలు చేశారు. నేడు ఐక్య జర్మనీ ఆర్థికపరంగానూ, పారిశ్రామికంగానూ, సైనికపరంగాను పురోగతిని సాధించింది.

## 6.5 ఆర్థికాభివృద్ధి మరియు ఇతర అంశాలు :

కొంతకాలం క్రితం వరకు ఆయుధాల తయారీకి, ఆయుధాల సమీకరణకు, ఆయుధ పరిశ్రమల స్థాపనకు ఖర్చు చేసిన భారీ మొత్తాలను ఆర్థికాభివృద్ధి వైపు మళ్ళిస్తున్నారు. అన్ని దేశాలు ముఖ్యంగా సోషలిస్ట్ దేశాలు, ఆర్థిక సరళీకరణ, స్వేచ్ఛా విపణి ద్వారా తమ ఆర్థిక సమస్యలను పరిష్కరించుకోవటానికి ప్రయత్నిస్తున్నాయి. ప్రపంచ దేశాలన్నీ ఆర్థిక సమస్యలను, ఆకలి, వ్యాధులు, మత్తుపదార్థాలు, అంతర్జాతీయ తీవ్రవాదాన్ని నిర్మూలించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ దేశాలన్నీ కూడా పరస్పర ప్రయోజనకారి అయిన సహకారాన్ని, శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగతిని, పర్యావరణ పరిరక్షణ మొదలైన వాటిపై దృష్టి కేంద్రీకరించాయి.

## 6.6 సారాంశము :

అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం, ఉద్రిక్తతలను తగ్గించటానికి అపనమ్మకాన్ని తగ్గించుకోవటానికి పరస్పరం అభిప్రాయాలను గౌరవించుకోవటానికి కృషిని కొనసాగించటం ద్వారా శాంతికి బాటలు ఏర్పడినాయి. అగ్రరాజ్యాల మధ్య ద్వేషం, వ్యతిరేకత తగ్గించటంతో ఉద్రిక్తతల సడలింపు వాతావరణాన్ని సూచించడానికి డిటాంట్ పదాన్ని ఉపయోగిస్తారు. ఇరుపక్షాల బలగాల తగ్గింపు డిటాంట్ యొక్క ముఖ్యలక్షణం. డిటాంట్ వివాదాలనూ, సంఘర్షణలను పూర్తిగా రూపుమాపలేదు. కొంతకాలంపాటు ప్రచ్ఛన్న యుద్ధం, డిటాంట్ ఒకదానివెంట మరొకటి ఉన్నాయి. అగ్రరాజ్యాల మధ్య పెరుగుతున్న సంబంధాలను డిటాంట్ పదంతో సూచించటం తొందరపాటే అవుత ంది. డిటాంట్ కూడా యోగ్యమైనవే. డిటాంట్‌లో సైనిక, ఆర్థిక, శాస్త్రీయ మరియు సాంస్కృతిక అనే మూడు కాలున్నాయి.

సోవియట్ యూనియన్, ఫ్రాన్స్, జర్మనీ తదితర పశ్చిమ రాజ్యాలతో ఆర్థిక ఒప్పందాలు కుదుర్చుకుంది. దానికి బదులుగా ఈ రాజ్యాలకు నూనును పంపిణీ చేయటానికి ఒప్పుకుంది. ఇవన్నీ ఆర్థిక డిటాంట్‌ను సూచిస్తాయి.

ఎక్కువ దేశాలు అణుపరిజ్ఞానాన్ని పెంచుకొని తద్వారా అగ్రరాజ్యాల ఆధిపత్యానికి హాని తలపెట్టడం అగ్రరాజ్యాల ఉమ్మడి ప్రయోజనానికి విరుద్ధం. ఎటువంటి అణ్వాయుధాలు విస్తరించినా అది తిరుగులేని వారి ఆధిపత్యాన్నే కోలుకోలేని దెబ్బతీస్తుంది. ఇజ్రాయిల్, దక్షిణ ఆఫ్రికా, భారత్, పాకిస్తాన్, ఇరాక్ వంటి దేశాలు అగ్రరాజ్యాల ఆధిపత్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది.

ఆర్థికపరమైన ఒత్తిడి అమెరికాను తన పట్టుదలను తగ్గించుకోవటానికి ప్రేరేపించాయి. సోవియట్ యూనియన్ నాయకుల యుద్ధ దృక్పథం ఆర్థికస్థితి అభివృద్ధిని కుంటుపరచటమేగాక నిత్యావసర వస్తువుల కొరతకు దారితీసింది. సహజీవన సూత్రాన్ని సోవియట్ యూనియన్ ప్రతిపాదించింది. ప్రాచ్య, అప్రాచ్య (East - West) సమస్యను దౌత్యనీతి సహాయంతో పరిష్కరించుకోవాలని భావించటమే దీనికి ఉదాహరణ. అమెరికా కూడా దీనికి ఆమోదాన్ని తెలిజేయడంతో సమోధ్యకడ బలం చేకూరినట్లయింది.

నూతన స్వాతంత్ర్య రాజ్యాలు అలీనోద్యమ విధానాన్ని తమ జాతి ప్రతిష్ఠకు, గౌరవాన్ని చిహ్నంగా భావించి అమలుపరచాయి. ఈ రాజ్యాలు యుద్ధం, శాంతి వంటి అనేక కీలక అంశాల్లో తమ ప్రభావాన్ని చూపుతున్నాయి. సంఖ్యాబలం చేత ఈ రాజ్యాలు అగ్రరాజ్యాల మధ్య ఆధిపత్య పోరులను, ప్రచ్ఛన్న ఉద్రిక్తతలను తగ్గించటంలో కీలకపాత్ర వహించాయి.

## 6.7 నమూనా ప్రశ్నలు :

1. డిటాంట్‌ను నిర్వచించి, వాటి లక్షణాలను తెలుపుము ?
2. డిటాంట్ కారణాలను సోదాహరణముగా వివరింపుము ?

### చదువదగిన గ్రంథాలు :


1. Hains Morgenthau : Politics among Nations
2. Raymond Cohen : International Politics - The Rule of the Game
3. R.C. Macridis : Foreign Policy in World Politics
4. Marget Light and : International Relations A.J.R. Groom (ed)
5. John Spanier : Games Nations Play
6. Jayantanuja Bandopadhyaya : North over South : A Non-western
7. Mohammed Ayud (ed) : Control and Intervention in Third World
8. Trevor Taylor : Approaches and Theory in International Relations.


డా॥ ఎం.వి.ఎస్. కోటేశ్వరరావు

పాఠం - 7

# శాంతి భద్రతల పరిరక్షణలో ఐక్యరాజ్యసమితి పాత్ర

## (Role of UN in Peace - Keeping)

### 7.0 లక్ష్యం :

ఐక్యరాజ్య సమితి 1945వ సంవత్సరములో రెండో ప్రపంచయుద్ధం చివరి దశల్లో ఆవిర్భవించింది. ఇది 20వ శతాబ్దంలో ఆవిర్భవించిన రెండవ బహుళ ప్రయోజన అంతర్జాతీయ సంస్థ. దీని పరిధి, సభ్యత్వం ప్రపంచవ్యాప్తంగా విస్తరించినవి. కాగా, మొదటి సంస్థ 1919లో వెర్సైల్స్ సంధి ద్వారా ఆవిర్భవించిన నానాజాతి సమితి (League of Nations) ఐక్యరాజ్యసమితి శాసనం (Charter) ప్రకారం "రాబోవు తరాలను యుద్ధ ప్రమాదాల నుంచి రక్షించడం, మానవహక్కుల పట్ల నమ్మకాన్ని పెంపొందించటం అంతర్జాతీయ సంధి మొదలగు ప్రక్రియల ద్వారా ప్రకటించబడే కర్తవ్యాలను నిర్వర్తించడానికి, నియమావళిని కాపాడేందుకు కావలసిన వాతావరణాన్ని పరిస్థితిని కల్పించడం, సాంఘిక పురోగతితో కూడిన జీవన ప్రమాణాలను కల్పించడం" వంటివి ఐక్యరాజ్య సమితి యొక్క ముఖ్య లక్ష్యాలు. అయితే ఇది ఆచరణలో కష్టమైన విషయమన్నది సుస్పష్టం.

ఒకవైపు రెండవ ప్రపంచయుద్ధానంతరం ఆఫ్రికా, ఆసియా మధ్య ప్రాచ్య దేశాల స్వాతంత్ర్యం ఐక్యరాజ్యసమితి యొక్క రాజకీయ, ఆర్థిక, సాంఘిక పరిధిని, స్వభావాన్ని పెంచగా మరోవైపు అమెరికా, సోవియట్ రష్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం ఐక్యరాజ్యసమితి యొక్క రక్షణ వి ధులను దాదాపు 45 ఏళ్ళు ప్రభావితం చేసింది. (ఈ ప్రభావం సోవియట్ రష్యా విచ్ఛిన్నమయ్యే వరకు కొనసాగింది). ఈ ప్రచ్ఛన్నయుద్ధం 1990లో ముగియటంతోనే సరికొత్త సవాళ్ళు, సమస్యలు సమితికి ఎదురయ్యాయి.

ఐక్యరాజ్యసమితి ఒక వ్యవస్థగా ఏర్పడిన 50 ఏళ్ళలో శాంతిభద్రత పరిరక్షణ విధులను నిర్వర్తించటంలో కృషిచేసి అందరి దృష్టిని ఆకర్షించింది. నిజానికి ఐక్యరాజ్యసమితి శాసనంలో శాంతి పరిరక్షణకు సంబంధించి ఎటువంటి ప్రస్తావన లేదు.

ఐక్యరాజ్యసమితి శాసనంలోని ఆరవ అధ్యాయం (ఛాప్టర్ 6) అంతర్జాతీయ వివాదాలను చర్చలు, మధ్యవర్తిత్వం, న్యాయస్థాన తీర్పుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచిస్తుంది. అయితే అటువంటి చర్చలు విఫలమైనపుడు ఏడవ అధ్యాయం ప్రకారం బలప్రయోగం ద్వారా ఆర్థిక, సైనికపరమైన ఆంక్షలు ద్వారా దురాక్రమణ చేసే దేశాన్ని నిలువరించవచ్చు.

ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ చర్యల్లో ముఖ్యంగా దురాక్రమణలు నివారించటం, వివాదాలు శాంతియుతంగా పరిష్కరించి అవి యుద్ధాలుగా మారకుండా నిలవరించటం వంటి అంశాలు ఇమిడి ఉన్నాయి. అయితే వీటన్నిటి వెనుక ఒక ప్రత్యేక సిద్ధాంతం అంటూ లేదు. ఇవన్నీ అవసరం నుండి పుట్టినవే. ఆ అవసరం ఒక సమస్యను పరిష్కరించటానికి అనువరమైన, ఆచరణ యోగ్యమైన పరిష్కారాన్ని సూచించటం. శాంతి పరిరక్షణ చర్యలు అనే పదం చాలా కాలం తర్వాత ప్రాచుర్యంలోకి వచ్చింది.

ఐక్యరాజ్యసమితి చేసే పనులు ఆచరణలోకి వచ్చిన తర్వాత, శాంతి పరిరక్షణ అంటే సైనిక ఉద్యోగులచే అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించి, శాంతి భద్రతలను కాపాడే చర్యగా నిర్వచించబడింది. అయితే ఈ పరిష్కారం బలప్రయోగం లేకుండా జరుగుతుంది. ఈ శాంతి పరిరక్షణ చర్యలన్నీ స్వచ్ఛందంగా, సహకారంతో చేయబడతాయి. అంటే, శాంతిపరిరక్షణలో సైనికులు పాల్గొన్నప్పటికీ సాయుధ చర్యలేమీ ఉండవు.

శాంతి రక్షణ చర్యలు ముఖ్యంగా యుద్ధవిరమణ, సైనిక బలగాల విరమణ, శత్రుదేశాల మధ్య సంధి కుదర్చడం వంటి అంశాల్లో తీసుకోబడతాయి. అయితే ఈ శాంతి పరిరక్షణ చర్యలు సరళంగా ఉండి వివిధ సందర్భాల్లో వివిధ రకాలుగా ఉపయోగపడేటట్లు ఉంటాయి. ముఖ్యంగా వివాదాల పరిష్కార చివరి దశ వరకు అనేక రకాలుగా ఉంటాయి.

శాంతి పరిరక్షణ చర్యలు సంపూర్ణ సైనిక చర్యలుగా ఉండవు. రాజకీయ లేదా పాలనాపరమైన విధుల కొరకు సైనికేతర ఉద్యోగి బృందం ఉంటుంది. ఉదా ॥ కాంగో ఆపరేషన్ (1960) నమీబియా స్వాతంత్ర్యం (1989).

మొదట్లో, సమితి శాసనంలో ప్రస్తావించబడని సైనికబృంద ఉపయోగం విషయంలోని చట్టబద్ధతపై అనేక ప్రశ్నలు ఉదయించాయి. అయితే, ప్రస్తుతం ఈ శాంతి పరిరక్షణ చర్యలన్నింటికీ ఆధారం కేవలం అనుమతే కాదని ఐక్యరాజ్యసమితికి, ముఖ్యంగా భద్రతామండలికి, శాసనం ద్వారా సంక్రమించిన విశిష్ఠ అధికారాలనే ఏకాభిప్రాయం వ్యక్తమవుతుంది.

**విషయసూచిక**


- **7.0** లక్ష్యం
- **7.1** శాంతి పరిరక్షణ చర్యలు - ముఖ్య లక్షణాలు
- **7.2** శాంతి పరిరక్షణ మరియు శాంతి సాధన
- **7.3** ఆచరణలో శాంతి పరిరక్షణ
- **7.4** ప్రచ్ఛన్న యుద్ధ కాలంలోని వివిధ శాంతి పరిరక్షణ చర్యలు
  - **7.4.1** ఐక్యరాజ్య సమితి శాంతి పర్యవేక్షక సంస్థ
  - **7.4.2** ఐక్యరాజ్య సమితి మొదటి అత్యవసర ఫోర్స్
  - **7.4.3** కాంగోలో ఐక్యరాజ్యసమితి ఆపరేషన్
  - **7.4.4** సైప్రస్‌లో ఐక్యరాజ్యసమితి, శాంతి పరిరక్షణ ఫోర్స్
  - **7.4.5** ఐక్యరాజ్య సమితి యుద్ధ విరమణ పరిశీలక ఫోర్స్
- **7.5** ప్రచ్ఛన్న యుద్ధానంతరం తీసుకున్న శాంతి పరిరక్షణ చర్యలు
- **7.6** శాంతి పరిరక్షణ చర్యలు - సవాళ్ళు
- **7.7** సారాంశం
- **7.8** నమూనా ప్రశ్నలు
- **7.9** చదువదగిన గ్రంథాలు


## 7.1 శాంతి పరిరక్షణ చర్యలు - ముఖ్య లక్షణాలు (Basic Characteristics of Peace-Keeping Operations):

శాంతి పరిరక్షణ చర్యల ముఖ్య లక్షణాలు మరియు శాంతి పరిరక్షణకు ఆచరించవలసిన నియమాలు వంటి విషయాల్లో ఏకాభిప్రాయం ఉంది. అవి :

1) మొదటి ముఖ్యలక్షణం శాంతి పరిరక్షణ చర్యలు కేవలం వివాదగ్రస్త రాజ్యాల అనుమతితో మాత్రమే అమలుపరచబడతాయి. ఈ అనుమతి కేవలం చర్యల అమలుకేకాక చర్య తీసుకొనే పద్ధతి విషయంలో కూడా అవసరమే. అంతేకాక శాంతిపరిరక్షణలో పాల్గొనేదేశాల విషయంలో కూడా వివాదగ్రస్త దేశాలను సంప్రదించవలసి ఉంటుంది. అయితే అన్నింటికన్నా ముఖ్యమైనది ఈ శాంతిపరిరక్షణ చర్యలు దేశాల అంతర్గత విషయాల్లో జోక్యం కలుగజేసుకోకుండా ఉండాలి. అంతేకాక ఈ చర్యలు ఏ ఒక్క దేశానికి వ్యతిరేకంగానో అనుకూలంగానో ఉండకూడదు.

2) శాంతి పరిరక్షణ చర్యల్లో నిష్పాక్షికత అనేది మౌలిక లక్షణం. నిష్పాక్షికత అనేది చర్యలను సమర్థవంతంగా అమలుపరచడానికి అవసరం. వివాదగ్రస్త రాజ్యాలు వారి వంతు సహకారాన్ని శాంతి పరిరక్షణ దళాలను స్వేచ్ఛగా

అనుమతించడం ద్వారా, వారికి కావలసిన సౌకర్యాలు కల్పించడం ద్వారా అందించాలి. ఇటువంటి సహకారం అన్నిటికన్నా ముఖ్యమైనది.

3) శాంతి పరిరక్షణ దళాలకు బలప్రయోగంచేసే హక్కు లేదు. కేవలం ఆత్మరక్షణకు అదీ చివరి ప్రయత్నంగా మాత్రమే బలప్రయోగం చేయవచ్చు. వివాదగ్రస్త దేశాలలోని ఏ దేశమైనా శాంతి పరిరక్షణ దళాలకు సహకరించటానికి సుముఖంగా లేకపోతే ఆ దేశం శాంతి పరిరక్షణ చర్యలను వ్యతిరేకించవచ్చును.

4) భద్రతా మండలి బాధ్యతలో భాగంగా అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడే విషయంలో శాంతి పరిరక్షణ చర్యలను మండలి చేపడుతుంది. అంటే, అంతర్జాతీయ సమాజం అనుమతి లేనిదే ఎటువంటి చర్య చేపట్టే అవకాశం లేదు. వివాదగ్రస్త రాజ్యాలు శాంతి పరిరక్షణ చర్యలకు అనుమతించే విధంగా ఒప్పించటం భద్రతమండలి విధుల్లో ముఖ్యమైనది.

5) ఏదైనా ఒక వివాదగ్రస్త దేశం తమ సహకారాన్ని అందించటానికి నిరాకరిస్తే ప్రధాన కార్యదర్శి (సెక్రటరీ జనరల్) జోక్యం చేసుకొని భద్రతామండలి యొక్క నిరవధిక సహాయాన్ని అర్థించవచ్చు. ఈ సమయంలో సరైన వివరణ ఇవ్వనిచో శాంతి పరిరక్షణ చర్యలు వివాదస్పదమవ్వటమే కాక భద్రతామండలి లేదా వివాదగ్రస్త దేశాలు సహకారం / అంగీకారం కోల్పోవచ్చు.

6) సభ్యదేశాలు సైనిక బలగాలను స్వచ్ఛందంగా పనిచేయుటకు లేదా సహకారాన్ని అందించటానికి పంపిస్తాయి. ఈ బలగాలు (సెక్రటరీ జనరల్) ఆజ్ఞలను పాటించటమేగాక భద్రతామండలికి నివేదికను పంపిస్తాయి.

7) సైనిక పర్యవేక్షణ మిషన్ (Military Observer Mission) లో పనిచేసే వారు నిరాయుధులుగా ఉంటారు. శాంతి పరిరక్షణ దళాలు మాత్రం తేలికపాటి ఆయుధాలు కలిగిఉంటాయి. అయితే వీళ్ళు ఆ ఆయుధాలను కేవలం ఆత్మరక్షణకు వినియోగించటానికే అధికారం ఉంటుంది.

8) సైనిక బలగాలు ఆయుధాలను వినియోగించటంలో ఉన్న అడ్డంకి కేవలం వారి నిష్పాక్షికత ప్రశ్నార్థకం కాకుండా ఉండటానికే.

9) చివరిగా శాంతిపరిరక్షణ చర్యలకు ఆర్థికబలం అవసరం. శాంతి పరిరక్షణ చర్యల్లో అవసరమైన ధనాన్ని చేకూర్చటం అత్యంత వివాదస్పద అత్యల్ప తృప్తికర విషయం. ప్రస్తుతం శాంతి పరిరక్షణ చర్యలకు అవసరమైన ధనాన్ని సభ్యదేశాలు అందించాలి. ఒకవేళ సభ్యదేశాలు కనుక ధనాన్ని అందించకపోతే శాంతి పరిరక్షణకు అవసరమైన బలగాలను పంపించే ప్రభుత్వాలకు / దేశాలకు ప్రధాన కార్యదర్శి ధనాన్ని చెల్లించలేడు. అంటే బలగాలను పంపే దేశాలు ప్రమాదకర పరిస్థితుల్లో సేవనందించే సైనికులను పంపటమేకాక అత్యధికంగా ధన సహాయాన్ని చేయవలసి ఉంటుంది.

## 7.2 శాంతి పరిరక్షణ మరియు శాంతి సాధన (Peace Keeping and Peace Making) :

శాంతి పరిరక్షణ చర్యలు సాధారణంగా వివాదాల పరిష్కారంలో అన్ని చర్యలు లేదా పద్ధతులు శాశ్వత శాంతిని నెలకొల్పడంలో నిఫలమయిన తర్వాత మాత్రమే అవసరమవుతాయి. వీటిని శాంతిని సాధించే పద్ధతులని అంటారు. వివాదాల పరిష్కారంలో సాధారణంగా భద్రతా మండలి పరిధిలో బహుపాక్షిక చర్యలు, సభ్యదేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు, ప్రధాన కార్యదర్శి జోక్యం వంటి పద్ధతులు అనుసరించబడతాయి.

అన్ని శాంతి పరిరక్షణ చర్యలు పాక్షికమైనవే. కేవలం శాంతి పరిరక్షణ చర్యలే వివాదాలను పరిష్కరించలేవు. వాటి విధులు ముఖ్యంగా రెండు. అవి :

1) దురాక్రమణలను నిలువరించడం ద్వారా శాంతి స్థాపనకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం

2) శాంతి స్థాపనలో శాంతి పరిరక్షకులు ప్రతిపాదించిన తాత్కాలిక లేదా శాశ్వత చర్యల అమలును పర్యవేక్షించటం.

అయితే రెండు సందర్భాల్లో శాంతి పరిరక్షణ చర్యలు దీనికి అనుగుణంగా లేవు. అవి కొరియాలో (1950) పర్షియన్ గల్ఫ్ (1990 - 91) ఈ రెండు సందర్భాల్లోను శాంతి సాధించే మార్గాలన్నీ మూసుకుపోకుండానే, శాంతి పరిరక్షణ చర్యలు మొదలయినవి. ఎటువంటి పరిస్థితులలోనూ, శాంతి సాధనా ప్రయత్నాలు పూర్తవకుండా, శాంతి పరిరక్షణ చర్యలు మొదలుకాకూడదు. ఇది ఆదర్శవంతమైన శాంతి పరిరక్షణ మార్గం. శాంతి పరిరక్షణ చర్యలు రెండు రకాలుగా ఉంటాయి.

1) పర్యవేక్షణ చర్యలు : వీటిలో నిరాయుధ అధికారులు పాల్గొంటారు.

2) శాంతి పరిరక్షణ దళాలు : వీటిలో తేలికపాటి ఆయుధాలు కలిగిన సైనికులు ఉంటారు.

అయితే ఈ ఏర్పాటు ఎప్పుడూ ఒకలాగ ఉండదు. పర్యవేక్షణ అధికారులు కొన్నిసార్లు లేదా కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఆయుధాలు కలిగి ఉంటారు. అలాగే శాంతి పరిరక్షణ దళాలు లేదా సాయుధ దళాలకు నిరాయుధ పర్యవేక్షకులు సహకరిస్తుంటారు.

ఐక్యరాజ్యసమితి శాంతి పర్యరక్షణ దళాలను "బ్లూ హెల్మెట్స్" అని కూడా పిలుస్తారు. వీరి సేవలు ప్రపంచ వ్యాప్తమై ఉంటాయి. సాంప్రదాయంగా వస్తున్న విధులతోపాటు ప్రచ్ఛన్న యుద్ధానంతరం శాంతి పరిరక్షణ బలగాల విధులు మరింతగా పెరిగాయి. ఇవి 1990 నుండి ప్రపంచవ్యాప్తంగా నికరాగ్వా, ఎరిట్రియా (Eritrea) కంబోడియా వంటి అనేక దేశాలలో ఎన్నికలను పర్యవేక్షించడం, ఎల్. సాల్వడార్ (El Salvador) అంగోలా (Angola) పశ్చిమ సహారా (Western Sahara) వంటి దేశాలలో శాంతి చర్చలను ప్రోత్సహించటం, సొమాలియా (Somalia) దేశంలో కరవు సమయంలో ఆహారాన్ని అందించటం వంటి కార్యక్రమాలను చేపట్టాయి. ఐక్యరాజ్యసమితి శాసనంలో పేర్కొనబడినట్లు సమైక్య భద్రతా చర్యలు తీసుకోవటంలో ఐక్యరాజ్యసమితి పూర్తిగా సఫలం కానప్పటికీ, 1988లో దానికి ప్రదానం చేయబడిన నోబెల్ శాంతి బహుమతి శాంతి పరిరక్షణ దళాలకు గుర్తింపు తెచ్చిపెట్టింది.

## 7.3 ఆచరణలో శాంతి పరిరక్షణ (Peace Keeping in Practice) :

సిద్ధాంతపరంగా శాంతి పరిరక్షణ చర్యలను అధ్యయనం చేసిన తర్వాత వాటి ఆచరణను విశ్లేషించటం అవసరం.

ఏ లక్ష్యంతోనైతే ఐక్యరాజ్యసమితి స్థాపించబడిందో ఆ లక్ష్యాలు కొంతవరకు నెరవేరాయని చెప్పవచ్చు. ఐక్యరాజ్యసమితి ఒక ప్రతిష్ఠాత్మక సంస్థగాను మేధోపరమైన చర్చలు జరిపి శాసనాలను జారీచేసే సంస్థగాను పేరొందినప్పటికీ ఒక నిర్దిష్ట దృక్పథం (Selective Approach) లేనటువంటి సంస్థగా విమర్శింపబడుతోంది. వీటో హక్కు, శాశ్వత సభ్యులైన అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, చైనా వంటి దేశాలకు విశేషాధికారాలను ఇస్తోంది. ఈ శాశ్వత దేశాలు తమ దేశ ప్రయోజనాలకు అనుకూలంగా ఉన్న చర్యలను మాత్రమే ఆమోదిస్తున్నాయి. సొమాలియా (Somalia), బోస్నియా (Bosnia), ఆఫ్ఘనిస్తాన్ (Afganistan), రువాండా (Rwanda), యెమెన్ (Yemen) వంటి దేశాలో విఫలమయిన ఐక్యరాజ్యసమితి క్రమంగా తన ఇమేజ్‌ని కోల్పోతుంది. దానికితోడు ఇరాక్ పట్ల అనుచిత ప్రవర్తన దానికున్న మంచి పేరును క్షీణింపజేస్తోంది.

ఐక్యరాజ్యసమితిలో సైనిక వ్యయాన్ని అన్ని దేశాలు సమానంగా భరించటం లేదు. బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలు మినహా అత్యవసర పరిస్థితుల్లో కూడా అనేక ధనిక, శక్తివంతమైన దేశాలు అతి తక్కువ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాయి. బోస్నియా విషయంలో చూస్తే అమెరికాకు చెందిన 650 దళాలను బోస్నియాలోను, అనేకమంది పర్యవేక్షక బృందాలు అంగోలా, పశ్చిమ సహారాలోనూ నియమించగా, జపాన్ 50 దళాలను మొజాంబిక్ దేశంలో జర్మనీ కేవలం అయిదుగురు పోలీసులను పశ్చిమ

సహారాలోను కొద్దిమంది సైనిక పర్యవేక్షకులను జార్జియాలోనూ నియమించాయి. మధ్య ప్రాచ్య దేశాలు కూడా పెద్దగా సహకరించలేదు. కువైట్, సౌదీ అరేబియాలు ఆపరేషన్ డెసర్ట్ స్టార్మ్ (Operation Desert Storm, 1991) కు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని చెప్పినప్పటికీ ప్రస్తుతం ఆ దేశాల తరపున ఒక్క సైనికుడు కూడా పనిచేయటంలేదు. దీనికి విరుద్ధంగా కొన్ని పేద దేశాలు తమ వంతు సహాయాన్ని చేశాయి. దక్షిణ ఆసియా ఖండంలోని భారతదేశం, పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్ కలిపి ప్రపంచ వ్యాప్తంగా 20 శాతం (ఐక్యరాజ్యసమితి) బలగాలను కలిగి ఉండగా జాంబియా దేశం, అమెరికా, జర్మనీ, జపాన్ మూడు దేశాలు కలిపి పంపిన బలగాలు కంటే ఎక్కువ దళాలను పంపింది.

శాంతి పరిరక్షణ చర్యలు ఎక్కువగా నిధుల కొరత సమస్యను ఎదుర్కొంటున్నాయి.

## 7.4 ప్రచ్ఛన్న యుద్ధకాలంలోని వివిధ శాంతి పరిరక్షణ చర్యలు (Various Peace Keeping Operations during the Cold War Period) :

ఐక్యరాజ్యసమితి స్థాపించబడిన నాటి నుండి అనేక శాంతి పరిరక్షణ చర్యలు చేపట్టింది. ఈ చర్యలు ఐక్యరాజ్యసమితి కార్యకలాపాల్లో విశిష్టమైనవయినందువల్ల వీటి గురించి అధ్యయనం చేయుటం ఎంతో అవసరం.

ఐక్యరాజ్యసమితి 45 ఏళ్ళ కాలంలో వివాదాల పరిష్కారంలో శాంతి పరిరక్షణ చర్యలు చేపట్టని కీలక సందర్భాలు ఉన్నాయి. బెర్లిన్, క్యూబా, క్షిపణి సమస్యలను పరిష్కరించటంలో ఐక్యరాజ్యసమితి పాత్ర నామమాత్రం కాగా (Peripheral Role) కాగా, అగ్రరాజ్యాల ప్రయోజనాలతో సంబంధం కలిగిన చెకొస్లోవేకియా, హంగరీ, లాటిన్ అమెరికా వివాదాల్లో ఐక్యరాజ్యసమితి అంత చిన్న (Marginal Role) పాత్ర పోషించింది. అలాగే కొన్ని ఆసియా, ఆఫ్రికా దేశాలు వివాద పరిష్కారంలో ఐక్యరాజ్యసమితి పాత్రను పూర్తిగా మినహాయించాయి. ఉదాహరణకు టిబెట్‌పై చైనా దురాక్రమణ, చైనా - భారతదేశం, చైనా - సోవియట్ సరిహద్దు వివాదాలు, చైనా - భారతదేశ యుద్ధం, కంపూచియాలో వియత్నాం చర్యలు, వియత్నాంకు వ్యతిరేకంగా చైనా తీసుకున్న చర్యలు మొదలైనవి.

అయితే కొన్ని మినహాయింపులున్నప్పటికీ, ఐక్యరాజ్యసమితి శాసనం లక్ష్యాల కనుగుణంగా అంతర్జాతీయ శాంతి భద్రతలపై శాంతి పరిరక్షణ చర్యలు ప్రపంచం మొత్తం వ్యాపించబడ్డాయి.

ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ ఒక సైనిక చర్యగా 1956లో గాజా స్ట్రిప్, సినయ్ (Sinai) ప్రాంతాలలో స్థాపించబడిన ఐక్యరాజ్యసమితి అత్యవసర బలగం (UN Emergency Force) తో మొదలయింది. దానికి ముందు సమితి యొక్క శాంతి పరిరక్షణ చర్యలు కేవలం పర్యవేక్షక బృందాలు, కమీషన్‌ల ఏర్పాటుకే పరిమితమయ్యాయి.
ఉదా : 1947లో బాల్కన్‌లో, 1947లో ఇండోనేషియాలో, 1949లో జమ్మూకాశ్మీర్‌లో కాల్పుల విరమణ సమయంలో, 1958లో లెబనాన్‌లో, 1963-64లో యెమన్‌లో, 1965లో డొమినికన్ రిపబ్లిక్‌లో.

### 7.4.1 UNTSO - United Nations Truce Supervision Organisation (ఐక్యరాజ్య సమితి శాంతి పర్యవేక్షక సంస్థ ) :

**అరబ్ - ఇజ్రాయిల్ వివాదం 1948 :**

తమ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్న ఇజ్రాయిల్‌ను అరబ్ దేశాలు అన్నివైపుల నుండి ముట్టడించాయి. అరబ్బులను జెరుసలేం వైపు పంపిన తరువాత ఇరువర్గాలు కాల్పుల విరమణకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సమయంలో వీటిని

పర్యవేక్షించటానికి UNTSO స్థాపించబడింది. ఇది ముఖ్యంగా ఇజ్రాయిల్ మరియు అరబ్ దేశాలైన ఈజిప్ట్, జోర్డాన్, లెబనాన్, సిరియా మధ్య సామరస్యాన్ని పర్యవేక్షించటం ద్వారా పాలస్తీనాలో మొదటి అరబ్ - ఇజ్రాయిల్ వివాదాన్ని పరిష్కరించాయి.

**UN MOGIP - భారత్ పాకిస్థాన్‌లలో ఐక్యరాజ్యసమితి సైనిక పరిశీలన సమూహము (United Nations Military Observer Group in India and Pakistan (1949) :**

భారత, పాకిస్తాన్ దేశాల మధ్య జమ్మూ కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించటానికి, వాటి మధ్య కాల్పుల విరమణకు పర్యవేక్షించటానికి గాను జనవరి 1949లో ఒక ఒప్పందాన్ని ఏర్పాటు చేయుటం జరిగింది. అదే UNMOGIP దాదాపు పద్నాలుగు నెలలు కొనసాగిన యుద్ధం చివరకు 1965లో ముగిసింది. ఈ బృందంలో పదిహేను దేశాలకు చెందిన పర్యవేక్షకులు పాల్గొన్నారు. ఈ బృందం ఇప్పటికి కీలకపాత్రని పోషిస్తూ ఉంది

## 7.4.2 UNEF I ఐక్యరాజ్యసమితి మొదటి అత్యవసర ఫోర్స్- First United Nations Emergency Force 1956 - 57) :

సినాయ్ (Sinai) పై జరిగిన దురాక్రమణకు అణచడానికి గాను ఐక్యరాజ్యసమితి ద్వారా నవంబర్ 1956లో UNEF I ఏర్పాటు చేయబడింది. ఇందులో పది దేశాలకు చెందిన ఐక్యరాజ్యసమితి సైనికులు పర్యవేక్షకులుగా ఉండి నవంబర్ 1956 నుండి జూన్ 1957 వరకు ఆరు నెలల పాటు తమ సేవలందించారు.

## 7.4.3 కాంగోలో ఐక్యరాజ్య సమితి ఆపరేషన్ (ONUC - United Nations Operation in Congo-1959):

వలసదారుల ఒత్తిడి పెరిగిన తరువాత, 1959లో బెల్జియం కాంగో స్వతంత్ర్య రాజ్యంగా ప్రకటించబడింది. దీనిద్వారా కాంగో బెల్జియం నుండి విముక్తి పొందింది. అయితే ఈ క్రమంలో దాదాపు 25,000 సాయుధ సైనిక బలగం అఖిల బెల్జియం ఆఫీసర్స్ క్రింద పనిచేయుటకు (శాంతిభద్రతలు కాపాడటానికి) నియమించబడ్డారు. అయితే పదోన్నతులు లేకపోవడంతో సైనికులలో హోదా విషయంలో అసంతృప్తి రగులుకొని అది క్రమంగా తిరుగుబాటుగా రూపుదిద్దుకొంది. ఈ సంఘటన 1960 జూలైలో లియోపోల్‌విల్లె (Leopold Ville) సైనిక శిబిరం (Garrison) లో మొదలై క్రమంగా ఇతర పట్టణాలకు పాకింది. బెల్జియం పాలకుల పట్ల వ్యతిరేకత మొదలై అత్యవసర సేవల వ్యవస్థ కుప్పకూలిపోయింది.

ఈ పరిస్థితిని అదుపు చేయటానికి బెల్జియం ప్రభుత్వం బలగాలను పంపింది. కాంగో ప్రభుత్వం ఐక్యరాజ్యసమితి సహాయాన్ని అర్థించింది. వెనువెంటనే ఇంతకు ముందెన్నడూ పంపనటువంటి పెద్ద సంఖ్యలో దాదాపు 20,000 సైనికులతో ONUC నెలకొల్పబడింది. ఈ బృందం అంతర్గత శాంతిని, సుస్థిర ప్రభుత్వాన్ని నెలకొల్పడంలో సఫలమవడంతో జూన్ 1964లో ఈ బృందం వెనుకకు మళ్ళింది.

## 7.4.4 సైప్రస్‌లో ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ ఫోర్స్ (UNFICYP - United Nations Peace - Keeping Force in Cyprus 1964) :

సిప్రస్ ద్వీపాలను ఒట్టొమన్ సామ్రాజ్యం బ్రిటన్‌కు 1878లో అప్పగించిన తర్వాత అవి బ్రిటన్ అధీనంలోనే ఉన్నాయి. అయితే రెండవ ప్రపంచ యుద్ధానంతరం వచ్చిన మార్పుల కారణంగా గ్రీకుప్రజలు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం (గొరిల్లాయుద్ధం) జరిపి 1959 నాటికి స్వాతంత్ర్యం పొందారు.

టర్కీ మైనారిటీ వర్గానికి గ్రీకు ప్రజలకు మధ్య 1963లో తీవ్ర పోరాటం జరిగి అది క్రమంగా టర్కీ, గ్రీస్ మధ్య పూర్తిస్థాయి యుద్ధంగా మారింది. ఈ సమస్యను పరిష్కరించటానికి 1967లో UNFICYP ఏర్పాటు చేయబడింది. దీని ఫలితంగా 1974 వరకు కాల్పుల విరమణ ప్రకటించబడింది.

అదే సమయంలో గ్రీక్ సైనికాధికారుల ప్రభుత్వాన్ని కూలదోయటం టర్కీ దళాలు దాదాపు సగం సిప్రస్ ద్వీపాన్ని ఆక్రమించుకోవటంతో సిప్రస్ ద్వీపం రెండు భాగాలుగా విడిపోయింది. ఇక్కడ ఐక్యరాజ్యసమితి దళాలు ఇప్పటికీ పనిచేస్తున్నాయి.

### 7.4.5 ఐక్యరాజ్యసమితి యుద్ధ విరమణ పరిశీలక ఫోర్స్ (UNDOF : United Nations Disengagement Observer Force 1974) :

సిరియా ఇజ్రాయిల్ మధ్య 1973లో జరుగుతున్న యొమ్ కిప్పూర్ (Yomkippur) యుద్ధాన్ని ఆపటానికి మే, 31 1974న ఒక కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. దీనిని పర్యవేక్షించటానికి UNDOF ని గోలాన్ హైట్స్ ప్రాంతానికి (Golan Heights Area) కి తరలించారు. UNDOF కార్యక్రమాలు నేటికీ కొనసాగుతున్నవి.

### లెబనాన్‌లలో ఐక్యరాజ్యసమితి యొక్క మధ్యంతర సైన్యం (United Nations Interim Force in Lebanon 1978 (UNIFIL) :

టెల్ అవివ్ (Tel Aviv) పట్టణానికి దగ్గర 1978లో పాలస్తీనా విమోచన సంస్థ (Palestine Liberation Organisation, PLO) జరిపిన కమాండో దాడిలో అనేకమంది ఇజ్రాయిల్ పౌరులు మరణించారు. ఈ దాడిని తిప్పికొట్టటానికి ఇజ్రాయిల్ దక్షిణ లెబనాన్‌కు ఆక్రమించుకొంది. ఈ సమయంలో ఇజ్రాయిల్ సేనలు లెబనాన్ నుండి ఉపసంహరించుకోవటాన్ని పర్యవేక్షించటానికి ఏప్రిల్, జూన్ 1978 మధ్య UNIFIL ఏర్పాటు చేయటం జరిగింది. అయితే తీవ్రవాదులు మళ్ళీ దాడి చేయటంతో ఏప్రిల్ 1982లో ఇజ్రాయిల్ తిరిగి లెబనాన్‌ను ఆక్రమించుకొంది. UNIFIL ఉద్యోగులు ఆపటానికి తీవ్ర ప్రయత్నం చేసినప్పటికీ ఇజ్రాయిల్ సేనను పాలస్తీనా విమోచన సంస్థ (PLO) మద్దతుదారులను రాజధాని పట్టణమైన (Beirut) వరకు తరిమికొట్టాయి. ఐక్యరాజ్యసమితి సంప్రదింపులు, ఒత్తిడి ఫలితంగా తిరిగి ఇజ్రాయిల్ తన సేనలను ఉపసంహరించుకొంది.

### UNITAG (United Nations Transition Assistance Group 1989 - 90) :

నైరుతీ ఆఫ్రికాను 1890లో జర్మనీ స్వాధీనపరచుకొన్నప్పుడు నానాజాతి సమితి జోక్యం చేసుకొని ఆ ప్రాంతాన్ని తిరిగి 1920లో దక్షిణ ఆఫ్రికాకు అప్పగించింది.

అలాగే, అమెరికా జోక్యంతో దక్షిణ ఆఫ్రికా, క్యూబా మరియు అంగోలా దేశాల మధ్య శాంతి నెలకొనటంతో నమీబియాకు 1988లో స్వాతంత్ర్యం లభించింది. అంతకు ముందు ఈ దేశం దక్షిణ ఆఫ్రికా స్వాధీనంలో ఉండేది. UNITAG నమీబియా నుండి క్యూబా సేనల ఉపసంహరణకు పర్యవేక్షించటమేకాక ఆ దేశంలో స్వేచ్ఛాయుత ఎన్నికలు జరిగేలా చూడటానికై ఐక్యరాజ్యసమితి ద్వారా ఏర్పాటు చేయబడింది.

### UN AVEMI , UN AVEM - 11, UN AVEM III, - United Nations Angola Verification Mission 1989 :

అంగోలాలో ఐక్యరాజ్యసమితి ద్వారా 90 రోజులపాటు సేవలందించడానికి గాను మూడు ఐక్యరాజ్యసమితి మిషన్ (Mission) లు ఏర్పాటు చేయటం జరిగింది.

**UN AVEM - 1 :**

ఈ బృందం జనవరి 1989 నుండి మే 1991 వరకు అంగోలాలో క్యూబాసేనల ఉపసంహరణను గమనించాయి. అంగోలా అంతర్యుద్ధ సమయంలో ఈ సేనలు సోవియట్ రాజకీయ పార్టీకి మద్దతు పలికాయి.

**UN AVEM - II :**

ఈ బృందం జూన్ 1991 నుండి ఫిబ్రవరి 1995 మధ్య కాలంలో వివిధ రాజకీయ వర్గాల మధ్య కాల్పుల విరమణను, పర్యవేక్షించటానికి మరియు స్వేచ్ఛాయుత ఎన్నికలు జరిగేలా చూడటానికి ఏర్పాటు చేయబడింది.

**UN AVEM - III :**

ఈ బృందం ఫిబ్రవరి 1995లో ఏర్పాటు చేయబడింది. ఈ బృందం అక్కడ పనిచేస్తున్న ఐక్యరాజ్యసమితి దళాల పనిని విస్తరించటానికి, శాంతిని నెలకొల్పటంలో అంగోలా ప్రభుత్వానికి సహకరించటానికి నియమించబడింది.

**UNIIMOG : ఇరాన్ - ఇరాక్‌లలో ఐక్యరాజ్యసమితి పరిశీలనా బృందం -United Nations Iran - Iraq Military Observer Group 1988 - 91) :**

ఇరాన్, ఇరాక్ మధ్య 1980లో రగులుతున్న వివాదం చివరికి 1988లో ఐక్యరాజ్యసమితి జోక్యంతో ముగియటంతో ఆ దేశాలలో కాల్పుల విరమణ జరగటంతోపాటు శాంతి చర్చలు మొదలయ్యాయి. UNIMOG ఆగస్టు 1988లో ఏర్పడి ఫిబ్రవరి 1991లో ఐక్యరాజ్యసమితి లక్ష్యాలు నెరవేరకముందే తన కార్యకలాపాలు ముగించింది. అప్పటినుండి గల్ఫ్ యుద్ధ కాలం వరకు చిన్న చిన్న పోరాటాలు జరిగాయి.

## 7.5 ప్రచ్ఛన్న యుద్ధానంతరం తీసుకున్న శాంతి పరిరక్షణ చర్యలు (Peace Keeping measures After Cold War) :

ప్రచ్ఛన్న యుద్ధానంతరం అంతర్జాతీయ శాంతిభద్రతలు నెలకొల్పడంలో ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ చర్యలు ముమ్మరంగా పెరిగాయి. 1988లో ఐదు శాంతి పరిరక్షణ దళాలు ఏర్పాటు కాగా 1992లో నాటికి ఆ సంఖ్య 11కు పెరిగింది. 1995 నాటికి 16కు పెరిగింది. ఇదే సమయంలో అందులో పనిచేసే సైనికుల సంఖ్య 9, 570 నుండి 62,000కు పెరగగా, సివిల్ పోలీసు పర్యవేక్షకుల సంఖ్య 25 నుండి 1,169 కు పెరిగింది. ఈ దళాలను పంపే దేశాల సంఖ్య 26 నుండి 74కు పెరిగింది. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణకై జారీచేసే వార్షిక బడ్జెట్ 230 మిలియన్ డాలర్ల నుండి 3.6 బిలియన్ డాలర్లకు పెరిగింది.

అయితే ఐక్యరాజ్యసమితి సంఖ్యాపరంగా కన్నా నాణ్యతపరంగా ఎంతో ప్రగతి సాధించిందని చెప్పవచ్చు. ప్రస్తుత కాలంలో వివిధ దేశాల మధ్య, దేశంలో వివిధ ప్రాంతాల మధ్య పెరిగే వివాదాలు పరిష్కరించబడ్డాయి. ఇటువంటి ఘర్షణ సమయాల్లో జాతీయ భద్రతాదళాలు కాక పారామిలటరీ దళాలు రంగప్రవేశం చేస్తాయి. దీనివల్ల అనేకమంది సామాన్య పౌరులు నష్టపోతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు కుప్పకూలిపోవటం, వివిధ ప్రభుత్వాంగాల కార్యకలాపాల్లో ప్రతిష్టంభన ఏర్పడటం జరుగుతుంది. అందువల్ల మానవతా దృక్పథం దృష్ట్యా అంతర్జాతీయ సమాజం జోక్యం అవసరమవుతుంది. ఈ పరిస్థితే ఐక్యరాజ్యసమితిపై ఒత్తిడి పెరగటానికి కారణమవుతుంది. ఐక్యరాజ్యసమితి శాంతిస్థాపనలో అనేక చర్యలు తీసుకోవటం తప్పనిసరి అవుతుంది. అటువంటి చర్యల్లో ముఖ్యమైనవి సైనిక బలగాల ఉపసంహరణ, జాతీయ అనుసంధానాన్ని (National

Reconciliation) ప్రోత్సహించటం, సమర్థవంతమైన ప్రభుత్వాలను ఏర్పరచటం, ఎన్నికల నిర్వహణ మరియు పర్యవేక్షణ మొదలగునవి. ఈ చర్యలు లేదా కార్యకలాపాలు ఖరీదైనవేకాక సంక్లిష్టంగాను, అపాయకరంగాను ఉంటాయి.

## ఐక్యరాజ్య సమితి ఇరాక్-కువాయిట్ పరిశీలన బృందం (UNIKOM - United Nations Iraq - Kuwait Observation Mission 1990) :

1990 ఆగస్టు 2న ఇరాక్ కువైట్ పై దండయాత్రచేసి కొద్దిరోజుల్లో దాన్ని పూర్తిగా ఆక్రమించుకొంది ఐక్యరాజ్యసమితి భద్రతామండలి ఈ ఆక్రమణను ఖండించింది. ఇరాక్ తన దళాలను జనవరి 15, 1991 లోపు ఉపసంహరించుకోవాలని సూచించింది. అయితే ఈ హెచ్చరిక గడువుతేదీ దాటటం, సద్దాం హుస్సేన్ నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో సంకీర్ణ దళాలు వంద గంటలు యుద్ధానంతరం ఇరాకీ దళాలపై ఆధిపత్యాన్ని పొందాయి. ఈ పరిమాణం తర్వాత ఏర్పడిన కాల్పుల విరమణకు పర్యవేక్షించటానికి గాను UNIKOM ఏర్పాటు చేయడం జరిగింది

## సోమాలియాలో ఐక్యరాజ్యసమితి కార్యకలాపాలు UNOSOM - I, UNOSIM - II, United Nations Operation in Somalia from April 1992 to April 1993 and May 1993 to March 1995) :

1991లో జనరల్ మొహమ్మద్ సయ్యద్ బరె 21 ఏళ్ళ పాలన అంతమవటంతో వివిధ జాతులమధ్య ప్రచ్ఛన్నయుద్ధం మొదలై సోమాలియా దేశాన్ని కుదిపివేసింది. తరువాతి సంవత్సరానికల్లా దాదాపు 30,000 మంది మరణించటమేకాక 4 1/2 మిలియన్ల ప్రజల కరువు కోరల్లో చిక్కుకున్నారు. ఈ పరిస్థితుల్లో 1992లో సోమాలియా దేశంలో పాక్షిక కాల్పుల విరమణను పర్యవేక్షించడానికి మరియు ప్రజల ఆహార పదార్థాలు ఇతర అత్యవసర సరఫరాను, సహాయాన్ని అందించే ఐక్యరాజ్యసమితి దళాలకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా చూడటానికి గాను మొదటి మిషన్ అయిన UNISOMI ను ఏర్పరిచారు. ఆహార సరఫరాను ఆటంకపరిచే సాయుధ ముఠాలను నిరోధించటానికి గాను యూనిఫైడ్ టాస్క్‌ఫోర్స్ (UNITAF) ను అత్యధిక అమెరికా దళాలతో ఏర్పరచటం జరిగింది. ఈ మిషన్ ఏప్రిల్ 1993లో అధికారికంగా ముగిసింది. రెండవ ఐక్యరాజ్యసమితి మిషన్ మొదలైంది.

రెండవ మిషన్ అనేక లక్ష్యాలతో మొదలైంది. వీటిలో ముఖ్యమైనవి UNITAF చర్యలను విస్తరించటం, మానవతా సాయాన్ని అందించేందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పించటం, సోమాలియాలో శాంతి భద్రతలను తిరిగి నెలకొల్పటం మరియు తమ దేశ ఆర్థికరంగాన్ని అంతర్గతశక్తిని (Infrastructure) పునర్నిర్మించుకోవటంలో మరియు పునర్వ్యవస్థీకరించుకోవటంలో సోమాలియా ప్రజలకు సహకరించటం. అయితే ఈ ఐక్యరాజ్యసమితి మిషన్‌లు రెండూ విఫలమయ్యాయి. మార్చి 1995లో ఐక్యరాజ్యసమితి దళాల ఉపసంహరణ నాటికి ఆ దేశాలలో ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పడలేదు. సాయుధ వేర్పాటు వాదులు నేటికీ అనేక ప్రాంతాలలో పాలన కొనసాగిస్తున్నారు.

## బోస్నియా - హెర్జిగోవినాలలో ఐక్యరాజ్యసమితి మిషన్ - అంతర్జాతీయ పోలీస్ ఫోర్స్ (UNMIBH - United Nations Mission in Bosnia and Herzegovina/ International Police Task Force 1995) :

ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ పోలీస్ టాస్క్ పోర్స్ (International Police Task Force, IPTF) గా 1995లో క్రొయేషియా, బోస్నియా, హెర్జిగోవినా మరియు యుగోస్లేవియా గణతంత్ర సమాఖ్య (Federal Republic of Yugoslavia) దేశాల మధ్య కుదిరిన ఒప్పందం అనుగుణంగా ఏర్పడింది. అదే కాలక్రమంలో యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ బోస్నియా అండ్ హెర్జిగోవినా (UNMIBH) గా రూపాంతరం చెందింది. ఈ దళం యొక్క ప్రధాన లక్ష్యాలు 1) స్థానిక పోలీస్ మరియు

న్యాయవ్యవస్థల పునర్నిర్మాణంలో సహకరించటం, 2) మానవ హక్కుల ఉల్లంఘన సంఘటనల్లో విచారణ జరిపి నిందితులను పూర్వ యుగోస్లేవియాకు అప్పగించటం, 3) మానవతా సాయం పర్యవేక్షించి బాధితులకు పునర్నివాసం కల్పించటం, 4) దేశ అంతర్గత శక్తిని (Infrastructure) పునర్నిర్మాణంలో సహాయమందించటం, 5) ఎన్నికలకు ఏర్పాట్లు చేయటం, జూన్ 21, 2000 నుండి గడువు పొడిగించడం జరిగింది.

## మధ్య ఆఫ్రికా రిపబ్లిక్‌లో ఐక్యరాజ్యసమితి పరిశీలనా బృందం (MINURCA - United Nations Verification Mission in the Central African Republic 1996):

మధ్య ఆఫ్రికాలో సైనిక బలగాల తిరుగుబాటు, జీతభత్యాలు చెల్లించకపోవటంవల్ల పెరిగిన ఉద్రిక్తతల వల్ల 1996లో ఆ దేశం క్లిష్ట పరిస్థితుల నెదుర్కొంది. ఈ సమస్యను పరిష్కరించటానికిగాను అంతర్ ఆఫ్రికా దళాన్ని (Inter African Force) ఏర్పాటు చేయటానికి జనవరి 25, 1997న బాంగయ్ (Bangui) లో ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ దళం బృందం శాంతిభద్రతలను కాపాడటంలోనూ, నెలకొల్పడంలోనూ నిమగ్నమై ఉంటుంది.

అయితే ఏప్రిల్ 1998లో ఫ్రాన్స్ తన దళాలను ఉపసంహరించుకోవటంతో ఐక్యరాజ్యసమితి MINURCA ను రంగంలోకి దింపింది. నిజానికి MISAB దళం తమ కార్యకలాపాలను కొనసాగించటానికే మొగ్గుచూపింది. అయితే ఫ్రాన్స్ తన దళాలను ఉపసంహరించుకోవటానికే నిర్ణయించుకుంది. అయినప్పటికీ MINURCA దేశ ఆర్థిక స్థితిని మెరుగుపరచటంలో, కొత్త అధ్యక్షుని, ఎన్నికలు నిర్వహించటంలో, సంస్కరణలను చేపట్టటానికి అవసరమైన రక్షణను, సుస్థిరతను సాధించటంలో విజయం సాధించింది. ఈ మిషన్ (MINURCA) ఫిబ్రవరి 15, 2000న ముగిసింది.

## కొసావోలో ఐక్యరాజ్యసమితి మధ్యంతర పాలన (UNMIK - United Nations Interim Administration in Kosova, 1999):

యుద్ధంచే నష్టపోయిన ఈ ప్రాంతంలో ప్రజలు స్థానిక ప్రభుత్వాలను ఏర్పరచుకోవడానికి అవసరమైన ప్రభుత్వాన్ని ఏర్పరచటానికై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి జూన్ 1999లో UNMIK ను నెలకొల్పింది. ఈ UNMIK ముఖ్య లక్ష్యాలు ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పటం, యుద్ధసహాయక చర్యలను సమన్వయపరచటం, దేశ పునర్నిర్మాణంలో సహకారం అందించటం, శాంతి భద్రతల పరిరక్షణ, యుద్ధసమయంలో దేశం వదలి వెళ్ళిన ప్రజలను తిరిగి కొసావో రప్పించటం, మానవ హక్కులను పరిరక్షించటం.

## 7.6 శాంతి పరిరక్షణ చర్యలు - సవాళ్ళు (Challenges of Peace Keeping Operations):

ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న వివాదాల పరిష్కారంలో ఐక్యరాజ్యసమితి జోక్యం అవసరమవటం, కార్యకలాపాలు సంఖ్యాపరంగా పెరగటం, అనేక సందర్భాల్లో సంక్లిష్టమైన అపాయకరమైన పరిస్థితుల్లో పనిచేయాల్సి రావటం వంటి అనేక అంశాలు అనేక వ్యవస్థాపరమైన సమస్యలను సృష్టించాయి. మొదటగా, ఐక్యరాజ్యసమితి ఇంత విస్తృత చర్యలు చేపట్టే విధంగా స్థాపించబడలేదు. దాని ఫలితంగా సంపూర్ణ పునర్ వ్యవస్థీకరణ అవసరమైంది. ఈ పునర్ వ్యవస్థీకరణ పద్ధతులు, ఉద్యోగి బృందం వంటి అన్ని విషయాల్లో అవసరమైంది.

ఇక రెండవ సమస్య అనేక దేశాల నుండి ఎదురవుతున్న వ్యతిరేకత. ఏమాత్రం విజయం సాధించని అంశాల్లో లేదా పరిస్థితులలో పనిచేయటానికి తమ దళాలను పంపటానికి అనేక దేశాలు నిరాకరిస్తున్నాయి. ఈ వ్యతిరేకత వల్ల అత్యవసర

పరిస్థితులలో అవసరమైన బలగాలు లేకపోవటం లేదా దళాలు రావటంలో జాప్యం జరుగుతోంది. (ఉదా : రువాండా). వివాదగ్రస్త దేశాల మధ్య ఒప్పందం కుదర్చటం, లక్ష్యాలు స్పష్టంగా తయారుచేయటం, లక్ష్యాల సాధనకు నిర్దిష్టమైన సమయాన్ని నిర్ణయించటం వంటి చర్యల ద్వారా దళాలను పంపే దేశాలకు నమ్మకం కలిగించటం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చు.

పై సమస్యలతో పాటు దళాల ఉపసంహరణ కూడా ముఖ్యమైన సమస్యే. సభ్యదేశాలు దళాలను స్వచ్ఛందంగా పంపుతాయి కాబట్టి వాటి ఇష్టానుసారం దళాలను ఉపసంహరించుకునే అవకాశం ఉంది. దీనికి నిధుల కొరత ఒక కారణం కాగా ధన సహాయ విషయంలో వివాదగ్రస్త దేశాల మధ్య భేదాభిప్రాయం తలెత్తడం కొన్ని సందర్భాల్లో ఐక్యరాజ్యసమితి బలగాలు తమ పరిధులు దాటి ప్రవర్తించటం వల్ల వారిని ఉపసంహరించి అదనపు బలగాలను పంపడం వల్ల పెరిగే వ్యయం వంటి అనేక అంశాలు దళాలు ఉపసంహరణకు కారణమవుతాయి.

## 7.7 సారాంశము :

ఐక్యరాజ్యసమితి ఒక వ్యవస్థగా ఏర్పడిన 50 ఏళ్ళలో శాంతిభద్రత పరిరక్షణ విధులను, నిర్వర్తించటం కృషి చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఐక్యరాజ్యసమితి చేసే పనులు ఆచరణలోకి వచ్చిన తర్వాత, శాంతి పరిరక్షణ అంటే సైనిక ఉద్యోగులచే అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించే, శాంతి భద్రతలను కాపాడే చర్యగా నిర్వచించబడింది. ముఖ్యంగా యుద్ధవిరమణ, సైనిక బలగాల విరమణ, శత్రు దేశాల మధ్య సంధి కుదర్చడం వంటి అంశాల్లో తీసుకోబడతాయి. శాంతి పరిరక్షణ చర్యలకు ఆర్థిక బలం అవసరం. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ దళాలను 'బ్లూ హెల్మెట్స్' అని కూడా పిలుస్తారు. వీరి సేవలు ప్రపంచవ్యాప్తమై ఉంటాయి. సాంప్రదాయంగా వస్తున్న విధులతో పాటు ప్రచ్ఛన్న యుద్ధానంతరం శాంతి పరిరక్షణ బలగాల విధులు మరింతగా పెరిగాయి. ఏ లక్ష్యంతోనైతే ఐక్యరాజ్యసమితి స్థాపించబడిందో ఆ లక్ష్యాలు కొంతవరకు నెరవేరాయని చెప్పవచ్చు. ఐక్యరాజ్య సమితి ఒక ప్రతిష్టాత్మక సంస్థగాను మేధోపరమైన చర్చలు జరిపి శాసనాలను జారీ చేసే సంస్థగాను పేరొందినప్పటికీ ఒక నిర్దిష్ట దృక్పథం లేనటువంటి సంస్థగా విమర్శింపబడుతోంది. కొన్ని దేశాలలో విఫలమయిన ఐక్యరాజ్యసమితి క్రమంగా తన ఇమేజ్‌ని కోల్పోతుంది. దానికి తోడు ఇరాక్ పట్ల అనుచిత ప్రవర్తన దానికున్న మంచి పేరును క్షీణింప చేస్తుంది.

## 7.8 నమూనా ప్రశ్నలు :

1. శాంతి పరిరక్షణ చర్యల ముఖ్య లక్షణాలను గురించి వ్రాసి, శాంతి పరిరక్షణ మరియు శాంతి సాధనాల మధ్య ఉన్న తేడాను వివరించండి.
2. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో చేపట్టబడిన వివిధ శాంతి పరిరక్షణ చర్యలను వివరించండి.
3. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తర్వాత తీసుకోబడిన శాంతి పరిరక్షణ చర్యలను గురించి వివరించండి.

## 7.9. చదువదగిన గ్రంథాలు :


1. Hains Morgenthau : Politics among Nations
2. Raymond Cohen : International Politics - The Rule of the Game
3. R.C. Macridis : Foreign Policy in World Politics
4. Marget Light and : International Relations A.J.R. Groom (ed)
5. John Spanier : Games Nations Play
6. Jayantanuja Bandopadhyaya : North over South : A Non-western
7. Mohammed Ayud (ed) : Control and Intervention in Third World
8. Trevor Taylor : Approaches and Theory in International Relations.


- డా॥ కోటేశ్వరరావు

పాఠం - 8

# ప్రాంతీయ సంస్థలు

## (Regional Organisations)

**8.0 లక్ష్యం :**

సార్క్ ముఖ్య ఉద్దేశ్యం బలమైన ఆర్థిక సంబంధాల ద్వారా ప్రాంతం యొక్క బలాన్ని తిరిగి నిలబెట్టటం మరియు సహకారానికి అవసరమైన వాతావరణాన్ని కల్పించటం. సార్క్ సామరస్యం లేని చరిత్రను, సమగ్ర కార్యాచరణ పథకం, ఆర్థిక రంగంలో సహకారాన్ని, లక్ష్యాల్ని మరియు సిద్ధాంతాల్ని, కార్యకలాపాల్ని, ప్రత్యేక కమీషనుల్ని తెలుసుకోవటం ఈ పాఠం యొక్క లక్ష్యం.

**విషయసూచిక :**


8.1. వాయువ్య దేశాల సంస్థ ASEAN : Association of the South East Asian Nations

8.2. OAU : Organisation of African Unity

8.2.1. లక్ష్యాలు మరియు సిద్ధాంతాలు (Purposes and Principles)

8.2.2. కార్యకలాపాలు (Activities)

8.2.2.1. వలసపాలన అంతం

8.2.2.2. సరిహద్దు వివాదాలు

8.2.2.3. సభ్యదేశాల సార్వభౌమత్వం, జాతీయ సమగ్రతల పరిరక్షణ

8.2.2.4. జాత్యాహంకార వ్యతిరేక పోరాటం

8.2.2.5. ఆఫ్రికా సంస్కృతిని పెంపొందించడం

8.2.2.6. ఆర్థిక, సాంఘిక అభివృద్ధి, రవాణా మరియు దూర సమాచారములు

8.2.2.7. విద్య, శాస్త్ర, ఆరోగ్య రంగాలు

8.2.2.8. ఆఫ్రికా శరణార్థుల కోసం చర్యలు

8.3. వ్యవస్థలు

8.4. ప్రత్యేక కమీషన్స్

8.5. OAU క్రింద పనిచేసే స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన ఏజన్సీలు

8.6. బడ్జెట్

8.7. ఇటీవలి పరిణామాలు

8.8. సారాంశం

8.9. నమూనా ప్రశ్నలు

8.10. చదువదగిన గ్రంథాలు

**South Asian Association of Regional Co-operation (SAARC) :**

దక్షిణ ఆసియాలో ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించుకోవాలనే ఆలోచనను మొట్టమొదటిగా అప్పటి బంగ్లాదేశ్ అధ్యక్షుడు జియా-ఉర్-రహమాన్ నవంబర్ 1980లో వ్యక్తపరచారు. సార్క్‌లో మొత్తం ఏడుదేశాలు సభ్యులుగా ఉన్నాయి. అవి ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, శ్రీలంక, మాల్దీవులు. ఈ బృందంలో ఒక ప్రత్యేకత ఉంది. ఈ దేశాలన్నింటిలోకి భారతదేశం పెద్దది. భారతదేశం మిగతా అన్ని దేశాలతో ఉమ్మడి సరిహద్దు కలిగి ఉండగా మిగతా ఏ దేశం కూడా మిగతా దేశాలతో ఉమ్మడి సరిహద్దు కలిగిలేవు. దక్షిణ ఆసియా అనేక సంవత్సరాలుగా సహజ ఆర్థిక, రాజకీయ ప్రాంతంగా ఉంటోంది. అయితే 1947లో బ్రిటిష్ వలసపాలన అంతమవటంతో అనేక రాజ్యాలుగా / భాగాలుగా విడిపోయింది. భీకర ప్రచ్ఛన్న యుద్ధానంతరం పాకిస్తాన్ మళ్ళీ విభజనకు గురై బంగ్లాదేశ్ అవతరించింది. సార్క్ ముఖ్యఉద్దేశ్యం బలమైన ఆర్థిక సంబంధాల ద్వారా ప్రాంతం యొక్క బలాన్ని తిరిగి నిలబెట్టటం మరియు రాజకీయ సహకారానికి అవసరమైన వాతావరణాన్ని కల్పించటం.

దక్షిణ ఆసియాలో సహకారాన్ని పరిశీలించినట్లయితే సార్క్ దేశాలన్నీ ఇబ్బందికరమైన, సామరస్యం లేని చరిత్రను కలిగిఉన్నాయని, ఆర్థికంగా కొంత వెనుకబడి ఉన్నాయని అర్థమవుతుంది. మాల్దీవులు తప్ప మిగతా అన్ని దేశాలు భారతదేశంలో ఉమ్మడి సరిహద్దు కలిగి ఉన్నాయి. దీనితో ఇవన్నీ భారతదేశంతో ఎంతో కొంత ఇబ్బందికరమైన వాతావరణాన్ని కల్గి ఉన్నాయి. దీని వలన, సార్క్ దేశాలకు సంబంధించిన ఏ విశ్లేషణ అయినా, రాజకీయ శక్తుల ప్రవర్తన అధ్యయనం అయినా, ప్రధానంగా రెండు అంశాలను గుర్తుంచుకోవాలి. అవి : 1) కొన్ని సభ్యదేశాల ఆర్థిక వ్యవస్థలు బాగా వెనుకబడి ఉండటం, 2) వాటి భౌగోళిక విస్తీర్ణంలో విపరీతమయిన వ్యత్యాసాలుండటం.

జియా-ఉర్-రహమాన్ ప్రతిపాదన చేసిన సంవత్సరము నుండి సార్క్ మొదటి సదస్సు జరిగిన సంవత్సరం వరకు దాదాపు అయిదు సంవత్సరాలపాటు అత్యున్నత అధికారాలు, విదేశాంగ మంత్రులు ఎంతో జాగ్రత్తగా చర్చించటం జరిగింది. అనేక సంప్రదింపులు దౌత్యపరమైన చర్చలు జరిగిన అనంతరం ఏడు దేశాల విదేశాంగ కార్యదర్శులు 1981 ఏప్రిల్‌లో కొలంబోలో సమావేశమై ఈ ఏడు దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి అవసరమైన ఏర్పాట్లను గురించి చర్చించారు. సార్క్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం ఆగస్టు 1983లో న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో దక్షిణ ఆసియా ప్రాంతీయ సహకారంపై ప్రకటన జారీచేసిన తర్వాత సమగ్ర కార్యాచరణ పథకం (ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ఆఫ్ యాక్షన్) ను ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమం ఢాకా సమావేశానికి ముందే మొదలై అనేక విజయాలను తన ఖాతాలో జమ చేసుకుంది.

ఈ సమగ్ర కార్యాచరణ పథకం 13 అంశాల్లో సహకారాన్ని అందించుకోవడానికి తద్వారా సార్క్ దేశాల ప్రజలకు ప్రయోజనం కల్పించడానికి ఉద్దేశింపబడింది. ఈ పదమూడు అంశాలకు విడివిడిగా టెక్నికల్ కమిటి ఉంటుంది. అవి

1) వ్యవసాయం (Agriculture)
2) సమాచారం (Communications)
3) విద్య మరియు సంస్కృతి (Education and Culture)
4) పర్యావరణం (Environment)
5) ఆరోగ్యం మరియు జనాభా కార్యక్రమాలు (Health and Population Activities)
6) వాతావరణ శాఖ (Meterology)
7) మత్తు పదార్థాల నిరోధకం (Prevention of Drug Trafficking)
8) గ్రామీణాభివృద్ధి (Rural Development)

9) శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం (Science & Technology)

10) పర్యాటక రంగం (Tourism)

11) రవాణా (Transport)

12) అభివృద్ధిలో మహిళలు (Women in Development)

13) వాణిజ్యం, ఆర్థిక సహకారం (Trade and Economic Co-operation)

సార్క్ దేశాలు ఆర్థికరంగంలో సహకారాన్ని అందించుకుంటున్నాయి. SAPTA ఒప్పందానికి అనుగుణంగా South Asian Preferential Trading Arrangement (SAPTA) ను నెలకొల్పడం SAARC యొక్క ముఖ్య విజయం. South Asian Trade Free Trade Association (SAFTA) ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉంది. ఈ సంస్థ స్థాపనకై తీసుకున్న చర్యల్లో మొదటిది సార్క్ దేశాల మధ్య వ్యాపారంపై (Intra SAARC Trade) టారిఫ్‌పై రాయితీలు ఇవ్వటం. ఇప్పటివరకు SAFTA ద్వారా సాధించింది చాలా తక్కువే. దీనికి కారణాలు నాలుగు. అవి :

1) వ్యాపారపరమయిన రాయితీలకు సంబంధించి రాయితీలను పూర్తిగా నిర్ణయించుకోలేకపోవటం.

2) వస్తువుల ఉత్పత్తికి అవసరమయిన మేరకు ఒప్పందాలు చేసుకోలేకపోవటం, వ్యాపారాన్ని చేసుకోవటానికి అవసరమయిన ఆర్థిక పరిపుష్టి లేకపోవటం

3) ధరలతో సంబంధం లేని పరిమితులపై అవగాహనకు రాలేకపోవటం

4) అనారోగ్యకరమైన రాజకీయ వాతావరణం

## 8.1. వాయువ్య దేశాల సంస్థ - Association of the South East Asian Nations (ASEAN) :

ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పైన్స్, సింగపూర్, థాయ్‌లాండ్ దేశాల మధ్య జరిగిన బ్యాంకాక్ డిక్లరేషన్ ద్వారా 1967లో ASEAN స్థాపించబడింది. వియత్నాంలో నెలకొన్న పరిస్థితులు, అమెరికా ఆధిపత్యం, కంబోడియా, ఇండోనేషియా, లావోస్, బర్మాలలో, సమస్యల కారణంగా ఆయా దేశాల నేతలు తమ దేశ ప్రయోజనాలు కాపాడాలంటే తామందరూ కలిసికట్టుగా / ఐకమత్యంగా ఉండాలని భావించారు. దానికొరకై వారొక సంఘాన్ని స్థాపించారు అదే ASEAN. అంతేకాక ఇండోనేషియా మలేషియాల మధ్య సద్దుమణిగిన వివాదం, ఇండోనేషియాలో చైనా వ్యతిరేకత, మిలటరీ పాలన వంటివి కూడ ఈ సంస్థ స్థాపనకు కారణమయ్యాయి. అయితే ఈ చైనా వ్యతిరేకత వల్ల బర్మా, కంబోడియాలు ఈ ASEAN లో చేరలేదు.

ASEAN లో బ్రూనై, ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పైన్స్, సింగపూర్ మరియు థాయ్‌లాండ్ సభ్యులుగా ఉన్నాయి. ASEAN తన సభ్య దేశాల మధ్య ఆర్థిక, సాంస్కృతిక, సాంఘిక సహకారాన్ని పెంపొందిస్తుంది. ASEAN దక్షిణ తూర్పు ప్రాంతంలో శాంతిని, సుస్థిరతను నెలకొల్పే దిశగా పనిచేస్తున్నప్పటికీ ఇది సైనిక కూటమి కాదు. ASEAN ప్రధాన లక్ష్యాలు :

1) ఈ ప్రాంతంలో ఆర్థిక పురోగతి, సాంఘిక పురోగతి, సాంస్కృతిక అభివృద్ధిని వేగవంతం చేయుటం

2) ప్రాంతీయ శాంతిని, సుస్థిరతను పెంపొందించటం

3) ఆర్థిక, సాంఘిక, సాంకేతిక, శాస్త్రీయ, పాలనా రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంపొందించడం

4) విద్య, సాంకేతిక, పాలనా రంగాల్లో శిక్షణ మరియు పరిశోధన సౌకర్యాల రూపంలో ఆయా రంగాల్లో పరస్పరం సహకరించుకోవటం

5) వ్యవసాయ, పరిశ్రమ, వాణిజ్యాభివృద్ధికై సహకరించుకోవటం

6) ఇటువంటి లక్ష్యాలు కలిగిన అంతర్జాతీయ, ప్రాంతీయ సంస్థలతో సుహృద్భావ సంబంధాలు నెలకొల్పటం.

ASEAN లో మంత్రి మండలి (Ministerial Conference) స్టాండింగ్ కమిటి, సెక్రటేరియట్ మరియు అనేక శాశ్వత, పాక్షిక కమిటీలు ఉంటాయి. మంత్రిమండలిలో సభ్యదేశాల విదేశాంగ మంత్రులు ఉంటారు. ఈ మండలి సైనిక మరియు ఇతర ముఖ్యవిషయాలపై క్రమం తప్పక నిర్దిష్ట కాలవ్యవస్థలో చర్చలు, సంప్రదింపులు జరుపుతుంది. సాధారణంగా ఈ చర్చలు ఏడాదికొకసారి వంతుల వారీగా ఒక్కో సభ్యదేశంలో జరుగుతుంటాయి. ఈ మధ్యలో అవసరమైనప్పుడు స్టాండింగ్ కమిటీ సమావేశమవుతుంది. ఈ సమావేశాలు కూడా వంతుల వారీగా సభ్యదేశాల్లో జరుగుతాయి. ఈ స్టాండింగ్ కమిటీలో ఆతిథ్యమిచ్చే దేశ విదేశాంగమంత్రి మరియు మిగతా నాలుగు దేశాల రాయబారులు ఉంటారు. ASEAN కు శాశ్వత సచివాలయం (Secreteriat) ఉంది. దీని హెడ్‌క్వార్టర్స్ ఇండోనేషియాలోని జకార్తాలో ఉన్నది. ఈ సచివాలయం 1976లో స్థాపించబడింది. వీటితోపాటు ASEAN లో సింగపూర్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన మరొక సచివాలయం, మరో పది ప్రత్యేక కమిటీలు - నౌకాదళం, వాణిజ్యం మరియు పర్యాటకం, పారిశ్రామిక ఖనిజాలు మరియు శక్తి, ఆహారం, వ్యవసాయం మరియు అటవి రవాణా మరియు సమాచారం, విత్తము మరియు బ్యాంకింగ్, శాస్త్రసాంకేతిక రంగం, సాంఘికాభివృద్ధి, సంస్కృతి మరియు సమాచారం మరియు బడ్జెట్ ఉన్నాయి. ఈ కమిటీలతోపాటు ఎనిమిది పాక్షిక కమిటీలు ఉన్నాయి.

ASEAN స్థాపించబడిన కొద్ది సంవత్సరాలల్లోనే ప్రాంతీయ సహకారం దిశగా పురోగతి సాధించటమేకాక ఐదు సభ్యదేశాలు నిర్దిష్టకాలపరిమితితో (Periodic) చర్చల ద్వారా ఏకాభిప్రాయానికి రావటానికి అవసరమైన యంత్రాంగాన్ని (Frame Work) తయారు చేసుకున్నాయి. అయితే 1975 తరువాత ASEAN లో మార్పులు సంభవించి సమర్థవంతంగా పనిచేయటం ప్రారంభమయింది. అది తన పాలనా యంత్రాంగాన్ని వృద్ధి చేసుకోవడమేకాక ఆర్థిక సహకారం విషయంలో స్పష్టమైన ప్రతిపాదనలు ప్రవేశపెట్టి ప్రాంతీయం కాని (extra Regional) అంశాలపై ఏకతాటిన నిలిచాయి.

ఆసియా ప్రాంతపు దేశాలతో కూడిన సహకార వ్యవస్థ ద్వారా ఆసియా సమస్యలకు ఆసియా పరిష్కారాలను సూచించడం ద్వారా ASEAN అంతర్జాతీయంగా తన ప్రాముఖ్యతను చాటుకుంది. ASEAN నిజానికి, ఆర్థిక మరియు సాంఘిక సమస్యలకు సంబంధించినప్పటికీ ఆసియా ప్రాంతంలో విదేశీ ప్రభావం తగ్గించడానికి మరియు విదేశీ సంస్థలు ఈ ప్రాంతంలో శాశ్వతంగా ఉండకుండా చూడడానికి కృషి చేస్తోంది. అంతేగాక పర్యాటక, షిప్పింగ్ రంగాలు మరియు వాణిజ్య రంగాల అభివృద్ధికై వివిధ ప్రాజెక్ట్‌లు (Projects) చేపట్టింది.

1997 చివరినాటికి ASEAN దేశాలు తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొన్నాయి. ఈ సమస్యలను పరిష్కరించుకొనేందుకు సభ్య దేశాలన్నీ డిసెంబర్, 1997లో కౌలాలంపూర్‌లో సమావేశమయ్యాయి. ఈ సదస్సులో ఈ ఆర్థిక సమస్యలను ఎదుర్కొనేందుకు పాల్గొన్న నేతలు ప్రాంతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో కృషి చేసేందుకు పిలుపునిచ్చాయి. వారు కరెన్సీ స్థిరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని IMF ను కోరారు. అదేవిధంగా, 1998లో ASEAN దేశాల విదేశాంగ మంత్రులు సింగపూర్‌లో సమావేశమై ప్రాంతీయ వాణిజ్యానికి (Intra Regional Trade) ప్రాంతీయ కరెన్సీలో చెల్లింపు జరిపే విధంగా ఒక ఒప్పందానికి వచ్చే ప్రయత్నం చేశారు. అయితే ఈ విషయంలో వారు అంతగా విజయం సాధించలేదు. అయితే వారు ఆర్థిక మరియు విత్తపరమైన అంశాలలో సహకారం యొక్క ప్రాముఖ్యతను గుర్తించారు. ఏది ఏమైనప్పటికీ, గత కొన్ని సంవత్సరాలుగా ASEAN ఒక సమర్థవంతమైన ప్రాంతీయ సంస్థగా ఎదిగిందనేది వాస్తవం.

## 8.2. ఆఫ్రికా దేశాల సమైక్యతా సంస్థ (Organisation of African Unity (OAU) :

### స్థాపన మరియు సభ్యులు :

OAU 1963లో అడ్డిస్ అబీబా (Addis Abeba) లో స్థాపించబడింది. ఈ సంస్థ స్థాపించేనాటికి, అంటే 1963లో 32 ఉన్న సభ్యదేశాల సంఖ్య క్రమంగా 53కు పెరిగింది. ఈ సంస్థ రాజకీయ స్వేచ్ఛ (Political Liberalization) నుండి తన దృష్టిని ఆర్థిక సమగ్రత పైకి మరల్చింది. దానివల్ల తన రాజకీయ లక్షణాన్ని (Political Character) విడువకుండా కొత్త కర్తవ్యాలను, కొత్త బాధ్యతలను స్వీకరిస్తూనే సామాజిక - ఆర్థిక పురోగతికి అవసరమైన శాంతిభద్రతలను ఆఫ్రికా ఖండంలో పునరుద్ధరించటానికి OAU ప్రయత్నిస్తోంది.

### 8.2.1. లక్ష్యాలు మరియు సిద్ధాంతాలు / సూత్రాలు (Purposes and Principles) :

ఇథియోపియాలోని అడ్డిస్ అబీబాలో 1963వ సంవత్సరంలో అమలులోకి వచ్చిన OAU శాసనంలో ఈ క్రింది లక్ష్యాలు, సిద్ధాంతాలు పొందుపరచబడ్డాయి. OAU శాసనంలోని 2వ అధికరణలో ఈ క్రింది లక్ష్యాలు పేర్కొనబడ్డాయి.

1) ఆఫ్రికా దేశాలు మధ్య ఐకమత్యాన్ని, పరస్పర అవగాహన (Solidarity) ను పెంపొందించటం
2) ఆఫ్రికా ప్రజలు మెరుగైన జీవితాన్ని గడపటానికి అవసరమైన సహకారాన్ని అందించుకోవడం, దేశాల మధ్య సమన్వయం సాధించటం
3) తమ సార్వభౌమత్వాన్ని, స్వాతంత్ర్యాన్ని, ప్రాంతీయ సమగ్రతను కాపాడుకోవడం
4) ఆఫ్రికాలో వలసపాలనను పూర్తిగా నిరోధించడం మరియు
5) ఐక్యరాజ్యసమితి శాసనానికి మరియు ప్రపంచ మానవహక్కుల డిక్లరేషన్‌కు అనుగుణంగా అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించుకోవడం

పై లక్ష్యాలు నెరవేరటానికై సభ్యదేశాలు క్రింద పేర్కొన్న రంగాలలో విధాన సమన్వయం / విధాన అనుసంధానానికై కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశాయి. అవి

1) రాజకీయ మరియు దౌత్యపరమైన సహకారం
2) ఆర్థిక సహకారం, రవాణా మరియు సమాచార రంగం
3) విద్య మరియు సాంస్కృతిక సహకారం
4) విద్య, పరిసరాల పరిశుభ్రత మరియు పౌష్టికాహారం సహకారం
5) శాస్త్ర, సాంకేతిక సహకారం మరియు
6) రక్షణ మరియు భద్రత రంగంలో సహకారం

OAU సిద్ధాంతాలు శాసనంలోని -11 అధికరణలో పేర్కొనబడ్డాయి. అవి

1) సభ్యదేశాల సార్వభౌమ సమానత్వం
2) సభ్యదేశాలు అంతర్గత విషయాల్లో జోక్యం కలిగించుకోకపోవడం
3) ప్రతి సభ్యదేశం ఇతర సభ్యదేశాల సార్వభౌమత్వాన్ని, జాతీయ సమగ్రతను గౌరవిస్తూనే తన దేశ స్వాతంత్ర్యానికి హక్కు కలిగి ఉండడం.

4) వివాదాలను చర్చలు, మధ్యవర్తిత్వం, సయోధ్య వంటి శాంతి మార్గాలలో పరిష్కరించుకోవటం
5) రాజకీయ హత్యలను, ఇతర దేశాలపై దౌర్జన్యాలను ఖండించడం
6) వలస పాలనలో ఉన్న ఆఫ్రికా దేశాల స్వాతంత్ర్యానికి అంకిత భావంతో, చిత్తశుద్ధితో కృషిచేయడం
7) అలీన విధానాలకు మద్దతు తెలపడం

ఈ లక్ష్యాలను, సిద్ధాంతాలను రూపొందించడం ద్వారా శాసనకర్తలు విభిన్న సంస్కృతులు, దేశాల మధ్య తేడాలను నిర్మూలించి ఐక్యతను సాధించడానికి మార్గం సుగమం చేశారు.

## 8.2.2. కార్యకలాపాలు (Activities) :

OAU క్రింద పేర్కొనబడ్డ రంగాలలో విశేష భూమికను పోషించింది.

### 8.2.2.1. వలసపాలన అంతం (Decolonization) :

ఆఫ్రికాలో వలస పాలనను అంతమొందించడానికి గాను OAU ఆఫ్రికా స్వేచ్ఛకై ఏర్పడిన సమన్వయ కమిటీ ఆఫ్రికా విమోచన సమన్వయ కమిటీ (Coordinating Committee for the Liberation of Africa) విమోచన ఉద్యమాలకు అవసరమైన దౌత్యపర సహకారాన్ని, ఆర్థిక, సైనిక సహాయాన్ని అందించింది. అనేక వ్యయప్రయాసలతో కూడి ఉన్నప్పటికీ విముక్తి పోరాటాలు క్రమంగా ఊపందుకొన్నాయి. ఈ పోరాటాలకు ప్రపంచవ్యాప్తంగా మద్దతు లభిస్తోంది. ఐక్యరాజ్యసమితి ఈ ఉద్యమాలకు చట్టబద్ధతను కల్పించాయి. విమోచన ఉద్యమాల ప్రతినిధులు ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పర్యవేక్షకులుగా ఉండే అవకాశం లభించబోతోంది. OAU నిధి ద్వారా స్వాతంత్ర్య దేశాలైన అంగోలా, మొజాంబిక్ మొదలగునవి అంతర్జాతీయ మద్దతు పొందుతున్నాయి. OAU తన కార్యకలాపాలను అంతర్జాతీయ న్యాయకోర్టు (International Court for Justice) ను వెలకొల్పటం ద్వారా ప్రారంభించింది. ఈ కోర్టు దక్షిణ ఆఫ్రికాకు నమీబియాలో ఉండే హక్కు లేదని ప్రకటించింది. ఫలితంగా నమీబియాకు స్వాతంత్ర్యం లభించడానికి ఐక్యరాజ్యసమితి తగిన చర్యలు తీసుకొనే అవకాశం లభించింది. అదేవిధంగా రొడీషియాలో అల్పసంఖ్యాక శ్వేత పరిపాలనకు స్వస్తి చెప్పాలని ఇంగ్లాండ్‌పై ఒత్తిడి తెచ్చి, చివరకు అధిక సంఖ్యాక పాలన వచ్చేవరకు ఐక్యరాజ్యసమితి బహిష్కరణను పాటించింది. అదేవిధంగా, వలస విధానం, జాత్యాహంకారం విధానాలను అమలుపరచిన పోర్చుగల్, దక్షిణాఫ్రికా, రొడీషియా మరియు NATO సభ్యదేశాల చర్యలను ఐక్యరాజ్యసమితి ఖండిస్తూ వచ్చింది. ఐక్యరాజ్యసమితిలో ఆఫ్రికా సంఖ్యాపరంగా గట్టిపట్టు కలిగి ఉంది.

### 8.2.2.2. సరిహద్దు వివాదాలు (Boundary Disputes) :

పది సంవత్సరాల కాలంలో OAU ఉత్తర, తూర్పు మరియు మధ్య ఆఫ్రికాల వివాద సమస్యలను ఎదుర్కొంది. అయితే ఈ సరిహద్దు వివాదాలన్నీ బయట దేశాల జోక్యం లేకుండా సుహృద్భావ వాతావరణంలో సమసిపోతాయి. ఈ విషయంలో OAU విశేష కృషి చాగుందనేది వాస్తవం. ఇటువంటి సందర్భాల్లో అంటే, ఆఫ్రికా ఖండంలో శాంతి పరిరక్షణలో ముందుంటుందనీ కీర్తి గడించింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ కూడా అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడటంలో OAU పాత్రను కొనియాడింది.

### 8.2.2.3. సభ్యదేశాల సార్వభౌమత్వం, జాతీయ సమగ్రతల పరిరక్షణ (Defence of Members Status Sovereignity and Territorial Integrity) :

సభ్యదేశాల సార్వభౌమత్వాన్ని, జాతీయ సమగ్రతలను కాపాడడం OAU సాధించిన ముఖ్య విజయంగా చెప్పవచ్చు.

ఎ). కాంగో :

కాంగోలో పాశ్చాత్య పెట్టుబడిదారీ శక్తులు తమకు యురేనియమ్, రాగి వంటి ఖనిజ సంపద పై ఉన్న గుత్తాధిపత్యానికి ప్రమాదం వచ్చేసరికి, తమకనుకూలమయిన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పరచాలని ప్రయత్నించినపుడు, దానిని సాగనివ్వలేదు.

బి) నైజీరియా :

నైజీరియాలో బయలుదేరిన అంతర్యుద్ధం ఆ దేశ పునాదులనే కదిలించే సమయంలో OAU ఒక పాక్షిక కమిటీ (adhoc Consultative Committee) ని ఏర్పాటుచేసి ఈ సమస్యను పరిష్కరించింది.

సి) ఈజిప్ట్ :

ఈజిప్టును 1967 ప్రాంతంలో ఇజ్రాయెల్ సేనలు ఆక్రమించాయి. ఈ దురాక్రమణ చర్యను OAU ఖండించి, ఇజ్రాయెల్ సేనలను అరబ్ దేశాల నుండి ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. ఈజిప్ట్ OAU లో మొదటిగా చేరిన సభ్యదేశాలలో ఒకటి.

డి) గినియా (Guinea) :

దురాక్రమణకు పోర్చుగల్ చేసిన ఆఖరి ప్రయత్నం గినియాలో విఫలమైంది. ఈ దురాక్రమణ సమయంలో ఆర్థిక, సైనిక సహాయాన్ని అందించడం, దురాక్రమణ చేసే వారిపై యుద్ధాన్ని ప్రకటించడం, ప్రపంచదేశాల అభిప్రాయాలను సేకరించడానికి ఈ దురాక్రమణ గురించి ప్రపంచ దేశాలకు సమాచారమందించడం మొదలైన చర్యలు దురాక్రమణను ఎదుర్కోవటంలో OAU ప్రయోజనకారిగా పేరు పొందింది.

### 8.2.2.4. జాత్యాహంకార వ్యతిరేక పోరాటం (The Struggle Against Apartheid) :

ఐక్యరాజ్య సమితిలో ఆఫ్రికా బృందం కృషివల్ల, జాత్యాహంకారం గురించి వారు నిర్వహించిన సమాచార సదస్సుల వల్ల దక్షిణ ఆఫ్రికా, రొడీషియా, నమీబియా దేశాలలో ఉన్న జాత్యాహంకారాన్ని "మానవ హక్కుల వ్యతిరేకంగా జరిగే నేరంగా" ప్రపంచ దేశాలన్నీ పరిగణించి ఈ జాత్యాహంకారాన్ని ముక్తకంఠంతో ఖండించాయి. (టెహరాన్ సదస్సు, 1968)

అన్ని వర్గాల నుండి పెరుగుతున్న ఒత్తిడి కారణంగా దక్షిణ ఆఫ్రికాను కామన్వెల్త్ మరియు ఐక్యరాజ్యసమితి యొక్క ప్రత్యేక వ్యవస్థలు బహిష్కరించాయి.

అంతేకాక, ఈ జాత్యాహంకారం కారణంగా ఒలింపిక్ మరియు అంతర్జాతీయ టెన్నిస్ పోటీలలో దక్షిణ ఆఫ్రికా పాల్గొనే అవకాశాన్ని కోల్పోయింది.

### 8.2.2.5. ఆఫ్రికా సంస్కృతి పెంపొందించడం (Promotion of African Culture) :

OAU 1969 ఆగస్టులో అల్జీర్స్‌లో మొదటి అఖిల ఆఫ్రికా సంస్కృతిక ఉత్సవాన్ని మరియు సోమాలియాలో అక్టోబర్ 1970లో ఆఫ్రికా జానపద, నృత్య మరియు సంగీతంపై వర్క్‌షాపును నిర్వహించింది.

మొట్టమొదటి పాన్‌ఆఫ్రికన్ (Panafrican) ఉత్సవం అల్జీరియాలోని అల్జీర్స్‌లో ఆగస్టు 1969లో నిర్వహించబడింది. ఈ ఉత్సవంలో మునుపెన్నడూ లేనివిధంగా ఆఫ్రికా సంస్కృతి, కళల గొప్పదనం, వైవిధ్యం ప్రదర్శించబడ్డాయి. అంతేకాక, ఈ ప్రథమ ఉత్సవం ఆఫ్రికా ఐక్యత విషయంలో విజయంగా పేర్కొనవచ్చు.

సోమాలియాలోని మొగడిసియా (Mogadiscio) లో జరిగిన ఆఫ్రికా జానపద, నృత్య మరియు సంగీతం వర్క్‌షాప్‌లో OAU సభ్యదేశాల నుండి అనేకమంది మేధావులు అంతర్జాతీయ కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో ప్రదర్శించబడిన ప్రదర్శనల నాణ్యత ఆఫ్రికా సంస్కృతి భవిష్యత్తుపై సకారాత్మక ప్రభావాన్ని చూపే అవకాశం కలిగింది.

**8.2.2.6. ఆర్థిక, సాంఘిక అభివృద్ధి, రవాణా మరియు దూరసమాచారం** (Economic Social Development, Transport & Telecommunications) :

ఆఫ్రికా దేశాలు UNCTAD, IBRD, IMF, UNIDO, ILO కు సంబంధించి తమ విధానాలను సమైక్యపరచడంలో OAU విశేష కృషి చేసింది. తత్ఫలితంగా ఆ దేశాలు వాణిజ్యపరంగా, అంతర్జాతీయ మానిటరీ వ్యవస్థలో పాల్గొనటంలో, బహుపాక్షిక సహాయం అందించటంలో ప్రాముఖ్యతను చాటుకున్నాయి.

OAU ద్వారా ఆఫ్రికా దేశాలు తమ సహజవనరులపై తమ సార్వభౌమత్వాన్ని ప్రకటించుకున్నాయి. అదేవిధంగా ఆఫ్రికా ఖండాన్ని ఒకే భాగంగా పరిగణించాలని. (Continental Shelf) మరియు విదేశిక నీటి హక్కు (Territorial Waters) కు సంబంధించి అంతర్జాతీయ చట్టంలో మార్పు తేవాలని ఒత్తిడి తెస్తున్నాయి.

సామాజిక రంగంలో ఆఫ్రికా కార్మిక సంఘాలు (ట్రేడ్ యూనియన్‌లు) మరియు యువజన సంఘాలను ఐక్యపరచడం ద్వారా పురోగతిని సాధించింది.

ECA సహకారంతో హేతుబద్ధ కాంటినెంటల్ టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్ మరియు వాయు, రోడ్డు రవాణాకై బ్లూ ప్రింట్స్ తయారుచేయబడ్డవి. ఆఫ్రికాలో తూర్పు నుండి పడమరకు ఆకాశమార్గంలో వెళ్ళడానికి, లేదా ఫోన్ చేయడానికి లండన్ లేదా పారిస్ వెళ్ళాల్సిన అవసరం లేదు. అల్జీర్స్ నుండి మాలి మరియు నైగర్ (Niger) వరకు హైవే నిర్మించబడింది. అలాగే కెన్యాలోని మొంబస (Mombasa) నుండి లాగోస్, నైజీరియా వరకు హైవే నిర్మించాలన్న ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉంది.

**8.2.2.7. విద్య, శాస్త్ర, ఆరోగ్య రంగాలు :**

ఈ రంగాలలో OAU క్రింద చర్యలు చేపట్టింది.

దాదాపు బిలియన్ డాలర్ల ఖర్చుతో పశువులకు టీకాలు ఇప్పించడం, వృక్ష సంరక్షణ, పశు ఆరోగ్యం, భూములపై శాస్త్ర పరిశోధనలు జరిపించడం. ఈ చర్యలన్నీ నైజీరియాలోని లాగోస్‌లో ఉన్న OAU కార్యాలయం చేపట్టింది.

**భూ శాస్త్ర (Earth Science) రంగంలో పైలెట్ ప్రాజెక్టులు :**

జియాలజీ, జియో ఫిజిక్స్

**విద్యా రంగం :**

ఒక ఆఫ్రికా కాలేజీలో పట్టభద్రుడైన విద్యార్థి ఒక విశ్వవిద్యాలయం నుండి మరొక విశ్వవిద్యాలయానికి మారే అవకాశం ఉండాలి.

**వైద్య రంగం :**

వ్యాధి నిరోధక ఔషధాలు, ప్రజారోగ్య చర్యలు ఆఫ్రికా అంతటా అమలుపరచబడుతున్నాయి.

### 8.2.2.8. ఆఫ్రికా శరణార్థుల కోసం చర్యలు :

OAU ప్రధాన కార్యాలయంలో 1968 నుండి ఆఫ్రికా శరణార్థుల కోసం, వారి విద్య మరియు ఇతర సౌకర్యాలు కల్పించడానికై ఒక బృందం పనిచేస్తోంది. అప్పటినుండి అనేకమంది ఆఫ్రికా శరణార్థులు విద్య, ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతున్నారు. OAU దేశ హెడ్స్ సెప్టెంబర్ 1969లో ఆఫ్రికా శరణార్థుల సమస్యలకు సంబంధించి ఒక పథకాన్ని (Convention) ను రూపొందించింది. ఈ పథకానికి అనుగుణంగా ఆఫ్రికా దేశాలన్నీ శరణార్థులకు ఇతర దేశాలలో తలదాచుకునే అవకాశం ఉండాలని గుర్తించాయి.

("No longer are refugees subjected to rejection at the frontier, retum or expulsion, which would compel them to return to or remain in a terriotory where their life or freedom would be threatened" - Article of OAU convention of refugees)

### 8.3. వ్యవస్థలు (Institutions) :

తన లక్ష్యాలను సమర్థవంతంగా నెరవేర్చుకునేందుకు OAU ఈ క్రింది వ్యవస్థలను కలిగి ఉంది.

1) దేశాధిపతులు మరియు ప్రభుత్వాధినేతలతో కూడిన అసెంబ్లీ (ఈ సభ ప్రతి సంవత్సరం జూన్ మొదటి సోమవారం సమావేశమవుతుంది)

2) విదేశాంగ మంత్రులతో కూడినమంత్రిమండలి (ఇది ప్రతి సంవత్సరం రెండుసార్లు సమావేశమవుతుంది. ఫిబ్రవరి మరియు మే / జూన్) మిగతా మంత్రుల సమావేశాలు - కార్మికశాఖ, సమాచార శాఖ, వాణిజ్యశాఖ, ఆరోగ్యశాఖ, సాంస్కృతిక శాఖ మొదలగు శాఖల మంత్రులు - రెండు సంవత్సరాలకొకసారి జరుగుతాయి.

జనరల్ సెక్రటేరియట్ (ఇది ఇథియోపియాలోని అడ్డిస్ అబిబాలో ఉంది). ఈ సచివాలయం సెక్రటరీ జనరల్ క్రింద పనిచేస్తుంది. ఈ సెక్రటరీ జనరల్‌ను నాలుగు సంవత్సరాలకొకసారి దేశాధినేతల, ప్రభుత్వాధినేతల అసెంబ్లీ ఎన్నుకుంటుంది. ఇతని క్రింద అయిదుగురు సహాయక సెక్రటరీ జనరల్స్ ఉంటారు. వీరు వివిధ ప్రాంతాల నుండి నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఎన్నుకోబడతారు. ఈ ఆరుగురు తిరిగి ఎన్నికయ్యే అవకాశం ఉంది.

జనరల్ సెక్రటరియట్‌లో ఈ క్రింది విభాగాలు ఉంటాయి.

1) సెక్రటరీ జనరల్ కార్యాలయం : ఈ కార్యాలయం క్యాబినెట్, ప్రోటోకాల్, సమాచారం, రక్షణ, ఇన్స్పెక్టరేట్, బడ్జెట్ నియంత్రణ, ఆఫ్రో - అరబ్ సహకారం వంటి వాటిని పర్యవేక్షిస్తుంటుంది.

2) రాజకీయ విభాగం

3) ఆర్థిక సహకారం మరియు అభివృద్ధి విభాగం (EDECO)

4) విద్య, శాస్త్ర, సాంస్కృతిక మరియు సామాజిక విభాగాలు (ESCAS)

5) ఫైనాన్స్ విభాగం

6) పాలన మరియు కాన్ఫరెన్స్ విభాగం

7) ప్రాంతీయ, ఉపప్రాంతీయ (Sub -regional) కార్యాలయాలు న్యూయార్క్, జెనీవా, కైరో, బ్రస్సెల్స్, లాగోస్, నియామి

## 8.4. ప్రత్యేక కమీషన్లు :

- ఆర్థిక మరియు సాంఘిక కమీషన్
- విద్య, శాస్త్ర, సాంస్కృతిక మరియు ఆరోగ్య కమీషన్
- శరణార్థుల కమీషన్ (Commission of Fifteen on Refugees)
- రక్షణ కమీషన్
- మధ్యవర్తిత్వ, సయోధ్య మరియు ఆర్బిట్రేషన్ కమీషన్ (Mediation, Conciliation and Arbitration)

## 8.5. OAU క్రింద పనిచేసే స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన ప్రత్యేక ఏజన్సీలు :

- పాన్ - ఆఫ్రికన్ టెలికమ్యూనికేషన్స్ యూనియన్ (PATU)
- పాన్ - ఆఫ్రికన్ పోస్టల్ యూనియన్ (PAPU)
- పాన్ - ఆఫ్రికన్ న్యూస్ ఏజన్సీ (PANA)
- యూనియన్ ఆఫ్ ఆఫ్రికన్ నేషనల్ టెలివిజన్ అండ్ రేడియో ఆర్గనైజేషన్స్ (URTNA)
- యూనియన్ ఆఫ్ ఆఫ్రికన్ రైల్వేస్ (UAR)
- ఆర్గనైజేషన్ ఆఫ్ ఆఫ్రికన్ ట్రేడ్ యూనియన్ యూనిటీ (OATUU)
- సుప్రీమ్ కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ ఇన్ ఆఫ్రికా.

ఆఫ్రికన్ ఎకనామిక్ కమ్యూనిటీని స్థాపించడానికై ఏర్పరచిన Treaty ప్రకారం జనరల్ సెక్రటేరియట్ ఆఫ్రికన్ ఎకనామిక్ కమ్యూనిటీ సెక్రటేరియట్‌గా పనిచేయాలి. దాదాపు 600 ఉద్యోగులు 40 సభ్యదేశాల నుండి ఎంపికై OAU (జనరల్ సెక్రటేరియట్) ప్రధాన కార్యాలయం (Head Quarters), ప్రాంతీయ మరియు ఉపప్రాంతీయ (Regional and Sub - Regional) కార్యాలయాల్లో పనిచేస్తున్నారు. వీరిలో 152 మంది ప్రొఫెషనల్ వర్గానికి చెందినవారు. వివిధ OAU సమావేశాలను నిర్వహించడం, సమావేశాలు, కౌన్సిల్ ద్వారా ప్రవేశపెట్టబడే నిర్ణయాలను తీర్మానాలను అమలుపరచడం మొదలగునవి జనరల్ సెక్రటేరియట్ విధులు. ఒకవిధంగా చెప్పాలంటే జనరల్ సెక్రటేరియట్ ముఖ్యవిధి OAU శాసనంలో పేర్కొన్న విధంగా సభ్యదేశాల మధ్య సమన్వయం సాధించడం.

## 8.6. బడ్జెట్ :

OAU తన సభ్యదేశాల అందించే ఆర్థిక సాయంతో ఈ సంస్థ తన వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెడుతుంది. దేశం ఎంత డబ్బు ఇవ్వాలనే విషయం, ఆ దేశాల విస్తీర్ణం, జనాభా మరియు తలసరి ఆదాయం ఆధారంగా నిర్ణయించబడుతుంది. జూన్ 1 నుండి మొదలయి, మే 31 తో ముగిసే 12 మాసాల కాలాన్ని ఆర్థిక సంవత్సరంగా పరిగణిస్తారు. అయితే మొత్తం బడ్జెట్ విలువలో 20 శాతానికి మించి ఏ దేశం నుండి వసూలు చేయరు. OAU బడ్జెట్ 27 నుండి 30 మిలియన్ల డాలర్ల వరకు ఉంటుంది. అధికారిక భాషలు - అరబిక్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, పోర్చుగీసు.

## 8.7. ఇటీవలి పరిణామాలు :

2002 సంవత్సరం జూలై తొమ్మిదవ తేదీన 43 ఆఫ్రికా దేశాల నాయకులు దక్షిణ ఆఫ్రికాలోని డర్బన్ నగరంలో సమావేశమయ్యారు. 39 సం॥ల నుండి కొనసాగుతున్న OAU ను "ఆఫ్రికా సమితి"గా మార్చాలని ఆ సమావేశంలో నిర్ణయం

తీసుకున్నారు. ఈ సంస్థను చాలా ప్రభావవంతమైన సంస్థగా తీర్చిదిద్దాలని కూడా నిర్ణయించారు. ఈ క్రింది అంశాలను సాధించటం ఈ సంస్థ లక్ష్యంగా ప్రకటించారు. అవి :

1) ఆఫ్రికా దేశాల మధ్య ఐక్యతను సాధించటం
2) ఆఫ్రికా దేశాల మధ్య అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించటం
3) ఆఫ్రికా ఖండ ప్రజలకు మెరుగైన జీవితాన్ని ఇవ్వగలగటం.
4) రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాల మధ్య 53 ఆఫ్రికా దేశాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించగలగటం.
5) ఆఫ్రికన్ దేశాల పార్లమెంట్‌ను ఏర్పాటు చేయటం
6) ఆఫ్రికా దేశాలకు ఒక ఉన్నత న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయటం
7) ఆఫ్రికా దేశాలన్నింటికి కలిపి ఒకే ఉమ్మడి కరెన్సీని ఏర్పాటు చేయటం
8) ఆఫ్రికా దేశాల మధ్య ఐక్యతకు, సహకారానికి అవసరమయిన సంస్థాగత ఏర్పాట్లను చేయటం.
9) ఆఫ్రికా దేశాలలో ప్రజాస్వామ్యాన్ని, మానవ హక్కులను, మంచి పాలనను పెంపొందించి, తద్వారా విదేశీ సహాయాన్ని పొందటం
10) ఆఫ్రికా దేశాలలోకి విదేశీ పెట్టుబడిని ఆకర్షించటం

ఆఫ్రికా ఖండానికి దక్కవలసిన న్యాయమైన స్థానాన్ని సంపాదించడానికి ఈ నూతన సంస్థ ద్వారా ఒక మంచి అవకాశం అన్ని ఆఫ్రికా దేశాలకు లభించిందని ఆఫ్రికా సమితి ప్రథమ అధ్యక్షుడిగా ఎన్నికయిన, దక్షిణ ఆఫ్రికా అధ్యక్షుడు థాబో బెకి (Thabo Mbeki) ప్రపంచంతో చెప్పిన మాటలు, ఆఫ్రికా సమితి లక్ష్యాలను చాలా క్లుప్తముగా వివరిస్తాయి.

ఐరోపా సమితి లేదా సమాఖ్య (Europian Union) నమూనాలో ఏర్పాటు చేసిన ఈ ఆఫ్రికా సమితి ముఖ్య కార్యాలయం అడిస్ అబాబాలో ఏర్పాటు చేయబడింది. ఆర్థిక అభివృద్ధికి నూతన భాగస్వామ్యం అని అర్థం వచ్చే విధంగా NEPAD (New Partnership for Economic Development) అనే సంస్థను కూడా ఏర్పాటు చేశారు. అందరికీ వర్తించే విలువలను, ప్రమాణాలను ఏర్పాటు చేయడం ద్వారా, అందరి సహకారాన్ని పొందటం ఈ సంస్థ ప్రధాన ఉద్దేశ్యం.

కేవలం ఆఫ్రికా దేశాల చరిత్రలోనే కాకుండా, యావత్ ప్రపంచ చరిత్రలోనే, ఆఫ్రికా సమితిని ఏర్పాటు చేయటం ఒక ప్రధాన ఘట్టంగా భావించవచ్చు.

## 8.8. సారాంశం :

సార్క్‌లో మొత్తం ఏడు దేశాలు సభ్యులుగా ఉన్నాయి. అవి ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, శ్రీలంక మాల్దీవులు. భారతదేశం మిగతా అన్ని దేశాలతో ఉమ్మడి సరిహద్దు కలిగి ఉండగా మిగతా ఏ దేశం కూడా మిగతా దేశాలతో ఉమ్మడి సరిహద్దు కలిగి లేవు. భీకర ప్రచ్ఛన్న యుద్ధానంతరం పాకిస్తాన్ మళ్ళీ విభజనకు గురై బంగ్లాదేశ్ అవతరించింది. దక్షిణ ఆసియాలో సహకారాన్ని పరిశీలించినట్లయితే సార్క్ దేశాలన్నీ ఇబ్బందికరమైన, సామరస్యం లేని చరిత్రను కలిగి ఉన్నాయని, ఆర్థికంగా కొంత వెనుకబడి ఉన్నాయని అర్థమవుతుంది. దీనితో ఇవన్నీ భారతదేశంతో, ఎంతో కొంత ఇబ్బందికరమైన వాతావరణాన్ని కల్గి ఉన్నాయి. 1983 న్యూఢిల్లీలో జరిగిన విదేశాంగమంత్రుల సమావేశంలో దక్షిణ ఆసియా ప్రాంతీయ సహకారంపై ప్రకటన జారీ చేసిన తర్వాత సమగ్ర కార్యాచరణ పథకం ప్రారంభించటం జరిగింది. ఈ పథకం 13 అంశాల్లో సహకారాన్ని అందించుకోవడానికి తద్వారా సార్క్ దేశాల ప్రజలకు ప్రయోజనం కల్పించడానికి ఉద్దేశింపబడింది. సార్క్ దేశాల మధ్య వ్యాపారంపై రాయితీలు ఇవ్వడం కోసం SAFTA నెలకొల్పబడింది. ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పైన్స్ సింగపూర్, థాయ్‌లాండ్

దేశాల మధ్య జరిగిన బ్యాంకాక్ డిక్లరేషన్ ద్వారా 1967లో ASEAN స్థాపించబడింది. ASEAN తన సభ్య దేశాల మధ్య ఆర్థిక సాంస్కృతిక, సాంఘిక సహకారాన్ని పెంపొందిస్తుంది. ASEAN స్థాపించబడిన కొద్ది సంవత్సరాలల్లోనే ప్రాంతీయ సహకారం దిశగా స్థాపించుటమే కాక ఐదు సభ్యదేశాలు నిర్దిష్ట కాలపరిమితితో చర్చల ద్వారా ఏకాభిప్రాయానికి రావటానికి అవసరమైన యంత్రాంగాన్ని తయారు చేసుకున్నాయి. ఆసియా సమస్యలను, పరిష్కారాన్ని సూచించడం ద్వారా ASEAN అంతర్జాతీయంగా తన ప్రాముఖ్యతను చాటుకుంది.

**OAU :**

1963లో అడ్డిస్ అబిబాలో స్థాపించబడింది. రాజకీయ స్వేచ్ఛ నుండి ఆర్థిక సమగ్రతపైకి తన దృష్టిని మరల్చింది. దాని వల్ల రాజకీయ లక్షణాన్ని విడువకుండా కొత్త కర్తవ్యాలను, కొత్త బాధ్యతలను స్వీకరిస్తూనే సామాజిక - ఆర్థిక పురోగతికి అవసరమైన శాంతిభద్రతలను ఆఫ్రికా ఖండంలో పునరుద్ధరించటానికి OAU ప్రయత్నిస్తోంది. OAU శాసనంలోని 2వ అధికరణలో లక్ష్యాలు పేర్కొనబడ్డాయి. సిద్ధాంతాలు 11 అధికరణలో పేర్కొనబడ్డాయి. ఆఫ్రికా వలస పాలనను అంతమొందించటానికి గాను, దౌత్యపర సహకారాన్ని, ఆర్థిక, సైనిక సహాయాన్ని అందించింది. తూర్పు మధ్య ఆఫ్రికా వివాద సమస్యలను ఎదుర్కొంది. తన లక్ష్యాలను సమర్థవంతంగా నెరవేర్చుకునేందుకు, OAU వ్యవస్థలను, స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన ప్రత్యేక ఏజన్సీలు కలిగి ఉంది.

## 8.9. నమూనా ప్రశ్నలు :

1. ఆసియా ఖండంలోని ప్రాంతీయ సంస్థలపై ఒక వ్యాసాన్ని వ్రాయండి.
2. ఆఫ్రికా దేశాల సమైక్యతా సంస్థ (Organisation of African Unity) పై ఒక విమర్శనాత్మక వ్యాసాన్ని వ్రాయండి.

## 8.10. చదువదగిన గ్రంథాలు :


1. Hains Morgenthau : Politics among Nations
2. Raymond Cohen : International Politics - The Rule of the Game
3. R.C. Macridis : Foreign Policy in World Politics
4. Marget Light and : International Relations A.J.R. Groom (ed)
5. John Spanier : Games Nations Play
6. Jayantanuja Bandopadhyaya : North over South : A Non-western
7. Mohammed Ayud (ed) : Control and Intervention in Third World
8. Trevor Taylor : Approaches and Theory in International Relations.


- డా॥ కోటేశ్వరరావు

పాఠం - 9

# నిరాయుధీకరణ మరియు ఆయుధ నియంత్రణ

**లక్ష్యం :**

ఈ పాఠాన్ని చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయాలను తెలుసుకోగల్గుతారు.

- నిరాయుధీకరణ మరియు ఆయుధ నియంత్రణ మధ్య ఉన్న తేడాలు
- ఆయుధాల నియంత్రణ మరియు నిరాయుధీకరణ ఒప్పందాలు
- 1987 వ సం॥ జరిగిన నడిమిస్థాయి అణు బలసంధి
- అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్య జరిగిన కీలక ఆయుధాల పరిమిత చర్చలు
- ఔటర్ స్పేస్ సంధి

**విషయసూచిక**


9.1 పరిచయం

9.2 నిరాయుధీకరణ మరియు ఆయుధాల నియంత్రణ మధ్య సంబంధం

9.3 ఆయుధాల నియంత్రణ మరియు నిరాయుధీకరణ ఒప్పందాలు

9.4 అణుపరీక్షల పాక్షిక నిషేద సంధి లేదా మాస్కో అణుపరీక్ష నిషేధ సంధి 1963

9.5 సారాంశం

9.6 నమూనా ప్రశ్నలు

9.7 చదువదగిన గ్రంథాలు


## 9.1 పరిచయం :

నిరాయుధీకరణ, ఆయుధ నియంత్రణను చాలా మంది ఒకటే అని భావించినా అవి రెండూ ఒకటి కాదు. నిరాయుధీకరణ మరియు ఆయుధ నియంత్రణ మధ్య ఉన్న తేడాలు క్రింద వివరించబడ్డాయి.

1) నిరాయుధీకరణ అంటే అంతర్జాతీయ ఒప్పందాలకు అనుగుణంగా యుద్ధ సామాగ్రిని, సైనిక సిబ్బందిని తగ్గించడం. ఆయుధ నియంత్రణ అంటే ఏ ఆయుధాలను కల్గిఉండటానికయితే అంతర్జాతీయ ఒప్పందాలు, అంతర్జాతీయ సంస్థల చర్యలు అనుమతి తెలిపాయో ఆ ఆయుధాలను, సైనికశక్తిని మాత్రమే కల్గి ఉండటం. ఏ ఏ ఆయుధాలయితే నిషేధించబడ్డాయో వాటిని కల్గిఉండకపోవటం.

2) నిరాయుధీకరణ ప్రస్తుతం ఉన్న ఆయుధాలను నిర్వీర్యం చేయటానికి లేదా నాశనం చేయటానికి సంబంధించినది కాగా, ఆయుధ నియంత్రణ భవిష్యత్ ఆయుధ ఉత్పత్తి లేదా ఉపయోగానికి సంబంధించి ఐచ్ఛిక నియంత్రణ. అయితే, నిరాయుధీకరణ అంటే ఆయుధాలపై పూర్తి నియంత్రణ కాదు. అలాగే ఆయుధ నియంత్రణ అంటే ఆయుధనిల్వల తగ్గింపు కాదు.

3) నిరాయుధీకరణ అంటే సైనిక బలగాలు, వాటి ఆయుధాలు, సామాగ్రి, శిబిరాలు, బడ్జెట్ వంటి అంశాల తగ్గింపుకు లేదా నియంత్రణకు ప్రణాళిక లేదా దానికి సంబంధించిన ఒక క్రమపద్ధతి (system). ఆయుధ నియంత్రణ అంటే ఆయుధ విధానానికి బహుపాక్షిక సహకార పద్ధతి (Multilateral cooperative approach) . ఈ ఆయుధ విధానం వివిధ రకాల ఆయుధాలు, బలగాలు, యుద్ధ వాతావరణంలోనూ మరియు ప్రశాంత (relaxation and tension) సమయాల్లో ఆయుధ ఉత్పత్తి మరియు ఉపయోగానికి సంబంధించినది. ఈ విధానం ముఖ్య లక్ష్యం ఆయుధ సంపత్తిని (armament capabilities) సహజ రక్షణ (Natural security) కు అనుగుణంగా మెరుగుపరచటం.

ఈ తేడాలను విశ్లేషిస్తూ వి.వి.డైక్ (V.V. Dyke) "ఆయుధ నియంత్రణ శాంతిని నెలకొల్పడం కోసం చర్చల ద్వారా తీసుకునే సకారాత్మక చర్యలకు సంబంధించినది. కాగా, నిరాయుధీకరణ నకారాత్మక మరియు నియంత్రణ చర్యలకు సంబంధించినది".

స్థూలంగా చెప్పాలంటే నిరాయుధీకరణ ఆయుధీకరణ నియంత్రణకు మరియు ఆయుధాల నియంత్రణ ఆయుధ పోటీని నిలువరించటానికి సంబంధించినవి.

## 9.2 నిరాయుధీకరణ మరియు ఆయుధాల నియంత్రణ మధ్య సంబంధం :

నిరాయుధీకరణ మరియు ఆయుధ నియంత్రణ పరస్పరాధారితాలు. ఆయుధ నియంత్రణ లేనిదే నిరాయుధీకరణ నిష్ప్రయోజనం. ప్రస్తుతం ఉన్న ఆయుధాలను తగ్గించటానికి లేక నాశనం చేయటానికై తీసుకునే ఏ చర్య అయినా భవిష్యత్తులో ఆయుధ నియంత్రణ, ఆయుధ పోటీ నియంత్రణ లేదా ఆయుధ ఉత్పత్తి కోసం స్కీమ్ (Scheme) లేకపోతే అసంపూర్ణంగా మిగిలిపోయింది. అలాగే ఆయుధాల నియంత్రణ అనేది ప్రస్తుతం ఉన్న ఆయుధాలను తగ్గించటం లేదా పూర్తిగా తొలగించనిదే సాధ్యం కాదు. నిరాయుధీకరణకు ఆయుధాల నియంత్రణ ఎంత అవసరమో ఆయుధాల నియంత్రణకు నిరాయుధీకరణ అంతే అవసరం. అంతేకాక ఈ రెండిటి ప్రధాన లక్ష్యం ఒక్కటే. అదే అంతర్జాతీయ సమాజంలో అనధికార (illegitimate) బలప్రయోగాన్ని నివారించటం, నియంత్రించటం లేదా తగ్గించటం.

ఈ విధంగా నిరాయుధీకరణ మరియు ఆయుధ నియంత్రణ వేరు అయినప్పటికీ ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నాయి. అంటే ఈ రెండు పరస్పరాధారితాలు. ఈ రెండూ కలిసి యుద్ధానంతర అంతర్జాతీయ సంబంధాలలో నెలకొన్న భయోత్పాతం, విజేత, పరాజితల పరస్పర నిశ్చయాత్మక నాశనం కాగల పరిస్థితి (Mutually Assured Situation - MAD) నుండి మానవజాతికి స్వేచ్ఛ కలిగించగలవు.

ప్రస్తుతం అంతర్జాతీయ శాంతి భద్రతలకు పొంచి ఉన్న ప్రమాదాన్ని తక్షణం నివారించాల్సిన అవసరాన్ని, దాని కోసం నిరాయుధీకరణ మరియు ఆయుధ నియంత్రణే సరైన మార్గాలనీ ప్రపంచ ప్రజాభిప్రాయం. శక్తివంతమైన దేశాలన్నీ ఆయుధ నియంత్రణ మరియు నిరాయుధీకరణలను కోరుకుంటున్నాయి. దీనికి ఆర్థిక అంశాలు, సంపూర్ణ వినాశన భయం మరియు అణ్వస్త్రాయుధాల (Nuclear Weapons) వ్యాప్తి కారణాలు. అభివృద్ధి చెందుతున్న దేశాలు దేశాల మధ్య అసమానతలు తొలగించటానికి, ఆర్థికాభివృద్ధికి, అంతర్జాతీయ శాంతిభద్రతలు మరియు అభివృద్ధి కొరకు ఈ రెండు అవసరమని భావిస్తున్నాయి. నిరాయుధీకరణను, ఆయుధ నియంత్రణను ప్రోత్సహించేవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నది. ఎందుకంటే అంతర్జాతీయ సంబంధాలలో ప్రస్తుతం ఉన్న ఆయుధ నిల్వలను అభివృద్ధి చేయటం అనవసరం. చిన్న యుద్ధం క్రమంగా పెరిగి సంపూర్ణ యుద్ధంగా మారి మానవజాతిని యుద్ధావకాశాలను నివారించటం లేదా తగ్గించటం అనే దిశగా ఆలోచించేలా చేసింది. నిరాయుధీకరణ మరియు ఆయుధ నియంత్రణ యుద్ధ అవకాశాలను తగ్గించటానికి చక్కని మార్గాలు.

## 9.3 ఆయుధాల నియంత్రణ మరియు నిరాయుధీకరణ ఒప్పందాలు :

### 1. సాంప్రదాయక ఆయుధాల కమిషన్ [Commission on Coventional Armaments (CCA] 1947 :

భద్రతామండలి డిసెంబర్ 1946 సాధారణ సభ తీర్మానానికి (General Assembly Resolution) అనుగుణంగా సాంప్రదాయక ఆయుధాల (Conventional Armaments) పై ఒక కమీషన్‌ను ఫిబ్రవరి 1947 లో నియమించింది. ఈ కమీషన్ మూడు నెలల్లోగా "ఆయుధాలు మరియు సాయుధ బలగాల నియంత్రణ మరియు తగ్గుదల"కు సూచనలు ఇవ్వవలసి ఉంది. అయితే సుదీర్ఘ చర్చల అనంతరం ఆగస్టు 12, 1948న కమీషన్ ఈ క్రింది సూచనలతో ఒక తీర్మానాన్ని రూపొందించింది.

1) అన్ని దేశాలలో ఆయుధాల నియంత్రణకు ఒక వ్యవస్థ (System) ఉండాలి.
2) ఆయుధాలు మరింతగా తగ్గించటానికి మరియు నియంత్రించటానికి చర్యలు.
3) అంతర్జాతీయ పరమాణుశక్తి (Atomic energy) నియంత్రణకు అవసరమైన వ్యవస్థను స్థాపించటం మరియు జపాన్, జర్మనీలతో శాంతి చర్చలు ముగించటం.
4) ఆయుధీకరణను నియంత్రించటం మరియు తగ్గించటం ద్వారా ప్రపంచ మానవ మరియు ఆర్థిక వనరులను ఇతర పనులకు మళ్ళించటం, అంతర్జాతీయ శాంతి భద్రతలకు అవసరమైన ఆయుధాలు మరియు సాయుధ బలగాలను కలిగి ఉండటం.
5) పై వాటిని అతిక్రమించే సందర్భంలో ప్రభావవంతమైన చర్యలు తీసుకోవటం.

అయితే, ఈ తీర్మానం చర్చకు వచ్చినపుడు సోవియట్ రష్యా దీనిని తీవ్రంగా వ్యతిరేకించి భద్రతా మండలి సభ్యదేశాలు తమ సైనిక శక్తికి మూడవ వంతు (1/3) నిరాయుధీకరణ జరపాలని సూచించింది. అయితే ఈ సూచనను పశ్చిమ దేశాలు వ్యతిరేకించాయి. జనరల్ అసెంబ్లీ సాంప్రదాయ ఆయుధ కమీషన్ (Commission on Conventional Armaments) ను, అణుశక్తి కమీషన్ (AEC) ను తమ పనిని కొనసాగించమని కోరింది. అయితే సోవియట్ యూనియన్ ఈ రెండు కమీషన్‌ల నుండి ఉపసంహరించుకోవాలని నిర్ణయించుకుంది. దానికి కారణం ఈ కమీషన్‌లపై చైనా ప్రాతినిధ్యాన్ని తిరస్కరించటమే.

The Soviet Union, however, decided to withdraw both from the AEC and CCA in protest against the refusal of representation to China on it.

అంతరిక్ష శాంతియుత ఉపయోగానికి సంబంధించిన తీర్మానాన్ని సాధారణ సభ రూపొందించింది. దీని ప్రకారం అంతరిక్షం మానవజాతికి సంబంధించిన ఉమ్మడి ఆస్తి. అంతేకాక జనరల్ అసెంబ్లీ అంతరిక్షాన్ని శాంతియుతంగా అందరూ పంచుకోవాలని పిలుపునిచ్చింది. ఈ అసెంబ్లీ మరో ఆరు తీర్మానాలను చేసింది. అవి :

1) అంతరిక్షాన్ని కేవలం మానవజాతిని మెరుగుపరచడానికి మాత్రమే ఉపయోగించాలి.
2) శాస్త్రీయ, ఆర్థికాభివృద్ధికి అతీతంగా అన్ని దేశాలు అంతరిక్ష కార్యక్రమాల నుండి లాభం పొందాలి.
3) ఐక్యరాజ్యసమితి ఈ అంతరిక్ష కార్యక్రమాలను సమన్వయపరచటంలోనూ, సమాచార మార్పిడి చేయటంలోనూ ముఖ్య భూమికను పోషించాలి.
4) అంతరిక్ష కార్యక్రమాలలో అంతర్జాతీయ సహకారం వల్ల దేశాలు మరియు ప్రజల మధ్య సత్సంబంధాలు నెలకొంటాయి. ఈ తీర్మానం తరువాత అమెరికా మరియు రష్యా దేశాలు సమన్వయ వాతావరణ ఉపగ్రహ కార్యక్రమం మరియు

ఉమ్మడి ఉపగ్రహ సమాచార పరీక్ష వంటి అంశాలపై ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకున్నాయి. తరువాత 1966 లో ఈ రెండు దేశాలు, మిగతా అణుశక్తుల దేశాల (Nuclear powers) తో కలిసి, అంతరిక్షంలో ఆయుధ నిషేధానికి మరియు చంద్రమండలం ఇంకా ఇతర గ్రహాలను అన్ని దేశాలు ఉపయోగించుకునేందుకు సంబంధించిన ముసాయిదా ఒప్పందం (draft treaty) పై అంగీకారానికి వచ్చాయి.

## 9.4 అణుపరీక్షల పాక్షిక నిషేధ సంధి లేదా మాస్కో అణుపరీక్ష నిషేధ సంధి 1963 (Partial Test Ban Treaty or Moscow Test Ban Treaty) :

సోవియట్ యూనియన్, అమెరికా, ఇంగ్లాండ్ దేశాలు నిపుణుల బృందాన్ని నియమించి అణుపరీక్షలపై జెనీవా నిపుణుల సదస్సును (Geneva Expert Conference on Nuclear Tests) ఏర్పాటుచేశాయి. దాదాపు నాలుగు సంవత్సరాల సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మూడు దేశాలు పాక్షిక అణుపరీక్షల నిషేధ సంధిపై మాస్కోలో ఆగస్టు 1963 లో సంతకం చేశాయి. ఈ సంధిలోని ముఖ్య అంశాలు :

1) ఏ దేశం కూడా ఎటువంటి నీటి వనరులపై (Territorial waters & high sees) అణుపరీక్షలు నిర్వహించరాదు.

2) సంధిపై సంతకాలు చేసిన దేశాలు సంధిపై సంతకం చేయని దేశాలను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అణుపరీక్షలు నిర్వహించటానికి ప్రోత్సహించరాదు.

అయితే ఈ సంధి పాక్షికమైనది ఎందుకంటే ఈ సంధి భూగర్భంలో అణుపరీక్షలు నిషేధించలేదు. చైనా ఫ్రాన్స్ దేశాలు తప్ప దాదాపు అన్ని అగ్రరాజ్యాలు 1963 తరువాత ఈ సంధిపై సంతకం చేశాయి. (చైనా 1964 లోనూ, ఫ్రాన్స్ 1966 లోనూ తమ మొదటి అణుపరీక్షలు నిర్వహించాయి). ఈ రెండు దేశాలు వాతావరణంలోనూ అణుపరీక్షలు కొనసాగించాయి. ఈ సంధి అగ్రరాజ్యాల మధ్య నిరాయుధీకరణకు, మరిన్ని ఒప్పందాలు కుదరటంలోనూ ప్రముఖ పాత్ర వహించింది. అయితే ఈ ఒప్పందం కేవలం స్వల్ప మార్పును తేగలిగింది. ఎందుకంటే భూగర్భంలో అణు పరీక్షలను నిషేధించకపోవటంతో అన్ని అగ్రరాజ్యాలు యధేచ్ఛగా భూగర్భ అణుపరీక్షలు జరిపాయి.

## 3. విస్తరణ నివారణ సంధి, 1968 (Non-Proliferation Treaty, NPT) :

అమెరికా, సోవియట్ యూనియన్ వంటి అగ్రరాజ్యాలు 1965 లో అణ్వస్త్ర వ్యాప్తి నివారణకు ఒక ముసాయిదా సంధిని రూపొందించి ఐక్యరాజ్యసమితి సాధారణ సభకు నివేదించాయి. దాదాపు మూడు సంవత్సరాల చర్చల అనంతరం జూన్ 1968లో అణ్వస్త్ర విస్తరణ నివారణ సంధిని సమితి సాధారణ సభ ఆమోదించింది. ఈ సంధిపై జూలై 1, 1968 న లండన్, మాస్కో మరియు వాషింగ్టన్‌లలో సంతకం చేయటం జరిగింది. ఈ సంధి మార్చి 5, 1970న అమలులోకి వచ్చింది. ఈ సంధిలోని ముఖ్యాంశాలు :

1) అణ్వాయుధాలు ఉన్న దేశాలు అణ్వాయుధాలు లేని దేశాలకు అణుపరిజ్ఞానాన్ని లేదా అణ్వాయుధాలను అందించరాదు.

2) అయితే అణ్వస్త్ర విస్తరణ నివారణ సంధిపై సంతకం చేసిన పక్షంలో అణ్వాయుధాలు లేని దేశాలకు అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించడానికి అందజేయవచ్చు.

3) అణ్వాయుధాలు లేని దేశాలకు అణుయుద్ధ (Nuclear attack) ముప్పు పొంచి ఉన్నప్పుడు అణ్వాయుధ రాజ్యాలు వాటికి తగిన సహాయం అందజేయవచ్చు.

4) అణ్వాయుధాలు లేని రాజ్యాలు తమ అణుస్థావరాల తనిఖీలకు, పర్యవేక్షణకు అంగీకరించాలి. అణ్వాయుధాలు లేని

దేశాలు అణుపరిజ్ఞానం శాంతియుత కార్యక్రమాల నుండి సైనిక కార్యక్రమాలకు మళ్ళించకుండా చూడడానికి, అంతర్జాతీయ అణుశక్తి ఏజన్సీకి అప్పగించాలి.

ఈ సంధిపై అమెరికా, సోవియట్ యూనియన్, ఇంగ్లాండ్ దేశాలు సంతకం చేసిన వెంటనే అనేక అణ్వాయుధరహిత దేశాలు ఈ సంధిపై సంతకం చేయటానికి ముందుకు వచ్చాయి. అయితే ఇండియా, ఫ్రాన్స్, చైనా, బ్రెజిల్, అర్జెంటినా మరియు పాకిస్తాన్ దేశాలు ఈ సంధిపై సంతకం చేయటానికి నిరాకరించాయి. ఇండియా, అర్జెంటినా మరియు బ్రెజిల్ దేశాలు ఈ సంధి అణ్వాయుధాలు కలిగిన మరియు అణ్వాయుధాలు లేని దేశాల మధ్య దూరం పెంచేదిగా ఉండడం వల్ల అణ్వాయుధాలు లేని దేశాలను అణ్వాయుధాలు కలిగిన దేశాలపై ఆధారపడేట్టు చేసేదిగా ఉండడం వల్ల మరియు ఫ్రాన్స్, చైనా దేశాలు అణు కార్యక్రమాలను నివారించేదిగా లేనందువల్ల లేదా నిరాయుధీకరణకు లేదా అణ్వస్త్ర నివారణకు ఏవిధంగాను ఉపయోగపడేదిగా లేనందువల్ల ఈ సంధిపై సంతకం చేయలేదు. భారతదేశం సంతకం చేయనందువల్ల పాకిస్తాన్ ఈ సంధిపై సంతకం చేయలేదు. చైనా, ఫ్రాన్స్ దేశాలు తమ అణుపరీక్షలు కొనసాగించుకోవడానికి నిర్ణయించుకోవటంతో ఈ సంధిపై సంతకం సంతకం చేయలేదు.

ఈ సంధి (NPT) అణ్వాయుధ రాజ్యాల మధ్య ఆయుధపోటీని నివారించటంలో విఫలమైంది - అంతేకాక సాధారణ, సంపూర్ణ నిరాయుధీకరణలో కూడా విఫలమైంది. అణ్వస్త్ర వ్యాప్తిని నిరోధించటంలో కూడా ఈ సంధి విఫలమైంది. ఫ్రాన్స్, చైనా దేశాలు అణ్వాయుధ దేశాలుగా మారిన తర్వాతనే ఈ సంధిపై సంతకం చేశాయి. పాకిస్తాన్ అణుబాంబును ఇప్పటికే కలిగి ఉన్నది లేదా త్వరలో అణు బాంబు కలిగి ఉంటుంది. భారతదేశం తన శాంతియుత అణు విధానాన్ని మార్చుకోవలసి వచ్చింది. (భారతదేశం ఇప్పటికే ఐదు అణు పరీక్షలను, పోఖ్రాన్‌లో, జరపటంలో సఫలమైంది). కనుక అణ్వస్త్ర విస్తరణ నివారణ సంధి కేవలం స్వల్ప మార్పును తీసుకువచ్చే నిరాయుధీకరణ చర్యగా పేర్కొనవచ్చు. అయితే జనీవా సదస్సు సమయంలో సోవియట్ రష్యా ప్రయోగించిన మెగాటన్ బాంబు **(Megaton Bomb)** భవిష్యత్తులో ఇటువంటి చర్యలు తీసుకోవటానికి అడ్డంకిగా నిలిచింది.

### 4. నడిమి స్థాయి అణుబలం సంధి (Intermediate Range Nuclear Force Treaty, INF) 1987- ఒక మైలురాయి :

ప్రపంచానికి ఊరట కలిగించే చారిత్రాత్మక ఘట్టం డిసెంబర్ 8, 1987 న అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్, సోవియట్ అధ్యక్షుడు మిఖేల్ గోర్బచేవ్ లు నడిమిస్థాయి అణుబలం సంధిపై వాషింగ్టన్‌లో సంతకం చేయటంతో జరిగింది. ఈ సంధి ప్రస్తుతం ఉన్న అణ్వాయుధాలను పరిమితం చేయటానికి జరిగిన మొట్టమొదటి అంతర్జాతీయ ఒప్పందం. అంతేకాక ఈ సంధి ఇరుపక్షాల పర్యవేక్షకుల ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేసుకోవడానికి తమ క్షిపణుల గురించి పరస్పరం తెలియజేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ ఒప్పందం ప్రకారం 500 నుండి 5000 కిలోమీటర్లు పయనించే, భూమి నుంచి ప్రయోగించే క్షిపణులు తొలగించబడాలి. అంతేకాక సోవియట్ క్షిపణులైన SS-4, SS-12, SS-20 మరియు SS-23 అమెరికా క్షిపణులైన పెర్షింగ్ -1A (Pershing - 1A), పెర్షింగ్ - II, ఇంకా భూమి నుండి ప్రయోగించే క్రూజ్ క్షిపణులను ధ్వంసం చేయాలి. అణ్వస్త్ర రహిత ప్రపంచాన్ని తయారుచేయటానికి ఉద్దేశించబడిన ఈ సంధి 1972 లో కుదిరిన **Anti-Ballistic Missile** సంధి తర్వాత అగ్రరాజ్యాల మధ్య కుదిరిన, అమలుపరచబడిన పూర్తిస్థాయి సంధిగా చెప్పవచ్చు. ఈ సంధి కేవలం అగ్రరాజ్యాల అణ్వాయుధాలలో కొంత భాగానికే (5%) సంబంధించినది అయినప్పటికీ ఇది అణ్వస్త్ర రహిత ప్రపంచాన్ని తయారుచేయటానికి మొట్టమొదటి "ఆచరణాత్మక చర్యగా" నిలిచిపోతుంది.

అబ్రహం లింకన్ టేబుల్‌పై సంతకం చేయబడిన ఈ సంధికి సోవియట్‌కు మెరూన్ మరియు బంగారు రంగు, అమెరికాకు నీలం మరియు బంగారు రంగు డాక్యుమెంట్లు ఇవ్వబడినవి. అంతేకాక ఈ సంధి కార్యక్రమం సోవియట్ యూనియన్‌లో ప్రసారం చేయబడింది. NATO, WARSAW దేశాలతో పాటు అనేక దేశాలు ఈ సంధిని స్వాగతించాయి. అలాగే భారతదేశం ఈ సంధిని అభినందిస్తూ పార్లమెంటులో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.

**5. కీలక ఆయుధాల పరిమితి చర్చలు** (Strategic Arms Limitation Talks - SALT - I) :

సయోధ్య యుగంలో అనగా గత శతాబ్దపు అరవయ్యవ దశకం చివరలో లేదా 70వ దశకం ప్రారంభంలో అమెరికా, సోవియట్‌లు ద్వైపాక్షిక సహకార ప్రయత్నాలతో పాటుగా కీలక ఆయుధాల పరిమితి చర్చలు జరిపాయి. ఈ చర్చల్లో పరస్పర ప్రమాదకారి అయిన విధ్వంసకర ఆయుధాల పరిమితి ముఖ్యాంశం. సుదీర్ఘ చర్చల అనంతరం ఈ రెండు దేశాలు SALT-I ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ ఒప్పందంలో రెండు సంధి ప్రస్తావనలు ఉన్నాయి. మొదటిది క్షిపణులపై పరిమితికి సంబంధించినది (Treaty on the Limitation of Anti-Ballistic Missile System, ABM System) కాగా రెండవది కీలక ఆయుధాల పరిమితికి తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించినది. వీటిలో మొదటి దానికి కాలపరిమితి లేదు కాగా రెండవ దానికి ఐదు సంవత్సరాల గడువు ఉంది.

మొదటి సంధి అయిన ABM సంధి ప్రకారం అమెరికా, సోవియట్ యూనియన్‌లకు కేవలం రెండు క్షిపణి స్థావరాలు ఉండాలి. వీటిలో మొదటిది దేశరక్షణకు (దేశ రాజధాని ఇతర ప్రదేశాలు) సంబంధించినవి. ఈ సంధి ఇరుదేశాల కీలక ఆయుధాల వ్యవస్థల విస్తీర్ణాన్ని పరిమితం చేసింది. అంతేకాక ఆయుధాలు, క్షిపణులపై కూడా పరిమితి విధించింది. సోవియట్ యూనియన్ 1,618 క్షిపణులను అమెరికా 1,054 క్షిపణులను (జూలై 1, 1971 నాటికి) కలిగి ఉండటానికి అంగీకారం కుదిరింది. ఈ సంధి ద్వారా కొన్ని ముఖ్య ఒప్పందాలు కుదిరాయి.

**6. కీలక ఆయుధాల పరిమితి చర్చలు - II** (Strategic Arms Limitation Talks - II, SALT - II) :

కీలక ఆయుధాల పరిమితికి సంబంధించి రెండవ దఫా చర్చలు 1974లో ప్రారంభమైనవి. ఐదు సంవత్సరాల సంప్రదింపుల తరువాత, అంటే 1979లో కీలక ఆయుధాల పరిమితి సంధిపై అమెరికా, సోవియట్ యూనియన్‌లు వియన్నాలో కార్టర్ - బ్రెజ్నేవ్ (Carter - Brezhnev meeting) సభలో సంతకం చేశాయి. ఈ సంధి ముఖ్యాంశాలు :

1) ఈ సంధి కాలపరిమితి ఐదు సంవత్సరాలు ఉండాలి.
2) రెండు దేశాల కీలక ఆయుధాల సంఖ్య, ఐదు సంవత్సరాల్లో 2,250 ఉండాలి. వీటిలో ICBM లాంచర్లు, బాంబార్లు మరియు సబ్‌మెరైన్ క్షిపణులు చేర్చటం జరిగింది.
3) రెండు దేశాలకు కలిపి 2,250 ఉండే క్షిపణులలో 1,320 Multiple war heads కు ఉపయోగించాలి.
నూతన కీలక ఆయుధాలను నియంత్రించడానికి గాను రెండు దేశాలు చెరో ICBM ను పరీక్షించడానికి, ప్రయోగించడానికి అనుమతించబడ్డాయి.

SALT - II ఒప్పందం ఆయుధ పోటీ సమయంలో అణ్వాస్త్ర వ్యాప్తిని అరికట్టడానికి తీసుకున్న చర్య. సంధి చివరలో ఇరుదేశాలు పూర్తి నిరాయుధీకరణనుగాను భవిష్యత్తులో కీలక ఆయుధాలపై మరింత పరిమితి విధించడానికి అంగీకారానికి వచ్చాయి.

అయితే ఆచరణలో SALT - II విఫలమైంది. ఆఫ్ఘనిస్తాన్ వ్యవహారంలో రష్యా జోక్యం కలుగజేసుకోవడంతో అమెరికా సెనేట్ SALT - II సంధిని ఆమోదించకపోవడంతో ఆయుధ నియంత్రణకు ఈ రెండు దేశాల మధ్య జరిగిన ఒప్పందానికి అంతరాయం ఏర్పడింది. ఈ విధంగా 1945 - 80 ల మధ్య నడచిన నిరాయుధీకరణ చరిత్ర, ఓటముల చరిత్రగా మిగిలింది.

**7. ఔటర్ స్పేస్ సంధి** (Outer space Treaty) 1967 :

ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతోనూ ఆయుధాల పోటీలో రోదసిని దుర్వినియోగపరచే అవకాశం ఉండటంతోనూ రోదసి (Outer Space) ని అణ్వాస్త్ర విస్తరణ నుండి రక్షించాల్సిన అవసరాన్ని గుర్తించడం జరిగింది. 1985 లోనూ, 1995 లోనూ

ఈ సంధి ఏ విధంగా అమలు జరుగుతుంది అన్న విషయాన్ని ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ సమీక్షించింది. ఈ సంధి ఆశయాలు ఎంత గొప్పగా ఉన్నా, ఆచరణలో మాత్రం, ఈ సంధి విఫలం అయిందని భావించడం జరుగుతూ ఉన్నది. ఇష్టం వచ్చినట్లుగా అణుపరీక్షలు జరగటం, ఉపగ్రహాల ప్రయోగంపై అంతర్జాతీయ స్థాయిలో ఎటువంటి నియంత్రణ ఈనాటికి కూడా లేకపోవటం వలన, రోదసికి ప్రమాదం నానాటికి పెరిగిపోతున్నది.

## 9.5 సారాంశము :

నిరాయుధీకరణ, ఆయుధ నియంత్రణ ఒకటే అని భావించినా అవి రెండు ఒకటి కాదు. నిరాయుధీకరణ ప్రస్తుతం ఉన్న ఆయుధాలను నిర్వీర్యం చేయటానికి లేదా నాశనం చేయటానికి సంబంధించినది. ఆయుధ నియంత్రణ భవిష్యత్ ఆయుధ ఉత్పత్తి లేదా ఉపయోగానికి సంబంధించిన ఐచ్ఛిక నియంత్రణ. స్థూలంగా చెప్పాలంటే నిరాయుధీకరణ, ఆయుధీకరణ నియంత్రణకు మరియు ఆయుధాల నియంత్రణ, ఆయుధ పోటీని నిలువరించటానికి సంబంధించినది. నిరాయుధీకరణకు ఆయుధాల నియంత్రణ ఎంత అవసరమో ఆయుధాల నియంత్రణకు నిరాయుధీకరణ అంతే అవసరం. అంతర్జాతీయ సమాజంలో అనధికార బల ప్రయోగాన్ని నివారించటం, నియంత్రించటం లేదా తగ్గించడం వీటి ప్రధాన లక్ష్యం.

ప్రస్తుతం అంతర్జాతీయ శాంతి భద్రతలకు పొంచి ఉన్న ప్రమాదాన్ని తక్షణం నివారించాల్సిన అవసరాన్ని దాని కోసం నిరాయుధీకరణ మరియు ఆయుధ నియంత్రణే సరైన మార్గాలు అన్నది ప్రపంచ అభిప్రాయం. భద్రతా మండలి 1947లో నియమించిన సాంప్రదాయక ఆయుధాల కమీషన్ అన్ని దేశాలలో ఆయుధాల నియంత్రణకు ఒక వ్యవస్థ ఉండాలని, ఆయుధీకరణను నియంత్రించటం మరియు తగ్గించటం ద్వారా ప్రపంచ మానవ మరియు ఆర్థిక వనరులను ఇతర పనులకు మళ్ళించవచ్చని అభిప్రాయపడింది. సోవియట్ యూనియన్, అమెరికా, ఇంగ్లాండ్ దేశాలు నిపుణుల బృందాన్ని నియమించి అణుపరీక్షలపై జనీవా నిపుణుల సదస్సును ఏర్పాటు చేశాయి. చర్చల అనంతరం పాక్షిక అణుపరీక్షలు నిషేధ సంధిపై ఈ మూడుదేశాలు సంతకాలు చేసాయి. అయితే ఈ సంధి పాక్షికమైనది. ఈ సంధి భూగర్భంలో అణుపరీక్షలు నిషేధించలేదు. 1963 తరువాత అన్ని అగ్రరాజ్యాలు చైనా, ఫ్రాన్స్ తప్ప ఈ సంధిపై సంతకం చేసాయి. గత శతాబ్దపు అరవయ్యవ దశకం చివరలో లేదా 70వ దశకం ప్రారంభంలో అమెరికా, సోవియట్‌లు ద్వైపాక్షిక సహకార ప్రయత్నాలతో పాటుగా కీలక ఆయుధాల పరిమితి చర్చలు జరిపాయి. సుదీర్ఘ చర్చల అనంతరం ఈ రెండు దేశాలు SALT - I ఒప్పందంపై సంతకాలు చేసాయి. 1974లో కీలక ఆయుధాల పరిమితికి సంబంధించిన రెండవ దఫా చర్చలు జరిగాయి. అయిదు సంవత్సరాల సంప్రదింపుల తరువాత 1979లో అమెరికా, సోవియట్‌లు కీలక ఆయుధాల పరిమితి సంధిపై సంతకం చేసాయి.

## 9.6 నమూనా ప్రశ్నలు :

1) నిరాయుధీకరణ, ఆయుధ నియంత్రణ గూర్చి వ్రాయుము. వాటి మధ్య తేడాలను గూర్చి విపులంగా వివరింపుము ?

2) అణుపరీక్షల పాక్షిక నిషేధ సంధి గూర్చి వ్రాయుము?

3) SALT - I, SALT - II సంధులను గూర్చి తెలుపుము?

**చదువదగిన గ్రంథాలు :**


1. Hains Morgenthau : Politics among Nations
2. Raymond Cohen : International Politics - The Rule of the Game
3. R.C. Macridis : Foreign Policy in World Politics
4. Marget Light and : International Relations A.J.R. Groom (ed)
5. John Spanier : Games Nations Play
6. Jayantanuja Bandopadhyaya : North over South : A Non-western
7. Mohammed Ayud (ed) : Control and Intervention in Third World
8. Trevor Taylor : Approaches and Theory in International Relations.


డా॥ ఎం.వి.ఎస్. కోటేశ్వరరావు

పాఠం - 10

# వలసవాద క్షీణత, అర్థ - వలసవాదము మరియు ఆసియా, ఆఫ్రికా దేశాల పునరుద్ధానము

# (Decolonisation, Neo - Colonisation and Asian, African Resurgence)

## 10.0. లక్ష్యం

ఈ పాఠం చదివిన తరువాత, మీరు ఈ క్రింది విషయాలు అవగాహన చేసుకుంటారు.

* వలసవాదం - క్షీణత
* నయా వలసవాదం - కారణాలు
* వలసల విముక్తి - దాని ప్రభావం
* నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ

**విషయసూచిక :**


10.1. వలసవాద క్షీణత, ఆసియా, ఆఫ్రికా దేశాల పునరుద్ధానము

10.2. నయా వలసవాదం

10.3. నయా వలసవాద భావన

10.4. ఆచరణలో నయా వలసవాదం

10.4.1. నూతన దేశాల రాజకీయ బలహీనత

10.4.2. ప్రాంతీయ ఘర్షణలు

10.4.3. మిలటరీ స్థావరాల ఏర్పాటు

10.4.4. విదేశీ సహాయం

10.5. బహుళ జాతి సంస్థల ప్రభావం

10.6. వలసల విముక్తి ప్రభావం - ఆసియా, ఆఫ్రికా దేశాల పునరుద్ధానము

10.6.1. అంతర్జాతీయ రాజకీయాల స్వభావంతో, పరిధిలో మార్పులు రావటం

10.6.2. సామ్రాజ్యవాదం, జాతి వాదం దెబ్బతినటం

10.6.3. అలీనోద్యమ ఆవిర్భావం

10.6.4. మూడవ ప్రపంచం

10.6.5. ఐక్యరాజ్య సమితి ప్రభావం

10.6.6. నూతన అధికారాల కేంద్రాల ఆవిర్భావం

10.6.7. శాంతియుత జీవనానికి అగ్ర రాజ్యాల నిర్ణయం

10.6.8. ప్రాంతీయ సంస్థల ఆవిర్భావం

10.7. నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ

10.8. సారాంశం

10.9. నమూనా ప్రశ్నలు

10.10. చదువదగిన గ్రంథాలు

## 10.1. వలసవాద క్షీణత ; ఆసియా, ఆఫ్రికా దేశాల పునరుద్ధానము

ఆధునిక సామ్రాజ్యవాదం, వలసవాదం రెండిటికి మూలం 15వ శతాబ్దిలో ఉన్నది. ఆ శతాబ్దంలో ఈ రెండూ రాజకీయ రంగం మీదకు వచ్చినవి. బ్రిటన్, ఫ్రాన్స్, హాలెండ్, పోర్చుగల్, స్పెయిన్ దేశాలు వెనుకబడిన, బలహీనమయిన దేశాలను ఆక్రమించుకోవటం ద్వారా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలను ఆయా ఆధీనంలోకి తెచ్చుకోవటం ప్రారంభించింది. 15వ శతాబ్దిలోనే 19వ శతాబ్ది చివరి భాగంలో, 20 వ శతాబ్ది మొదటి భాగంలో వలసవాదం ఉచ్ఛ స్థాయికి చేరుకుంది. అయితే రెండవ ప్రపంచ యుద్ధం తరువాత వలసవాదం క్షీణించడం మొదలు పెట్టింది. దీనికి అనేక కారణాలు దోహదం చేశాయి. వలసవాదం క్షీణించటం మొదలు పెట్టే కొద్ది ఆసియా, ఆఫ్రికా లాటిన్ అమెరికా ఖండాలలో అనేక నూతన రాజ్యాలు ఆవిర్భవించడం మొదలు పట్టాయి. అంతేకాకుండా ఈ నూతన రాజ్యాలు రెండవ ప్రపంచ యుద్ధానంతర అంతర్జాతీయ సంబంధాలలో ప్రముఖమైన పాత్రను పోషించడం మొదలు పెట్టాయి. దీని వలన అంతర్జాతీయ రాజకీయాలలో నూతనమైన రాజకీయ, ఆర్థిక, వ్యూహాత్మక మార్పులు సంభవించాయి. అలీనోద్యమ ఆరంభం, మూడవ ప్రపంచ ఆవిర్భావం, ప్రాంతీయ ఘర్షణలు మొదలు కావటం, బహుధ్రువ ప్రపంచం, నయావలసవాద ఆరంభం, ప్రాంతీయ సంఘాలను ఏర్పాటు చేయడం, ఉత్తర దేశాలు - దక్షిణ దేశాల మధ్య ఘర్షణ, నూతన ఆర్థిక విధానం కొరకు డిమాండ్, రాజ్యాల, అంతర్జాతీయ వ్యవస్థల స్వభావం, విధులలో మార్పు మొదలైనవి కొన్ని ఉదాహరణలు . ఈ మార్పులు సంభవించటంలోనే వలసవాద క్షీణత, నూతన రాజ్యాల ఆవిర్భావ ప్రాధాన్యతను గమనించవచ్చు. అప్పటి దాకా యూరప్ కేంద్రంగా ఉన్న భావాలకు ఆఫ్రికా - ఆసియా దేశాలు సవాలు చేయటానికి, ప్రత్యామ్నాయ భావాలను ప్రతిపాదించటానికి ఈ నూతన మార్పులు దోహదపడ్డాయి.

## 10.2. నయా వలసవాదం (Neo - Colonialism) :

మానంగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న రాజ్యాలు, పేరుకైతే స్వతంత్ర్యాన్ని సంపాదించుకున్నాయి గాని, ఆర్థికంగా బాగా వెనుకబడి ఉండటం వలన అవి మరో క్రొత్త సమస్యను ఎదుర్కొన్నాయి. అదే నయా వలస వాద సమస్య లేదా బలమైన రాజ్యాల ఆర్థిక పెత్తనానికి లోబడి ఉండవలసి రావడం ఈ దేశాలు రాజకీయ స్వాతంత్ర్యానైతే సంపాదించుకున్నాయి గాని, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని మాత్రం సంపాదించుకోలేకపోయినవి. ఆర్థిక విషయాలలో పెట్టుబడి దారి దేశాల మీద ఆధారపడక తప్పలేదు. వాటి ఆర్థిక పరిస్థితే మరింత దెబ్బ అనటానికి అనేక కారణాలు దోహదపడ్డాయి. అవి.

1. స్టాక్ మార్కెట్‌లో ఒడుదుడుకులు
2. ప్రపంచాన్ని కుదిపివేస్తున్న ద్రవ్యోల్బణం
3. నూతన రాజ్యాల అప్పుల భారం పెరిగిపోవటం

4. అభివృద్ధి చెందిన దేశాల మార్కెట్‌లోకి ప్రవేశించలేక పోవటం (అంటే ఆయా దేశ ఉత్పత్తులను అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి చేయలేకపోవటం)

5. ఆర్థిక వెనుకబాటుతనం

6. నూతన రాజ్యాలలోని మార్కెట్లను బహుళ జాతి కంపెనీలు ఆక్రమించుకోవడం

## 10.3. నయావలసవాద భావన :

ఈ భావన 1945 తర్వాత అంతర్జాతీయ రాజకీయాలలో బహుళ ప్రచారాన్ని పొందింది. మొదటిలో సోవియట్ రష్యాకు చెందిన మార్క్సిస్టులు, తరువాత ఫ్రాన్స్ దేశానికి చెందిన మార్క్సిస్టులు దానిని ప్రచారంలోకి తెచ్చారు. వారి అభిప్రాయం ప్రకారం నయావలసవాదం అంటే మరో రూపంలో వలసవాదాన్ని కొనసాగించటమే. వలస రాజ్యాలకు పేరుకు రాజకీయ స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమాధికారాన్ని ఇచ్చి, వాటిని వీలయితే బహిరంగంగా, లేకపోతే రహస్యంగా తమ రాజకీయ, ఆర్థిక, మిలటరీ పెత్తనంలో ఉంచుకొనటమే నయా వలస వాద సారాంశం. ఈ ప్రక్రియలో ఆర్థిక పెత్తందారీతనానిదే అగ్రస్థానం, దీనినే ఆర్థిక సామ్రాజ్యవాదం అనికూడా అంటారు. ప్రతి దేశానికి నామమాత్రపు స్వాతంత్ర్యాన్ని ఇచ్చి, పరోక్షంగా ఆ దేశాలను తమ గుప్పిట్లో ఉంచుకోవటమే ఆర్థిక సామ్రాజ్యవాద లక్ష్యం. ప్రథమంలో ఇది నూతనంగా స్వతంత్రం పొందిన దేశాలను ఆర్థికంగా దోచుకోవటంతో ప్రారంభం అవుతుంది. క్రమంగా ఆ దేశాల ఆర్థిక, విత్త వ్యవస్థలను పెట్టుబడిదారి దేశాలు తమ ఆధీనంలోకి తెచ్చుకుంటాయి. ఈ దోపిడిని ప్రతిఘటించకుండా, ఆచూకీ అనుకూలమయిన రాజకీయ వ్యవస్థను వలస దేశాలలో ప్రతిష్టాపించుకోవటంతో ఈ ప్రక్రియ పూర్తవుతుంది. వలస దేశాలలో అనేక దేశాలు అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ వంటి దేశాలకు అనుకూలంగా ప్రవర్తించటం చూస్తూనే ఉన్నాము. అనేక అంతర్జాతీయ వ్యాపార సంస్థలు ఏర్పడి, వలస దేశాల ఆర్థిక సంపదను అప్రతిహతంగా దోచుకోవటం జరుగుతూ ఉంటుంది.

## 10.4. ఆచరణలో నయా వలసవాదం :

రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలలో అనేక దేశాలు స్వాతంత్ర్యం పొందాయి. ఈనాటికి ఈ దేశాలన్ని స్వతంత్ర రాజ్యాలుగానే ఉన్నాయి. అయితే, ఆచరణలో చాలా ఎక్కువ దేశాలది నామ మాత్రపు స్వాతంత్ర్యమే. వాటి విధి, విధానాలను అగ్ర రాజ్యాలే నిర్దేశిస్తూ ఉన్నాయి. ఆ దేశాల ఆర్థిక వ్యవస్థల అగ్రరాజ్యాల చెప్పు చేతులలో ఉన్నాయి. ఈ నామ మాత్రపు స్వతంత్ర దేశాలలో చాలా ఎక్కువ దేశాలు వాస్తవానికి ఆధీన దేశాలే. ఉదా॥ రెండవ ప్రపంచ యుద్ధానంతరం, అరబ్ దేశాలన్ని బ్రిటన్ యొక్క పరోక్ష నియంత్రణలో ఉండేవి. క్రమంగా బ్రిటన్ స్థానాన్ని అమెరికా సంపాదించింది. ప్రస్తుతం చాలా గల్ఫ్ దేశాలలో ఏమి జరగాలి, ఏం జరగకూడదు అన్న విషయాన్ని అమెరికాయే నిర్ణయిస్తుంది. అమెరికా యొక్క డాలర్ ప్రభావం పశ్చిమ యూరప్ దేశాల మార్కెట్‌ను శాసిస్తూ ఉండేది. ప్రస్తుతం పశ్చిమ యూరప్ దేశాలు డాలర్ ప్రభావం నుండి బయటపడినా ఆసియా, ఆఫ్రికా దేశాలలో అనేక దేశాలు ఇంకా డాలర్ ప్రభావంలోనే ఉన్నాయి. లాటిన్ అమెరికాలో క్యూబా (ప్రస్తుతం వెనిజులా) తప్ప మిగిలిన దేశాలన్నీ అమెరికా ఆర్థిక పెత్తనంలోనే ఉన్నాయి. ఈస్ట్ యూరప్‌లోని దేశాలు సోవియట్ యూనియన్ ప్రభావంలో ఉండేవి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం అయినంత వరకూ, ఆ దేశాలలోని ఆర్థిక, రాజకీయ వ్యవస్థలు సోవియట్ యూనియన్ చెప్పు చేతలలో ఉండేవి.

నయా వలస వాదం అంటే వలసవాదపు సామ్రాజ్య వాదపు కాలం నాటి దోపిడిని మరో రూపంలో కొనసాగించటమే. అది కొన్ని సార్లు బ్లాక్‌ల రూపంలోనూ పెట్టుబడిదారీ దేశాల బ్లాక్, సామ్యవాద దేశాల బ్లాక్, ఐరోపా దేశాల బ్లాక్ ఉదాహరణలు; మరికొన్నిసార్లు సెటిలైట్ దేశాల రూపంలోను ప్రధాన దేశం, కొన్ని ఆధీన దేశాలు; ఆర్థిక కూటముల రూపంలోనూ ప్రభావ మండలాల రూపంలోను, భావజాల సారూప్యత ఉన్న రాజ్యాల కూటమి రూపంలోను కొనసాగుతూ ఉంటుంది. ఈ రూపంలో కొనసాగినా దాని ధ్యేయం ఒకటే - అది నూతన స్వతంత్ర దేశాలను తన చెప్పు చేతలలో ఉంచుకుని వాటి ఆర్థిక సంపదను దోచుకోవటం అనేక కారణాల వలన నయా వలస వాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. వాటిలో ముఖ్యమయిన వాటని క్రింద వివరించటం జరిగింది.

**10.4.1. నూతన దేశాల రాజకీయ బలహీనత :** నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో అనేక దేశాల రాజకీయ వ్యవస్థలు చాలా బలహీనమయిన వ్యవస్థలు అస్థిరమయిన వ్యవస్థలు. బయట దేశాల మద్దతు లేకుండా, అవి ఆయా దేశాలను ప్రభావవంతంగా పాలించుకోలేని పరిస్థితులలో ఉండేవి. ఇది అదునుగా తీసుకొని అగ్ర రాజ్యాలు తమ సైనిక బలగాలను ఆయా దేశాలలో శాశ్వత ప్రాతిపదిక మీద నిలిపాయి. క్రమంగా ఆయా దేశాలలోని తిరుగుబాట్లను అణచటానికి కాకుండా, ఆ దేశాలలోని ప్రభుత్వాలను తమ చెప్పుచేతులలో ఉంచుకోగలిగాయి. క్రమంగా ఈ దేశాలు పరాధీన దేశాలుగా మారిపోయాయి.

**10.4.2. ప్రాంతీయ ఘర్షణలు :** నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో చాలా దేశాలు, ఇరుగు పొరుగు దేశాలతో ఘర్షణ పడవలసి వచ్చింది. ఈ ఘర్షణలు క్రమేణ యుద్ధ వాతావరణాన్ని సృష్టించాయి. యుద్ధాలు చేయుటానికి అవసరమయిన సాయుధ సంపద ఈ దేశాలకు లేకపోవటం వలన, ఈ దేశాలు ఆయుధాల కొరకు అగ్ర రాజ్యాల మీద ఆధారపడవలసి వచ్చింది. క్రమంగా ఈ ఆయుధాల కొరకు పరాధీనత - రాజకీయ, ఆర్థిక పరాధీనతగా మారిపోయింది.

**10.4.3. మిలటరీ స్థావరాల ఏర్పాటు :** ఒకప్పటి వలస దేశాలలో శాశ్వత ప్రాతిపదికగా మిలటరీ స్థావరాల ఏర్పాటు నయా వలస వాదానికి దోహదపడింది. అమెరికా ఉదాహరణగా తీసుకుంటే ఒక్క ఆసియా ఖండంలోనే దానికి అనేక దేశాలలో మిలటరీ స్థావరాలు ఉన్నాయి. జపాన్‌లోనూ, తైవాన్‌లోనూ, ఫిలిప్పైన్స్‌లోనూ, పాకిస్థాన్‌లోనూ, సింగపూర్‌లోనూ, డీగోగార్షియాలోనూ, అనేక గల్ఫ్‌దేశాలలోనూ దానికి బలమైన మిలటరీ స్థావరాలు ఉన్నాయి. ఈ మిలటరీ స్థావరాల సహాయంతో అని ఈ దేశాలలో తమ దానికి పెత్తనాన్ని కాపాడుకోగల్గుతున్నాయి. ఒక్క జపాన్, చైనా దేశాలు మినహా, మిగిలిన ఆసియా దేశాల వ్యాపారం అమెరికా చెప్పు చేతలలో ఉండటానికి ఈ మిలటరీ స్థావరాలు పరోక్షంగా సహాయ పడుతున్నాయి.

**10.4.4. విదేశీ సహాయం :** నయా వలస వాదానికి దోహదపడే అంశాలలో విదేశీ సహాయం కూడా ఒకటి. అనేక కారణాల వలన నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు చాలా తక్కువ కాలంలోనే ఆర్థిక సంక్షభంలో కూరుకునిపోయాయి. ఆ సంక్షోభంలోంచి బయటి పడటానికి ఈ దేశాలకు పెట్టుబడిదారి దేశాలు ఆర్థిక సహాయాన్ని అందించాయి. ఈ విధంగా సహాయం పొందుతూ రావటం వలన, సహాయం పొందుతున్న దేశాలు, సహాయం చేస్తున్న దేశాల ప్రభావానికి వెళ్ళిపోవలసి వచ్చింది.

**10.4.5. అంతర్ జాతీయ ఆర్థిక సంస్థలు :** వడ్డీ వ్యాపారం చేసుకోవటానికి ధనిక దేశాలు ఏర్పాటు చేసుకున్న అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంక్ వంటి అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు క్రమంగా నయావలస విధాన రక్షకులుగా మారాయి. నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలన్నీ వాటి దగ్గర అప్పు తీసుకోవలసి వచ్చింది. అంతర్గతమైన ఆర్థిక సంక్షోభం వలన, చేసిన అప్పు తీర్చలేకపోవటమే కాకుండ, పదే పదే అప్పుకోసం ప్రాధేయపడవలసి వచ్చింది. ఇదే అవకాశంగా భావించి పెట్టుబడిదారి దేశాల నియంత్రణలో ఉండే ఈ అంతర్జాతీయ సంస్థలకు పెట్టుబడిదారి దేశాలకు అనుకూలమయిన షరతుల మీదనే అప్పులు ఇవ్వటం మొదటు పెట్టాయి. దానితో అప్పుబడ్డ దేశాలన్ని నయా వలస వాదానికి బలైపోయాయి.

## 10.5. బహుళ జాతి సంస్థల ప్రభావం :

కొన్ని వ్యాపార సంస్థలు ఒకేసారి అనేక దేశాలలో వ్యాపారం చేస్తే వాటిని బహుళ జాతి సంస్థలని అంటాము. ఇవి ప్రధానంగా నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో తమ వ్యాపారాన్ని చాలా పెద్ద ఎత్తున చేస్తాయి. సహజంగా ఆర్థికంగా చాలా బలమయిన సంస్థలు కావటంతో, ఇది ఆయా దేశాలలోని వ్యాపార సంస్థలను బలహీన పరచి, తమ గుత్తాధిపత్యాన్ని సుస్థిరం చేసుకున్నాయి. కొన్ని సందర్భాలలో ఆయా దేశాలలోని పెట్టుబడిదారులను చిన్న భాగస్వాములుగా చేసుకుని, తమ గుత్తాధిపత్యాన్ని సుస్థిరం చేసుకున్నాయి. ఆర్థికరంగాన్ని శాసించే స్థాయికి చేరిన ఈ సంస్థలు, క్రమంగా రాజకీయ రంగంలో కూడా జోక్యం కలుగ చేసుకుని, నయా వలసవాద వ్యాప్తికి దోహదం చేశాయి.

## 10.6. వలసల విముక్తి ప్రభావం - ఆసియా, ఆఫ్రికా దేశాల పునరుద్ధానము :

వలసల విముక్తి చాలా దేశాలలో నయా వలసవాదానికి దారి తీసిన మాట వాస్తవమే అయినప్పటికి, వలసల విముక్తి మరికొన్ని సందర్భాలలో నూతన రాజకీయ జీవిత విధానానికి కూడా దారి తీసింది. నూతనంగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న వలస దేశాలు అంతర్జాతీయ రాజకీయాలలో తమ ఉనికిని నిరూపించుకున్నాయి. అంతే కాకుండా ద్విధ్రువ ప్రపంచంలో, అలీన ఉద్యమం పేరుతో తమ వాణిని బలంగా విన్పించగలిగాయి. ఐక్య రాజ్య సమితి వేదికగా నయా వలసవాద పోకడలను, అగ్ర దేశాల ఆర్థిక దోపిడిని వ్యతిరేకించటానికి ప్రయత్నించాయి. ఈ పరిణామాన్ని అంతర్జాతీయ రాజకీయాల పరిభాషలో నార్త్-సౌత్ ఘర్షణ అని అంటారు. (నార్త్ అనే పదం సంపన్న దేశాలకు, సౌత్ అనే పదం నూతనంగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న బీద దేశాలకు సంకేతం). నూతనంగా స్వాతంత్ర్యం సంపాదించుకున్న రాజకీయ, అంతర్జాతీయ రాజకీయాలలో తమ వంతు పాత్రను పోషించటానికి ఈ క్రింది కారణాలు దోహదం చేశాయి.

**10.6.1.అంతర్జాతీయ రాజకీయాల స్వభావంలో, పరిధిలో మార్పులు రావటం :** వలస విధానం అంతరించి పోవటంతో స్వతంత్ర దేశాల సంఖ్య పెరిగిపోయింది. దానితో అప్పటి దాకా యూరప్, ఉత్తర అమెరికా ఖండాలకే పరిమితమయిన అంతర్జాతీయ వ్యవహారాలు అయిదు ఖండాలకు విస్తరించబడ్డయి. ఆసియా, ఆఫ్రికా ఖండాలలో చాలా ఎక్కువ స్వతంత్ర రాజ్యాలు ఏర్పడటంతో, ఆ రెండు ఖండాలకు ప్రాముఖ్యత పెరిగిపోయింది.

**10.6.2. సామ్రాజ్యవాదం, జాతి వాదం దెబ్బతినటం :** రెండవ ప్రపంచ యుద్ధం సామ్రాజ్యవాదానికి, జాతి వాదానికి బీటలు వేసింది. ఈ రెండిటికి వ్యతిరేకంగా పోరాటాలు ప్రపంచ వ్యాప్తంగా చెలరేగటం మొదలుపెట్టాయి. దక్షిణ ఆఫ్రికా, రొడీషియా, నైరుతి ఆఫ్రికాలలో నుండే జాతి వ్యతిరేక పోరాటాలకు నూతన స్వతంత్ర రాజ్యాలు తమ పూర్తి మద్దతును ప్రకటించాయి. ఐక్యరాజ్య సమితి వేదికగా ఈ దేశాలు నూతన ప్రపంచ ఆవిర్భావానికి కృషి చేయుటం మొదలు పెట్టాయి.

**10.6.3. అలీనోద్యమ ఆవిర్భావం :** రెండవ ప్రపంచ యుద్ధం తరువాత జరిగిన పరిణామాలలో అత్యంత ప్రధానమయినది అలీనోద్యమ ఆవిర్భావం. ఇండియా, ఈజిప్ట్ వంటి దేశాల నాయకత్వంలో రష్యా, అమెరికా కూటములకు దూరంగా నూతన రాజ్యాలు సంఘటితం కావాలని నిశ్చయించుకున్నాయి. ఫలితమే అలీనోద్యమం క్రమంగా అనేక నూతన రాజ్యాలు ఈ ఉద్యమంలో చేరటం వలన, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ఒక బలమైన సంఘటన ఏర్పడింది.

**10.6.4. మూడవ ప్రపంచం :** అలీనోద్యమంతోనే ఆవిర్భవించిన మరో భావన మూడవ ప్రపంచం. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా ఖండాల్లో స్వాతంత్ర్యం పొందిక దేశాలను మూడవ ప్రపంచంగా గుర్తించటం జరిగింది. మూడవ ప్రపంచం అంటే అభివృద్ధి చెందటానికి ప్రయత్నిస్తున్న దేశాలు అని అర్థం స్థిరపడి పోయింది. ఈ దేశాల మధ్య సౌహార్ధ భావం ఏర్పడింది. ఒకే లక్ష్యం కోసం కృషి చేస్తున్నామన్న భావనే దీనికి కారణం. అభివృద్ధి చెందిన దేశాలకు దూరంగా, తమ స్వంత వ్యూహాలతో అభివృద్ధికి అవసరమయిన మార్గాలను అన్వేషించుకునే ప్రయత్నం మెదలయింది.

**10.6.5. ఐక్యరాజ్య సమితి ప్రభావం :** 1955-60 నాటికి ఐక్యరాజ్య సమితిలో ఈ దేశాలు సంఖ్యా పరంగా ప్రధాన కూటమిగా అవతరించాయి. దానితో తమ గొంతుకను వినిపించటానికి వాటికి చాలా మంచి అవకాశం దొరికింది. భద్రతామండలిలో వీటో హక్కు వలన అగ్రరాజ్యాల పెత్తందారితనాన్ని అడ్డుకోలేక పోయినప్పటికి, తమ సంఖ్యా బలంతో ఐక్యరాజ్య సమితి సాధారణ సభలో మాత్రం ఈ దేశాలు తమ వాణిని చాలా బలంగా వినిపించగలిగాయి. ముఖ్యంగా సామ్రాజ్యవాద ధోరణులకు, జాత్యంహంకార ధోరణులకు వ్యతిరేకంగా ఐక్యరాజ్య సమితిని ప్రధాన వేదికగా మార్చగలిగాయి.

**10.6.6. నూతన అధికారాల కేంద్రాల ఆవిర్భావం :** రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు, ఆ తర్వాత కూడా కొంతకాలం వరకు ఐరోపా, అమెరికా దేశాలే అధికార కేంద్రాలుగా ఉండేవి. 1970వ దశకంలో నూతన అధికారాల కేంద్రాలు ఏర్పడటం మొదలు పెట్టినాయి. జపాన్, ఇండియా, ఇస్రాయిల్, మధ్య పోచ్యం, దక్షిణ-ఉత్తర కొరియాలు ఇందుకు కొన్ని ఉదాహరణలు. దీనితో ప్రపంచంపై అగ్రరాజ్యాల ఆధిపత్యానికి కొంత వరకైనా గండి పడినట్లయింది.

**10.6.7. శాంతియుత జీవనానికి అగ్ర రాజ్యాల నిర్ణయం :** క్రమంగా ప్రపంచంలో యుద్ధ వాతావరణం తగ్గిపోయి, యుద్ధ నివారణే అందరికి మంచిదన్న అభిప్రాయానికి అగ్రరాజ్యాలు వచ్చాయి. దీనికి అనేక కారణాలు ఉన్నప్పటికి మూడవ ప్రపంచ దేశాల ప్రభావం కూడా ఒక కారణం.

**10.6.8. ప్రాంతీయ సంస్థల ఆవిర్భావం :** అనేక ప్రాంతీయ సంస్థల ఆవిర్భావం, ఈ సంస్థల సహాయంతో ప్రాంతీయసహకారాన్ని, సహకారం సహాయంతో అభివృద్ధిని సాధించాలన్న కోర్కె బలపడడం మొదలు పెట్టింది. మొదట అమెరికా ప్రోద్బలంతో సైనిక కూటములు ఏర్పడ్డప్పటికి, క్రమంగా సాంఘిక, ఆర్థిక కూటములు కూడా ఏర్పడటం మొదలయింది. ఈ ప్రాంతీయకూటములు రెండు రకాలు అవి 1. ఐక్యరాజ్యసమితి ఆధ్వరంలో ఏర్పడిన కూటములు 2. దేశాలు తమంతట తాము ఏర్పరచుకున్న కూటములు. ఐక్యరాజ్యసమితి ఏర్పరచిన కూటములకు ఉదాహరణలు E.C.E., E.C.L.A., E.C.A.F.E., E.C.A.మొదలయినవి. ఇవి కాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాలు తమకు తాముగా ఏర్పాటు చేసుకున్న సంస్థల (కూటములు)కు ఉదాహరణలు ASEANL (అసోసియేషన్ ఆఫ్ సౌత్ - ఈస్ట్ ఏషియన్ నేషన్స్), కొలంబో ప్లాన్, SAARC (సౌత్ ఏషియా అసోసియేషన్ ఆఫ్ రీజినల్ కో ఆపరేషన్) O.A.U. (ఆర్గనైజేషన్ ఆఫ్ ఆఫ్రికన్ యూనిటి), అరబ్ లీగ్ మొదలయినవి.

## 10.7. నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ (New International Economic Order) :

సామ్రాజ్యవాదం, వలసవాదం పతనమయిపోయిన తర్వాత సుమారు 122 స్వతంత్ర రాజ్యాలు ఆవిర్భవించినవి. అప్పటి నుంచి ఈ దేశాల ఆర్థిక స్వావలంబన కొరకు, అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తూనే ఉన్నాయి. 1970 నుండి మొదలుకొని ఈ దేశాలన్ని ఒక నూతన ఆర్థిక వ్యవస్థ అవసరాన్ని డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. ఇప్పుడున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కేవలం పెట్టుబడిదారి దేశాలకు అనుకూలమయిన ఆర్థిక వ్యవస్థ అని దాని స్థానంలో ఒక నూతన ఆర్థిక వ్యవస్థ ఏర్పడాలని ఈ నూతన రాజ్య వ్యవస్థలో అభివృద్ధి చెందుతున్న దేశాలకనుకూలమయిన విధి, విధానాలు, వ్యాపార పద్ధతులు ఉండాలని, అభివృద్ధి చెందుతున్న దేశాలన్ని డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. అంతర్జాతీయ రాజకీయాల పరిభాషలో సుప్రసిద్ధమైన నార్త్-సౌత్ ఘర్షణ ఈ నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిందే. అభివృద్ధి చెందిన దేశాలు (North) ఇటువంటి నూతన ఆర్థిక వ్యవస్థను వ్యతిరేకిస్తుంటే, నూతనంగా స్వతంత్ర్యం పొందిన రాజ్యాలు ఈ రకమయిన వ్యవస్థ ఏర్పడటానికి ఆందోళన చేస్తూ ఉన్నాయి.

నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పడాలన్న డిమాండ్ అభివృద్ధి చెందుతున్న దేశాలచే మొట్టమొదటి సారి 1970 వ దశకంలో చేయబడింది. దీనికి ప్రధాన కారణం ఆనాటికి (ఈనాటికి కూడా) అమలులో ఉన్న ఆర్థిక వ్యవస్థ పూర్తిగా సంపన్న దేశాలకు అనుకూలం, అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రతికూలం అన్న భావన. అంతే కాకుండా ఆనాటికి అమలులో ఉన్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న దేశాలపై సాగుతున్న ధనిక దేశాల ఆర్థిక దోపిడికి అనుకూలంగా ఉందన్న భావన కూడా ఈ డిమాండ్‌కు తోడ్పడింది. అప్పటికే అభివృద్ధి చెందిన రాజ్యాలు (North Countries), బీద దేశాలకు ఆర్థికంగా సహాయం చేయాలని, ఆ దేశాలలోని భౌతిక వనరులను వాడుకోవటానికి అవసరమయిన సాధన సంపత్తులను బీద దేశాలకు అందించాలని, ప్రపంచ మార్కెట్‌లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు (South Countries) తగిన వాటా ఇవ్వాలని, అది అభివృద్ధి చెందుతున్న దేశాల నైతిక బోధన అని ఈ "నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ" సారాంశం. అభివృద్ధి చెందుతున్న దేశాల వాదనలో ఈ క్రింది అంశాలు ప్రధాన అంశాలు.

1. చాలా కాలంగా దోపిడికి గురయిన వలస దేశాలు స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నప్పటికి, తమంతట తాము అభివృద్ధి చెందే దశలో లేవు వాటిని ఏ దేశాలయితే శతాబ్దాల తరబడి దోచుకున్నాయో ఆ దేశాలే, వాటి అభివృద్ధికి అవసరమయిన సహాయం చేయాలి.
2. అభివృద్ధి చెందిన దేశాలు వాటి సంపదలో కొంత భాగాన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇవ్వాలి.
3. సమానత్వం మీద, సమాజ అవకాశాల మీద ఆధారపడిన నూతన ఆర్థిక వ్యవస్థను రూపొందించుకోవాలి.
4. వ్యాపారంలో సమాన వాటా ఇవ్వాలి.

5. అభివృద్ధి చెందుతున్న దేశాలకు అవసరమయిన ద్రవ్య, ద్రవ్యేతర సహాయాన్ని తక్షణం చేయాలి.

6. అభివృద్ధి చెందుతున్న దేశాలలో త్వరితగతిన పారిశ్రామికీకరణ జరగాలి. ఇది ధనిక దేశాల బాధ్యత.

7. సాంకేతిక నైపుణ్యాన్ని బీద దేశాలకు అందించాలి.

8. బహుళ జాతి కంపెనీల ప్రవర్తనను నియంత్రించాలి.

9. అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య అవగాహన పెరిగే విధంగా నూతన ఆర్థిక వ్యవస్థ కృషి చేయాలి.

10. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి చెందుతున్న దేశాల అనుకూలమయిన మార్పులు తీసుకు రావటానికి ఐక్యరాజ్యసమితి కృషి చేయాలి.

11. బాగా వెనుకబడిన దేశాల అభివృద్ధి కొరకు "స్పెషల్ అసిస్టెన్స్ పథకాలను" ప్రవేశపెట్టాలి.

1970 ల నుండి అనేక మార్లు డిమాండ్ చేసిన తర్వాత ఎట్టకేలకు అభివృద్ధి చెందిన దేశాలు తమ తమ జాతీయ ఆదాయాలలో 0.7 శాతాన్ని "అఫీషియల్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్"గా కేటాయించటానికి, వాటిని అభివృద్ధి చెందుతున్న దేశాల అభివృద్ధికి వినియోగించటానికి ఆమోదం తెలిపాయి.

## 10.8. సారాంశం :

ఆధునిక సామ్రాజ్యవాదం, వలసవాదం రెండిటికి మూలం 15వ శతాబ్దిలో ఉన్నది. 15వ శతాబ్దిలోనే 19వ శతాబ్ది చివరి భాగంలో, 20వ శతాబ్ది మొదటి భాగంలో వలసవాదం ఉచ్ఛ స్థాయికి చేరుకుంది. అయితే రెండవ ప్రపంచ యుద్ధం తరువాత వలసవాదం క్షీణించడం మొదలు పెట్టింది. దాని వలన కొన్ని ఖండాలలో అనేక నూతన రాజ్యాలు ఆవిర్భవించడం మొదలు పెట్టాయి. అలీనోద్యమ రాజ్యాలు ఆవిర్భవించడం మొదలు పెట్టాయి. అలీనోద్యమ ఆరంభం, మూడవ ప్రపంచ ఆవిర్భావం, ప్రాంతీయ ఘర్షణలు మొదలు కావటం, బహుధ్రువ ప్రపంచం, నయా వలసవాద ఆరంభం, ప్రాంతీయ సంఘాలను ఏర్పాటు చేయడం, ఉత్తర దక్షిణ దేశాల మధ్య ఘర్షణ, నూతన ఆర్థిక విధానం కొరకు డిమాండ్ రాజ్యాల, అంతర్జాతీయ వ్యవస్థల స్వభావం, విధులలో మార్పు మొదలైనవి కొన్ని ఉదాహరణలు. మౌనంగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న రాజ్యాలు, పేరుకైతే స్వతంత్ర్యాన్ని సంపాదించుకున్నాయి గాని, ఆర్థికంగా వెనుకబడి ఉండటం వలన అవి మరో క్రొత్త సమస్యను ఎదుర్కొన్నాయి. అదే నయా వలసవాద సమస్య లేదా బలమైన రాజ్యాల ఆర్థిక పెత్తనానికి లోబడి ఉండవలసి రావడం ఈ దేశాలు రాజకీయ స్వాతంత్ర్యానైతే సంపాదించుకున్నాయి గాని, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని మాత్రం సంపాదించుకోలేకపోయినవి. నయా వలసవాద ప్రక్రియలో ఆర్థిక పెత్తందారి తనానిదే అగ్రస్థానం, దీనినే ఆర్థిక సామ్రాజ్యవాదం అని కూడా అంటారు. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత ఆసియా, లాటిన్ అమెరికా ఖండాలలో అనేక దేశాలు స్వాతంత్ర్యం పొందాయి. అయితే ఆచరణలో చాలా ఎక్కువ దేశాలది నామ మాత్రపు స్వాతంత్ర్యమే వాటి విధి విధానాలను అగ్ర రాజ్యాలే నిర్దేశిస్తూ ఉన్నాయి. నయా వలస వాదం అంటే వలసవాదపు సామ్రాజ్యవాదపు కాలం నాటి దోపిడీని మరో రూపంలో కొనసాగించటమే. అది కొన్ని సార్లు బ్లాకుల రూపంలోనూ, పెట్టుబడిదారీ దేశాల బ్లాక్, సామ్యవాద దేశాల బ్లాక్, ఐరోపా దేశాల బ్లాక్ ఉదాహరణలు. బహుళ జాతి సంస్థలు ప్రధానంగా నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో తమ వ్యాపారాన్ని చాలా పెద్ద ఎత్తున చేస్తాయి. ఆర్థిక రంగాన్ని శాసించే స్థాయికి చేరిన ఈ సంస్థలు క్రమంగా రాజకీయరంగంలో కూడా జోక్యం కలుగచేసుకొని, నయా వలసవాద వ్యాప్తికి దోహదం చేశాయి. నూతనంగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న వలస దేశాలు అంతర్జాతీయ రాజకీయాలలో తమ ఉనికిని నిరూపించుకున్నాయి. అంతే కాకుండా ద్విధ్రువ ప్రపంచంలో, అలీన ఉద్యమం పేరుతో తమ వాణిని బలంగా వినిపించగలిగాయి. ఐక్యరాజ్య సమితి వేదికగా నయా వలసవాద పోకడలను, అగ్ర దేశాల ఆర్థిక దోపిడిని వ్యతిరేకించటానికి ప్రయత్నించాయి. ఈ పరిణామాన్ని అంతర్జాతీయ రాజకీయాల పరిభాషలో నార్త్-సౌత్ ఘర్షణ అని అంటారు. ఇప్పుడున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కేవలం పెట్టుబడిదారీ దేశాలకు అనుకూలమయిన ఆర్థిక వ్యవస్థ అని దాని స్థానంలో ఒక నూతన ఆర్థిక వ్యవస్థ ఏర్పడాలని ఈ నూతన రాజ్య వ్యవస్థలో అభివృద్ధి చెందుతున్న దేశాలకనుకూలమయిన విధి విధానాలు, వ్యాపార పద్ధతులు ఉండాలని

అభివృద్ధి చెందుతున్న దేశాలన్ని డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. అంతర్జాతీయ రాజకీయాల పరిభాషలో సుప్రసిద్ధమైన నార్త్-సౌత్ ఘర్షణ ఈ నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిందే. నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏర్పాడలన్నా డిమాండ్ అభివృద్ధి చెందుతున్న దేశాలచే మొట్టమొదటిసారి 1970వ దశకంలో చేయబడింది. దీనికి ప్రధాన కారణం ఆనాటికి అమలులో ఉన్న ఆర్థిక వ్యవస్థ పూర్తిగా సంపన్న దేశాలకు అనుకూలం, అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రతికూలం అన్న భావన. అంతేకాక ఆనాటికి అమలులో ఉన్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న దేశాలపై సాగుతున్న ధనిక దేశాల ఆర్థిక దోపిడికి అనుకూలంగా ఉందన్న భావన కూడా ఈ డిమాండ్‌కు తోడ్పడింది. North Countries, బీద దేశాలకు ఆర్థికంగా సహాయం చేయాలని, ప్రపంచ మార్కెట్‌లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు South Countries తగిన వాటా ఇవ్వాలని అది అభివృద్ధి చెందుతున్న దేశాల నైతిక బోధన అని ఈ "నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ" సారాంశం.

## 10.9. నమూనా ప్రశ్నలు

1. వలసవాద క్షీణత, దాని ప్రభావంపై ఒక వ్యాసాన్ని వ్రాయండి ?
2. అర్థ వలస విధానాన్ని వివరించి, అది ఏఏ కారణాల వలన కొనసాగుతున్నదో వివరించండి. ?
3. ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రాధాన్యం పెరగటానికి గల కారణాలు వివరించండి. ?
4. నూతన అంతర్జాతీయ ఆర్థిక విధానమంటే ఏమిటో వివరించండి. ?

## 10.10. చదువదగిన గ్రంథాలు :


1. Hains Morgenthau : Politics among Nations
2. Raymond Cohen : International Politics - The Rule of the Game.
3. R.C. Macridis : Foreign Policy in World Politics
4. Marget Light and A.J.R. Grom (ed) : International Relations
5. Johen Spanier : Gemes Nations Play
6. Jayantanuja Bandopadhyaya : North over south : A Non - Western
7. Mohammed Ayud (ed) : Contro and Intervention in Third World
8. Trevor Taylor : Approaches and Theory in International Relations.


ప్రొ॥ మిూవా ప్రసాద్

**(DPS 22)**

**M.A. (Final) DEGREE EXAMINATION, JUNE 2010.**

**Second Year**

**Political Science**

**Paper II — INTERNATIONAL RELATIONS**

**Time : Three hours** **Maximum : 100 marks**

**Answer any FIVE questions.**

**All questions carry equal marks.**

1. Explain the nature and scope of international relations.

   అంతర్జాతీయ సంబంధాల స్వభావము మరియు పరిధిని వివరించుము.

2. Define "National interest" and discuss the relevance today.

   "జాతీయ ప్రయోజనము" ను నిర్వచించి, ప్రస్తుతము దాని ఔచిత్యమును చర్చించుము.

3. Analyse the place of Morgenthan's realist theory in internations relations.

అంతర్జాతీయ సంబంధాల్లో మార్గంథో యొక్క యదార్థవాద సిద్ధాంతము యొక్క స్థానమును విశ్లేషించుము.

4. Define "Non-Alignment" and discuss its relevance today.

''అలీన విధానము'' ను నిర్వచించి, ప్రస్తుతము దాని ఔచిత్యమును చర్చించుము.

5. Define "Third world" and discuss its significance in international relations.

''తృతీయ ప్రపంచము'' ను నిర్వచించి, అంతర్జాతీయ సంబంధాలలో దాని ప్రాముఖ్యతను చర్చించుము.

6. Define "Neo-Colonialism" and discuss its relevance to day.

''నయా వలస విధానము''ను నిర్వచించి, ప్రస్తుతం దాని ఔచిత్యమును చర్చించుము.

7. Write an essay on India's Nuclear policy.

భారతదేశము యొక్క అణువిధానముపై ఒక వ్యాసము వ్రాయుము.

8. Write an essay on "SAARC".

"సార్క్" పై ఒక వ్యాసము వ్రాయుము.

9. Examine the role of U.N.O. in peace-keeping.

ప్రపంచ శాంతిని నెలకొల్పడంలో ఐక్యరాజ్యసమితి యొక్క పాత్రను పరిశీలింపుము.

10. Write short notes on any TWO of the following :

(a) Arms control.

ఆయుధాల నియంత్రణ

(b) North - south dialogue.

ఉత్తర–దక్షిణ చర్చ.

(c) Decision making theory.

నిర్ణయీకరణ సిద్ధంతము.

(d) Collective security.

సమిష్టి భద్రత.

**(DPS 22)**

M.A. (Final) DEGREE EXAMINATION,
DECEMBER 2010.

Second Year

Political Science

Paper II — INTERNATIONAL RELATIONS

Time : Three hours　　　　Maximum : 100 marks

Answer any FIVE questions.

All questions carry equal marks.

1. Define 'Nation-state' and discuss the characteristics of nation-state.

   "జాతి రాజ్యము"ను నిర్వచించి మరియు దాని లక్షణాలను చర్చించుము.

2. Define "Balance of power" and discuss its relevance today.

   శక్తి సమతౌల్యమును నిర్వచించి మరియు ప్రస్తుతము దాని ఔచిత్యమును చర్చించుము.

3. Examine the determinants of foreign policy.

విదేశాంగ విధానాన్ని నిర్ణయించే అంశాలను పరిశీలింపుము.

4. Analyse the place of Kaplan's systems theory in international relations.

అంతర్జాతీయ సంబంధాలలో కాప్లాన్ యొక్క సంస్థాగత సిద్ధాంతము యొక్క స్థానమును విశ్లేషించుము.

5. Define 'Non-alignment' and explain its role in international relations.

'అలీన విధానము'' ను నిర్వచించి, అంతర్జాతీయ సంబంధాలలో దాని పాత్రను వివరించుము.

6. Examine the importance of U.N.O. in the unipolar world order.

ఏక ధృవ ప్రపంచములో ఐక్యరాజ్యసమితి యొక్క ప్రాధాన్యతను పరిశీలించుము.

7. Critically analyse the impact of technology and nuclear weapons on international relations.

అంతర్జాతీయ సంబంధాలపై సాంకేతిక పరిజ్ఞానము మరియు ఆయుధల ప్రభావాన్ని విశదముగా విశ్లేషించుము.

8. Write an essay on "ASEAN".

'ఎసియాన్' పై ఒక వ్యాసమును వ్రాయుము.

9. Define "Third World" and explain its relevance today.

"తృతీయ ప్రపంచము"ను నిర్వచించి మరియు ప్రస్తుతం దాని ఔచిత్యమును వివరించుము.

10. Write short notes on any TWO of the following :

క్రింది వాటిలో ఏరెండింటికైన జవాబులు వ్రాయుము :

(a) SAARC

సార్క్.

(b) National interest.

జాతీయ ప్రయోజనము.

(c) New international economic order.

నూతన అంతర్జాతీయ ఆర్థిక విధానము.

(d) Disarmament.

నిరాయుధీకరణ.

**(DPS 22)**

M.A. DEGREE EXAMINATION, MAY 2011.

Second Year

Political Science

Paper II — INTERNATIONAL RELATIONS

Time : Three hours Maximum : 100 marks

Answer any FIVE questions.

All questions carry equal marks.

1. Explain the impact of Science and Technology on the Nation - Sate System.

   జాతి రాజ్య వ్యవస్థపై వైజ్ఞానిక మరియు సాంకేతిక శాస్త్ర రంగాలలో సాధించిన విజయాల ప్రభావమును వివరింపుము.

2. Explain the role of Power in International Relations.

   అంతర్జాతీయ సంబంధాలలో 'శక్తి' యొక్క పాత్రను వివరింపుము.

3. What is meant by National Interest and explain its importance in International Relations?

   "జాతీయప్రయోజనం" అనగానేమి? అంతర్జాతీయ సంబంధాలలో దాని ప్రాధాన్యతను వివరింపుము.

4. Discuss Morgenthau's contribution to the theory of International Relations.

అంతర్జాతీయ సంబంధాల సిద్ధాంతీకరణకు మార్గెంథో యొక్క కృషిని చర్చింపుము.

5. Examine the importance of Decision – making theory.

విధాన నిర్ణయీకరణ సిద్ధాంతము యొక్క ప్రాధాన్యతను పరిశీలింపుము.

6. What is meant by Cold War? What are the major factors that led to the end of Cold War?

ప్రచ్ఛన్న యుద్ధం అనగానేమి? ప్రచ్ఛన్న యుద్ధ ముగింపునకు దోహదపడని కారకాలను వివరింపుము.

7. Discuss the role of the U.N. in peace-keeping.

శాంతి పరిరక్షణలో ఐకరాజ్యసమితి యొక్క పాత్రను చర్చింపుము.

8. Examine the role of Non-Aliquel Movement in the International Relations.

అంతర్జాతీయ సంబంధాలలో అలీనరాజ్య ఉద్యమము యొక్క పాత్రను పరిశీలింపుము.

9. Explain 'Neo-Colonialism' and discuss its relevance today.

'నియో-వలస విధానము' ను వివరించి ప్రస్తుత సంధర్భంలో దాని ప్రాధాన్యతను చర్చింపుము.

10. Write short notes on any TWO of the following :

(a) NPT.

ఎన్‌పిటి.

(b) Balance of power.

'శక్తి' సమతుల్యత.

(c) Collective security.

సమిష్టి భద్రత.

(d) ASEAN.

'ఆసియన్'.

(కత్తిరించి పంపవలెను)

## అధ్యాపకులు, విద్యార్థుల సలహాలు, సూచనలు :

అధ్యాపకులు, విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్‌కు సంబంధించిన సలహాలు, సూచనలు, ముద్రణ దోషాలు తెలియపరచినచో, పునర్ముద్రణలో తగు చర్యలు తీసుకొనగలము. తెలియపరచవలసిన చిరునామా : **డిప్యూటీ డైరెక్టర్, దూరవిద్యా కేంద్రం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510.**

| Course | Year | Paper No. & Title |
| --- | --- | --- |
| ఎం.ఏ. పొలిటికల్ సైన్సు | 2వ సంవత్సరం | పేపరు - 2. అంతర్జాతీయ సంబంధాలు |

(కత్తిరించి పంపవలెను)

(కత్తిరించి పంపవలెను)

(కత్తిరించి పంపవలెను)